


# మనసులో మాట

KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక





ప్రచురణ:-విశాఖపట్నం:- పబ్లిషర్ కంచర్ల ఉపేంద్ర :- సంపుటి:1 సంచిక:64:- శుక్రవారం 17 అక్టోబర్ 2025:- ఎడిటర్ కంచర్ల అచ్యుతరావు:-పేజీలు20:- వెలరూ/ 7-

శ్రీకాకుళం : విజయనగరం : విశాఖపట్నం: తూర్పుగోదావరి : పశ్చిమగోదావరి : కృష్ణా: గుంటూరు : ప్రకాశం : నెల్లూరు : కర్నూలు: కడప: హైదరాబాద్




# దేశాభివృద్ధికి ఏపీ కీలకం




**ఏపీలో చంద్రబాబు,**
**పవన్ కళ్యాణ్ లది శక్తివంతమైన నాయకత్వం**
**స్వాభిమానం, సంస్కృతి కలగలిసిన భూమి ఏపీ**
**21వ శతాబ్దం.. 140 కోట్ల భారతీయులదే**
**కర్నూలు సభలో ప్రధాని నరేంద్ర మోదీ**
**రూ.13,429 కోట్ల విలువైన**
**ప్రాజెక్టులకు వర్చువల్ గా ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు**
**డబుల్ ఇంజన్ సర్కారు వల్ల**
**16 నెలలుగా ఏపీ శరవేగంగా అభివృద్ధి**

**అమరావతి/కర్నూలు (మనసులోమాట) అక్టోబర్ 16:** దేశాభివృద్ధిలో ఏపీ అభివృద్ధి ఎంతో.., ఏపీ అభివృద్ధికి రాయలసీమ అభివృద్ధి అంతే కీలకం అని దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. దేశవ్యాప్తంగా 28 శాతం జీఎస్టీ ఉన్న చాలా వస్తువులు, సేవలను ఇప్పుడు 18 శాతం జీఎస్టీ లేదా 5 శాతం జీఎస్టీకే ప్రజలంతా పొందుతున్న సంగతి తెలిసిందే. ఇకపై, కేవలం జీఎస్టీలో రెండు శ్లాబులు మాత్రమే ఉండేలా, ముఖ్యమంగా పేద, మధ్య తరగతి ప్రజలకు భారీ ఊరట కలిగేలా కేంద్రంఈ నిర్ణయం తీసుకుంది. ఈ క్రమంలోనే జీఎస్టీ తగ్గింపుతో దసరా, దీపావళి సందర్భంగా ప్రజలకు సూపర్ సేవింగ్స్ లభించాయి. ఈ నేపథ్యంలోనే కేంద్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతూ రాష్ట్ర ప్రభుత్వం సూపర్ జీఎస్టీ-సూపర్ సేవింగ్స్ పేరుతో కర్నూలులో బహిరంగ సభ ఏర్పాటు చేసింది.ఈ బహిరంగ సభలో ప్రధాని మోదీ పాల్గొన్నారు. రాష్ట్ర

మిగతా 2



## మావోయిస్టుల లొంగుబాటు..
# పెద్ద విజయం


- రెండు రోజుల్లో 258 మంది అజ్ఞాతం వీడటం సంతోషకరం
- మిగిలినవారు లొంగిపోతే స్వాగతిస్తాం.. లేదంటే తుపాకీతో సమాధానం
- వచ్చే మార్చి 31నాటికి మావోయిస్టులను సమూలంగా నిర్మూలిస్తాం
- ఇక అబూజ్‌మడ్.. ఉత్తర బస్తర్‌లు మావోయిస్ట్ రహిత ప్రాంతాలు
- 'ఎక్స్'వేదికగా కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్



2

## గుజరాత్
# మంత్రివర్గం రాజీనామా

నేడు నూతన క్యాబినెట్!



2

# ఎదురుదెబ్బ!

రాష్ట్ర ప్రభుత్వ ఎస్ఎల్‌పీపై విచారణకు సుప్రీంకోర్టు నిరాకరణ
-హైకోర్టులో పెండింగ్ ఉన్నందున విచారణకు స్వీకరించలేం
-మెరిట్స్ ప్రకారం విచారించాలని హైకోర్టుకు సూచన



## రాబోయే శతాబ్దాలకు మోదీ
# పునాది వేశారు : చంద్రబాబు



**అమరావతి/కర్నూలు (మనసులోమాట) అక్టోబర్ 16**: నరేంద్ర మోదీ మనందరి భవిష్యత్తును కాపాడే నేతని.. సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. 25 ఏళ్లుగా దేశానికి అద్భుతంగా అహర్నిశలు సేవ చేస్తున్నారని పేర్కొన్నారు. జీఎస్టీ సంస్కరణల వల్ల సామాన్యులకు ఎంతో మేలు జరుగుతుందని పేర్కొన్నారు. ఇప్పటివరకు మోదీ లాంటి నేతను చూడలేదని చంద్రబాబు పేర్కొన్నారు. మాటలతో కాదు చేతలతో చూపించే నాయకుడు మోదీ అన్నారు. సూపర్ జీఎస్టీ తో సూపర్ సేవింగ్.. సరైన సమయంలో సరైన నాయకుడు మోదీ అంటూ సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. జీఎస్టీ సంస్కరణలు తెచ్చిన మోదీకి ధన్యవాదాలు చెప్పారు. మనశక్తి ఏంటో ఆపరేషన్ సింధూర్‌తో మోదీ చూపించారని.. రాబోయే శతాబ్దాలకు మోదీ పునాది వేశారని చంద్రబాబు పేర్కొన్నారు. 2038నాటికి రెండో ఆర్థిక శక్తిగా ఎదుగుతామన్నారు. మాటలు కాదు, చేతల్లో చూపించే నేత అని.. ఇలాంటి నేతను తన రాజకీయ జీవితంలో చూడలేదన్నారు. చాలామంది ప్రధానమంత్రులతో పనిచేశానని.. కానీ.. ప్రధాని మోదీ లాంటి వ్యక్తిని చూడలేదని చంద్రబాబు పేర్కొన్నారు. వన్ నేషన్, వన్ ట్యాక్స్, వన్ మార్కెట్ తెచ్చారని జీఎస్టీతో ప్రతి కుటుంబానికి ఏటా రూ.15 వేలు ఆదా అవుతుందన్నారు. అన్ని వర్గాలకు మేలుచేసేలా మోదీ సంస్కరణలు ఉన్నాయన్నారు.

# మోదీ కర్మయోగి : పవన్ కళ్యాణ్



**అమరావతి/కర్నూలు (మనసులోమాట) అక్టోబర్ 16:** :ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఏ విధమైన ఫలితాలూ ఆశించకుండా దేశం కోసం పనిచేసే ఒక కర్మయోగి అని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కొనియాడారు. దేశ సేవే లక్ష్యంగా ప్రధాని ముందుకు సాగుతున్నారని ఆయన ప్రశంసించారు. ఆత్మనిర్భర్ భారత్ వంటి కార్యక్రమాలతో దేశం తలెత్తుకునేలా చేశారు. భారత పతాకానికి ఉన్న పౌరుషంలాగే, ప్రపంచ పటంలో దేశ ప్రతిష్ఠను మోదీ నిలబెట్టారు అని పవన్ అన్నారు.

# నదుల అనుసంధానానికి నీలినీడలు..!



**బనకచర్ల ప్రాజెక్టుకు తెలంగాణా అభ్యంతరం**
**మేము చెప్పేంత వరకు ఆగాలంటున్న బోర్డు**
**పల్నాడు కరవు నివారణ పథకం అటకెక్కినట్టేనా..!**
**ప్రాజెక్టు వ్యయం రూ.6020 కోట్లు**
**2020 ఏప్రిల్‌లో జలవనరుల శాఖ విడుదల చేసిన ఉత్తర్వులు**
**ప్రాజెక్టు పూర్తయితే 16 నియోజకవర్గాలకు సాగు, త్రాగు నీరు**
**9.61 లక్షల ఎకరాలు స్థిరీకరణకు అవకాశం**
**కేంద్ర జలవనరుల బోర్డు పరిధిలోకి వెళ్ళిన నదుల అనుసంధానం**

**అమరావతి బ్యూరో (మనసులోమాట) అక్టోబర్ 16:**ఏటా సాగునీటి తిప్పలే..అనాడు నాగార్జున సాగర్ రాకతో పల్నాడు పల్లెలు సస్యశ్యామలంగా మారాయి. గుంటూరు, ప్రకాశం జిల్లాలను కలిపి సుమారు 12 లక్షల ఎకరాలను సాగులోకి తీసుకువచ్చిన కృష్ణవేణమ్మ దయవ

మిగతా 2

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నదుల అనుసందాన ప్రక్రియకు నీలినీడలు కమ్ముకున్నాయి. గోదావరి కృష్ణా అనుసంధానంతో బనకచర్ల వద్ద ప్రాజెక్టు నిర్మించాలన్న రాష్ట్ర ప్రభుత్వం యోచనకు తెలంగాణా తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. దీంతో బనకచర్ల ప్రాజెక్టును నిలిపి వేయాలని కృష్ణా నీటి బోర్డు యాజమాన్యం ఆంధ్రాకు సూచించింది. దీంతో అన్నదాతలలో నిరాశ వ్యక్తమవుతోంది. సుమారు రూ.6020 కోట్ల నిర్మాణ అంచనాలతో ప్రాజెక్టు నిర్మాణం చేయాలని 2016లోనే అప్పటి, ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబు సంకల్పించారు. ఈ పథకం నిర్మాణంతో పల్నాడులోని భూములు సస్యశ్యామలం అవుతాయని రైతులు ఆనందం వ్యక్తం చేశారు. సుమారు 9.61 లక్షల ఎకరాలు స్థిరీకరణలోకి వస్తుంది. ఈ పథకం రెండు విభాలుగా చేసిన ప్రభుత్వం ఒక విభాగాన్ని అప్పట్లో నవయుగ%-%ఆర్‌విఆర్ సంస్థ చేజిక్కించుకుంది. అదే విధంగా మరో టెండరును మేఘా సంస్థ కైవసం చేసుకుంది. దీనికి సంబంధించి 2020 ఏప్రిల్ మాసం జలవనరుల శాఖ ప్రత్యేక కార్యదర్శి జీఓ కూడా విడుదల చేశారు. అయితే నదుల అనుసంధాన ప్రక్రియ కేంద్రం కొన్ని అభ్యంతరాలను వ్యక్తం చేసిన నేపథ్యంలో గోదావరి జలాలను మళ్ళించే క్రమంలో ఇతర రాష్ట్రంతో ఇబ్బందులు లేకుండా చూడాలని ఆదేశించింది. దీంతో బనకచర్ల, పెన్నా నదులకు సంబంధించిన వివరాలను అందజేయాలని వ్యాప్కోస్ సంస్థకు అప్పజెప్పిన విషయం విధితమే. ఈ నేపథ్యంలో నదుల అనుసంధానంతో పల్నాడు జిల్లాలోని 7 నియోజకవర్గాలతో పాటుగా, పక్రాశం, గుంటూరు జిల్లాలోని కొన్ని నియోజకవర్గాలలో సుమారు 79 గ్రామాలులో నీటి ఎద్దడి లేకుండా ఉంటుందని అంచనా వేశారు. ఆయా మండలాలలో గ్రామాలలో తాగు, సాగునీటి ఇబ్బందులు లేకుండా పోతాయి. అదే విధంగా 9.61 లక్షల ఎకరాలు స్థిరీకరణ జరుగుతుందన్న భావనతో ప్రాజెక్టుకు అంకురార్పణ చేశారు. ఇలా ప్రతిపాదనలు తీసుకొస్తున్న తరుణంలో తెలంగాణా, ఆంధ్రప్రదేశ్ మధ్య నీటి వాడకం విషయంలో తలెత్తున్న వివాదంతో కేంద్రం జోక్యం చేసుకుంది. బచావత్ ట్రిబ్యునల్ అని కాకుండా మొత్తం ఓకే గొడుగు కిందకు తీసుకువచ్చింది. చుక్క నీరు వాడుకోవాలన్నా కొత్తగా ఏర్పాటు చేసిన బోర్డు అనుమతి తీసుకోవాలని కేంద్రం తేల్చి చెప్పడంతో రెండు రాష్ట్రాలకు నోట్లో వెలక్కాయ పడ్డట్లుగా మారింది. దీంతో ప్రాజెక్టు విషయంలో నీలినీడలు కమ్ముకున్నాయి. అయితే వృధాగా పోతున్న గోదావరి వినియోగించుకోవాలన్న లక్ష్యంతో సుమారు 210 టీఎంసీల నీటిని నిల్వ చేయాలని ఏపీ ప్రభుత్వం భావించింది. ఇది ఇలా వుండగా, ప్రాజెక్టులోని రెండవ భాగం నిర్మాణం పూర్తయితే ప్రకాశం జిల్లాలోని కనిగిరి, దర్శి నియోజకవర్గాలలో సుమారు 2 లక్షల ఎకరాలు సాగులోకి రానున్నాయి. కాగా ప్రాజెక్టు నిర్మాణంపై అనేక అంచనాలతో తయారవుతున్న క్రమంలో కేంద్రం రెండు రాష్ట్రాలను దెబ్బకొట్టిందన్న భావన వ్యక్తమవుతోంది.




DR.K.ATCHUTA RAO
MANAGING DIRECTOR

KANCHARLA MEDIA GROUP
BEYOND MEDIA, INTO HEARTS

సంబంధిత ఉద్యోగాలు

- మార్కెటింగ్ టీమ్ లీడర్స్
- మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్
- జిల్లా బ్యూరోలు
- స్టాఫ్ రిపోర్టర్‌లు
- స్ట్రింగర్స్/రూరల్ రిపోర్టర్స్
- సర్క్యులేషన్ ఇంచార్జ్ లు
- డిటిపి ఆపరేటర్స్
- సబ్ ఎడిటర్స్
- డెస్క్ ఇంచార్జ్ లు
- యాడ్ డిజైనర్స్
- కంటెంట్ రైటర్స్
- యాంకర్స్ / న్యూస్ ప్రెజెంటర్స్
- ప్రోగ్రామ్ మేనేజర్ లు
- వీడియో ఎడిటర్స్
- వీడియో గ్రాఫర్స్
- అకౌంటెంట్
- రిసెప్షనిస్ట్
- ఆఫీసు బాయ్స్

విశాఖపట్నం, విజయనగరం మరియు శ్రీకాకుళం జిల్లాలకు, ఆ జిల్లాలలోని మండలాలకు

- అనుభవం కలిగిన వారికి ప్రాధాన్యత - కొత్తవారికి అవకాశం
- స్థానికులకు ప్రాధాన్యత ఇవ్వబడును
- జీతం : రూ.10, 000/- నుండి 40, 000/- లు వరకు ( టిఏ & డిఏ లు అదనం)
- ప్రతీ ఏటా జీతం పెరుగుదల..
- ప్రతీ ఒక్కరికీ ప్రమాద బీమా మరియు ఆరోగ్య బీమా సౌకర్యం

Head Office : Plot No. 149/12, Ushodaya Junction, Beside Ushodaya Function Hall, Visakhapatnam - 530 017
Marketing Office : Leela Sundarayya Nagar, TIC Point , Land Mark: Hindi College, Sector - 3, Arilova Main Road, Visakhapatnam -530040 Contact : 8125715809 / 0891-4540746
Branches : HYDERABAD, VIJAYAWADA, TIRUPATHI
Email : marketing.kancharlamedia@gmail.com / admin@kancharlatv.com

# ఎదురుదెబ్బ!

హైదరాబాద్, మనసులోమాట) అక్టోబర్ 16:స్థానిక ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్ల అంశంపై తెలంగాణ ప్రభుత్వం దాఖలు చేసిన స్పెషల్ లీవ్ పిటిషన్(ఎస్ఎల్పీ)పై విచారణకు సుప్రీంకోర్టు నిరాకరించింది. ఈ అంశం హైకో ర్టులో పెండింగ్‌లో ఉన్నందున విచారణకు స్వీకరించలేమని అత్యున్నత న్యాయస్థానం గురువారం స్పష్టంచేసిం ది. తమ ఆదేశాలతో సంబంధం లేకుండా తదుపరి విచారణ చేపట్టాలని.. మెరిట్స్ ప్రకారం విచారించాలని హైకో ర్టుకు సూచించింది. కావాలనుకుంటే పాత రిజర్వేషన్ల ఆధారంగా స్థానిక ఎన్నికలకు వెళ్లవచ్చని పేర్కొంది. స్థాని క ఎన్నికల్లో బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పిస్తూ జారీచేసిన జీఓ 9పై హైకోర్టు విధించిన స్టేను సవాల్ చేస్తూ తెలంగాణ ప్రభుత్వం సుప్రీంకోర్టులో ఎస్ఎల్పీ దాఖలుచేసిన విషయం తెలిసిందేహైకోర్టు ఈనెల 9న జారీ చేసిన మధ్యంతర ఉత్తర్వులను సవాల్ చేస్తూ రాష్ట్ర ప్రభు త్వం 13వ తేదీన పిటిషన్ దాఖలుచేసింది. అత్యవసర పరిస్థితుల దృష్ట్యా 16, 17వ తేదీల్లో ఏదో ఒకరోజు ఈ అంశంపై విచారించాలని మంగళవారం సుప్రీంకోర్టు రిజిస్ట్రార్ ముందు మెన్షన్ చేసింది. రాష్ట్ర ప్రభుత్వం కోరి నట్లుగానే రిజిస్ట్రీ ఈ కేసును గురువారం విచారణ జాబితాలో చేర్చింది. అయితే సుప్రీంకోర్టు దీనిపై విచారణకు నిరాకరించింది. రాష్ట్ర ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌పై జస్టిస్ విక్రమ్‌నాథ్, జస్టిస్ సందీప్ మెహతాల ధర్మాసనం విచారణ జరిపింది. అంతకుముందు తెలంగాణ ప్రభుత్వం తరపు న్యాయవాది అభిషేక్ సింఘ్వీ వాదనలు వినిపిస్తూ.. 'రిజర్వేషన్లు నిర్ణయించుకునే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి ఉందితెలంగాణ బీసీ బిల్లులకు రాష్ట్ర పతి, గవర్నర్ ఆమోదం ఇవ్వలేదు. అసెంబ్లీలో అన్ని రాజకీయ పార్టీలు బీసీ రిజర్వే షన్ల బిల్లుకు ఆమోదం తెలిపాయి. శాస్త్రీయంగా కుల సర్వే నిర్వహించాం. డేటా బేస్ ఆధారంగా రిజర్వేషన్లు నిర్ణయించుకోవచ్చని ఇందిరా సహాని కేసులో సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. దేశంలో ఎక్కడా లేనివిధంగా పకడ్బందీగా సర్వే నిర్వహించాం. గవర్నర్ బిల్లు పెండింగ్‌లో పెట్టడం వల్ల ఈ పరిస్థితి వచ్చిం ది. ఏకాభిప్రాయంతో ఆమోదించిన బిల్లును పెండింగ్‌లో పెట్టారు. బిల్లును ఛాలెంజ్ చే యకుండా, బిల్లు ద్వారా విడుదల చేసిన జీ వోను సవాల్ చేశారు. రిజర్వేషన్లను పెం చుకునే సౌలభ్యం ఇందిరా సహాని కేసులో తొ మ్మిది మంది న్యాయమూర్తుల రాజ్యాంగ ధర్మాసనం తీర్పు ఇచ్చిందిసుప్రీంకోర్టు వి ధించిన ట్రిపుల్ టెస్ట్ కండిషన్ రాష్ట్ర ప్రభు త్వం అమలుచేసింది. డెడికేటెడ్ కమిషన్ ద్వారా సర్వే జరిపి ఎంపరికల్ డేటా సేకరించింది. కమిషన్ సిఫారసు ప్రకారం రిజర్వే షన్లు నిర్ణయించాం. బీసీ జనాభా డేటా ఆధారంగానే బీసీల రిజర్వేషన్లు పెం చాం. ఇంటింటికి తిరిగి సామాజిక ఆర్థిక కుల సర్వే నిర్వ హించాం. సమగ్రంగా, సాంకేతికంగా సర్వే జరిపాం. అన్నివర్గాలతో విస్తృ త సంప్రదింపులు జరిపాం. ఇండియాలో ఎక్కడా లేని విధంగా ఈ సర్వే నిర్వహించాం. దీనిపైన స్టే ఎలా విధిస్తారు?. హైకోర్టు మ ధ్యంతర తీ ర్పులో ఎలాంటి సహేతుక కారణాలు లేవు. ఎంపరికల్ డేటా ద్వారా ట్రిపు ల్ టెస్ట్ నిర్వహించి రిజర్వేషన్లు పెంచుకోవచ్చని సుప్రీం కోర్టు గతంలో తీర్పు చెప్పింది' అని అన్నా రు. ధర్మాసనం జోక్యం చేసుకుని.. ఎస్టీ ప్రాం తాలలోనే రిజర్వేషన్ల పెంపుకు మినహాయింపులు ఉన్నాయి కదా? అని ప్రశ్నించింది.ప్రతివాది మాధవరెడ్డి తరపు లాయర్ వాదనలు వినిపిస్తూ.. రిజర్వేషన్లు 50 శాతానికి మించి ఉండకూడదని సుప్రీంకోర్టు అనే క సందర్భాల్లో స్పష్టంచేసిందన్నారు. షె డ్యూల్ ఏరియా, గిరిజన ప్రాంతాలలో మా త్రమే 50 శాతానికి మించి రిజర్వేషన్లు పెం చుకునేందుకు అనుమతి ఉందని చెప్పారు. జనరల్ ఏరియా లలో రిజర్వేషన్లను 50 శా తానికి మించి పెంచడానికి వీలులేదు అ న్నారు. తెలంగాణలో అలాంటి షెడ్యూల్ ఏరియాలు లేవని పేర్కొన్నారు. కృష్ణమూర్తి కేసులో సుప్రీంకోర్టు ఇదే తీర్పు వెల్లడించిందని తెలిపారు. మ హారాష్ట్ర, మధ్యప్రదేశ్‌లో కూడా సుప్రీంకోర్టు రిజర్వేషన్ల పెంపును తిరస్కరించిందన్నారు. ట్రిపుల్ టెస్ట్‌లో కూడా 50 శాతానికి మించి రిజర్వేషన్ ఉండదని చెప్పారు.

# మావోయిస్టుల లొంగుబాటు.. పెద్ద విజయం

న్యూఢిల్లీ, (మనసులోమాట) అక్టోబర్ 16: మొ న్న మహారాష్ట్ర.. నిన్న ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల్లో రెండు రోజుల వ్యవధిలోనే 258 మంది మావోయి స్టులు అజ్ఞాతం వీడి జనజీవన స్రవంతిలో కలవడం కేంద్ర ప్రభుత్వానికి పెద్ద విజయమని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా సంతో షం వ్యక్తం చేశారు. తీవ్రవాద అంతానికి కేంద్రం చేస్తున్న ప్రయత్నాలకు ప్రస్తుత ఫలితాలు ప్రతిబింబాలని ఆయన అభివర్ణిం చారు. మావోయిస్టు పార్టీ అగ్రనేతలు ఆయుధాలు వీడి ఉద్యమ సహచరులతో కలిసి జనజీవన స్రవంతిలో కలుస్తుండడంపై 'ఎక్స్' వేదికగా కేంద్ర హోంమంత్రి అమిత్‌షా స్పందించారు.ఇంకా తీవ్రవాద మా ర్గంలో కొనసాగుతున్న వారు కూడా జనజీవన స్రవంతిలో కలవాలని హోంమంత్రి పిలుపునిచ్చారు. మా ప్రభుత్వ విధానాలు స్పష్టంగా ఉన్నాయని పేర్కొంటూ.. లొంగిపోయే మా వోయి స్టులను స్వాగతిస్తామని.. ఉద్యమబాటలోనే పయని స్తామనుకునే వారు భద్రతా దళాల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. మావోయిస్టులను సమూలంగా నిర్మూలిస్తామని తెలిపారు. ఒకప్పు డు వామపక్ష తీవ్ర వాద స్థావరాలుగా ఉన్న ఛత్తీస్‌గఢ్‌లోని అబూజ్‌మడ్.. ఉత్తర బస్తర్‌లను తీవ్రవాద రహిత ప్రాంతాలుగా ప్రకటించడం తనకెంతో ఆనందంగా ఉందని పేర్కొన్నారు. ప్రస్తుతం దక్షిణ బస్తర్‌లో కొంత మావోయిస్టుల జాడ ఉందని, త్వరలోనే వారికి భద్రతా దళాలు సరైన రీతిలో సమాధానం చెబుతాయని పేర్కొన్నారు.

# గుజరాత్ మంత్రివర్గం రాజీనామా

న్యూఢిల్లీ, (మనసులోమాట) అక్టోబర్ 16: గుజరాత్ ప్రభుత్వంలో ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్ మినహా మంత్రులంతా గురువారం రాజీనామా చేశారు. మంత్రివర్గం పునర్వ్య వస్థీకరణకు అనుకూలంగా వారు ఈ నిర్ణయం తీసుకున్నారు. శుక్రవారం మధ్యా హ్నం నూతన క్యాబినెట్ కొలువుదీరనున్నట్టు సమాచారం. ఈ మేరకు సీఎం భూపేంద్రపటేల్ నివాసంలో నేతలంతా భేటీ అయ్యారు. ఈ సమావేశానికి బీజేపీ జాతీయ ప్రధానకార్యదర్శి సునీల్ బన్సల్ హాజరయ్యారుభూ పేంద్రపటేల్, సునీల్ వన్సల్ ప్రతి మంత్రిని విడివిడిగా కలిశారు. రాజీనామా అడిగే ముందు అగ్రనాయకత్వం నిర్ణయాన్ని చెప్పారని, అనంతరం ఆ రాజీనామాలను సీఎం ఆమోదించారని సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి. గుజరాత్ అసెంబ్లీ సభ్యుల సంఖ్య 182. నిబంధన ప్రకారం.. 27 మంది వరకు లేదా అసెంబ్లీ సభ్యుల సంఖ్యాబలంలో 15 శాతం మంత్రులను చేసుకునే వీలుంటుంది.

# పటాకుల ధరలు పెంచిన దుకాణదారులు

నిర్మల్, (మనసులోమాట) అక్టోబర్ 16: నిర్మ ల్ జిల్లా కేంద్రంలో తాత్కాలికంగా ఏర్పాటు చేస్తున్న పటాకుల దందా కొందరికి కాసులు కురిపిస్తుంది. దీపావళి పండుగ నేపథ్యంలో పటాసులను అమ్ముకునేందుకు మునిసిపల్ శాఖ ద్వారా నిర్వహించిన టెండర్లు నలుగురు సిండికేట్ గా ఏర్పడి అక్రమాలకు తెర లేపారు. నిర్మల్ పట్టణంలోని ఎన్టీఆర్ మినిస్ట్రీలో పటాసులను అమ్ముకునేందుకు ఏర్పాటుచేసి దుకా ణాల టెండర్లు పెద్ద ఎత్తున అక్రమ దందా నడుస్తున్న సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదు.పట్టణంలో పటాసుల విక్రయా నికి ఇద్దరికీ మాత్రమే లైసెన్సు ఉండగా తాత్కాత్రిక లైసెన్స్‌ల జారీ ప్రభుత్వ అనుమతులు పటాసుల దుకాణం షెడ్లు ఏర్పాటు ఫైర్ సేఫ్టీ తదితర పనుల కోసం మున్సిపల్ శాఖ టెండర్లను వేసింది. పట్టణంలోని నారాయణరెడ్డి మార్కెట్ శాస్త్రి నగర్ బుధవార్ పేట్ర కాలనీ చెందిన నలుగురు వ్యక్తులు సిండికేట్‌గా ఏర్ప డి ఒక్కొక్క దుకాణానికి 23,400 టెండర్లు దక్కించుకున్నారుగత ఏడాది 16 లక్షల మాత్ర మే ఉండగా ఈసారి ఏడు లక్షలు 7, అదనంగా టపాసుల దుకాణాలపై భారం మోపడంతో సీజనల్ వ్యాపారం చేసే చిన్న చిన్న వ్యాపారు లు తీవ్రంగా నష్టపోతున్నారు. పట్టణంలో ఎన్టీఆర్ మినీ స్టేడియంలో 60 దుకాణాలకు అను మతి ఇచ్చారు.రేకుల షెడ్లు తాత్కాలిక దుకాణాలను ఏర్పాటు చేసి ఫైర్ సేఫ్టీ మున్సిపల్ అనుమతులు అగ్నిమాపక అనుమతులు రెవి న్యూ పోలీస్ శాఖ అనుమతుల పేరుతో సదరు వ్యాపారులు పటాసుల దుకాణాల వద్ద నుంచి అధిక మొత్తంలో వసూలు చేస్తున్న సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదవారు నిర్ణయించిందే ధర.. నిర్మల్ జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ లో టపాసుల దుకాణాల నిర్వహణ నిబంధనలు గాలికి వదిలి నిధుల దోపిడీ లక్ష్యంగా అటు కాంట్రాక్టర్లు అధికారులు వివరించిస్తున్న తీరుపై పట్టణ ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఒకవైపు టపాసుల ధరలు పెరిగిన నేపథ్యంలో వ్యాపా రం అంతంత మాత్రమే ఉంటున్న తరుణంలో దుకాణాల నిర్వహణలో వారు నిర్ణయించిందే ధర అనే రీతిలో కొనసాగుతున్న అధికారులు వాటిపై ప్రత్యేక దృష్టి పెట్టకపోవడంపై విమర్శలు వినవస్తున్నాయిటెండర్లు దక్కించుకున్న వారు తాత్కాలిక షెడ్లు ఏర్పాటు చేసి లైసెన్సుల జారీ ఇతర మౌలిక సదుపాయాల కల్పనకు అయ్యే ఖర్చు ఒక్కొక్క దుకాణానికి పదివేలకు మించి కానప్పటికీ 23,400 వసూలు చేయడంపై ఉపాధి పొందుతున్న చిరు వ్యాపారులు ఆందోళన చెందుతున్నారు. దుకాణాల ఏర్పా ట్లు డబ్బులు వసూలు చేస్తున్న టెండర్ దారు లు కనీస మౌలిక సదుపాయాలు కల్పించడం లేదునిబంధనల ప్రకారం జనావాసాల కు దూరంగా దుకాణాలు ఏర్పాటు చేయాలి దుకాణాల మధ్య మీటర్ వెడల్పు ఎడబాటు ఉంచాలి. ఫైర్ సేఫ్టీ పరికరాలను అందుబాటులో ఉంచాలి ఇసుక ఏర్పాటు చేయాలి. ప్రమాదాలు జరగకుండా జాగ్రత్త పాటాన్నించాలి. పార్కింగ్ స్థలం ఉండాలిలైసెన్సు ఉన్న దుకాణాల నుంచి పటాకులు కొనుగోలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలి. గోదాములు ఊరు బయట ఏర్పాటు చేసుకోవాలి. కానీ ఈ నిబంధనలు ప్రతి ఏటా ఎక్కడ అమలు కాకపోయినా పోలీసు రెవెన్యూ మున్సిపల్ ఫైర్ సేఫ్టీ అధికారులు నిబంధన అమలుపై కఠిన చర్యలు తీసుకోకపోవడంపై విమర్శలు వినవస్తున్నాయి డిపార్ట్మెంట్ల పేరుతో అక్రమాలునిర్మల్ పట్టణంలో టపాసుల దుకాణం కేటాయింపులో అక్రమాలు జరుగుతున్నట్టు ఆరోపణలు ఉన్నాయి. కొందరు లైసెన్సులు లేకుండానే రాజకీయ పలుకుబడిని ఉపయోగించి అక్రమంగా దుకాణాలు పెడుతున్న అధికారులు పట్టించుకోవడం లేదు. దుకాణా ల కోసం టెండర్లు దక్కించుకున్న నలుగురు దుకాణాల నిర్వహణకు వ్యాపారానికి ఎలాంటి ఇబ్బంది లేకుండా ఉండాలంటే డిపార్ట్మెంట్ అధికారుల పేరుతో అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారన్న విమర్శలు వినవస్తున్నాయిదుక ాణందారుడు తాము డిమాండ్ చేసిన నగదు చెల్లిస్తే సరి లేదంటే మున్సిపల్ అగ్నిమాపక పోలీసులకు సమాచారం అందించి ఆ దుకాణాన్ని సీజ్ చేసే విధంగా వెనుక ఉండి ప్రోత్సహిస్తున్నారని విమర్శలు వినవస్తున్నా యి. పటాసుల దుకాణం వద్ద ఎలాంటి నిబంధనలు లేకపోయినా అధికారులు వాటి జోలికి వెళ్లకపోవడంపై భారీ ఎత్తున లోపాయికర ఒప్పందాలు ఉన్నట్టు చిరు వ్యాపారులే పేర్కొంటున్నారు. ఈసారి దుకాణాల నిర్వహణకు 7 లక్షల రుసుమును పెంచడం వల్ల వ్యా పారం చేసే వారు ఆందోళన చెందుతున్నారుఈ భారాన్ని వినియోగదారులపై రుద్ది ఎందు కు వారు సిద్ధం కావడంతో ఈసారి టపాసుల రేట్లు 20% పెరిగినట్టు కొందరు చెబుతున్నా రు. ఇప్పటికే కొందరు తమిళనాడు మహారాష్ట్ర తదితర ప్రాంతాల నుంచి తపాసులను హోల్సే ల్ రూపంలో కొనుగోలు చేసి ఇక్కడ విక్రయించేందుకు సిద్ధమవుతున్న తీరుణంలో పోలీసు రెవెన్యూ ఫైర్ మున్సిపల్ శాఖలు ఈ అక్రమా ల నిర్వహణపై ప్రత్యేక దృష్టి పెట్టి చర్యలు తీసుకోవాలని వినియోగదారులు కోరుతున్నారు.

# దేశాభివృద్ధికి ఏపీ కీలకం

**మొదటి పేజీ తరువాయి**

వ్యాప్తంగా పలుచోట్ల నిర్మించిన,నిర్మించబోతున్న రూ. 13,429 కోట్ల విలువైన ప్రాజెక్టులకు మోదీ వర్చువల్‌గా ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. ఆ తర్వాత సభలో ప్రసంగించిన మోదీ కీలక వ్యాఖ్యలు చేశారు. దేశాభివృద్ధిలో ఏపీ అభివృద్ధి ఎంతో కీలకమని, ఏపీ అభివృద్ధికి రాయలసీమ అభివృద్ధి ఎంతో కీలకం అని మోదీ అన్నారు. ఈ ప్రాజెక్టులతో సీమ డెవలప్ అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఆత్మగౌరవం, సంస్కృతికి నిలయంగా, సైన్స్, ఆవిష్కరణల కేంద్రంగా ఆంధ్రప్రదేశ్ ఉందని కొనియాడారు. ఏపీలో ఎన్నో అవకాశాలున్నాయని, వాటిని అందిపుచ్చుకునే యువతకు అపారశక్తి ఉందని అన్నారు. ఆంధ్రప్రదేశ్ ను స్వాభిమానం, సంస్కృతిల భూమిగా మోదీ అభివర్ణించారు. ఇది విజ్ఞానశాస్త్రం ఆవిష్కరణల కేంద్రం అని అన్నారు. ఈ రోజు స్వచ్ఛ శక్తి నుంచి సంపూర్ణ శక్తి ఉత్పత్తి వరకు భారత్ ప్రతి రంగంలో కొత్త రికార్డులను సృష్టిస్తోందని తెలిపారు. దేశవ్యాప్తంగా మల్టీ-మోడల్ మౌలిక వసతులు వేగంగా అభివృద్ధి చెందుతున్నాయన్నారు. గ్రామాల నుంచి నగరాలకు, నగరాల నుంచి పోర్టుల వరకు కనెక్టివిటీపై తాము బలంగా దృష్టి సారిస్తున్నామన్నారు ప్రధాని మోదీ.

**శ్రీశైలంలో మల్లన్న దర్శనం ..**

కర్నూలు పర్యటనకు వచ్చిన ప్రధాని నరేంద్ర మోదీ శ్రీశైలం క్షేత్రాన్ని దర్శించుకున్నారు. అర్చకులు, ఆలయ అధికారులు ఆయనకు లాంఛనంగా స్వాగతం పలికారు. భ్రమరాంబ, మల్లికార్జున స్వామివారికి మోదీ పూజలు చేశారు. మల్లికార్జునస్వామికి పంచామృతాలలో రుద్రాభిషేకం, భ్రమరాంబదేవికి ఖడ్గమాల, కుంకుమార్చన పూజలు చేశారు. ప్రధానితో పాటు ఏపీ సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ స్వామి, అమ్మవార్లను దర్శించుకున్నారు. శ్రీశైలం మల్లికార్జున స్వామి ఆశీస్సులు పొందారు.

**శక్తివంతమైన నాయకత్వం..**

సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ల రూపంలో ఏపీకి శక్తిమంతమైన నాయకత్వం ఉందని ప్రధాని మోదీ కితాబిచ్చారు. ఏపీకి కేంద్ర ప్రభుత్వం పూర్తి మద్దతు ఉంటుందని భరోసానిచ్చారు. డబుల్ ఇంజన్ సర్కారు వల్ల 16 నెలలుగా ఏపీ శరవేగంగా అభివృద్ధి చెందుతోందని అన్నారు. ఓ వైపు ఢిల్లీ, మరోవైపు అమరావతి అభివృద్ధి పథంలో దూసుకుపోతున్నాయని హర్షం వ్యక్తం చేశారు. 2047 నాటికి వికసిత్ భారత్ సాధిస్తామని, 21వ శతాబ్దం..140 కోట్ల మంది భారతీయుల శతాబ్దం అని అన్నారు.

శివాజీ స్ఫూర్తి కేంద్రాన్ని సందర్శించిన ప్రధాని

కర్నూలు పర్యటనలో ఉన్న ప్రధాని నరేంద్ర మోదీ శ్రీశైలంలో శివాజీ స్ఫూర్తి కేంద్రాన్ని సందర్శించారు. రాజ దర్బార్ గోడలపై ఛత్రపతి శివాజీ జీవిత చరిత్రను తెలిపే శిల్పాలను ఆసక్తిగా పరిశీలించారు. అక్కడ శివాజీ విగ్రహం వద్ద నమస్కరించారు. శివాజీ దర్బార్ హాల్, ధ్యాన మందిరాలను పరిశీలించారు. ధ్యానముద్రలో ఉన్న శివాజీ, అమ్మవారి విగ్రహాలను దర్శించుకున్నారు. అమ్మవారి విగ్రహానికి భక్తిశ్రద్ధలతో పుష్పాలను సమర్పించారు. ప్రధానితో పాటు చంద్రబాబు , డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ శివాజీ స్ఫూర్తిని కేంద్రానికి వెళ్లారు. ఈ కేంద్రం నిర్వహణ బాగుందని ట్రస్టు నిర్వాహకులకు ప్రధాని మోదీ అభినందించారు. అక్కడి నుంచి భ్రమరాంబ గెస్ట్‌హౌస్‌కు వెళ్లారు. బీహార్‌లో ఎన్డీఏ విజయావకాశాల గురించి చంద్రబాబు నాయుడు గారు స్వచ్ఛమైన హిందీలో మాట్లాడం ద్వారా అనేక మంది ఎన్డీఏ కార్యకర్తల హృదయాలను గెలుచుకోవడమే కాకుండా 'ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్' పట్ల లోతైన నిబద్ధతను కూడా చూపించారు అంటూ ప్రధాని మోదీ తన ఎక్స్ ఖాతాలో పేర్కొన్నారు.

# నదుల అనుసంధానానికి నీలినీడలు..!

**మొదటి పేజీ తరువాయి**

సజ్జన్నం తినే స్థాయి నుంచి వరి అన్నం తినే స్థాయికి వచ్చారు. లక్షల ఎకరాలు సాగులోకి వచ్చాయి. సాగర్ రాకతో వాణిజ్య పంటలు కూడా పండాయి. ఈ నేపథ్యంలో నాగార్జున సాగర్ నిర్మాణంతో పులకించి పోయిన పల్నాడు వాసులకు తిలాపాపం..తలాపిడికెడు అన్న చందంగా పాలకులు, అధికార యంత్రాంగం చేసిన పొరపాట్ల కారణంగా గత మూడు దశాబ్దాలుగా తాగు, సాగునీటి తిప్పలు పడుతున్నారు. సాగర్ కుడి కాల్వ ద్వారా 11 లక్షల ఎకరాలు మాత్రమే తీసుకున్న అధికారులు భవిష్యత్తు పరిణామాలను పరిగణలోకి తీసుకోకపోవడంతో సాగునీటి తిప్పలు ఏర్పడ్డాయి. ఉమ్మడి గుంటూరు, ప్రకాశం జిల్లాలలో సుమారు 11 లక్షల ఎకరాలను స్థిరీకరణ చేస్తే, ఆ తరువాత సాగులోకి మరో 50 శాతం అంటే సుమారు 5 లక్షల ఎకరాలు స్థిరీకరణ జరగాల్సి ఉంది. దీంతో కాలువ చివరి భూములకు నీరు అందకపోవడంతో అన్నదాతలు ప్రతియేటా ఆందోళన చేయాల్సిన దుస్థితి దాపురించింది.

కృష్ణా నదిపై ఎత్తిపోతల పథకాలు నిర్మాణం..

సాగునీటి తిప్పలు వస్తున్నాయని భావించిన ప్రభుత్వం కృష్ణా నదిపై ఎత్తిపోతల పథకాలు నిర్మించడానికి తయారవుతోంది. ఇప్పటికే గురజాల నియోజకవర్గంలో కృష్ణానది నుంచి ఎత్తిపోతల పథకానికి శ్రీకారం చుట్టినట్లుగా సమాచారం. దాని సర్వే కోసం రూ.50 లక్షలు ప్రభుత్వం మంజూరు చేసింది.

వరికపూడిశెల నిర్మాణం అటకెక్కినట్టేనా..?

70 ఏళ్ళ పల్నాడు వాసుల స్వప్నం వరికెపూడిశెల సాకారమవుతుందని ఆనందంలో ఉన్న పల్నాడు వాసులకు మరో నీలి నీడలు ఆవహిస్తున్నాయని అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం పల్నాడు ప్రజల వరప్రసాధినిగా భావిస్తున్న వరికెపూడిశెలపై దృష్టి పెట్టాలని కోరుతున్నారు. వరికెపూడిశెల ప్రాజెక్టు రావడానికి అహర్ని శలు శ్రమించిన నర్సరావుపేట పార్లమెంటు సభ్యులు శ్రీకృష్ణదేవరాయలును బనకచర్ల వద్ద ప్రాజెక్టు నిర్మాణం జరిగే

# నరకానికి బోర్డు.. ఈ రోడ్డు!

మణుగూరు, : గత వారంలో సుదీర్ఘంగా కురిసిన వర్షాలకు మణుగూరు, భద్రాద్రి పవర్ ప్లాంట్ రహదారి మృత్యు మార్గంగా మారింది. బిటిపిఎస్ బొగ్గు రవాణా చేసే టిప్పర్లు మితిమీరిన వేగంతో వస్తుండడంతో ద్విచక్ర వాహన, ఆటో చోదకులు బెంబేలెత్తుతున్నారు. మరోవైపు పలు చోట్ల రహదారిపై పడిన గుంతల్లో నీరు, బురద చేరి చెరువులను తలపిస్తున్నాయి. మణుగూరు సీఎస్పీ ఇసుక బంకర్ నుంచి బయ్యారం క్రాస్ రోడ్డు వరకు ప్రధాన రహదారి చాలా వరకు ఛిద్రమైంది. దీంతో వాహనాల రాకపోకలు సాగించడం కష్ట తరమవుతోంది. రామానుజారం, విజయ నగరం, చుక్కుడుగుంట ప్రాంతాల్లో పడ్డ గోతులు పొంచి ఉన్న ప్రమాదాలకు నిలువుటద్దంగా దర్శనమిస్తున్నాయినిత్యం బీటీపీఎస్కు బొగ్గు లారీలు, మణుగూరు నుంచి పినపాక మండలాలకు ఆటోలు, వేలాది సంఖ్యలో ద్విచక్రవాహనాలు, కార్లు, బస్ లు రాకపోకలు సాగిస్తుంటాయి. ఎప్పుడు ఏ ప్రమాదం ఈ ప్రధాన రహదారిపై జరుగుతుందోనన్న ఆందోళన ప్రయాణికుల్లో నెలకొంది. గుంతలమయమైన రోడ్డుపై ప్రయాణించడం నరకంగా ఉందని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఫలితంగా వాహనదారులు జారిపడి గాయాలపాలవుతున్నారు. ఆర్ టి సి బస్సులు, లారీలు, ఆటోలు ఈ రోడ్డు లో ప్రయాణంచేయడంతో ఊయాల, జంపాల అనే సామెత గుర్తుకొస్తుంది. ప్రయాణికుల ఇబ్బందులపై విజయక్రాంతి కథనం.ప్రయాణం నరకం.. నిత్యం రక్తసిక్తబీటీపీఎస్ నుంచి మణుగూరుకి వెళ్లే 12 కిలోమీటర్ల రహదారిపై ఏర్పడిన పెద్ద గుంతలతో వాహన దారులు ఇబ్బందులు పడుతున్నారు.



ఒకవైపు లారీల దుమ్ము, మరోవైపు పెద్ద పెద్ద గుంతలతో వాహన దారుల పరిస్థితి వర్ణనా తీతంగా మారింది. అధికారుల నిర్లక్ష్యం, ప్రజాప్రతినిధుల అలసత్వం కారణంగా రహదారి అడుగ డుగునా గుంతలు పడి మరి దారుణంగా మారిపోయింది. ఈ రోడ్డు మార్గం గుండా ప్రయాణించాలంటే ప్రయాణీకులు తమ ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని ప్రయాణించాల్సి వస్తుందిరోడ్డంతా గుంతలతో దర్శనమిస్తోంది. ఒకవైపు వాయు కాలుష్యం మరోవైపు వాహన రాకపోకలతో లేస్తున్న దుమ్ముతో ప్రజలు ఉక్కురిబిక్కి రవుతున్నారు. రహదారికి రువైపులా ఉన్న ప్రజలు, వ్యాపారులు దుమ్ము, వాహన కాలుష్యంతో సహజీవనం చేయాల్సిన పరిస్థితులు దాపురించాయి. అడుగడుగునా గోతులు, మొనదేలిన రాళ్లతో మరింత రహదారి అధ్వానం మారింది. మణుగూరు నుండి బిటిపిఎస్ వరకు రహదారి పూర్తిగా గుంతలమయమై నరకానికి నకళ్లుగా మారు తుంది. రహదారిపై ప్రయాణం చేయాలంటే నరకం కనిపిస్తోందని ప్రయాణికులు పేర్కొంటున్నారు. అడుగడున పెద్ద పెద్ద గుంతలు ఉండటంతో నడుములు విరుగుతున్నాయని వాహనదారులు పేర్కొంటున్నారుబాగు చేయండి మహాప్రభో.రహదారి గోతులమయంగా ఉందని వాహనదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తు న్నారు. దుమ్ము ధూళితో నిండి ఉండడం వల్ల రహదారి పై వచ్చే వాహనాలు కనపడక ప్రమాదాల బారిన పడుతున్నామని చెబుతున్నారు. ద్విచక్ర వాహనదారులు ఈ రూట్లో ప్రయాణాలు చేయాలంటే వామ్మో అంటున్నారు. బిటిపిఎస్ కి వెళ్లే బొగ్గు లారీలు అతి వేగంతో వెళ్తూ వాహ నదారులు ప్రమాదాలకు గురవు తున్నారు. ప్రయాణాలు చేయాలంటే ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని వెళ్లాల్సి వస్తుందని పలువురు వాహనదారులు ఆగ్రహిస్తున్నారు. ఈ రహదారిలో ప్రయాణించే వారు అతి జాగ్రత్తగా వాహనాలు నడపాల్సిన అవసరం ఎంతైనా ఉందని చెప్పొచ్చుమరోవైపు వాహనదారులు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి ఏ రోజు రోడ్డుపై అభివృద్ధి పనులను చేసిన దాఖలాలు లేవని ప్రజలు ప్రభుత్వ పనితీరు మీద తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తుతున్నారు. ప్రధానంగా ఈ రోడ్డు మార్గం గుండా రాత్రి సమయాల్లో ప్రయాణించాలంటే గుంత ల్లో పడి దవాఖానల పాలు కావాల్సిన దుస్థితి నెలకొంటుందని ప్రజలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు, ప్రజా ప్రతినిధులు ఇప్పటికైనా స్పందించి గుంతల మయంగా మారిన రోడ్డుకు మర మ్మతులు చేయాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# 'బడా' బకాయిలు..ఫంక్షన్ హాళ్లు, మల్టీప్లెక్స్ ఓనర్లు

నిజామాబాద్ (మనసులోమాట) అక్టోబర్ 16: నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో బడా వ్యాపారవేత్తలు, ఆస్పత్రులు, బిల్డర్లు, ఫంక్షన్ హాల్, మల్టీప్లెక్స్ ఓనర్లు, భారీ భవనాల యజమానులు బల్దియాకు పన్నులు చెల్లించడం లేదు. స్పెషల్ డ్రైవ్ పేరిట పన్నుల వసూళ్ల కై కేవలం చిన్నచితక వ్యాపారులతో పై ఒత్తిడి చేస్తూ పిచ్చుకల మీద బ్రహ్మ హస్త్రాలు వేస్తున్నారన్న ఆరోపణలు ప్రజల నుండి వస్తున్నాయిగత పాలనలో విచ్చలవిడిగా నిర్మాణాలు జరిగాయి వాటి తాలూకు ప్రశ్నించే వారి కరువయ్యారు. బడా వ్యాపారవేత్తలు కోట్లలో మళ్లీ ఆకు పనులు బకాయిలో ఉన్నారు. గత 20 25 సంవత్సరాల నుండి పన్ను చెల్లించకుండా ఎగవేస్తున్న బడాబాబుల పై నిష్పక్షపాతంగా విధులు నిర్వహించే మున్సిపల్ అధికారులు పన్నుల వసూలకై వెళ్ళినప్పుడు రాజకీయ ఒత్తిడిలతో బ్రేక్ పడగా మరికొందరు న్యాయస్థానాన్ని ఆశ్రయించి న్యాయపరమైన సాకుతో అప్పటినుండి బల్దియాకు బకాయిలను టాక్సును చెల్లించడం లేదు.వస్తువులకు వెళ్లిన అధికారులు కోర్టు వ్యవహారం కాబట్టి తామేమి చేయలేం అన్న నిస్సహాయతను వ్యక్తం చేస్తున్నారు. ఇది లో ఉండగా 35 కోట్లకు పైగా బల్దియాకు రావాల్సిన బకాయిలను వసూలు చేయడానికి చేస్తోంది. వివిధ పన్నుల రూపంలో కోట్లాది రూపాయలు బల్దియాకు రావలసి నా డబ్బులు వసూలు కాకపోవడంతో బల్దియా ఆదాయానికి గండి పడుతుందిహాలో అక్రమ కట్టడాల రెగ్యులరైజేషన్ మొటెషన్ ఇతరత్రా పన్నులు వసూలు కావలసి ఉండగా బడా




వ్యాపారులు కోర్టులో దావా వేసి పనులు చెల్లించకుండా దాట వేస్తున్నారు.గతంలో మున్సిపల్ కార్పొరేషన్ లోని కొందరు అవినీతి అధికారులు పాల్పడిన అవకతవకల వల్ల పన్ను చెల్లింపుదారులకు ఉచిత సలహాలు ఇచ్చి న్యాయపరమైన విషయమై కోట్లను ఆశ్రయించాల్సిందిగా సూచించడంతో ఈ సమస్యలు తలెత్తాయిసలహా ఇచ్చింది సాక్షాత్తు మున్సిపల్ రెవెన్యూ అధికారి కావడంతో రెక్కలు కట్టుకొని మరి కోర్టులను ఆశ్రయిస్తూ దర్జాగా వ్యాపారాలు కొనసాగిస్తున్నారు. బడా వ్యాపారస్తుల నుండి పన్నుల వసూళ్లు చేయాలంటే ప్రస్తుత బల్దియా సిబ్బందికి తలకు మించిన భారమైంది. నగరంలోని ప్రముఖ నక్షత్ర హొటల్లు 15 నుండి 20 కోట్ల మధ్యలో బల్దియాకు బకాయపడ్డాయిఇదిలా ఉండగా నగరంలోని స్థిరాస్తుల విషయమై అసెస్మెంట్ లు జరిగినప్పటికీని పన్ను చెల్లించకుండా దాటవేస్తున్న వారిని బల్దియా రెవెన్యూ అధికారులు గుర్తించారు.

# ఎయిరిండియా ప్రమాద ఘటన.. సుప్రీం కోర్టును ఆశ్రయించిన పైలట్ తండ్రి

**దిల్లీ,(మనసులోమాట) అక్టోబర్ 16:** ఈ ఏడాది జూన్‌లో అహ్మదాబాద్‌లో ఘోర విమాన ప్రమాదం చోటుచేసుకున్న విషయం తెలిసిందే. ఈ ఘటనలో 260 మంది మృతి చెందారు. ప్రధాన పైలట్ కెప్టెన్ సుమీత్ సభర్వాల్, కో-పైలట్ క్లైవ్ కుందర్ కూడా మరణించిన వారిలో ఉన్నారు. తాజాగా ఈ కేసులో న్యాయస్థానం పర్యవేక్షణలో దర్యాప్తు కోరుతూ.. సుమీత్ సభర్వాల్ తండ్రి పుష్కరాజ్ సభర్వాల్ సుప్రీం కోర్టును ఆశ్రయించారు. భారత పైలట్ల సమాఖ్య సైతం ఈమేరకు పిటిషన్ దాఖలు చేసిందిఎయిరిండియా విమాన ప్రమాదంపై ప్రాథమిక దర్యాప్తు లోపభూయిష్టంగా ఉందని పిటిషనర్లు విమర్శించారు. దర్యాప్తు బృందం ప్రధానంగా పైలట్లపైనే దృష్టి సారించిందని ఆరోపించారు. ఈ విషాదానికి దారితీసిన సాంకేతిక, విధానపరమైన అంశాలను పరిశీలించడంలో విఫలమైందన్నారు. "నివేదికలోని ఎంపిక చేసిన భాగాలను బహిర్గతం చేయడం ద్వారా వాస్తవాలను తప్పుదోవ



పట్టించడం.. ముఖ్యంగా పైలట్లను లక్ష్యంగా చేసుకోవడం వంటివి అసలైన కారణాలను గుర్తించడాన్ని కష్టతరం చేస్తాయి" అని పిటిషనర్లు పేర్కొన్నారు'విమాన ప్రమాదాల దర్యాప్తు బ్యూరో' నియంత్రణలోని దర్యాప్తు బృందం కూర్పునూ ప్రశ్నించారు. ఇందులో డీజీసీఏ, విమానయాన అధికారులే ఉన్నారని చెప్పారు. ఏ వ్యక్తి కూడా తన సొంత కేసులో న్యాయమూర్తిగా ఉండకూడదనే సహజ న్యాయ సూత్రాన్ని ఇది ఉల్లంఘిస్తోందన్నారు. పైలట్‌గా సభర్వాల్‌కు విస్తృత అనుభవం ఉందని, 30 ఏళ్ల కెరీర్‌లో ఒక్క మచ్చ కూడా లేదని ప్రస్తావించారు. ఈ నేపథ్యంలో సుప్రీం కోర్టు విశ్రాంత జడ్జి నేతృత్వంలో.. స్వతంత్ర నిపుణుల కమిటీతో న్యాయ పర్యవేక్షణలో దర్యాప్తు చేయించాలని డిమాండ్ చేశారు.మొన్న రోద్లు.. నేదు చెత్త: కిరణ్ మజుందార్ షా పోస్టు వైరల్‌జూన్ 12న అహ్మదాబాద్ నుంచి లండన్ బయల్దేరిన ఎయిరిండియా విమానం టేకాఫ్ అయిన వెంటనే కూలిపోయింది. ఈ ప్రమాదంపై ఏఏఐబీ జులైలో తన ప్రాథమిక నివేదికను విడుదల చేసింది. రెండు ఇంజిన్లకు ఇంధన సరఫరా నిలిచిపోవడంవల్లే విమానం కూలిపోయిందని పేర్కొంది. ఇంధన సరఫరాను ఎందుకు ఆపావని ఒక పైలట్ ప్రశ్నించగా.. తాను ఆపలేదని మరో పైలట్ సమాధానమివ్వడం కాక్‌పిట్ వాయిస్ రికార్డర్‌లో నమోదైందని తెలిపింది. ఇదికాస్త పైలట్ల లోపం ఉందనే ఊహాగానాలకు దారితీసింది. ఈ నివేదికను పైలట్ సంఘాలు తీవ్రంగా విమర్శించాయి. పైలట్లపై నిందలు దురదృష్టకరమని సుప్రీం కోర్టు సైతం వ్యాఖ్యానించింది.

# 170 మంది మావోయిస్టులు లొంగుబాటు..

### అమిత్ షా కీలక ప్రకటన



**దిల్లీ,(మనసులోమాట) అక్టోబర్ 16:**మావోయిస్టులకు వరుసగా భారీ ఎదురుదెబ్బలు తగులుతున్నాయి. మావోయిస్టు పార్టీకి దశాబ్దాలపాటు అత్యంత కీలక నేతగా వ్యవహరించిన మల్లోజుల వేణుగోపాల్‌రావు మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడణవీస్ ముందు లొంగిపోయిన మరుసటి రోజే మరో 170 మంది మావోయిస్టులు ఛత్తీస్‌గఢ్‌లో లొంగిపోయారు. ఈ విషయాన్ని కేంద్ర హోంమంత్రి అమిత్ షా వెల్లడించారు. ఈ మేరకు ఆయన 'ఎక్స్'లో సుదీర్ఘ పోస్టు పెట్టారు. నిన్న ఛత్తీస్‌గఢ్‌లో 27మందిబీ మహారాష్ట్రలో 61 మంది జనజీవన స్రవంతిలోకి వచ్చారన్నారు. దీంతో రెండు రోజుల వ్యవధిలో 258 మంది లొంగిపోయారన్న అమిత్ షా.. నక్సలిజంపై పోరులో ఇదో పెద్ద విజయమన్నారు. భారత రాజ్యాంగంపై తమ విశ్వాసాన్ని ప్రకటిస్తూ హింసను త్యజించాలనే వీరి నిర్ణయాన్ని అభినందిస్తున్నట్లు అమిత్ షా తెలిపారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం వామపక్ష తీవ్రవాదాన్ని అంతం చేసేందుకు చేస్తున్న ప్రయత్నాల ఫలితలను ఇది ప్రతిబింబిస్తుందన్నారు. తమ విధానం స్పష్టంగా ఉందన్న అమిత్ షా.. లొంగిపోయేవారిని స్వాగతిస్తామని.. ఇంకా తుపాకీతో ఉద్యమం కొనసాగించాలనుకొనేవారు భద్రతా దళాల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. నక్సలిజం మార్గంలో ఇంకా కొనసాగుతున్న వారు ఆయుధాలను విడిచిపెట్టి జనజీవన స్రవంతిలో చేరాలని మరోసారి విజ్ఞప్తి చేశారు. 2026 మార్చి 31 నాటికి నక్సలిజాన్ని సమూలంగా నిర్మూలించేందుకు తాము కట్టుబడి ఉన్నామని పునరుద్ఘా టించారు.ఒకప్పుడు వామపక్ష తీవ్రవాద స్థావరాలుగా ఉన్న ఛత్తీస్‌గఢ్‌లోని అబూజ్‌మడ్, ఉత్తర బస్తర్‌లు విముక్తిపొందిన ప్రాంతాలుగా ప్రకటించడం సంతోషదాయకమని తెలిపారు. ఇప్పుడు దక్షిణ బస్తర్‌లో నక్సలిజం జాడ ఉందని.. దీన్ని భద్రతా దళాలు త్వరలో తుడిచిపెడతాయని పేర్కొన్నారు. ఛత్తీస్‌గఢ్‌లో భాజపా సర్కార్ ఏర్పాడిన తర్వాత జనవరి 2024 నుంచి 2,100 మంది మావోయిస్టులు లొంగిపోగా, 1785మందిని అరెస్టు చేశారని తెలిపారు. 477 మందిని భద్రతాదళాలు నిర్మూలించాయని తెలిపారు.

# లంచం సొమ్ముతో సినిమాల్లో పెట్టుబడులు: మాజీ అధికారి బాగోతమిది..

**భోపాల్,(మనసులోమాట) అక్టోబర్ 16:** మధ్యప్రదేశ్‌లో పదవీ విరమణ పొందిన ఓ ప్రభుత్వ ఉద్యోగి ఆస్తులు చూసి అధికారులు ఖంగుతిన్నారు. అతడి ఆదాయానికి, సోదాల్లో దొరికిన సంపదకు ఏమాత్రం పొంతనలేదని గుర్తించారు. కిలోల కొద్దీ బంగారం, వెండి, నోట్ల కట్టలు, పెట్టుబడుల గురించి తెలుసుకొని ఆశ్చర్యపోయారు. మధ్యప్రదేశ్‌లో ఈ అవినీతి బాగోతం బయటపడింది లోకాయుక్త పోలీసు అధికారులు వెల్లడించిన వివరాల ప్రకారంధర్మేంద్రసింగ్ భదౌరియా మధ్యప్రదేశ్ ప్రభుత్వంలో ఎక్సైజ్ అధికారిగా పనిచేసి, రిటైర్ అయ్యాడ అతడి వద్ద ఆదాయానికి మించిన ఆస్తులు ఉన్నాయని మధ్యప్రదేశ్ లోకాయుక్త పోలీసులకు ఫిర్యాదు అందింది దాంతో ఆ మాజీ అధికారి నివాసాల్లో సోదాలు నిర్వహించారు. గ్వాలియర్, ఇండోర్‌లో అతడికి చెందిన పలు ప్రాంతాల్లో తనిఖీ చేసినట్లు లోకాయుక్త డీఎస్పీ సునీల్ తలాన్ వెల్లడించారు. రూ. 18.59 కోట్ల విలువైన స్థిర, చర ఆస్తులు ఉన్నాయని గుర్తించినట్లు



చెప్పారు. పూర్వీకుల ఇల్లుతో పాటు నాలుగు ఫ్లాట్స్, 4,700 చదరపు అడుగుల స్థలంలో మూడు అంతస్తుల ఇల్లు ఉన్నట్లు తేలింది. 4.22 కోట్ల బంగారం, 7.13 కోట్ల వెండి కడ్డీలు, ఆభరణాలు, రూ. 1.13 కోట్లు, 5వేల యూరోల నగదును స్వాధీనం చేసుకున్నారుఖరీదైన వాహనాలు, ఫర్నీచర్, చీరలు, చేతి గడియారాలు, పర్ఫ్యూమ్‌లు వారు స్వాధీనం చేసుకున్న వాటిలో ఉన్నాయి. భదౌరియా కుటుంబం సినిమాల్లో పెట్టుబడులు పెట్టినట్లు సమాచారం అందిందని తలాన్ వెల్లడించారు. ఆగస్టు 31న ఈ భదౌరియా పదవీవిరమణ చేశాడు. "అతడి 38 ఏళ్ల సర్వీసులో రెండుకోట్ల రూపాయల జీతం, భత్యం రూపంలో అందుకోవడానికి వీలు ఉంది. అతడి చట్టబద్ధ ఆదాయంతో పోలిస్తే తనిఖీల్లో బయటపడిన ఆస్తుల విలువకు పొంతన లేదు" అని పోలీసు అధికారి పేర్కొన్నారు అవినీతి నిరోధక చట్టం కింద కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నామని వెల్లడించారు.కొన్నిరోజుల క్రితం కూడా ఇలాగే ఓ విశ్రాంత ఉద్యోగి బాగోతం బయటపడిన సంగతి తెలిసిందే భోపాల్‌లో ప్రజా పనుల విభాగంలో చీఫ్ ఇంజినీర్‌గా పనిచేసి, రిటైర్ అయిన జీపీ మెహ్రా లగ్జరీ లైఫ్‌స్టైల్ వార్తల్లో నిలిచింది. ఓ అప్రకటిత ఆస్తుల వ్యవహారంలో తీగ లాగితే.. నోట్ల కట్టలు, కిలోల కొద్దీ బంగారం, వెండి లభించాయి. ఇక అతడి ఫామ్‌హౌస్‌లో దొరికిన 17 టన్నుల తేనెను చూసి వారు ఆశ్చర్యపోయారు. నర్మదాపురంలో మెహ్రాకు చెందిన ఫామ్‌హౌస్‌లో 32 అధునాతన కాటేజీలు నిర్మాణదశలో ఉన్నాయి. 17 టన్నుల తేనె లభించింది. మెహ్రా సంపద రూ.వందల కోట్లలో ఉండొచ్చని అప్పుడు లోకాయుక్త అధికారులు వెల్లడించారు.

# ఈసారి గోవా తీరంలో మోదీ దీపావళి వేడుకలు..

**దిల్లీ,(మనసులోమాట) అక్టోబర్ 16:** ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఏటా దీపావళి వేడుకలను సరిహద్దుల్లో గస్తీ కాసే జవాన్లతో కలిసి చేసుకుంటున్న విషయం తెలిసిందే. ఈసారి కూడా అదే సంప్రదాయాన్ని కొనసాగించనున్నారు. ఈ ఏడాది గోవా తీరంలోని నౌకాదళ సిబ్బందితో దీపావళి వేడుకలు చేసుకోనున్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు విశ్వసనీయ వర్గాలను ఉటంకిస్తూ ఆంగ్ల మీడియా కథనం వెల్లడించింది. పహల్గాం దాడికి ప్రతీకారంగా చేపట్టిన ఆపరేషన్ సిందూర్ లో భారత్ సాధించిన విజయాన్ని నౌకాదళ సిబ్బందితో కలిసి ప్రధాని సెలబ్రేట్ చేసుకోనున్నట్లు సదరు వర్గాలు పేర్కొన్నాయి2014లో అధికారంలోకి వచ్చినప్పటినుంచి మోదీ ఏటా సరిహద్దుల్లో సైనికులతో కలిసి దీపావళి వేడుకలు చేసుకుంటున్నారు. సైనిక దుస్తులు ధరించి.. దళాలతో ముచ్చటించి.. వారికి స్వీట్లు తినిపించి సరదాగా గడుపుతూ వారిలో స్ఫూర్తిని నింపుతున్నారు. 2014లో మోదీ తొలిసారి సియాచిన్‌లో సైనికులతో కలిసి దీపావళి వేడుకల్లో పాల్గొన్నారు2018లో దీపావళి రోజున



ఉత్తరాఖండ్‌లోని ఇండో-టిబెటన్ బోర్డర్ పోలీసులతో ముచ్చటించారు. 2022లో కార్గిల్‌లో, 2023లో చైనా సరిహద్దులోని లేప్చా (హిమాచల్‌ప్రదేశ్) సైనిక శిబిరంలో వేడుకలు చేసుకున్నారు. ఇక, గతేడాది కచ్‌లోని సర్ క్రీక్ ప్రాంతంలో విధులు నిర్వర్తిస్తున్న సరిహద్దు భద్రతా దళం, ఆర్మీ, నేవీ, వాయుసేన సిబ్బందిని కలిసి వారితో వేడుకలు చేసుకున్నారు.

# గవర్నర్ వ్యాఖ్యలను తిరస్కరిస్తూ తీర్మానం ఆమోదం

**చెన్నై (మనసులోమాట) అక్టోబర్ 16:** సిద్ధ యూనివర్శిటీ బిల్లు -2025పై గవర్నర్ ఆర్.ఎన్.రవి వ్యాఖ్యలను తిరస్కరిస్తూ గురువారం తమిళనాడు ప్రభుత్వం తీర్మానాన్ని ఆమోదించింది. బిల్లుపై గవర్నర్ వ్యాఖ్యలను తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. తమిళనాడు సిద్ధ వైద్య విశ్వవిద్యాలయం బిల్లు ఆర్థిక బిల్లు విభాగంలోకి వసుందని, రాజ్యాంగంలోని ఆర్టికల్ 207(3) ప్రకారం నిర్వచించినట్లుగా.. అసెంబ్లీలో ప్రవేశపెట్టే ముందు గవర్నర్ సిఫారసు అవసరమని స్టాలిన్ పేర్కొన్నారు. ప్రజాభిప్రాయాన్ని సేకరించి, విజ్ఞప్తులను పరిగణనలోకి తీసుకున్న తర్వాత, ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ ముసాయిదా బిల్లు రూపొందించిందని, న్యాయశాఖ, ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ మంత్రి పరిశీలించారని అన్నారు. ఆ తర్వాత బిల్లును గవర్నర్‌కి పంపినట్లు తెలిపారు.రాజ్యాంగబద్ధమైన పద్ధతిని అనుసరించి బిల్లును ఆమోదించడానికి బదులుగా గవర్నర్ బిల్లులోని నిర్దిష్టమైన నిబంధనలపై కొన్ని అభిప్రాయాలను వ్యక్తం చేశారని, బిల్లును ప్రవేశపెట్టినపుడు తన పరిశీలనలను అసెంబ్లీ



సభ్యుల దృష్టికి తీసుకురావాలని చెప్పారని ఆయన అన్నారు.

**గవర్నర్ వ్యాఖ్య రాజ్యాంగ విరుద్ధం**

"రాజ్యాంగం మరియు అసెంబ్లీ విధి విధానాలు, నిబంధనలకు విరుద్ధం. ఒక బిల్లు పరిశీలనలో ఉన్నప్పుడు.. సవరణలను ప్రతిపాదించడానికి, ఆమోదయోగ్యమైన వివరణలు ఇస్తే వాటిని ఉపసంహరించుకోవడానికి లేదా వారు ఆమోదించకపోతే ఓటును డిమాండ్ చేయడానికి అసెంబ్లీ సభ్యులకు మాత్రమే హక్కు ఉంటుంది. ఒక బిల్లును అసెంబ్లీ ఆమోదించే ముందు, దానిపై పరిశీలన సూచించే అధికారం గవర్నర్‌కు లేదు. బిల్లుపై గవర్నర్ నుండి వచ్చిన పరిశీలనను ఈ సభ ఆమోదించదు" అని స్టాలిన్"గవర్నర్ 'పరిశీలన' అనే పదాన్ని ఉపయోగించకుండా 'సముచిత పరిశీలన' అనే పదబంధాన్ని వినియోగించారు. ఇది రాజ్యాంగ విరుద్ధం. సముచితం అనే పదానికి అర్థం ఏమిటి? దాని అర్థం అసెంబ్లీ బిల్లును సరైన లేదా తగిన రీతిలో పరిశీలించాలని అర్థం. బిల్లుపై గవర్నర్ సూచన ఆమోదయోగ్యం కాదు. ఇది సభ గౌరవాన్ని అమర్యాద పరచడం. చట్టాలు చేసే అధికారం అసెంబ్లీకి మాత్రమే ఉంటుంది" అని పేర్కొన్నారు.

**సిద్ధ యూనివర్శిటీ బిల్లు-2025**

ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ మంత్రి సుబ్రమణియన్ తమిళనాడు సిద్ధ వైద్య విశ్వవిద్యాలయ బిల్లు 2025ను ప్రవేశపెట్టారు. భారతీయ వైద్యం మరియు హోమియోపతిలోని వివిధ శాఖల్లో బోధన మరియు శిక్షణ అందించడానికి చెన్నైలో తమిళనాడు సిద్ధ వైద్య యూనివర్శిటీని స్థాపించాలని ఈ బిల్లు లక్ష్యంగా పేర్కొంది.

# సిరప్ బాటిల్‌లో పురుగులు

**భోపాల్ (మనసులోమాట) అక్టోబర్ 16:** మధ్యప్రదేశ్‌లో దగ్గు సిరప్‌తో 24మంది చిన్నారుల మృతి ఘటన మరువక ముందే ఆస్పత్రిలోని యాంటీబయాటిక్ బాటిల్‌లో పురుగుల ఘటన వెలుగు చూసింది. మహిళ ఫిర్యాదు మేరకు యాంటీబ యోటిక్ మొత్తం స్టాక్‌ను సీలు చేశామని, పరీక్ష కోసం నమూ నాలను భోపాల్ ప్రయోగశాలకు పంపినట్లు అధికారులు గురువారం తెలిపారు. గ్వాలియర్ జిల్లాలోని మోరార్ పట్టణంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో ఈ ఘటన జరిగింమోరార్‌లోని ప్రభుత్వ ఆస్పత్రిలో ఒక మహిళ అజిత్రోమైసిన్ సిరప్ (ఓరల్ సస్పెన్షన్)లో పురుగులు ఉన్నాయని ఫిర్యాదు చేసినట్లు డ్రగ్ ఇన్‌స్పెక్టర్ తెలిపారు. ఆ మహిళ తీసుకువచ్చిన బాటిల్‌ను పరిశీలించామని అన్నారు. అజిత్రోమైసిన్ ఓరల్ సస్పెన్షన్ సాధారణంగా వివిధ ఇన్ఫెక్షన్లను తగ్గించేందుకు వైద్యులు సూచిస్తారని, ఈ ఔషధాన్ని జనరిక్ మరియు మధ్యప్రదేశ్‌కు చెందిన ఒక కంపెనీ తయారు చేసిందని అన్నారు. ఆస్పత్రిలో నిల్వ చేసిన కొన్ని ఔషదాల బాటిల్స్‌ను ప్రాథమికంగా తనిఖీ చేసినపుడు పురుగులు కనిపించలేదని, కానీ పరీక్షకు పంపామని అన్నారు. కొన్ని బాటిల్స్‌ను పరీక్ష కోసం భోపాల్‌లోని ల్యాబ్‌కు పంపామని చెప్పారు. ఔషదం నమూనాను కోల్‌కతాలోని సెంట్రల్ డ్రగ్ లాబరేటరీకి కూడా పంపుతామని వెల్లడించారు. మధ్యప్రదేశ్‌లోని చింద్వారా జిల్లాకు చెందిన 24 మంది చిన్నారులు కోల్డ్రిఫ్ దగ్గు సిరప్‌తో అనంతరం ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యుహెచ్‌ఒ) కోల్డ్రిఫ్, రెస్పిఫ్రెష్ టిఆర్ మరియు రీలైఫ్‌లను నాసిరకం దగ్గు సిరప్‌లు ప్రకటిస్తూ నిషేధం విధించింది.

## ఫెడరల్ కార్మికుల తొలగింపులను

# తాత్కాలికంగా నిలిపివేసిన అమెరికా జడ్జి




**వాషింగ్టన్ (మనసులోమాట) అక్టోబర్ 16:** అమెరికా షట్‌డౌన్ సమయంలో ట్రంప్ యంత్రాంగం చేపట్టిన తొలగింపులను తాత్కాలికంగా నిలిపివేయాలని బుధవారం ఫెడరల్ జడ్జి ఆదేశించినట్లు స్థానిక మీడియా తెలిపింది. తొలగింపులు చట్టవిరుద్ధమని పేర్కొంటూ కార్మిక సంఘాలు దాఖలు చేసిన వ్యాజ్యంపై శాన్‌ఫ్రాన్సిస్కోలోని జిల్లా జడ్జి సుసాన్ ఇల్‌స్టన్ తాత్కాలిక నిషేధ ఉత్తర్వును జారీ చేశారని పేర్కొంది. షట్‌డౌన్ సమయంలో సుమారు 10,000మంది ఫెడరల్ కార్మికులను తొలగించే అవకాశం ఉందని వైట్‌హౌస్ ప్రకటించిన కొద్దిసేపటికే జడ్జి ఈ ఉత్తర్వులను జారీ చేసినట్లు వాషింగ్టన్ పోస్ట్, ఇతర మీడియా సంస్థలు తెలిపాయి. ప్రభుత్వం ఫెడరల్ ఉద్యోగులను తొలగించాలని ఎలా నిర్ణయించిందని జస్టిస్ ఇల్‌స్టన్ ఆందోళన వ్యక్తం చేశారని మీడియా తెలిపింది. ఆఫీస్ ఆఫ్ మేనేజ్‌మెంట్ అండ్ బడ్జెట్ మరియు ఆఫీస్ ఆఫ్ పర్సనల్ మేనేజ్‌మెంట్ ప్రభుత్వ వ్యయంలో, ప్రభుత్వ పనితీరులో లోపాన్ని ఆసరాగా చేసుకుని, అన్ని ఖర్చులు ఆగిపోయాయని, ఇకపై వాటికి వర్తించవని భావించాయని ఆధారాలు సూచిస్తున్నాయని పోస్ట్ పేర్కొంది.సుమారు 10,000మందిని తొలగించే అవకాశం ఉందని వైట్‌హౌస్ ఆఫీస్ ఆఫ్ మేనేజ్‌మెంట్ మరియు బడ్జెట్ చీఫ్ రస్ వోట్ ఓ ఇంటర్వ్యూలో తెలిపారు. బ్యూరోక్రసీని మూసివేయడంలో దూకుడుగా వ్యవహరించాలనుకుంటున్నామని అన్నారు.

# చైనా కరెన్సీలో భారత్ చెల్లింపులు: రష్యా

**రష్యా (మనసులోమాట) అక్టోబర్ 16:** చమురు కొనుగోళ్లకు చైనా కరెన్సీ యువాన్‌లో భారత్ చెల్లింపులు చేస్తోంది. ఈ విషయాన్ని రష్యా ఉప ప్రధాని అలెగ్జాండర్ నొవాక్ వెల్లడించారు. అయితే అది స్వల్ప మొత్తంలోనేనని, ఎక్కువశాతం లావాదేవీలు రూబుల్స్‌లోనే జరుగుతున్నాయని స్థానిక మీడియా సంస్థతో మాట్లాడారు.రష్యా చమురుకు భారత్ రెండో అతిపెద్ద కొనుగోలుదారుగా ఉన్న సంగతి తెలిసిందే ( ఉక్రెయిన్‌పై రష్యా సైనిక చర్య ప్రారంభించిన తర్వాత ఈ చమురు కొనుగోళ్లు భారీగా పెరిగాయి. దాంతో రష్యాపై పాశ్చాత్య దేశాలు ఆంక్షలు విధించిన సంగతి తెలిసిందే. అప్పటినుంచి వ్యాపార లావాదేవీల కోసం ప్రత్యామ్నాయ కరెన్సీలు యువాన్, యూఏఈ దిర్హమ్ వాడకం పెరిగింది. ఇదిలాఉంటే.. సెప్టెంబర్‌లో రష్యా నుంచి చమురు కోసం భారత్ 2.5 బిలియన్ యూరోలను వెచ్చించింది. అంతకుముందు నెలతో పోలిస్తే అది 14 శాతం తక్కువ కావడం గమనార్హం.

**నయారా ఎనర్జీపై యూకే ఆంక్షలు..**

రష్యా చమురురంగం భారత్‌కు చెందిన ఇండియన్ పెట్రోలియం సంస్థ నయారా ఎనర్జీ లిమిటెడ్ లక్ష్యంగా యునైటెడ్ కింగ్డమ్ పలు ఆంక్షలు విధించింది. పుతిన్ ప్రభుత్వ ఆదాయ వనరులను దెబ్బతీసేందుకు యూకే ఈ నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు యూకే ఫారెన్, కామన్‌వెల్త్ అండ్ డెవలప్‌మెంట్ ఆఫీస్, యూకే ట్రెజరీ శాఖ సంయుక్తంగా చర్యలు చేపట్టింది. అలాగే చైనాలోని నాలుగు ఆయిల్ టర్మినల్స్, 44 ట్యాంకర్లపైనా ఆ ఆంక్షల ప్రభావం ఉంటుంది.



# ఇజ్రాయిల్ దాడిలో ముగ్గురు పాలస్తీనియన్లు మృతి



**గాజా (మనసులోమాట) అక్టోబర్ 16:** కాల్పుల విరమణ అమల్లో వున్నా ఇజ్రాయిల్ సైన్యం దాడులు కొనసాగిస్తూనే ఉంది. ఇజ్రాయిల్ సైన్యం జరిపిన దాడిలో ముగ్గురు పాలస్తీనియన్లు మరణించినట్లు మీడియా వర్గాలు గురువారం తెలిపాయి. గాజా మరియు ఈజిప్ట్ మధ్య రఫా క్రాసింగ్‌ను ప్రజల రాకపోకల కోసం తెరవడం ఆలస్యమవుతుందని ఇజ్రాయిల్ ప్రభుత్వ సంస్థ తెలిపింది. గాజా కాల్పుల విరమణ విఫలమైతే హమాస్‌ను ఓడించేందుకు 'సమగ్ర ప్రణాళిక'ను సిద్ధం చేయాలని ఇజ్రాయిల్ రక్షణ మంత్రి సైన్యాన్ని ఆదేశించినట్లు మీడియా వెల్లడించింది. హమాస్ మరో ఇద్దరు ఇజ్రాయిల్ బందీల అవశేషాలను తిరిగి ఇచ్చిందని, అయితే శిథిలాల కింద ఇప్పటికీ పూడ్చని మృతదేహాలను గుర్తించడానికి ప్రత్యేక పరికరాలు మరియు సాయం అవసరమని ఇజ్రాయిల్

# పాక్-అఫ్గాన్ సరిహద్దుల్లో మళ్లీ ఘర్షణలు

**ఇస్లామాబాద్, కరాచీ,(మనసులోమాట) అక్టోబర్ 16:** పాకిస్థాన్-అఫ్గానిస్థాన్ సరిహద్దుల్లో మరోసారి ఉద్రిక్తతలు భగ్గుమన్నాయి. ఇరు దేశాల బలగాలు బుధవారం పలుచోట్ల పరస్పరం దాడులకు పాల్పడ్డాయి. ఈ ఘర్షణల్లో 40 మందికిపైగా అఫ్గాన్ తాలిబన్లను హతమార్చామని పాక్ సైన్యం వెల్లడించింది. అనంతరం- ఇరు దేశాలూ 48 గంటల పాటు (బుధవారం సాయంత్రం 6 గంటల నుంచి) కాల్పుల విరమణను ప్రకటించాయి. తాలిబన్ల వినతి మేరకు ఈ తాత్కాలిక కాల్పుల విరమణను ప్రకటించినట్లు పాక్ చెప్పగా.. పాక్ విన్నపం మేరకే తాము అందుకు అంగీకరించామని తాలిబన్లు వెల్లడించడం గమనార్హం. బలోచిస్థాన్ ప్రావిన్సులో నాలుగు చోట్ల తాలిబన్లు ఎలాంటి కవ్వింపులు లేకుండా తొలుత దాడులకు తెగబడ్డారని, సామాన్యులనూ లక్ష్యంగా చేసుకున్నారని పాక్ సైన్యం తెలిపింది. ప్రతిగా తాము జరిపిన దాడుల్లో 20 మంది వరకూ తాలిబన్లు హతమయ్యారని, పలువురు గాయపడ్డారని వెల్లడించింది. ఈ ఘర్షణల్లో నిషేధిత తెహ్రీక్-ఎ-తాలిబన్ పాకిస్థాన్ (టీటీపీ) ముష్కరుల ప్రమేయం కూడా ఉన్నట్లు అనుమానాలు వ్యక్తం చేసింది. అఫ్గాన్ భూభాగంలోని పాక్-అఫ్గాన్ స్నేహద్వారాన్ని తాలిబన్లు ధ్వంసం చేశారని పేర్కొంది. సరిహద్దుల్లో మరికొన్ని చోట్ల కూడా వారు జరిపిన



దాడులను తాము దీటుగా తిప్పికొట్టామని.. 8 అఫ్గాన్ సరిహద్దు పోస్టులను ధ్వంసం చేశామని వివరించింది. ఈ ఘర్షణల్లో దాదాపు మరో 20 మందికి పైగా తాలిబన్లు మరణించారని తెలిపింది.

కరాచీ శివార్లలో ఘర్షణలు

కరాచీ శివార్లలోని అఫ్గాన్ బస్తీ అనే గ్రామంలో పాక్ పోలీసులు బుధవారం పలు ఇళ్లను కూల్చివేశారు. ఈ సందర్భంగా నిరసనకారులు, పోలీసుల మధ్య ఘర్షణలు చోటుచేసుకున్నాయి. దాదాపు 40 ఏళ్ల కిందట అఫ్గాన్ నుంచి వలస వచ్చినవారు ఈ గ్రామంలో ఇళ్లు నిర్మించుకున్నారని.. వారిలో అత్యధికులు ఇప్పుడు పాక్‌ను వీడటంతో కూల్చివేతలు చేపట్టామని పోలీసులు తెలిపారు.

మనసులో మాట KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక

# సంపాదకీయం

## ఒప్పందాలను గౌరవిస్తేనే అభ్యుదయం

రెండు పక్షాల వారూ పరస్పరమూ ప్రియములూ, హితములైన పనులు చేస్తూ, చేసుకున్న సంధి యొక్క నిబంధనలను, ఒప్పందాలను గౌరవించడమూ, అమలు చేయడం అవసరం. శత్రువుల వల్ల, చేసుకున్న సంధికి విఘాతం కలుగకుండా రక్షించుకోవడాన్ని 'కృతశ్లేషణం' అంటా డు, ఆచార్య చాణక్య. ఎవరితో స్నేహం చేయాలనే స్వేచ్ఛ పాలకులకు ఉంటుందే కాని పక్కన ఏ రాజ్యం ఉండాలో నిర్ణయించుకునే స్వేచ్ఛ వారికి ఉండదుఉదాహర ణకు భారతదేశానికి ప్రక్కన ఉండే దేశాలతో స్నేహం చేయాలా వద్దా నిర్ణయిం చుకునే స్వేచ్ఛ భారతదేశానికి ఉంటుందే కాని భారతదేశ సరిహద్దుల్లో ఎవరుండాలి, ఎవరుండకూడదనే స్వేచ్ఛ ఉండదు. అయితే వీలైన మేరకు పొరుగు వారితో సత్సంబంధాలు నెలకొల్పుకునే రాజ్యాలు ప్రశాంతంగా ఉండే అవకాశం ఉన్నదిరాజ్య నిర్వహణలో సమస్యలు బయటి వారితో రావచ్చు.. అంతర్గతంగా రావచ్చు. పొరుగువారితో సత్సంబంధాలు నెలకొల్పుకునే క్రమంలో ఇరు వర్గాలకు లాభసాటియైన సంధి జరగాలి. ఎదుటివా రు సంధి నియమాలు అతిక్రమిస్తే పరాక్రమాన్ని చూపాలి, అంటారు చాణక్య.అభిప్రాయ భేదాలు రెండు దేశాల మధ్య.. వ్యాపార వాణిజ్యాల అవగాహన, వ్యాపార లావాదేవీలు, వాటి నాణ్యతలు, విధించే పన్నులు, దేశ సరిహద్దులు, మానవ వలసలు, సాంస్కృతిక అవగాహనలు, రక్షణ సంబంధిత అంశాలు, ఉగ్రవాద సమస్యలు, ఆర్థికాంశాల్లో పోటీలు, నీటి వ్యవ హారాలు, వనరుల వినియోగా లు, చాలా కాలం నుంచి పరిష్కారం కాని అంశాలు.. ఇలా ఎన్నో సమస్యల వల్ల ఆయా దేశాల మధ్య తగాదాలు వచ్చే అవకా శం ఉంటుంది.వాటిని ఇరుదేశాల నాయకులు కూర్చొ ని మాట్లాడుకొని ఒప్పందాలు చేసుకోవడం, ఆ ఒప్పందాల ను గౌరవిస్తూ.. తమ అస్తిత్వాన్ని, సార్వభౌమాధికారాన్ని కాపాడుకోవడం వల్ల రెండు దేశాల ప్రజల మధ్య సయోధ్య కుదురుతుంది. శాంతి నెలకొంటుంది. అలాగే కార్పొరేట్ సం స్థల మధ్య సమస్యలు, భేదాభిప్రాయాలు రావచ్చు.. ఇతరులా సమస్యలను పెద్దవిగా చూపు తూ రెండు సంస్థల మధ్య చిచ్చురేపవచ్చు. దానితో చేసుకున్న ఒప్పందాల అమలుకు అవరోధం ఏర్పడవచ్చువీటి పట్ల అప్రమత్తంగా ఉండాలి. రెండు కార్పొరేట్ సంస్థలు సరైన అవగాహన కలిగి, స హకారం, సమన్వయం, తోడ్పాటు నందించుకోవడం వల్ల సంపద పెరగడమే కాక దే శం కూడా అభ్యుదయ మార్గంలో పయనిస్తుంది. అయితే వాటి మధ్య భావ వ్యక్తీక రణలో లోపాలు, పారదర్శకత లేకపోవ డం, అధికార లాలసత, నైతిక విలువ లు, సాంస్కృతిక పరిమితులు, ప్రభుత్వ నిర్ణయాల ప్రభావాలు..ఇలాంటివి వాటి సయోధ్యపై నకారాత్మక ప్రభావాన్ని చూపవచ్చు. వీటిని సరిగా అవగాహన చేసుకో గలిగి.. సకాలంలో పరిష్కరించుకోగలిగితే శక్తివంతమైన, నిర్మాణాత్మకమైన వ్యాపార సామ్రాజ్యాలు నిర్మించడం సాధ్యపడుతుంది. సంస్థల మధ్య అత్యాధునిక సాంకేతిక విజ్ఞానాన్ని ఇచ్చిపుచ్చుకునే సం స్కారం నెలకొని వినియోగదారునికి ఉత్త మ సేవలను అందించే అవకాశం ఉం టుందిఅంతర్గత సమస్యలదేశాల మధ్య సమస్యలను సకాలంలో పరిష్కరించుకోకుంటే.. అవి యుద్ధాలకు దారితీయవచ్చు.. సంక్షోభానికి కారణం కావచ్చు. అలాగే దేశంలో అంతర్గతంగా ఎదురయ్యే సమస్యలు దేశాన్ని అతలాకుతలం చేయవచ్చు.. శాంతిభద్రతలకు వి ఘాతం కలుగవచ్చు. ఒప్పందాలను ఉల్లంఘిస్తే పరాక్రమించడమే సమంజసం. అ లాగే ప్రగతిశీలమైన, ప్రేరణాత్మకమైన వ్యా పార సంస్థల మధ్య ఎదురయ్యే అం శాలు, సమస్యలు, భేదాభిప్రాయాలు ఆర్థి క సంక్షోభానికి దారి తీయవచ్చుఅధికార లాలసత వల్ల సంస్థల మధ్య లేదా అంతర్గతంగా ఏర్పడే భేదాభిప్రాయాల కార ణం గా పెద్దపెద్ద వ్యాపార సామ్రాజ్యాలు కూలిపోతే ఎందరో ఉద్యోగులు ఉపాధిని కో ల్పోతారు.. స్టాక్ మార్కెట్లు పతనమౌతా యి. మదుపరులు నష్టపోతారు. దేశానికి పన్నుల రూపంలో వచ్చే ఆదాయం తగ్గుతుంది. వినియోగదారుని సేవలకు అవరోధం కలుగుతుంది. ఈ విషయంలో విలువలతో వార సత్వంగా ఎదిగిన సంస్థలు అప్రమత్తంగా ఉండాలిదా దాపు 156 సంవత్సరాల చరిత్ర కలిగి, జాతీయ భా వన, సామాజిక బాధ్యత, నైతిక వర్తన, నిబద్ధత, సమన్వయత, నాణ్యత, సృజనా త్మకత, వ్యాపార విలువలకు మారు రూపంగా నిలి చిన 'టాటా' సముదా యం.. గొప్ప బ్రాండ్ విలు వ కలిగిన కార్పొరేట్ సంస్థ. ప్రపంచవ్యాప్తంగా విశ్వసనీయతకు పెట్టిం ది పేరు. ఒకే గొడుగు కింద వివిధ ఉత్పత్తులను, వివిధ విభాగాలను స్వతంత్రంగా నిర్వహిస్తూ, దాదాపు 436 బిలియన్ డా లర్లు కాపిటలైజ్డ్ వ్యాపార సామ్రాజ్యంగా, 100కు పైగా దేశాల్లో వివిధ వ్యాపారాలతో విస్తరిస్తూ 30 లిస్టెడ్ కంపెనీలు.మరికొన్ని లిస్ట్ కాని సంస్థలను నిర్వహిస్తున్న 'టాటా' సంస్థలో ప్రపంచవ్యాప్తంగా లక్షా 15 వేల కన్నా ఎక్కువమంది ఉద్యోగులు పనిచేస్తున్నారు. ఇంత పెద్ద సంస్థలో టీ కప్పులో తుఫాను లాగా.. చిన్న అంతర్గతమైన అవగాహనా లోపాలు, భేదాభిప్రాయాలు బహిరంగ చర్చలకు దారి తీశాయిమిత్రులే శత్రువులుగనిజానికి వారసత్వంగా నడుపుతున్న సంస్థల్లో చిన్న, చిన్న సమస్యలు ఎదురవ్వ డం.. అందునా బయటివారి భాగస్వా మ్య మూ కలిగిన సమయంలో సాధారణ మే. తరాలు మారినప్పుడు నాయకుల ఆలోచనలు మారుతాయి, అవగాహనలు మా రుతాయి. ప్రాధాన్యతలు మారుతాయి. బాధ్యతారాహిత్యం రెండు వర్గాల మధ్య అధికార పంపిణీకి సంబంధించిన సమస్య ను సృష్టించింది. నాయకుల మధ్య పారదర్శకత లేకపోవడం వల్ల మిత్రులను శ త్రువులుగా మారుస్తుందిపెద్ద సంస్థల అ భ్యుదయంపై ప్రజల అ స్తిత్వం అధారపడి ఉంటుంది. ప్రభుత్వాల పరపతి ఆధారపడి ఉంటుంది. అందుకే ఆ సమస్య ప్రభుత్వం జోక్యం చేసుకునేంత వ రకు వెళ్ళిందని వింటున్నాము. సంస్థ సమస్యలకు పూర్తి పరిష్కారం లభించకున్నా.. తాత్కాలిక ఉపశమనం ల భించింది. అంతర్గత సమస్యల ను సానుకూలంగా సంస్థయే పరిష్కరించుకోవాలని ప్రభుత్వ పెద్దలు సూచించారుఅవసరమై న సమయంలో సమస్యలకు కా రణమైన ట్రస్టీలను తొలగించాలని సూ చించారు. ఈ ఉదంతం కార్పొరేట్ ప్రపంచానికి అ ద్భుతమైన సందేశాన్ని ఇస్తున్నది. ఏ సంస్థయైనా దార్శనికత కలిగిన నాయకత్వంలో, బాధ్యతతో కూడిన దీర్ఘకాలిక ప్ర యోజనా లు లక్ష్యంగా, నైతిక విలువలతో కూడిన క ఠోరమైన పరిశ్రమతో, సామాజి క బాధ్యతగా విద్య, ఆరోగ్యం, పల్లెల అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని ముందుకు సాగితేనే అభ్యుదయాన్ని సాధిస్తుంది.



డాక్టర్ కంచర్ల అచ్యుతరావు
ఎడిటర్, మనసులో మాట దిన పత్రిక

# ఆధ్యాత్మిక శీర్షిక....

## గాయత్రి మంత్రము ఎలా చేయాలో తెలుసా...!?



మంత్రమనేది ఒకటి వుందని తెలిసినా, అదేమిటో ఎలా చేయాలో అర్థం కాక తికమక పడుతుంటారు.

కొందరికి మంత్రము తెలిసినా కాలంతోపాటు పరిగెడుతూ హడావిడిగా జీవితాలను గడపాల్సిరావటం వల్ల ఈ మంత్రాన్ని గబగబ బట్టీయం పట్టినట్టు మొక్కుబడిగా దేవుని ముందు అప్పగించేసి హమ్మయ్య ఈ రోజుకి చదివేసాను అనుకుంటారు.నిజానికి గాయత్రీ మంత్రాన్ని అలా చదవకూడదు. అసలు గాయత్రీ మంత్రమేమిటో అది ఎలా జపించాలో తెలుపవలెనని నాయొక్క చిన్న ప్రయత్నం.

గాయత్రీ మంత్రము అంటే

"ఓం, భూర్భువస్సువః, తత్ సవితుర్వరేణ్యం,

భర్గోదేవస్య ధీమహి, ధియో యో నః ప్రచోదయాత్"

ఇది మంత్రము. ఈ మంత్రాన్ని ఏకధాటిగా చదవకుండా మంత్రన్ని నాలుగు చోట్ల ఆపి చదవాలి. అది ఎలాగంటే

ఓం

భూర్భువస్సువః

తత్సవితుర్వరేణ్యం

భర్గోదేవస్య ధీమహి

ధియో యోనః ప్రచోదయాత్

ఇలా మంత్రం మధ్యలో

నాలుగు సార్లు ఆపి చదవాలి.

ఈ మంత్రములో "ఓం" అనేది "ప్రణవము", "భూర్భువస్సువః" లోని భూ, భువః, సువః అనేవి "వ్యాహృతులు". వ్యాహృతులు అనేవి దివ్యశక్తిని కలిగిన పదాలు. ఇవి మూడు లోకాలను సూచిస్తాయి. "తత్" నుంచి మిగిలిన భాగాన్ని "సావిత్రి" అని అంటారు.గాయత్రి మంత్రం లో 24 బీజాక్షరాలున్నాయి. వాటిని ఆధారం చేసుకుని నిర్మితమైన కొన్ని గొప్ప ఆలయాలను ఒకసారి అవలోకించుకుందాం.1. కంచి కామాక్షి మందిరం లో అమ్మవారు మూలవిరాట్టుగా కూర్చుని ఉన్న మంటపాన్ని గాయత్రి మంటపం అంటారు. ఆ ప్రాక్రారంలో 24 స్తంభాలున్నాయి. అవి 24 బీజాక్షరాలకు ప్రతీకలు.2. కోణార్క్ లోని సూర్య దేవాలయ సముదాయం ఒక పెద్ద రథం మీద వున్నట్టు నిర్మించబడి వున్నది. ఆ రథానికి గాయత్రీ మంత్రానికి ప్రతీకగా 24 చక్రాలు వున్నాయి. వాటిని ఆంగ్లేయులు 24 గంటలని చెప్పారు. మనవాళ్ళు దానినే పట్టుకుని వేల్లాడుతున్నారు3. పురాణ కథనం ప్రకారం 24 ఋషులు వారి మంత్రశక్తిని ఈ 24 బీజాక్షరాలలో నిక్షిప్తం చేసారు. ధర్మచక్రం లో వున్నా 24 చువ్వలు వాటికి ప్రతీకలు. దాన్నే మనం సమయచక్రం అని కూడా అంటున్నాము.4. జైన సిద్ధాంతంలో 24 తీర్థంకరులు %-% ఇది అవైధిక మతమైనా వాటికి మూలం మన వేదమే.5. 24 కేశవ నామాలు6. 24 తత్వాలు : ఐదు జ్ఞానేద్రియాలు, 5 కర్మేంద్రియాలు, పంచ తన్మాత్రలు, 5 మహాద్భూతాలు, బుద్ధి, ప్రకృతి, అహంకారం, మనస్సు7. ఛందస్సులలో ఒకానొక గొప్ప ఛందస్సు గాయత్రి పేరు మీద వున్నది. భగవద్గీతలో శ్రీ కృష్ణుడు ఇలా చెబుతాడు : " బృహత్సామ తథా సామ్నాం గాయత్రీ చందసామాహం"8. రామాయణం లో 24 సహస్ర శ్లోకాలు.9. రామాయణం గాయత్రి మంత్రాన్నే ప్రతిపాదిస్తోంది. కావాలంటే మీరే ఒకసారి తరచి చూడండి. 1, 1001, 2001, 3001, 4001, ..23001 శ్లోకాలను గనుక మీరు చూస్తె మీకు గాయత్రి మంత్రమే కనబడుతుంది. దీన్ని గాయత్రి రామాయణం అని కూడా అంటారు10. ఒక వీణలో 24 చిర్రలు వుంటాయి. సంగీత శాస్త్రం తెలిసినవాళ్ళు దీన్నే గాయత్రి ఉపాసన అని అంటారు.11. మన వేనుబాములో 24 ముదులాస్తులు వుంటాయి. వాటికి అధి దేవతలే గాయత్రి మంత్రాక్షరాలు."న గాయత్రీ త్రాహ్య పరం మంత్రం .. నమాతా: పర దైవతం" అన్నారు పెద్దలు . 24 బీజాక్షరాలతో కూడిన గాయత్రీ మాతను ఒక్కసారి జపిస్తే చాలు, సర్వ పాపాలు హరిస్తాయంటారు. సకల దోషాలు తొలగి పోతాయంటారు. సకల దేవతా స్వరూపం గాయత్రీ. రామాయణ సారం గాయత్రీ . కోర్కెలు తీర్చే మంత్ర రాజం గాయత్రీ. విశ్వశాంతికి పరిష్కారం గాయత్రీ .. సకల కోర్కెలు ఈడేర్చే మహా మంత్రం గాయత్రీ .. 24 బీజాక్షర సంపుటి గాయత్రీ.. అలాంటి గాయత్రి మాతను స్మరణం చేసుకోవడం అంటే నిజంగా పూర్వ జన్మ సుకృతమే అని చెప్పాలి.

!! గాయత్రి రక్ష సర్వ జగద్రక్ష ! !



డా. హరి హర నాద రాజు...
శంభాల 360 సొల్యూషన్

# ఇటుకలు ఎత్తిన చేతుల్లో అక్షర కాంతులు..



చదువుకోవడం.. చాలామందికి చాలా సాధారణ విషయం. కానీ కొన్ని కుటుంబాల్లోని పిల్లలకి అది అందనంత దూరం. ముఖ్యంగా ఇటుకబట్టీల్లో పనిచేసే పిల్లలకి అదొక ఊహ మాత్రమే. ఒక్క పూట అన్నం తినడమే లగ్జరీ విషయంగా భావించే ఆ పిల్లలు పనిచేస్తేనే వాళ్ల కుటుంబాలు సజావుగా నడుస్తాయి. రెండుపూటలా తిండి తింటాయి. మరి ఆ పిల్లల చదువు కల ఎలా నెరవేరుతుంది? అటువంటి పిల్లలూ చదువు కోవాలని, సమాజంలో గౌరవంగా జీవించాలని కలలుగన్నాడు అన్ను జైస్వాల్. ఇటుకబట్టీలలో వలసకుటుంబాల జీవన పరిస్థితులని పరిశీలించేం దుకు వెళ్లిన అన్ను, అక్కడి పిల్లల పరిస్థితి చూసి తల్లడిల్లాడు. వాళ్ల చదువు కోసం ఏదైనా చేయాలని అప్పుడే గట్టిగా నిశ్చయించుకున్నాడు. 'నీవ్ కి ఈంట్ ఫౌండేషన్' ద్వారా ఆ పిల్లల చేతుల్లోని ఇటుకలని పుస్తకాలుగా మార్చాడు. ఇప్పుడు బీహార్‌లో ఇటుకబట్టీల్లో పనిచేస్తున్న 3000 పైచిలుకు పిల్లలు అక్షరాలు నేర్చుకోవడం వెనుక అన్ను కృషి ఎంతో ఉందిజార?ండ్‌కి చెందిన అన్ను, ఓ ప్రాజెక్టు పని మీద బీహార్‌లోని ఇటుకబట్టీల కాంట్రాక్టర్స్‌ని కలవడానికి వెళ్లాడు. 'అక్షర లెర్నింగ్ సెంటర్స్' అనే ఆన్-సైట్ విద్యా కేంద్రాల గురించి వివరించడం, పిల్లలకి అక్షరాలు నేర్పించడం ఆ ప్రాజెక్టు లక్ష్యం. అప్పుడు తనకెదురైన అనుభవాన్ని అన్ను ఇలా చెప్పాడు. 'అందమైన ఇళ్లు కట్టడానికి ఎన్నో ఇటుకలు ఉపయోగిస్తాం. ఆ ఒక్కో ఇటుక వెనుక ఒక బాల్యం ఛిద్రమైపోతోందని ఎంతమందికి తెలుసు? నేను ఆ దారుణాన్ని ప్రత్యక్షంగా చూశాను. అక్కడ పిల్లలు చదువుకోవడం లేదని వారి తల్లిదండ్రులు అసలు బాధపడడం లేదు. పైగా 'పిల్లలు స్కూలుకి పోతే పనులు ఎవరు చేస్తారు? డబ్బులు ఎలా సంపాదిస్తాం?' అని ఎదురు ప్రశ్నించారు. ఇక కాంట్రాక్టరు అయితే.. 'మీరు ఈ పిల్లలకి చదువు చెబితే.. ఈ పని చేయడానికి మా పిల్లలు ఇక్కడికి వస్తారా?' అని చాలా గట్టిగా మాట్లాడారు. అప్పుడే అర్థమైంది.. ఈ పిల్లలు చదువుకోవడం చాలా కష్టమని..! ఇక్కడ పిల్లలకి అంకెలు లెక్కబెట్టడం వచ్చు. మండుటెండలో ఆరబెట్టిన ఇటుకలని లెక్కించే క్రమంలోనే వాటిని నేర్చుకున్నారు. నేను ఆ అంకెలనే సరైన క్రమంలో నేర్పిస్తానని చెప్పాను' అని చెప్పారు.

### గౌరవప్రదమైన ఆహారం దొరకదు..

అన్ను పరిశీలనలో కోవిడ్ తరువాత వలసకార్మికుల పిల్లలు చదువుకి ఎక్కువగా దూరమయ్యారన్న అవగాహన వచ్చింది. ఇటుకబట్టీల్లో పనిచేసే కుటుంబాలు ముషార్ కమ్యూనిటీకి చెందినవి. సాధారణంగా ఆ కుటుంబాలు ఎలుకలు, నత్తలు, బొద్దింకలు వంటివి పట్టుకుని ఆహారంగా తింటారు. గౌరవప్రదమైన ఆహారం దొరకడం వాళ్లకి కష్టం. ఆ కుటుంబాల్లోని పిల్లలు పనిచేయడం వాళ్లకి ప్రధాన ఆదాయవనరు. ఈ భావననే అన్ను పోగొట్టాలనుకున్నారు. మండుటెండలో ఇటుక బట్టీల్లో నలిగిపోతున్న ఆ పిల్లల బాల్యాన్ని వాళ్లకి తిరిగి ఇచ్చేయాలనుకున్నారు.

ఆ గాలి ఇప్పుడు తనకి కొత్త..

బీహార్‌లోని 'ససరన్' ఇటుకబట్టీలో ఓ మూల 10 ఏళ్ల చాందినీ కూర్చొని ఉంది. అప్పుడే గట్టిగా వీచిన గాలికి దుమ్ము కణాలు పైకిలేచాయి. అవి చాందినీ ముక్కుని తాగినప్పుడు తను గట్టిగా దగ్గింది. ఇది చాలా సాధారణ విషయం. కానీ చాందినీకి ఇది చాలా కొత్త. గతంలో తనకి ఇలా లేదు. కాళ్లకి చెప్పులు లేకుండా, ఎండకి ఎండిపోతూ, రోజుకి 12 నుండి 15 గంటలు ఆ గాలిలో తను పనిచేసింది. ఇప్పుడు మాత్రం ఆ బట్టీకి దూరంగా పుస్తకాల సంచి ముందేసుకుని పలకమీద అక్షరాలు దిద్దుతోంది. అందుకే ఆ దుమ్ము ఇప్పుడు తనని ఇబ్బంది పెడుతోంది.

### 'పనికి వెళ్లకపోతే తిండి ఎలా?' అనేవారు..

'ఒక్క రాత్రిలో చాందినీ జీవితం మారి పోయింద'ని ఆ ఇటుకబట్టీలో వాలంటీర్‌గా విద్యని బోధిస్తున్న ఓ యువతి చెబుతోంది. ఒక రోజు చాందినీ అన్న మాటలని తను ఇలా గుర్తు చేసుకుంది. 'చదువుకోవాలని నాకు కోరికగా ఉండేది. కానీ అమ్మా నాన్న నాతో ఇలా అనేవారు. 'చాందినీ నువ్వు ఇటుకలు తయారుచేయకపోతే మనం ఏం తింటాం? ఆకలితో పడుకోవాలి. కాబట్టి నువ్వు పనికి వెళు ్లు' అని చెప్పేవారు. చాందినీ చెప్పిన విషయాలు అక్కడ ఎంతోమంది పిల్లలవి. బాలకార్మికులుగా మారిపోతున్న ప్రతి ఒక్క చిన్నారివిలక్ష్యం ఇంకా ఉంది.అన్ను లక్ష్యాలలో ఆ పిల్లల బాల్యాన్ని తిరిగి ఇవ్వడమే కాదు.. వారి కుటుంబాల సామాజిక అస్తిత్వాన్ని కాపాడడం కూడా ఉంది. ప్రభుత్వాల నుండి ఏదైనా సాయం పొందాలంటే వాళ్ల దగ్గర సరైన గుర్తింపు పత్రాలు ఉండవు. దీంతో వాళ్లకి ఆధార్ కార్డులు, రేషన్ కార్డులు, ఓటర్ ఐడీలు వంటివి కల్పించడం కూడా లక్ష్యంగా పెట్టు ్టకున్నాడు. 'వాళ్లకి ఉన్న అవకాశాలు, హక్కులు తెలియకపోవడం వల్లే దోపిడీకి గురవుతున్నారు' అంటారు అన్ను ఎంతో ఆవేదనగ2023లో స్థాపించిన తన సంస్థ 'ప్రతి చిన్నారి చదువుకోవాలి. ప్రతి కార్మికుడు గౌరవంగా జీవించాలి, ప్రతి ఒక్క కుటుంబం స్వేచ్ఛగా ఉండాలి' అన్న నినాదాలతో పనిచేస్తోంది. అన్ను మాటల్లో చెప్పాలంటే 'అవగాహన, చదువు, సాధికారత' అనాలిఆ పిల్లలూ అక్షరాలు దిద్దాలని.'5 నుండి 14 ఏళ్ల లోపు పిల్లల్లో 65 నుండి 80 శాతం పిల్లలు ఇటుకబట్టీల్లో 9 గంటలు పనిచేస్తున్నార'ని 'యాంటీ స్లేవరీ ఇంటర్నేషనల్ ఫౌండ్' అనే డాక్యుమెంటరీలో చూపించారు. అది అందించిన రిపోర్టు ప్రకారం ఇటుకబట్టీల్లో పనిచేసే కార్మికుల్లో 77 శాతం మంది తమ పిల్లలకి ప్రాథమిక విద్య అందడం లేదని వాపోయారు. ఈ లెక్కన దేశవ్యాప్తంగా లక్ష నుండి రెండు లక్షలకి పైగా ఉన్న ఇటుకబట్టీల్లో ఉన్న పిల్లల పరిస్థితిని అర్థం చేసుకోవచ్చు.తనకి స్ఫూర్తి ఇచ్చిన విషయాల గురించి అన్ను ఇలా చెబుతున్నారు. 'ఇటుకబట్టీల్లో పనిచేస్తున్న పిల్లల విద్య కోసం దేశవ్యాప్తంగా ఎన్నో స్వచ్ఛంద సంస్థలు పనిచేస్తున్నాయి. 'అక్షర లెర్నింగ్ సెంటర్' అందులో ఒకటి. నేను ఇప్పుడు ఇందులో భాగమయ్యాను. ఇక్కడ నిర్వహించే విద్యా కేంద్రాలు ప్రాథమిక విద్య అభ్యసించేందుకు ఈ పిల్లలు వేసే తొలి అడుగులు. మా లక్ష్యం కూడా అదే. ఇక్కడ నేర్చుకున్న అక్షరాలతో ఆ పిల్లలు ప్రధాన స్రవంతి స్కూళ్లవైపు నడవాలి. అప్పుడే మా లక్ష్యం నెరవేరుతుంది. 2011 గణాంకాల ప్రకారం దేశంలో మొత్తం బాలల జనాభా సంఖ్యలో 5 నుండి 14 ఏళ్ల లోపు దాదాపు 26 కోట్ల మంది ఉన్నారు. వారిలో కోటి మందికి పైగా బాలకార్మికులుగా వివిధ పనులు చేస్తున్నారు. 4 కోట్ల 27 లక్షలమందికి పైగా బడి బయట జీవితం గడుపుతున్నారు. ఈ పరిస్థితుల్లో అన్ను లాంటి యువకుడు తీసుకున్న నిర్ణయం స్ఫూర్తిదాయకం.

# సమాజం బాగుపడాలి

సమాజం పట్ల కొంతమంది ఎంతో బాధ్యతగా ఉంటారు. తమిళనాడు తిరుచ్చికి చెందిన విజయ్ కుమార్ అలాంటివారే. చనిపోయిన వారికి గౌరవం, జీవించి వున్న వారికి జ్ఞానం, సంస్కృతిని కాపాడడం ఆయన దినచర్యల్లో భాగం. ఒకే వ్యక్తి ఇన్ని రకాల పనులు చేయడం చూస్తే ఆశ్చర్యమేస్తుంది. కానీ విజయ్ కుమార్ దాన్ని సాధ్యం చేసి చూపిస్తున్నారు. ఆయన అడుగుజాడల్లో భార్య, కూతురు కూడా కలిసి నడవడం చూసి ఎంతోమంది స్ఫూర్తిని పొందుతున్నారువిజయ్ కుమార్‌కి 50 ఏళ్లు. ఆయన తన 25 ఏళ్ల నుండే పుస్తకాలు సేకరించడం, గ్రంథాలయం నిర్వహించడం విధిగా చేస్తున్నారు. పుస్తకాలు చదువుకోవాలనుకున్న వారికి ఉచితంగా వాటిని పంపిణీ చేస్తారు. గ్రంథాలయానికి వచ్చి చదువుకునే వారి దగ్గర నుండి కూడా ఏవిధమైన రుసుము వసూలు చేయరు. పుత్తూరులో ఈయన నిర్వహించే గ్రంథాలయంలో 25 వేల పుస్తకాలు ఉన్నాయి. పుస్తకాలని విజయ్ కుమార్ ఎంతలా ప్రేమిస్తారో ఆయన మాటలను బట్టే అర్థమవుతుంది. 'పుస్తకాలు లేని ఇల్లు కిటికీలు లేని గోడ వంటిది. తెరిచిన గ్రంథాలయాలు జైళ్ల గోడలను మూసి వుంచుతాయి. మంచి పుస్తకాలు చదవడం జ్ఞానాన్ని మెరుగుపరుచుకోవడంతో సమానం' వంటి మాటలు తరచూ విజయ్ కుమార్ అంటుంటారు. పుస్తక జ్ఞానాన్ని ప్రజలకు ఇంతలా చేరువ చేస్తున్న అతని కృషికి ప్రశంసలు, అవార్డులు కూడా దక్కాయిసాధారణంగా చనిపోయిన వారి ఇంటికి వెళ్లినా, శ్మశానం వరకు వెంట నడిచినా చాలా ఇళ్లల్లో గొడవ చేస్తారు. విజయ్ కుమార్ ఇంట్లో వాళ్లు మాత్రం అలా కాదు. ఆయన భార్య చిత్ర, కూతురు కీర్తన అనాథలకి అతను చేసే అంత్యక్రియల్లో భాగమవుతారు. రోడ్ల మీద, బస్టాండ్‌లు, రైల్వే స్టేషను, నదీతీరాల్లో అనాథలుగా పడిఉన్న శవాలకి విజయ్ కుమార్ ఎంతో శ్రద్ధగా చివరి క్రతువులు నిర్వహిస్తారు. కోవిడ్ సమయంలో కూడా కుటుంబ సభ్యులు కూడా దగ్గరికి రాని మృతదేహాలకు ఈ కుటుంబం అంత్యక్రియలు చేసింది. 'ఈ పని చేస్తున్నందుకు ఎంతోమంది నిందించారు.

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక
ఉత్తరాంధ్ర
శ్రీకాకుళం | విజయనగరం | విశాఖపట్నం
శుక్రవారం 17అక్టోబర్ 2025


# సూపర్ జిఎస్టీ సూపర్ సేవింగ్స్ అవగాహన ర్యాలీ

**పెందుర్తి,(మనసులో మాట), అక్టోబర్ 16:**
సూపర్ జిఎస్టీ సూపర్ సేవింగ్స్ పై గురువారం పెందుర్తి కూడలిలో కూటమి నాయకులు అవగాహన ర్యాలీ నిర్వహించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు,పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్, పెందుర్తి టిడిపి ఇన్చార్జ్ గండి బాబ్జి, విశాఖ నగర మేయర్ పీలా శ్రీనివాసరావు పిలుపుతో ఈ కార్యక్రమం నిర్వహించినట్లు గవర కార్పొరేషన్ డైరెక్టర్ వేగి పరమేశ్వరరావు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ జనసేన నాయకుడు వేగి దివాకర్ రావు తెలియచేసారు. కార్యక్రమంలో పెందుర్తి ఎంపీడీవో, మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ రమేష్,జిఎస్టీ అదికారులుకే. కృష్ణవేణి, ఉత్తర కుమార్, కూటమి నాయకులు, ఆటో డ్రైవర్స్, టాటా ఏసీ



డ్రైవర్స్ పెద్ద సంఖ్యలో పాల్గొని ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కూటమి నాయకులు మాట్లాడుతూ కిరాణా సామాగ్రి మీద గతంలో18 శాతం జిఎస్టీ ఉంటే ఇప్పుడు 5 శాతానికి తగ్గించారని తెలిపారు. అలాగే రోజువారీ నిత్యావసరాలు మీద 18 పర్సెంట్ ఉంటే అది 5 శాతానికి, మందులు 18 శాతం నుండి జీరో శాతానికి, దుస్తులు పాదరక్షలు, స్టేషనరీ 12 పర్సెంట్ నుండి 5 శాతానికి తగ్గించారని వెల్లడించారు. ట్రాక్టర్ల ధరలు 40000 రూపాయల వరకు తగ్గాయని తెలిపారు. అలాగే చిన్న కార్లు 1500 సీసీ వరకు దాదాపు 70000 రూపాయల వరకు ధరలు తగ్గాయన్నారు. సైకిళ్లు/స్కూటర్స్ మీద 350 సీసీ వరకు దాదాపు 8000 వేల రూపాయలు సేవింగ్స్ వచ్చిందని, టెలివిజన్ దాదాపు 3500 ప్రొఫైల్ తగ్గిందని, ఏసీల మీద 2800 రూపాయలు తగ్గడంతో ప్రజల్లో హర్షాతిరేకాలు వ్యక్తమౌతున్నాయని వేగి పరమేశ్వరరావు, వేగి దివాకర్ తెలియచేసారు. తగ్గింపు ధరలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు ర్యాలీ నిర్వహించినట్లు చెప్పారు.

### సిఐటియు 18వ అఖిలభారత
# మహాసభలను జయప్రదం చేయండి



**పెందుర్తి (మనసులో మాట), అక్టోబర్ 16:** విశాఖ నగరంలో 2025 డిసెంబర్ 31 నుంచి జనవరి 4, 2026 వరకు జరుగుతున్న సిఐటియు అఖిలభారత మహాసభలను విజయవంతం చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఏం జగ్గునాయడు ప్రజలకు విజ్ఞప్తి చేసారు. గురువారం జీవిఎంసీ 97 వ వార్డు, కార్మిక నగర్ లో నిర్వహించిన జనరల్ బాడీ సమావేశంలో జగ్గునాయడు మాట్లాడుతూ మహాసభలకు దేశవ్యాప్తంగా 70 లక్షల మంది కార్మికుల సభ్యత్వానికి ప్రాతినిధ్యం వహిస్తున్న 1500 మంది ప్రతినిధులు 29 రాష్ట్రాల నుండి హాజరవుతున్నారన్నారు. ఈ మహాసభలో కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలపై చర్చలు జరిపి భవిష్యత్తు పోరాటాలకు కార్యాచరణ రూపొందిస్తామన్నారు. కార్మికులు పోరాడి సాధించుకున్నటువంటి 44 కార్మిక చట్టాలలో 29 చట్టాలను మార్పు చేసి నాలుగు లేబర్ కోడ్స్ గా మార్చిందన్నారు. రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు ప్రభుత్వం ఎనిమిది గంటల పని దినాన్ని 10 గంటలకు పెంచుతూ చట్టం చేసిందన్నారు. దీనిని కార్మిక వర్గం తీవ్రంగా వ్యతిరేకిస్తుందన్నారు. సిఐటియు ఏర్పడ్డ 55 సంవత్సరాల కాలంలో మొదటిసారి అఖిలభారత మహాసభలు విశాఖ నగరంలో జరుగుతున్నాయని దీనికి ఆతిథ్యం ఇవ్వడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. మహాసభల చివర రోజైన జనవరి 4వ తేదీన లక్ష మందితో భారీ కార్మిక ప్రదర్శన బహిరంగ సభ జరుగుతుందన్నారు. మహాసభల సందర్భంగా రెడ్ షర్ట్ వాలంటీర్ల కవాతు, సాంస్కృతిక కార్యక్రమాలు, కళారూపాలు, ఎగ్జిబిషన్ వంటి కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బి జగన్, జోన్ ప్రధాన కార్యదర్శి బి వెంకట్రావు, జోన్ నాయకులు కె అప్పలనాయుడు, జి శంకర్రావు కోలని నాయకులు ప్రభు దేవా, ఈశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

# లక్కీ గోవిందును ఘనంగా సత్కరించిన యాదవ సంఘం

**పెందుర్తి (మనసులో మాట), అక్టోబర్ 16:**
పెందుర్తి మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఉరిటి లక్కీ గోవింద్ ను పెందుర్తి నియోజకవర్గం యాదవ సంఘం ఘనంగా సత్కరించింది. పెందుర్తి పీఏసీఎస్ చైర్మన్ అయితి సింహాచలం,పెందుర్తి నియోజకవర్గం యాదవ సంఘం అధ్యక్షులు, జడ్పిటిసి ఉప్పిలి కనకరాజు, పెందుర్తి మండలం యాదవ సంఘం అధ్యక్షులు చందక చలపతి, పీతల విష్ణు, పెందుర్తి తెలుగు యువత అధ్యక్షులు కోటిబాని శ్రీనివాస్, అయితి ఏర్ని బాబు, కాగితి ఏర్ని బాబు, దుర్గాప్రసాద్, చీర రాజు తదితర యాదవ సంఘం పెద్దలు లక్కీ గోవింద్ ను శాలువాలతో సత్కరించి అభినందనలు తెలియచేసారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ లక్కీ గోవిందు యాదవ సంఘానికి, అలాగే సమాజానికి ఎంతో సేవ చేసారని కొనియాడారు. స్థానికంగా పలు దేవాలయాల నిర్మాణం,



పాత ఆలయాల అభివృద్ధికి ఎనలేని కృషి చేశారని అభినందించారు. స్థానికుల సమస్యలపై తక్షణమే స్పందించి వాటి పరిష్కారానికి పాటుపడుతున్నారని వెల్లడించారు. అటు ప్రభుత్వఅధికారులకు, ఇటు ప్రజలకు వారధిలా వ్యవహరిస్తూ సమాజాభివృద్ధిలో లక్కీ గోవింద్ కీలకపాత్ర పోషిస్తున్నారని యాదవసంఘం పెద్దలు ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

# అంబుజా సిమెంట్ ఫ్యాక్టరీకి అఖిల పక్ష వర్గాలు వ్యతిరేకం

**గాజువాక (మనసులోమాట) అక్టోబర్ 16,**
పెదగంట్యాడ ప్రాంత ప్రజలు అంబుజా సిమెంట్ ఫ్యాక్టరీని నిర్మాణాన్ని వ్యతిరేకిస్తున్నారు, ప్రజా ప్రతినిధులుగా కార్పొరేటర్లు, కూటమి నాయకులు కూడా ప్రజల అభిప్రాయాలను అధిష్టానం దృష్టికి తీసుకెళ్లారు పెదగంట్యాడ ప్రాంత ప్రజల పక్షాన్నే, వారి నిర్ణయమే నా నిర్ణయం గాజువాక ఎమ్మెల్యే రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు తెలిపారని చెప్పారు. ఎ పి గ్రీనినింగ్ బ్యూటిఫికేషన్ కార్పొరేసన్ డైరెక్టర్, విశాఖ జిల్లా తెలుగుయువత ప్రధానకార్యదర్శిమొల్లి పెంటిరాజుగాజువాక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో, మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పుడు నుంచి రాష్ట్రంలో అనేక నూతన పరిశ్రమలు వస్తున్నాయని, దీనివలన రాష్ట్ర పారిశ్రామికంగా అభివృద్ధితో పాటు, అంతర్జాతీయ ఐటీ పరిశ్రమలు తో యువతకు ఉపాధి అవకాశాలు కూడా వస్తాయని, యువత అంతా హర్షం వ్యక్తం చేస్తున్నారు.కానీ పెదగంట్యాడ ప్రాంతంలో నివాస ప్రాంతాలకు దగ్గరగా, 130 మీటర్ల దూరంలోనే, నివాస ప్రాంతాలకు దగ్గరగా అంబుజా సిమెంట్ కర్మాగారం నిర్మాణాన్ని చేపట్టడాన్ని పూర్తిగా వ్యతిరేకిస్తున్నామని, గంగవరం అదానీ పోర్టు, డంపింగ్ యార్డ్, చిన్న చిన్న పరిశ్రమ వలన నిత్యం రద్దీగా ఉంటూ, విపరీతమైన కాలుష్యంతో పరిసర ప్రాంతాలన్నీ కలుషితమయ్యాయని అన్నారు. ఈనెల 8వ తారీకున జరిగిన అభిప్రాయ సేకరణలో ప్రజలందరూ స్వచ్ఛందంగా నిరసన తెలుపుతూ, ఉద్యమాన్ని ప్రజా ఉద్యమంగా మలిచారు. ఈ ఉద్యమంలో అన్ని రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు,



గ్రామ సంఘాలు, యువకులు, మహిళలు, ముఖ్యంగా కూటమి నాయకులు కూడా పెద్ద ఎత్తున పాల్గొన్నారు. గత అనుభవాలను దృష్టిలో పెట్టుకుని విశాఖ స్టీల్ ప్లాంట్ నిర్మాణం వలన ఇప్పటికి 8500 మంది నిర్వాసితులుగా, ఏ ఉద్యోగం లేక నిరుద్యోగంతో బాధపడుతున్నారు. గంగవరం పోర్టు ఏర్పడిన తర్వాత మత్స్యకారులు అంతా ఉపాధి లేక , పొల్యూషన్ బారిన పడి అనారోగ్యంతో ఆసుపత్రులు పాలవుతున్నారు. మేము రాష్ట్ర అభివృద్ధికి ఆటంకంగా నిలవంగాని, మా నివాస ప్రాంతాలకు సుమారు 5 కిలోమీటర్ల దూరంలో ఈ పరిశ్రమలను ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి ,డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు మాధవ్ కి, విశాఖ పార్లమెంటు సభ్యులు భరత్ కి, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావుకి పెదగంట్యాడ ప్రాంత ప్రజలు తమ అభిప్రాయాల్ని సోషల్ మీడియా ద్వారా తెలియజేశారుఅని అన్నారు. గాజువాక నియోజవర్గానికి చెందిన జీవీఎంసీ కార్పొరేటర్లు కూటమి నాయకులుప్రజా వ్యతిరేక నిర్ణయాన్ని అధిష్టానం దృష్టికి తీసుకువెళ్లి, ఎట్టి పరిస్థితుల్లో ఈ కర్మగార నిర్మాణాన్ని నిలిపివేయాలని కోరారు. త్వరలోనే గాజువాక శాసనసభ్యులు పల్లా శ్రీనివాసరావు , జీవీఎంసీ మేయర్, డిప్యూటీ మేయర్, కార్పొరేటర్లు, కూటమి నాయకుల అందరితో మాట్లాడి ప్రజల అభిప్రాయాలను ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకెళ్లి, ఈ ఫ్యాక్టరీ నిర్మాణాన్ని నిలిపివేయాలని మీడియా సమావేశంలో తెలిపారు. పెదగంట్యాడ అంబుజా సిమెంట్ కర్మాగారంపై వైసీపీ నాయకులు విమర్శలు చేయడం హాస్యాస్పదంగా ఉందని, గతంలో వైఎస్ఆర్పి ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు లాభాల్లో ఉన్న పోర్టులో ప్రభుత్వ వాటా 10.4% ( 645 కోట్ల రూపాయలు )కూడా పూర్తిగా అమ్మివేసి, ఈరోజు కూటమి ప్రభుత్వంపై బురద జల్లడం సిగ్గుచేటని అన్నారు. అధికారంలో ఉన్నప్పుడు విశాఖ స్టీల్ ప్లాంట్ కి ఒక్క రూపాయి కూడా సాయం చేయని మాజీ ముఖ్యమంత్రి జగన్ రెడ్డి ఈరోజు స్టీల్ ప్లాంట్ ని మేము కాపాడుతామని అనడం సిగ్గుచేటు అని ప్రజలందరూ, ముఖ్యంగా యువత గమనిస్తున్నారని అన్నారు. విశాఖ విమల విద్యాలయం పాఠశాలలను కూడా పల్లా శ్రీనివాసరావు చొరవ చూపించి వాటిని ప్రభుత్వ పాఠశాలలుగా మార్చేందుకురాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ తో చర్చలు జరిపి, స్టీల్ ప్లాంట్ మేనేజ్మెంట్ తో కూడా ప్రస్తుతం చర్చలు జరుపుతున్నారని, వాటిని ప్రభుత్వ పాఠశాలలుగా మార్చేందుకు అతను కృషి చేస్తున్నారని తెలిపారు. ఉపాధ్యాయుల సమస్యలను కూడా పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గాజువాక తెలుగుయువత అధ్యక్షులు మనాపురం గణపతి, ప్రధాన కార్యదర్శి వియ్యపు నరేష్, సభ్యులు తుంపాల రమేష్, సాయి, ఈశ్వరరావు, కిరణ్, ఊరుకూటి అప్పలరాజు, సుధీర్ రెడ్డి, టేకేటి అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు

# ఉమ్రా వెళుతున్న నసీమాకు సన్మానం

**పెందుర్తి (మనసులో మాట) అక్టోబర్ 16:** ముస్లింలు పవిత్రంగా భావించే మక్కా (ఉమ్రా) దర్శనం కోసం వెళ్తున్న రైల్వే న్యూ కాలనీ వాస్తవ్యులు ఇలియాస్ బాయ్ కుమార్తె నసీమాను పలువురు ఘనంగా సత్కరించారు. నక్కపల్లి మండలం బోధిగలం పంచాయతీ వైస్ ప్రెసిడెంట్ కలిసా, అలాగే చిన్న బోధి గల్లం గ్రామ యూత్ కమిటీ సభ్యులు షేక్ మదీనా బాయ్ (ఇలియాస్ బాయ్)
నసీమాను పూలమాలతో సన్మానించి అభినందనలు తెలియజేశారు. నసీమా యాత్ర విజయవంతంగా సాగాలని మక్కాయాత్రతో ఆమెకు శుభం కలగాలని వారు ఆకాంక్షించారు. అలాగే యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ షఫీవుల్లా నసీమాకు శుభాకాంక్షలు



తెలియజేసి మక్కా యాత్ర సంతోషంగా సాగాలని అల్లాను ప్రార్థించారు.

# దేశంలోనే తొలి ఏఐ హబ్ గా మారనున్న విశాఖపట్నం

**అనకాపల్లి (మనసులో మాట), అక్టోబర్ 16:**
విశాఖపట్నం ను దేశంలోనే తొలి ఏఐ హబ్ గా తయారు చేయడానికి దేశ ప్రధాని నరేంద్ర మోడీ , ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు,రాష్ట్ర ఐటి, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ 12 నెలల కృషి చేశారని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి దాడి రత్నాకర్ అన్నారు. గురువారం స్థానిక విలేకరుల తో ఆయన మాట్లాడారు విశాఖపట్నంలో 1,33,000 కోట్ల రూపాయలతో గూగుల్ డేటా సెంటర్ ను ఏర్పాటు చేయడానికి విశాఖపట్నం కు పెట్టుబడులు తీసుకువచ్చిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర మంత్రి నారా లోకేష్ లకు రత్నాకర్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన గూగుల్ కంపెనీ రాష్ట్రంలో అతిపెద్ద ఫారిన్ పెట్టుబడిగా 1,33,000 కోట్ల రూపాయలతో డేటా సెంటర్ ను ఏర్పాటు చేయనున్నదని అన్నారు. ఇంత భారీ పెట్టుబడి ఇప్పటివరకు దేశంలోని ఏ రాష్ట్రానికి దక్కలేదని ఆ ఘనత సాధించడానికి



తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి దాడి రత్నాకర్

మంత్రి నారా లోకేష్ కృతజ్ఞతలు తెలియజేశారు. దీనివలన విశాఖపట్నం టెక్నాలజీ రంగంలో విప్లవాత్మకమైన మార్పును చూడనుందని దీనివలన యువతకు ఉపాధి ఉద్యోగ అవకాశాలు మంచి జీతభత్యాలతో ఏర్పడతాయని అన్నారు. ప్రస్తుత కాలంలో ప్రపంచమంతటా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ విస్తరిస్తున్న తరుణంలో విశాఖలో డేటా సెంటర్ ను ఏర్పాటు చేయడం వలన రాష్ట్ర ప్రగతి మరియు విశాఖపట్నం యొక్క ఖ్యాతి ప్రపంచమంతటా విస్తరిస్తుందని అన్నారు. ప్రకృతి సహజ వనరులు మెండుగా ఉండడం, సముద్ర తీరం ప్రాంతం కావడం చేత ఈ డేటా సెంటర్ ను విశాఖపట్నంలోనే ఏర్పాటు చేయడానికి గూగుల్ ముందుకు వచ్చిందని అన్నారు. సముద్రం నుంచి వచ్చే నీటి నుండి డేటా సెంటర్ కూలింగ్ సిస్టం పనిచేస్తుందని మరియు రెన్యువబుల్ ఎనర్జీ ద్వారా డేటా సెంటర్ కు కావలసిన విద్యుత్ అవసరాలు తీరుతాయని అన్నారు. దీనికి డేటా ట్రాన్స్ఫర్ కేబుల్స్ ను సముద్రం క్రింది భాగం నుండి తీసుకుంటారని అన్నారు. ఈ డేటా సెంటర్ యొక్క సామర్థ్యం ప్రపంచంలో ఎక్కడా లేనటువంటి వన్ గిగాబైట్ కలిగి ఉంటుందని అన్నారు. రాబోయే ఐదు సంవత్సరాలలో దేశం యొక్క జిడిపి చాలా పెరగబోతుందని, ఈ డేటా సెంటర్ వలన రాష్ట్రానికి ఆర్థికంగా పురోగతి చెందుతుందని అన్నారు. ఈ ఏర్పాటు చేయబోయే డేటా సెంటర్ ప్రపంచానికి మరియు దేశానికి ఒక దిక్సూచిలా ఉంటుందని రత్నాకర్ అన్నారు

### శ్రీ మరిడిమాంబా అమ్మవారిని దర్శించుకున్న -రాష్ట్ర అర్బన్ ఫైనాన్స్ ఇన్ఫ్రాస్ట్రక్చర్
## డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్, మాజీ శాసనసభ్యులు పీలా గోవింద సత్యనారాయణ

రాష్ట్ర గవర కార్పొరేషన్ చైర్మన్ మళ్ల సురేంద్ర

**అనకాపల్లి రూరల్, (మనసులో మాట), అక్టోబర్ 16:**
మండలం లోని, కొత్తూరు, పిసినికాడ గ్రామాలలో శ్రీ మరిడిమాంబా అమ్మవారి పండుగ సందర్భంగా అమ్మవారిని రాష్ట్ర అర్బన్ ఫైనాన్స్ ఇంఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్, అనకాపల్లి టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్, మాజీ శాసనసభ్యులు పీలా గోవింద సత్యనారాయణ, గవర కార్పొరేషన్ చైర్మన్ మళ్ల సురేంద్ర దర్శించుకొన్నారు. వారిని ఉత్సవ కమిటీ సభ్యులు సాదరంగా ఆహ్వానించి ప్రత్యేక





పూజలు నిర్వహింపజేశారు. అనంతరం వారిని ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు ఉత్సవ కమిటీ సభ్యులు మేడిశెట్టి సత్తిబాబు, మేడిశెట్టి నూకరాజు, బర్ల నాగరాజు, కోన శ్రీను, మళ్ళ రాము, మళ్ళ శ్రీను, పోలారపు త్రినాధ్, బొద్దపు ప్రసాద్, వేజెల్ల వర్మ, పప్పల రామకృష్ణ, గద్ది శ్రీను నాగిరెడ్డి శ్రీను కూటమి నాయకులు కార్యకర్తలు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.ల

# ప్రధాని కర్నూలు బహిరంగ సభ విజయవంతం - కేఎన్ఆర్



**గాజువాక (మనసులో మాట) అక్టోబర్ , 16 :** కర్నూలు లో సూపర్ జిఎస్టి సూపర్ సేవింగ్స్ పేరుతో రాష్ట్ర ప్రభు త్వం ఆధ్వర్యంలో సిఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో భారీ బహిరంగ సభ ఘణంగా జరిగింది. ముఖ్య అతిథిగా ప్రధాని నరేంద్ర మోదీ పాల్గొ న్నారు. కర్నూలు బహిరంగ సభ విజయవంతం అయ్యిందని బాజపా రాష్ట్ర మీడియా పేనలిస్టు గాజువాక అసెంబ్లీ నియోజకవర్గం ఇంచార్జి కరణంరెడ్డి నరసింగరావు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముందుగా శ్రీశైలం మల్లన్న సేవలో పాల్గొన్న ప్రధాని మోదీ ,మహారాజా చత్రపతి శివాజీ ధ్యాన మందిరాన్ని సందర్శించారని తెలిపారు. కోట్ల విలువైన ప్రాజెక్టులకు ప్రధాని మోదీ చేతుల మీదుగా ప్రారం భించారని అన్నారు. ఈ సంద ర్భంగా ప్రధా ని మోదీకి ధన్య వాదాలు తెలిపారు. జిఎస్టి సరళీ కృతం చేసి దేశంలో ఉన్న అన్ని వర్గాల ప్రజలకు ఆర్థికంగా ఎంతో మేలు చేసిన ప్రధాని మోదీకి, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతా రామన్ కి ధన్య వాదాలు తెలిపారు. ప్రభుత్వంతో మాత్రమే సాధ్యం అవుతుందని అన్నారు. బహిరంగ సభలో పాల్గొన్న బీజేపి కేంద్ర ఉక్కు శాఖ సహాయ మంత్రి భూపతి రాజు శ్రీనివాసవర్మకి,బిజేపి రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ కి, రాష్ట్ర ఐటి శాఖ మంత్రి లోకేష్ బాబుకి, టిడిపి రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస రావుకి, రాష్ట్ర మ ంత్రులకు, ఎంపిలకు ,శాసనసభ్యులకు కూటమి నాయ కులకు, బారీగా పాల్గొన్న ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు.

# నేడు ఉద్యోగుల ప్రత్యేక గ్రీవెన్స్

### జిల్లా జాయింట్ కలెక్టర్ ఎం జాహ్నవి

**అనకాపల్లి, (మనసులో మాట) అక్టోబర్ 16 :**
కలెక్టరేట్ లో ప్రభుత్వ ఉద్యోగుల కోసం ప్రత్యేక గ్రీవెన్స్ కార్యక్రమాన్ని ఈనెల 17 న నిర్వహించనున్నట్లు జిల్లా జాయింట్ కలెక్టర్ ఎం జాహ్నవి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఉదయం 10.30 గంటలకు ప్రారంభమయ్యే ఈ కార్యక్రమంలో వివిధ



శాఖల జిల్లా అధికారులు పాల్గొంటారని ఆమె తెలిపారు. ఉద్యోగులు తమ సమస్యల పై ఈ గ్రీవెన్స్లో ధరఖాస్తు లను అందజేయవచ్చునని తెలిపారు. అలాగే గత నెలలో జరిగిన ఉద్యోగుల గ్రీవెన్స్ లో వినతి పత్రాలను అందజేసిన ఉద్యోగులు సైతం నేడు జరిగే గ్రీవెన్స్ కు హాజరై, తమ అర్జీ పై అధికారులు తీసుకున్న చర్యలను సైతం తెలుసు కోవచ్చునని సూచించారు. ఈ గ్రీవెన్స్ కి జిల్లా అధికారులంతా సకాలంలో హాజరు కావాలని ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ జాహ్నవి ఆదేశించారు.

# కార్తీక మాస సందర్భంగా పంచారామ క్షేత్రాలకు ప్రత్యేక బస్సులు

**ఆన్లైన్లో బుకింగ్ సదుపాయం...జిల్లా ప్రజా రవాణాధికారిణి...ప్రమీల**

**అనకాపల్లి రూరల్ (మనసులో మాట), అక్టోబర్ 16:**
.కార్తీక మాసాన్ని పురస్కరించుకొని పంచారామాలైన అమరావతి,భీమవరం,ద్రాక్షారామం, పాలకొల్లు, సామర్లకోట ఈ ఐదు శైవ క్షేత్రాలకు అనకాపల్లి ఆర్టీసీ డిపో నుండి ప్రత్యేక బస్సులను నడుపుతున్నట్లు జిల్లా రవాణాధికారిణి ప్రమీల పేర్కొన్నారు. గురువారం ఆర్టీసీ డిపో కార్యాలయం లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఈ నెల 26 నుండి నవంబర్ 16 వరకు పంచారామాల ప్రత్యేక బస్సు సౌకర్యం ఉందన్నారు.ఐతే మరో ముఖ్య అవకాశం ఇక్కడ వరకు రాకుండానే ఆన్లైన్ లో పంచారామం అంటూ ఆర్టీసీ వెబ్సైట్ లోకి వెళ్లి బుక్ చేసుకోవచ్చు అన్నారు. కార్తీక వనసమారాధానికి వెళ్ళే విద్యార్థులకు 10శాతం రాయితీ



కూడా ఇస్తామన్నారు.అదేవిధంగా అయ్యప్ప స్వామి భక్తుల సౌకర్యార్థం శబరిమలై బస్సులు కూడా ఏర్పాటు చేస్తున్నామన్నారు. శ్రీశైలం, శ్రీకూర్మం, శ్రీముఖలింగం వంటి శైవ క్షేత్రాలకు ఈ అవకాశం ఉందన్నారు. దీనికి సంబంధించి పూర్తి వివరాలకు నర్సీపట్నం ట్రాఫిక్ విభాగం సెల్ నంబర్ 7382916428 అదేవిధంగా అనకాపల్లి డిపో మేనేజర్ 7382918492 నంబర్లకు సంప్రదించాలన్నారు.

# ఏ ఎమ్ ఏ ఎల్ కళాశాలలో ఎన్ సి సి సెలక్షన్స్

**అనకాపల్లి రూరల్ (మనసులో మాట), అక్టోబర్ 16:**
ఏ ఎమ్ ఏ ఎల్ కళాశాలలో 13వ ఆంధ్ర బెటాలియన్ ఆధ్వర్యంలో ఉన్న ఎన్ సి సి ఆర్మీ విభాగం లో కాడేట్స్ సెలక్షన్ జరిగింది. ఇంటర్, డిగ్రీ మొదటి సంవత్సరం చదువుతున్న 246 మంది కాడేట్స్ ఈ సెలక్షన్లో పాల్గొన్నారు. వారికి బెటాలియన్ నుండి వచ్చిన పి ఐ స్టాఫ్ సుభేధార్ శేఖర్, నాయక్ దేవేందర్ రావత్, హవలధార్ చంద్ర శేఖర్,హవలధార్ జనార్దన్, జి సి ఐ హారిక పాల్గొని కాడేట్స్ కు ఎత్తు, రన్నింగ్, బరువు, మెడికల్, వ్రాత పరీక్ష ద్వారా 71 మంది కాడేట్స్ ను సెలెక్ట్ చేయటం జరిగింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ గల్లా జయబాబు మాట్లాడుతూ ఇంత పోటీలో మీరు పాల్గొని సీట్ సాధించటం అభినందనీయం అన్నారు. ఇదే ఉత్సాహన్ని ముందు ముందు చూపించి బి, సి సర్టిఫికేట్ పరీక్షలలో మంచి ఉత్తీర్ణత



సాధించాలని, అదేవిదంగా మన కళాశాల ఆర్మీ విభాగం నుండి కేతిరెడ్డి శ్యామల 2025 ఢిల్లీ లో జరిగిన రిపబ్లిక్ పరేడ్ లో పాల్గొని మంచి పేరు తీసుకువచ్చింది. అలాగే ప్రతి సంవత్సరం జరిగే అగ్నివీర్ ర్యాలీ లో అనేక మంది కాడేట్స్ సెలెక్ట్ అవుతున్నారు. కావున మీరు కూడా వారిని ఆదర్శం గా తీసుకొని మంచి స్థాయి కి వెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమం లో ఎన్ సి సి అధికారులు కెప్టెన్ దాడి జగదీష్, కెప్టెన్ ఏ ఎస్ ఎన్ మూర్తి పాల్గొన్నారు.

# అనకాపల్లి పట్టణ సీఐగా జి. ప్రేమ్ కుమార్



**అనకాపల్లి రూరల్ (మనసులో మాట), అక్టోబర్ 16:**
అనకాపల్లి పట్టణ సిఐ గా జి. ప్రేమ్ కుమార్ బాధ్యతలు స్వీకరించారు. 2007 బ్యాచ్ కు చెందిన ప్రేమ్ కుమార్ ఎస్సైగా మంప,సీలేరు,పాయకరావు పేట,ప్రాంతాల్లో పనిచేసి 2018 లో పదోన్నతి పొందారు.అనంతరం ఏసీబీ,పాడేరు, విశాఖ ,అనకాపల్లి టాస్కోర్స్ లో పనిచేశారు. టాస్క్ ఫోర్స్ లో ఉన్న ప్రేమ్ కుమార్ ను డీఐజీ అనకాపల్లి పట్టణ పోలీస్ స్టేషన్ సిఐ గా నియమించడం తో బుధవారం సాయంత్రం బాధ్యతలు స్వీకరించారు.ఇక్కడ పనిచేసిన సిఐ విజయ్ కుమార్ ను విశాఖ రేంజ్ వి ఆర్ కు బదిలీ చేశారు.

# బల్క్ డ్రగ్స్ పార్కు ఏర్పాటు ను రద్దు చేయాలి

## అనకాపల్లి లో అఖిలపక్ష పార్టీలు, ప్రజా సంఘాలు అధ్వర్యంలో నిరసన దీక్ష



**అనకాపల్లి, (మనసులో మాట), అక్టోబర్ 16:** అనకాపల్లి జిల్లా నక్కపల్లి మండలం రాజయ్యపేట గ్రామంలో "బల్క్ డ్రగ్స్ పార్కు వద్దు -గంగమ్మ తల్లి ముద్దు" అంటూ చేపట్టిన శాంతియుత నిరసన కు మద్దతుగా అనకాపల్లి నాల్గు రోడ్డు ల జంక్షన్ లో గురువారం అఖిల పక్ష పార్టీ లు, ప్రజా సంఘాలు అధ్వర్యం లో నిరసన దీక్ష చేపట్టారు. ఈ పోరాటాన్ని అణచి వేయాలనే కుట్రపూరితంగా కూటమి ప్రభుత్వం తీవ్రంగా నిర్బంధాన్ని ప్రయోగిస్తుంది. ఈ నిరసన కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఎం జిల్లా కార్యదర్శి జి.కోటేశ్వరరావు, సిపిఐ జిల్లా కార్యదర్శి రామునాయుడు మాట్లాడుతూ రాజయ్యపేట లో నెలల తరబడి సెక్షన్-30 ని అమలు చేస్తున్నారు. పోలీసు పికెట్లు పెట్టి ప్రజానీకాన్ని భయభ్రాంతులకు గురిచేస్తున్నారు. పోరాటానికి మద్దతు తెలుపుతున్న సిపిఎం, ఇతర పార్టీల నాయకులను గృహనిర్బంధంలో నిర్బందిస్తున్నారు. అక్రమ కేసులు బనాయిస్తున్నారు. ఆధార్ కార్డు చూసి గ్రామంలోకి అనుమతి స్తున్నారు. బయట వ్యక్తులను ఎవ్వరినీ గ్రామంలోని అనుమతించడం లేదు. గ్రామం చుట్టూ పోలీసు పహారా పెట్టారు. ప్రజలపై నిర్బంధం ప్రయోగించి, ఉక్కుపాదం మోపి ప్రజలు జీవించే హక్కును, నిరసన చేసే హక్కును, ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడాన్ని ప్రజలు, ప్రజాస్వామ్యవాదులంతా ఈ నిర్బంధాన్ని వ్యతిరేకించి, మత్స్యకారుల పోరాటానికి మద్దతు తెలియజేయాలని పిలుపునిచ్చారు. రాజయ్యపేట వద్ద 1270 ఎకరాల్లో అత్యంత కాలుష్యకారక బల్క్ డ్రగ్ పార్కు ఏర్పాటుకై 2025 ఆగష్టు-6 ప్రజాభిప్రాయ సేకరణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించింది. ఈ ప్రజాభిప్రాయ సేకరణలో పాల్గొనడానికి వెళ్లిన నాయకులను ఎక్కడికక్కడ అరెస్టులు చేశారు. గృహనిర్బంధాలు చేశారు. అయినప్పటికీ మత్స్యకారులు, రాజకీయాలకు అతీతంగా ప్రజలకు హానిచేసే బల్క్ డ్రగ్స్ పార్కు వద్దని అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ప్రజల అభిప్రాయాన్ని గౌరవించని రాష్ట్ర ప్రభుత్వం బల్క్ డ్రగ్స్ పార్కుకు అవసరమైన రోడ్లు, డ్రైనేజీ వంటి నిర్మాణ పనులు శరవేగంగా చేస్తుంది. దీంతో ఆగ్రహించిన మత్స్యకారులు నిరసనకు దిగారు. పోలీసులు ఈ నిరసనకు అనుమతి ఇవ్వకపోయినా మండుటెండలో, వర్షాల్లో సైతం పట్టుదలగా శాంతియుత నిరసన దీక్షలు చేస్తున్నారు. మత్స్యకారుల సమస్యలు పరిష్కరిస్తానని చెప్పిన హోంమంత్రి సెప్టెంబర్ 29న గ్రామంలోని దీక్షా శిబిరానికి వచ్చి ఎలాంటి హామీ ఇవ్వకపోవడంతో మంత్రి ని అడ్డుకున్నారు. దీంతో హోంమంత్రి నిర్మాణ పనులు నిలుపుదల చేస్తామని ప్రకటించడం తప్ప, దీనిని రద్దు చేస్తానని ఎలాంటి హామీ ఇవ్వలేదు. గత ఎన్నికల ముందు రాజయ్యపేట వచ్చిన అనిత గారు విషతుల్య పరిశ్రమలకు తాను వ్యతిరేకమని, బల్క్ డ్రగ్స్ పార్కు ఎట్టి పరిస్థితుల్లో అనుమతించనని హామీ ఇచ్చారు. హెటిరో డ్రగ్స్ పైప్లైన్ సముద్రంలోకి వేయడం వల్ల మత్స్య సంపద చనిపోతుంది. మత్స్య సంపద తగ్గటంతో మత్స్యకారులు గ్రామంలో కుటుంబాన్ని వదలి వలసలబాట పడుతున్నారు. ఈ ప్రాంతంలోని ప్రజలకు చర్మవ్యాదులు, ఊపిరితిత్తుల జబ్బులు, క్యాన్సర్, కిడ్నీ వంటి వ్యాధులు రావడానికి హెటిరో డ్రగ్స్ కాలుష్యమే కారణమని స్వయంగా ఒప్పుకున్నారు. గ్రామ సభలు పెట్టకుండా, ప్రజల అమోదం లేకుండా బల్క్ డ్రగ్స్ కంపెనీకి అనుమతులు ఇవ్వబోమని వాగ్దానం చేశారు. "ఏవైనా డబ్బులిచ్చి కొనవచ్చు కానీ, ప్రాణాలు కొనలేమని" అన్నారు. పోరాటాల తోనే రాజయ్యపేట ను రక్షించుకోవాలని పిలుపునిచ్చిన హోంమంత్రిని అత్యధిక మెజార్టీతో గెలిపిస్తే ఇప్పుడు కాలుష్య కుంపటి బల్క్ డ్రగ్స్ పార్కు ఏర్పాటు చేయడానికి అనుమతులు ఇచ్చి మత్స్యకారులకు ఇచ్చిన హామీని తుంగలోకి తొక్కి మాట తప్పారని వారు విమర్శించారు. కాగాప్రభుత్వం ఆగకుండా నిర్మాణ పనులు చేస్తున్నది. ఇచ్చిన హామీని నిలబెట్టుకోకుండా నిర్మాణ పనులు ఎలా చేస్తారని అడుగుతున్న మత్స్యకారులపై పోలీసులు అక్రమ కేసులు పెడుతున్నారు. భారీ సంఖ్యలో పోలీసులను మోహరించి భయభ్రాంతులకు గురిచేస్తున్నారు. రాజ్యాంగం ఆర్టికల్-21 ప్రకారం ప్రజలు జీవించే హక్కును కాలరాసే విధంగా ప్రభుత్వం పూనుకోవడం దుర్మార్గం. ఇప్పటికైనా ప్రభుత్వం పోలీసు నిర్బంధాన్ని ఎత్తివేయాలని, ప్రజాభిష్టం మేరకు బల్క్ డ్రగ్స్ పార్కు ప్రతిపాదనను విరమించుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో సిపిఎం నాయకులు గంటా శ్రీరామ్, ఆర్ శంకరరావు, వివి శ్రీనివాసరావు, సిపిఐ నాయకులు ఆర్ దొరబాబు, వై ఎన్ భద్రం, తాకాసి వెంకటేశ్వరరావు, ప్రజా సంఘాల ఐక్యవేదిక జిల్లా కన్వీనర్ బొట్టా చిన్ని యాదవ్, రైతు కూలీ సంఘం కె.మోహన్ రావు, రైతు సంఘం జిల్లా కోశాధికారి గండి నాని బాబు, కాళ్ళ తేలయ్యబాబు, అల్లు రాజు, మహిళా సంఘం పరమేశ్వరి, జి.సుభాషిణి తదితరులు పాల్గొన్నారు

# బల్క్ డ్రగ్ పార్క్ వద్దు, మత్స్యకారుల పొట్టకొట్టొద్దు...

### సిపిఐ, సిపిఎం జిల్లా కార్యదర్శులు... రాము నాయుడు,జి. కోటేశ్వరరావు

**అనకాపల్లి రూరల్, (మనసులో మాట), అక్టోబర్ 16:** బల్క్ డ్రగ్ పార్క్ వద్దు , మత్స్యకారుల, పొట్ట కొట్టొద్దు అంటూ నెల రోజుల నుండి అనకాపల్లి జిల్లా నక్కపల్లి మండలం రాజయ్య పేట గ్రామం లో పార్క్ ను వ్యతిరేకిస్తూ మత్స్యకారులు శాంతియుతంగా చేస్తున్న నిరసన దీక్షను అణచివేయాలని కూటమి ప్రభుత్వం తీవ్ర నిర్బంధాన్ని చేయడం సరికాదని నిరసిస్తూ అనకాపల్లి నాలుగు రోడ్ల జంక్షన్ వద్ద గురువారం అఖిలపక్ష పార్టీలు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిరసన దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి రాము నాయుడు, సిపిఎం జిల్లా కార్యదర్శి జి. కోటేశ్వరరావు మాట్లాడుతూ రాజయ్య పేటలో నెలలు తరబడి సెక్షన్ 30 అమలు చేస్తూ పోలీస్ పికెట్ లు పెట్టి ప్రజానీకాన్ని భయభ్రాంతులకు గురి చేస్తున్నారని అన్నారు. మత్స్యకారుల



పోరాటానికి మద్దతు తెలుపుతున్న సిపిఎం, సిపిఐ ఇతర పార్టీల నాయకులను గృహ నిర్బంధం లో ఉంచి అక్రమ కేసులను బనాయిస్తున్నారన్నారు. ఆధార్ కార్డు చూసి గ్రామంలో కి అనుమతించడం వంటి నిర్బంధాలను కొనసాగిస్తూ బయట వ్యక్తులు ఎవర్ని అనుమతించకపోవడం దుర్మార్గమన్నారు.గ్రామం చుట్టూ పోలీసు పహారా పెట్టి ప్రజలపై నిర్బంధం ప్రయోగించి ఉక్కుపాదం మోపి ప్రజలు జీవించే హక్కును నిరసన చేసే హక్కును ప్రజాస్వామ్యాన్ని కూని చేయడాన్ని ప్రజలు ,ప్రజాస్వామ్య వాదులు అంత వ్యతిరేకించి మత్స్యకారుల పోరాటానికి మద్దతు తెలియజేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు గంటా శ్రీరామ్,ఆర్ శంకర్ రావు,వి.వి శ్రీనివాసరావు, సిపిఐ నాయకులు ఆర్ .దొరబాబు,వై. ఎన్ భద్రం, తాకాసి వెంకటేశ్వరరావు,ప్రజా సంఘాల ఐక్య వేదిక జిల్లా కన్వీనర్ బొట్ట చిన్ని యాదవ్,రైతు కూలి సంఘం కే.మోహన్ రావు, రైతు సంఘం జిల్లా కోశాధికారి గండి నాని బాబు,కాళ్ళ చెల్లయ్య బాబు,అల్లు రాజు,మహిళ సంఘం పరమేశ్వరి,జి.సుభాషిణి, తదితరులు పాల్గొన్నారు.

# ఆదర్శ్ లో ఐఓటీ అప్లికేషన్ వర్క్ షాప్



**పెందుర్తి,( (మనసులో మాట), అక్టోబర్ 16:** పెందుర్తి ఆదర్శ్ డిగ్రీ కాలేజీలో ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ పై వర్క్ షాప్ గురువారం ఉదయం 10 నుండి సాయంత్రం 4 గంటల వరకు జరిగిందని ప్రిన్సిపాల్ ఎన్ ఈ ఫ్లోరా తెలియజేశారు.ఈ సందర్భంగా విజ్ఞాన్ ఇంజినీరి%శీ%గ్ కాలేజ్ కి చెందిన ఎం.సాయి క్రిష్ణ, కే.సాయి మోహిత్, జే.చందు బాబు. టి.అశ్విని బీటెక్ విద్యార్థులు ఆర్డినో, ర్యాస్ బెర్రీపై మౌలిక ప్రయోగాలు చేసి విద్యార్థులకు వర్క్ షాప్ నిర్వహించారని ప్రిన్సిపల్ తెలిపారు.ఐఓటీ అనేది ప్రస్తుతం,భవిష్యత్తు లో సాంకేతిక రంగంలో విశేష ఆదరణ ఉంటు%శీ%దని దాని ప్రాముఖ్యత మొదలగు విషయాలను తెలియజేశారు. ఈ వర్క్ షాప్ లో బీఎస్సీ, బిసిఎ నుండి 100 మంది విద్యార్థులు పాల్గొన్నారు.ఈ వర్క్ షాప్ ను నిర్వహిస్తూ వైస్ ప్రిన్సిపాల్ జి.రాజ్ కుమార్ ఐఓటీ ప్రయోజనాలను వివరించారు. కంప్యూటర్ యుగంలో టెక్నాలజీ లేని మానవ జీవితాన్ని ఊహించుకోలేమని తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ టి.థియోఫిలాస్ మాటాడుతూ ఇటువంటి వర్క్ షాప్ లు నిర్వహిస్తూ విద్యార్థులను అన్ని విధాలుగా ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. వచ్చే నెలలో ఆంధ్రా యూనివర్సిటీ సహకారతో ఫ్యాకల్టీ డెవలప్మెంట్ అడ్వాన్స్ టెక్నాలజీపై నిర్వహించబోతున్నామని తెలిపారు. ఈ వర్క్ షాప్ లో ఫ్యాకల్టీ రాజేశ్వరరావు, శ్రీనివాస్ రావు రవిబాబు కంప్యూటర్ అధ్యాపక సిబ్బంది పాల్గొన్నారు.

# జాతీయ స్థాయి గుర్తింపు పొందిన ప్రతిభ విద్యాలయం

**సబ్బవరం, (మనసులో మాట), అక్టోబర్ 16:** ఉమ్మడి విశాఖ జిల్లాలో సబ్బవరం ప్రాంతంలో విద్య, క్రీడలు, విలువలు మరియు ఆవిష్కరణలతో సమన్వయంగా సమగ్ర విద్యా విధానాన్ని అమలు చేస్తున్న ప్రతిభ విద్యాలయం, దేశం గర్వించదగిన జాతీయ స్థాయి గుర్తింపు పొందింది. ప్రతిష్టాత్మకమైన 2025 లో భారతదేశంలోని అగ్ర 1000 పాఠశాలల్లో ఒకటిగా ఎంపిక కావడం పాఠశాలకు విశేష గౌరవాన్నితెచ్చిపెట్టింది. భారతదేశంలో అత్యంత విశ్వసనీయ మైన పాఠశాల ర్యాంకింగ్ వ్యవస్థలలో ఒకటి. ఇది ప్రతి సంవత్సరం దేశవ్యాప్తంగా ఉన్న 4,000 కి పైగా పాఠశాలలను 14 ప్రధాన ప్రమాణాల ఆధారంగా (విద్యా నాణ్యత, బోధనా ప్రమాణాలు, నాయకత్వం, మౌలిక సదుపాయాలు, క్రీడలు, సహపాఠ్య కార్యక్రమాలు, విద్యార్థి సంక్షేమం మొదలైనవి) విశ్లేషిస్తుంది. ఈ సర్వేలో 8,000కి పైగా తల్లిదండ్రులు, విద్యావేత్తలు మరియు విద్యా నిపుణుల అభిప్రాయాలు తీసుకుని ర్యాంకులు కేటాయిస్తారు. ఈ



ర్యాంకింగ్స్ దేశవ్యాప్తంగా ఉన్న పాఠశాలల స్థాయిని కొలిచే అత్యంత విశ్వసనీయ ప్రమాణంగా గుర్తించబడింది.ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ శరత్ తేజ ఆదిరెడ్డి మాట్లాడుతూ తమ పాఠశాల ఆంధ్రప్రదేశ్లో 12వ స్థానం మరియు విశాఖపట్నంలో 6వ స్థానం సాధించడం ఎంతో గర్వకారణం. ఈ గుర్తింపు తమ గురువులకు అంకిత భావం, విద్యార్థుల కృషి మరియు తల్లిదండ్రుల నమ్మకానికి ప్రతిఫలం. ఇది ప్రతిభ కుటుంబానికి లభించిన గౌరవం మాత్రమే కాకుండా, భవిష్యత్తులో మరింత ఉన్నతమైన విద్యా ప్రమాణాలపై కట్టుబడి పనిచేయాలనే బాధ్యతను కూడా కలిగించిందని తెలిపారు.1997లో స్థాపించబడిన ప్రతిభ విద్యాలయం, విద్యారంగంలో తన ప్రత్యేక స్థానాన్ని స్థాపించుకుంది. పాఠశాల అకాడమిక్ అద్భుతతతో పాటు, క్రీడలు, సైన్స్ ఫెయిర్లు, రోబోటిక్స్, ఎటిఎల్ ల్యాబ్స్, స్టెమ్ ప్రాజెక్టులు, హ్యాకథాన్లు మరియు విలువాధారిత బోధనలో ముందంజలో ఉంది. పాఠశాల నిర్వహిస్తున్న ప్రతిభ కప్ ఇంటర్-స్కూల్ బాస్కెట్బాల్ టోర్నమెంట్ విద్యార్థుల్లో క్రీడాస్ఫూర్తిని పెంపొందించ డంలో కీలక పాత్ర పోషిస్తోంది.ఈ విజయం తమ ప్రయాణంలో మరో మైలురాయి. ప్రతీ విద్యార్థి భవిష్యత్తు కోసం సమగ్ర అభివృద్ధి కలిగించే వాతావరణాన్ని అందించడమే మా ప్రధాన లక్ష్యం అని విద్యాలయ డైరెక్టర్ శరత్ తేజ ఆదిరెడ్డి అన్నారు.

# ప్రమాదాలు జరగకుండా జాగ్రత్త వహించండి...

### ఆర్టీసీ బస్ డ్రైవర్లకు సూచనలు ఇచ్చిన ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ఎం. వెంకటరమణ



**అనకాపల్లి రూరల్ అక్టోబర్ 16(మనసులో మాట)** స్థానిక ఆర్టీసీ కాంప్లెక్స్ లో ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ఎం. వెంకటనారాయణ ఆర్టిసి డిఎం సమక్షంలో బస్ డ్రైవర్లకు అవగాహన సదస్సును గురువారం నిర్వహించారు. ఈ సదస్సులో బస్సు డ్రైవర్లకు, కండక్టర్లకు, సెక్యూరిటీ స్టాఫ్, ఎస్పీఎఫ్ వాళ్లకు సూచనలు ఇస్తూ, బస్ లను ఎక్కడ పడితే అక్కడ నిలుపుదల చేయవద్దు అని తెలిపారు., ప్రయాణికులను వేలాడే విధంగా ఎక్కించుకోవద్దని తెలియజేసారు, ఇటీవల అనకాపల్లి నాలుగు రోడ్ల కూడలి వద్ద రోడ్డు ప్రమాదం జరిగి ఒక వ్యక్తి మరణించాడని, కేసు నమోదు చేశామని తెలుపుతూ ఇలాంటి సంఘటనలు మరలా జరగకుండా చూడాలని అన్నారు. మీ డ్రైవింగ్ లో ప్రమాదాలు జరగకుండా జాగ్రత్త వహించాలన్నారు.

# జిఎస్టి పై రవాణాశాఖ ఆధ్వర్యంలో అవగాహనా ర్యాలీ



**విజయనగరం, (మనసులో మాట): అక్టోబర్ 16:** జిఎస్టి శ్లాబులను రెండుకు తగ్గించడం వల్ల అన్ని వర్గాలకూ ప్రయోజనం చేకూరుతుందని జిల్లా కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి అన్నారు. దీనివల్ల ఏటా సుమారు రూ.8వేల కోట్ల పన్ను ఆదా అవుతుందని చెప్పారు. సూపర్ జిఎస్టి..సూపర్ సేవింగ్స్ ప్రచార కార్యక్రమంలో భాగంగా.. ప్రాంతీయ రవాణాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన భారీ వాహన ర్యాలీని కలెక్టరేట్ వద్ద గురువారం జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ఈ ర్యాలీ కలెక్టరేట్ నుంచి ఆర్ అండ్ బి జంక్షన్, సంతకాల వంతెన, ఆర్టిసి కాంప్లెక్స్ మీదుగా బాలాజీ జంక్షన్ వరకు జరిగింది. మోటార్ సైకిల్ నుంచి కార్లు, వ్యాన్లు, ట్రాక్టర్ల వరకు అన్ని రకాల వాహనాలు ఈ ర్యాలీలో పాల్గొన్నాయి. ర్యాలీలో ఫ్ల కార్డులను ప్రదర్శించి, జిఎస్టి 2.0పై అవగాహన కల్పించారు. జిఎస్టిని నాలుగు నుంచి రెండు శ్లాబులకే కుదించి, సుమారు 99 శాతం వస్తువులను 5 శాతం శ్లాబులోకి చేర్చడం వల్ల పన్నులు భారీగా తగ్గుతాయని చెప్పారు. ముడిసరుకుపై కూడా పన్నులు తగ్గడం వల్ల ఆయా వస్తువుల ధరలకు కూడా గణనీయంగా తగ్గుతాయని అన్నారు. దీనివల్ల సామాన్య, మధ్యతరగతి ప్రజలకు భారీ ఊరట లభిస్తుందని పేర్కొన్నారు. ఆరోగ్య బీమా, మందుల ధరలు కూడా భారీగా తగ్గుతాయని చెప్పారు. తగ్గిన జిఎస్టి లాభాలను ప్రజలకు తెలియజెప్పేందుకు జిల్లా అంతటా విస్త ృతంగా ప్రచార కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఎస్.సేథు మాధవన్, డిఆర్ఓ ఎస్.శ్రీనివాసమూర్తి, జెడ్పి సిఈఓ బివి సత్యనారాయణ, జిఎస్టి జాయింట్ కమిషనర్ నిర్మలాజ్యోతి, ఉప రవాణాధికారి డి.మణికుమార్, ప్రభుత్వ సంగీత కళాశాల ప్రిన్సిపాల్ ఎం.నాగలక్ష్మి, ఆర్టీవో విమల, సీనియర్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు దుర్గాప్రసాద్, మురళీక ృష?, రవిశంకర ప్రసాద్, శివరాంగోపాల్, పలువురు మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు, ఆ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## హ్యూమన్ రైట్స్ వ్యవస్థాపకులు కొరిబిల్లి పరి జనసేన పార్టీ కి రాజీనామా

**అనకాపల్లి, (మనసులో మాట), అక్టోబర్ 16:** అనకాపల్లి హ్యూమన్ రైట్స్ వ్యవస్థాపకులు, జనసేన పార్టీ నేత కొరిబిల్లి పరి అనివార్య కారణాల వల్ల ఆ పార్టీ కి రాజీనామా చేసినట్లు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు మంగళగిరి లోని జనసేన పార్టీ కార్యాలయానికి మెయిల్ ద్వారా తెలియజేసామన్నారు. జనసేన పార్టీ అదినేత, డిప్యూటీ సి ఎం పవన్ కళ్యాణ్ కి నమస్కారం అంటూ ఒక లేఖ విడుదల చేశారు. అనకాపల్లి జనసేన పార్టీ నేత గా కొరిబిల్లీ పరి అనే నేను మిమ్మల్ని , మీ సిద్ధాంతాల్ని నచ్చి కొణతాల రఘుబాబు పిలుపుమేరకు మార్చి 8 న అనకాపల్లి జనసేన పార్టీలో కొణతాల రామకృష్ణ సమక్షంలో జాయిన్ అవ్వడం జరిగింది. ఎలక్షన్ లో పార్టీ కీ పని చేశాను. జనసేన పార్టీ గెలవాలని నూకాలమ్మ గుడి దగ్గర అమ్మవారి పండుగ చేయడం జరిగింది. గత 10 సంవత్సరాలు నుంచి పవన్ కళ్యాణ్ పుట్టినరోజు నాడు బ్లడ్ డొనేషన్ క్యాంప్స్ చేసే విషయం అనకాపల్లి జనసేన పార్టీ సీనియర్ కార్యకర్తలు అందరికీ తెలుసని వివరించారు. కాగా కొన్ని కారణాలు వలన జనసేన పార్టీకి రాజీనామా చేయవలసి వస్తుందని పరి తెలియజేశారు.

# నీటిపారుదల పెండిరగ్ పనుల అంచనా వ్యయం వెంటనే ప్రతిపాదించాలి

### కలెక్టర్ ఎస్ రామసుందర్ రెడ్డి

**విజయనగరం (మనసులో మాట), అక్టోబర్ 16:** ముఖ్యమంత్రి ఉత్తరాంధ్ర సుజల స్రవంతి ప్రాజెక్టు పై ప్రత్యేక ద ృష్టి పెట్టారని అందువల్ల ఉత్తరాంధ్ర సుజల స్రవంతి ప్రాజెక్టుకు అవసరమయిన భూసేకరణ వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఎస్ రాంసుందర్ రెడ్డి అన్నారు. జిల్లా లో 50 కోట్లు నిధులు ఉన్నాయని మొత్తం ప్రాజెక్ట్కు భూసేకరణకు అవసరమయ్యే నిధులు కొరకు ప్రభుత్వానికి నివేదించడానికి సమగ్ర నివేదిక నిర్ణీత ఫార్మాట్లో అందించాలని నీటిపా రుదల అధికారులను ఆదేశించారు. జిల్లాలో నీటిపారుదల రంగం లో చేపట్టిన తోటపల్లి, నారాయణపురం, తారకరామ తీర్థసాగర్, మడ్డువలస,



తాటిపూడి, అంధ్ర ప్రాజెక్ట్ లపై జిల్లా కలెక్టర్ రాంసుందర్ రెడ్డి నీటిపారుదల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం లో చీఫ్ ఇంజనీర్ /తోటపల్లి ప్రాజెక్టు ఇంచార్జ్ సూపరింటెండెంట్ ఇంజనీర్ స్వర్ణకుమార్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా జిల్లా నీటిపారుదల ప్రాజెక్ట్ ల స్థితిగతులను, పురోగతిని కలెక్టర్కు వివరించారు. కలెక్టర్ మాట్లాడుతూ తోటపల్లి ప్రాజెక్ట్లో గజపతినగరం బ్రాంచ్ కెనాల్కి అవసరమగు భూసేకరణ ఇంకా పూర్తి కాలేదని సత్వరం పూర్తిచేయాలని ఆదేశించారు. ఇకనుండి ప్రాజెక్ట్ వారి సమీక్ష నిర్వహించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. నీటిపారుదల ప్రాజెక్ట్ లకు అనుబంధం గా 759 ఎం ఐ ట్యాంకులు ఉన్నాయని ,జిల్లాలో ఆర్ ఆర్ ఆర్ లో భాగంగా చెరువుల పనులు జరుగుతున్నట్లు,అదేవిధంగా జిల్లాలో నలభై చెక్ డామ్ లు ఉపాధి హామీ పథకం కింద 8.6 కోట్ల అంచనా వ్యయంతో పనులు జరుగుతున్నట్లు అధికారులు కలెక్టర్కు వివరించారు. ఈ సమావేశం లో నీటిపారుదల శాఖ చీఫ్ ఇంజనీర్ కుమార్, ఎస్ ఈ లు ఆర్ అప్పారావు, సుధాకర్ ఈ ఈ లు అప్పలనాయుడు, రమణ పాల్గొన్నారు

# సిపి ఆర్. పై అవగాహన ముఖ్యం

**విజయనగరం (మనసులో మాట), అక్టోబర్ 16:** ' మనం ఆరోగ్యాన్ని కాపాడుకోవడం మరియు సమతుల్య ఆహారం మరియు వ్యాయామంతో సహా ఆరోగ్యం పట్ల సమగ్ర విధానాన్ని అవలంబించడం చాలా ముఖ్యమని, అయితే, గుండెపోటుతో బాధపడుతున్న వ్యక్తికి.. సి. పి. ఆర్. టెక్నిక్లో శిక్షణ పొందినట్లయితే, అది మన ప్రాణాలను కాపాడటానికి వీలు కల్పిస్తుందని పార్లమెంట్ మాజీ సభ్యులు, ప్రముఖ వైద్యులు,ప్రముఖ సాహితీవేత్త, ప్రొఫెసర్ డాక్టర్ డి.వి.జి. శంకరరావు అన్నారు. సి.పి.ఆర్ (అవగాహన వారోత్సవాలు గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుండెపోటు వచ్చిన వెంటనే రోగికి చికిత్స అందించడం తప్పనిసరి, కాబట్టి లవగాహన కోసం తగిన శిక్షణ చాలా ముఖ్యమని, నిర్దేశించిన మార్గదర్శకాలను అనుసరించి శిక్షణ యొక్క సౌలభ్యాన్ని ప్రదర్శిస్తూ మరియు దాని ప్రాముఖ్యతను చెప్పారు.శ్రీ సాయి క ృష్ణా వాకర్స్ క్లబ్ అధ్యక్షులు తాడ్డి ఆదినారాయణ, అంజనీ పుత్ర చిరంజీవి వాకర్స్ క్లబ్ అధ్యక్షులు త్యాడ రామక ృషా?రావు (బాలు)



సంయుక్త ఆధ్వర్యంలో "సి.పి.ఆర్." పై 42వ డివిజన్ పరిధిలో.. అయ్యన్నపేట జంక్షన్ వద్దనున్న మున్సిపల్ కార్పొరేషన్ నడక మైదానంలో అ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో వాకర్స్ క్లబ్ పెద్దలు కోట్ల సత్యనారాయణ,పెనుమత్స అప్పలరాజు, కోట్ల ఈశ్వరరావు, ఇందుకూరి అప్పలరాజు,త్యాడ ప్రసాద్ పట్నాయక్,టి. రమణ, శ్రీనివాస్ పాల్గున్నారు.

## చిన్నారులచే రామాయణగోష్ఠి గానం



**విజయనగరం, (మనసులో మాట), అక్టోబర్ 16:** :ఉత్తరాంధ్రప్రజల ఆరాధ్యదైవం శ్రీపైడితల్లి అమ్మవారి జాతర మహోత్సవాలు పట్టణంలో వైభవంగా జరుగుతు న్నాయి.ఒకవైపు పైడిమాంబదీక్షాపీఠంలో దీక్షా ధారుల పూజలు, భజనలు,సిరిమానోత్సవంలో మొక్కుబడులు తీర్చుకోలేని వారు ఘటాలతో కుటుంబసమేతంగా విచ్చేసి అమ్మవారినిదర్శించు కుంటున్నారు. చదురు గుడి ,వనంగుడివద్ద సాంస్కృతిక కార్యక్ర మాలలో హరికథ, బుర్ర కథ,తోలుబొమ్మలాటలు,లలిత,భక్తి గీతాలు, శాస్త్రీయ సంగీతకచేరిలు జరుగుతున్నాయి.ఇందులో భాగంగా చిన్నా రులు సంగీతవిద్వాంసులు,ప్రముఖరచయిత్రి కొండేపూడి అనూరాధ తన బృందం తో కలసి చదురుగుడివద్ద శ్రీరామ యణ గోష్ఠి గానంతో భక్తులను ఆకట్టుకున్నారు.శ్రీనివాస్ మృదంగంతో సహకరించారు.

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక
కోస్తాంధ్ర
తూర్పు గోదావరి | పశ్చిమ గోదావరి | కృష్ణా
గుంటూరు | ప్రకాశం | నెల్లూరు
శుక్రవారం 17 అక్టోబర్ 2025




# వర్మా ఏంటిది?!

- మంత్రి నారాయణ అలా అనేశాడేంటి?
- టీడీపీ నుంచి తప్పించేశారా..
- రాష్ట్రంలో తీవ్ర దుమారం రేపుతున్న నారాయణ మాట్లాడిన ఆడియో..

**(మనసులో మాట) రాజమండ్రి బ్యూరో**

నేడు కాకపోతే రేపు.. రేపు కాకపోతే ఎప్పుడో ఒకప్పుడు టీడీపీ అధిష్టానం పిలుస్తుందనే ఆశతో నిరీక్షిస్తున్న పిఠాపురం మాజీ ఎమ్మెల్యే ఎస్వీఎస్ఎన్ వర్మ కు..మంత్రి నారాయణ చేసిన వ్యాఖ్యలు ఏపీలో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. నెల్లూరు సిటీ నేతలతో నిర్వహించిన టెలికాన్ఫరెన్స్ లో మంత్రి నారాయణ మాట్లాడిన ఆడియో సామాజిక మాధ్యమాలలో వైరల్ అవుతోంది. పిఠాపురం మాజీ ఎమ్మెల్యే వర్మ గురించి మంత్రి నారాయణ చేసిన వ్యాఖ్యలు విన్న టీడీపీ సీనియర్లు..'ఏంటిది..మంత్రి నారాయణ ఇలా మాట్లాడేశాడు ఏంటీ?..నిజమేనా వర్మను దూరం పెట్టమని ముఖ్యమంత్రి చెప్పారా?, వర్మను జీరో చేశామని మంత్రి నారాయణ ఎందుకు అంత క్లియర్ గా చెప్పాల్సి వచ్చింది.. అసలు ఇది మంత్రి నారాయణ మాట్లాడారా లేక..ఎవరైనా ఆజ్యం పోయడానికి ఎవరి చేతనైనా నారాయణ స్వరాన్ని అనుకరించి చేసిన ఆడియోనా?..' అనే అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. వర్మ కూడా అదే అనుమానాన్ని గురువారం మీడియా ఎదుట వ్యక్తం చేశారు. మంత్రి నారాయణ మాట్లాడిన వీడియో ఉంటే చూపించండి..ఆడియో చూసి లేనిపోని విభేదాలు సృష్టించవద్దని అన్నారు. ఎందుకంటే సీఎం చంద్రబాబు ఎప్పుడూ తన విషయంలో అలా మాట్లాడరనేది వర్మ నమ్మకం. అలాగే మంత్రి నారాయణ తో వర్మకు ఎంతో సాన్నిహిత్యం ఉంది. అటువంటప్పుడు మంత్రి నారాయణ అలాంటి వ్యాఖ్యలు చేయరనేది వర్మ అభిప్రాయం.

వర్మ మనసులో మాట ఎలా ఉన్నా..ప్రస్తుతం మాత్రం పిఠాపురం నియోజకవర్గంలోనే కాదు..రాష్ట్ర వ్యాప్తంగా టీడీపీ, జనసేన, బీజేపీ లతో పాటు వైసీపీ నేతలు సైతం ఒకింత ఆశ్చర్యాన్ని వ్యక్తం చేస్తున్నారు. నిజానికి ఏపీలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత అడపాదడపా వర్మ వ్యవహారం తెరపైకి వస్తూనే ఉంది. పవన్ కళ్యాణ్ కోసం తాను సీటు త్యాగం చేశానని పలు సందర్భాల్లో వర్మ బహిరంగంగానూ, పార్టీ శ్రేణులతోనే చెబుతూ వచ్చారు. ఈ నేపథ్యంలోనే జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవ సభలో నాగబాబు చేసిన వ్యాఖ్యలు పిఠాపురం టీడీపీ శ్రేణుల్లో తీవ్ర ఆగ్రహావేశాలకు కారణమైంది. ప్రస్తుతం మంత్రి నారాయణ..మాజీ ఎమ్మెల్యే వర్మను ఉద్దేశించి “ఆయనకు టీడీపీ టికెట్ ఇవ్వనప్పుడు ఇండిపెండెంట్ గా పోటీ చేసి నెగ్గాడని” చెప్పడం వెనుక వర్మ తమ పార్టీ నాయకుడు కాదని సూచనప్రాయంగా చెప్పకనే చెప్పారు. ఆ ఆడియో కాల్ లో మంత్రి నారాయణ ప్రధానంగా వర్మను గూర్చే మాట్లాడటం..ఆ ఆడియో లీక్ అవ్వడం చూస్తుంటే ఇది కావాలని 'ఎవరో' చేశారా అనే అనుమానం ఎవ్వరికైనా కలుగుతుంది. నెల్లూరు సిటీ నేతలతో ప్రత్యేకించి వర్మ ప్రస్తావన తీసుకు రావాల్సిన అవసరం ఏముందనేది టీడీపీ శ్రేణులలో కలుగుతున్న సందేహం. మంత్రి నారాయణ స్వరంతో ఉన్న ఆ ఆడియోలో..”నేను కాకినాడ జిల్లా ఇన్చార్జి మంత్రిగా ఉన్నాను. పిఠాపురంలో వర్మ పార్టీ క్రమశిక్షణ ను ఉల్లంఘించి ఏదేదో మాట్లాడుతున్నాడు. అసలు ఆయన ఇండిపెండెంట్ గా పోటీ చేసి నెగ్గాడు. ప్రస్తుతం ఆయనను పూర్తిగా జీరో చేశాం” కేవలం పవన్ కళ్యాణ్ కోసమే వర్మను జీరో చేశామని మంత్రి నారాయణ స్పష్టం చేశారు. పిఠాపురంలో వర్మ ఏమీ మాట్లాడకుండా సైలెంట్ గా ఉండాలని చంద్రబాబు స్వయంగా వార్నింగ్ ఇచ్చారని మంత్రి నారాయణ ఆడియోలో తెలిపారు. అంతే కాకుండా జనసేన వాళ్ళు పిలిస్తేనే వర్మ వెళ్ళి మాట్లాడాలని, లేకుంటే నిశ్శబ్దంగా ఉండాలని సీఎం నుండి స్పష్టమైన ఆదేశాలు వచ్చాయని ఆ ఆడియోలో మంత్రి నారాయణ చెప్పారు. ఇటీవల వైసీపీ సీనియర్ నేత ముద్రగడ పద్మనాభంను కిర్లంపూడిలో వర్మను కలిసిన నాటి నుంచి టీడీపీ అధిష్టానం వర్మపై గుర్రుగా ఉంది. దీనికి తోడు జనసేన పార్టీలో ఒక వర్గం ఆజ్యం పోసింది. అయితే ముద్రగడను కలిసిన సమయంలో మీడియా వర్మ రేపో మాపో వైసీపీలో చేరబోతున్నారని అనుమానాన్ని వ్యక్తం చేసింది. వర్మ ఈ విషయాన్ని ఖండించారు. నేను టీడీపీకి కరుడుగట్టిన నిఖార్సయిన కార్యకర్తను..నేను చంద్రబాబు కు వీర విధేయుడిని..నేను మరణించాక చంద్రబాబు వచ్చి పార్టీ జెండా కప్పుతారని ఎంతో ఉద్వేగంగా చెప్పారు. అటువంటిది చంద్రబాబు మంత్రి నారాయణతో వర్మను పార్టీకి దూరం పెట్టమని, జీరో చేయమని చెబుతారంటే ఎట్టి పరిస్థితుల్లోనూ నమ్మను..నమ్మను అని అంటున్నారు. సీఎం చంద్రబాబు ఆగమంటే ఆగాను..ఎన్నికలలో పనిచేయమంటే చేశానని వర్మ తెలిపారు. కాగా పార్టీ శ్రేణుల వద్ద నాలుగు నెలల నుంచి తనను జీరో చేశారని చెబుతున్నారని మంత్రి నారాయణ ఆడియోలో అన్నారు. ఒక విధంగా వర్మను టీడీపీ నుంచి పొమ్మనలేక పొగబెట్టే చర్యలకు పార్టీ అధిష్టానం ఉపక్రమించిందా?, వర్మను ఒంటరి చేయడానికి జనసేన కసరత్తులో భాగమా ఇది..లేక రాజకీయ దుమారానికి ఎవరైనా చాటు నుంచి అస్త్రం సంధించారా.. ఇలా అనేక సందేహాలు వర్మ అభిమానుల్లోనే కాకుండా పార్టీ శ్రేణుల్లో కలుగుతున్నాయి. నిజం ఏమిటో తెలియాలంటే మంత్రి నారాయణ స్వయంగా మీడియాతో మాట్లాడితేనే గానీ స్పష్టం కాదు. ఒకవేళ మంత్రి నారాయణ 'యస్ నేనే అలా మాట్లాడానని' చెబితే గనుక పిఠాపురం నియోజకవర్గంలో రాజకీయాలు అనూహ్యంగా మారతాయి. వర్మ తన అనుమానం నివృత్తి అయింది కాబట్టి రాజకీయ కార్యాచరణను ప్రకటించే అవకాశం లేకపోలేదు. ఏదేమైనా మంత్రి నారాయణ టెలికాన్ఫరెన్స్ ఆడియో లీక్ కాకినాడ జిల్లాలో రాజకీయ సంచలనమే. ఈ వ్యవహారం ఎన్ని మలుపులు తిరుగుతుందో చూడాలి. ప్రస్తుతానికైతే ఈ ఆడియో లీక్ రాజకీయ వ్యూహంలో భాగమేననే అభిప్రాయంలో వర్మ ఉన్నారు.




## పన్నుల తగ్గింపు
# చారిత్రాత్మక నిర్ణయం

### -'సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్' పై అవగాహనా ర్యాలీని ప్రారంభించిన సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు

**రాజమండ్రి (మనసులో మాట), అక్టోబరు 16 :** స్థానిక ఆర్ట్స్ కళాశాల నుంచి లాలా చెరువు వరకు జిల్లా రవాణా శాఖ ఆధ్వర్యంలో సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ పై గురువారం ఉదయం నిర్వహించిన అవగాహనా ర్యాలీని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వాసు మాట్లాడుతూ ఏ ప్రభుత్వం అయినా పన్నులను పెంచడం తెలుసు గానీ, తగ్గించడం ఎక్కడ చూడలేదన్నారు. పన్నులు తగ్గించాలని ధర్నాలు ఉద్యమాలు చేస్తే ఒకటి లేదా రెండు శాతం తగ్గించే సందర్భాలు మనం చేశామని, కానీ కూటమి ప్రభుత్వం 12 , 18 , 28 శాతం ఉన్న పన్నులను ఈ విధంగా తగ్గించడం భారత దేశ చరిత్రలో ఎప్పుడు జరగలేదన్నారు. ప్రభుత్వం రాబడి కోల్పోతున్నా ప్రజలు ఆనందంగా ఉండాలనే ఆశయం కోసం ఇటువంటి చరిత్రాత్మకమైన నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. రవాణా రంగానికి చెందిన సరుకు రవాణా చేసే వాహనాలు, బస్సులు, మినీ బస్సులపైన 10 శాతం పన్నులు తగ్గించడం జరిగిందని, రైలు, మల్టీమోడల్ వాహనాల రవాణా పై, ట్రాక్టర్ల పై 7 శాతం తగ్గిందన్నారు. థర్డ్ పార్టీ ఇన్సూరెన్స్ పై కూడా ఏడు శాతం పన్నులు తగ్గించడం జరిగిందని వివరించారు. ఇటువంటి కార్యక్రమాలు ఎప్పుడూ చూసి ఉండలేదన్నారు. భవిష్యత్తులో ఏ ప్రభుత్వంలో చూడటం కూడా జరగదన్నారు. ఒక వేళ జరుగుతుంది..అంటే అది ఒక్క కూటమి ప్రభుత్వం వల్ల మాత్రమే సాధ్యం అవుతుందని తెలిపారు. 'ఆటో డ్రైవర్ల సేవలో' పథకాన్ని అమలు చేసి, ప్రతి ఆటో డ్రైవర్ కు రూ.15 వేలు ఆర్థిక సహాయం అందించడం జరిగిందన్నారు. గతంలో లక్షల్లో ఉన్న పన్నులను మూడు వేలకి తగ్గించి అది కూడా రెండు వాయిదాలలో చెల్లించే వెసులుబాటు కల్పించడం జరిగిందన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను పొందుతూ, మీ మీ రంగం ద్వారా ప్రజలకి సహాయకరంగా నిలవాలని ఎమ్మెల్యే ఆకాంక్ష వ్యక్తం చేశారు. జిల్లా రవాణా అధికారి ఆర్ సురేష్ మాట్లాడుతూ జిల్లా రవాణా శాఖ ఆధ్వర్యంలో ఎస్జీఎస్ఎస్ పై జిల్లా స్థాయిలో చేపట్టిన అవగాహనా ప్రచార కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ పేరు పేరునా కృతజ్ఞతలు తెలియజేశారు. పన్నులు తగ్గించడం వలన రవాణా రంగంలో, వాటిపై ఆధారపడిన వారికి జరిగే మేలును ప్రజా ప్రతినిధులతో కలిసి ప్రజల్లోకి తీసుకు వెళ్ళడం జరుగుతోందన్నారు. ప్రజల్లోకి వెళ్లి, ధరల్లో వచ్చిన వ్యత్యాసాన్ని ప్రజలకి వివరించనున్నట్లు తెలిపారు. ఈ అవగాహనా కార్యక్రమంలో క్రమశిక్షణతో కలిసి విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. దీపావళి సందర్భంగా రాజమహేంద్రవరం ఆర్ట్స్ కళాశాల ప్రాంగణంలో “సూపర్ జీఎస్టీ - సూపర్ సేవింగ్స్” అవగాహన కార్యక్రమం ఘనంగా ప్రారంభమైంది. ఈ సందర్భంగా పాంప్లెట్లు, పోస్టర్లను ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ ఆవిష్కరించి, ప్రజలకు పన్నుల తగ్గింపుతో కలిగే ప్రయోజనాలపై మాట్లాడారు. అనంతరం ఆయన జెండా ఊపి ఆర్ట్స్ కళాశాల నుంచి లాలా చెరువు వరకు నిర్వహించిన వాక్‌థాన్ ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రవాణా అధికారి ఆర్ సురేష్, ఎంవీఐలు చింత సంపత్ కుమార్, ఎం రవికుమార్, ఏఎంవీఐలు పీవీవీడీ సాయికుమార్, జీ ప్రణీత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## ఐదుగురు గృహ నిర్మాణ అధికారులకు
# షోకాజ్ నోటీస్
### కలెక్టర్ కె.వెట్రిసెల్వి

**ఏలూరు, అక్టోబరు16(మనసులో మాట) :** జిల్లా కలెక్టరేటు గోదావరి సమావేశ మందిరంలో గురువారం జిల్లాలో “గృహ నిర్మాణాలు ప్రగతిపై” సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి అధ్యక్షతన సమావేశాన్ని నిర్వహించారు. జిల్లాలో ఇండ్ల నిర్మాణాలు 12,345 టార్గెట్ కాగా 10,565 పూర్తి చేసి ఇంకా 1,780 ఇండ్లు పూర్తి చెయ్యకపోవడంపై జిల్లా కలెక్టరు అసహనం వ్యక్తం చేశారు. మండలాలు వారీగా సంబంధిత అధికారులతో సమీక్షించారు. బాగా వెనుకబడిన మండలాలు డిఇ, ఏఇ, ఇంజనీరింగు అసిస్టెంటు, మండల ఇన్చార్జిలతో టార్గెట్ వెనుకబడుట కారణాలను చెప్పమని జిల్లా కలెక్టరు నిలదీశారు. వారం రోజుల్లో 403 ఇండ్లను పూర్తి చేసి, మిగిలిన ఇండ్లను ఈ నెల చివరినాటికి పూర్తి చెయ్యాలని ఆదేశించారు. సమావేశానికి హాజరుకాని 5 మంది ఇంజనీరింగు అసిస్టెంట్లకు షోకాజ్ నోటీసులు జారీ చెయ్యాలని జిల్లా గృహ నిర్మాణశాఖ పిడి జి. సత్యనారాయణను జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల చివరినాటికి 3 లక్షల ఇండ్లను సమూహిక గృహప్రవేశాలకు సన్నాహాలు చేస్తుందని, మన జిల్లా 12,345 ఇండ్లను గృహప్రవేశాలకు సిద్ధం చెయ్యాలని అధికారులకు ఆదేశించామని అన్నారు. జిల్లాలో గృహ నిర్మాణాలు లక్ష్యసాధనలో అధికారులు కలిసికట్టుగా పనిచేసి మంచి ప్రగతిని సాధించాలని, లక్ష్య సాధనలో వెనుకబడిన ఆయా అధికారులు, సహాయకులుపై చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ నెల18వ తేదీ హౌసింగు డే (ప్రేరణ) రోజున లబ్ధిదారులతో అవగాహన సదస్సులు నిర్వహించాలని, నేను రెండు సదస్సులకు హాజరవుతానని అన్నారు. గృహ నిర్మాణాలలో అలసత్వం వహించే కాంట్రాక్టర్లను తొలగించి అవసరమైతే కొత్తవారిని నియమించుకుని పనులు వేగవంతం చేయాలన్నారు. క్షేత్రస్థాయిలో అధికారులు సమన్వయంతో పనిచేసి, ఈ నెల చివరినాటికి నూటికినూరుశాతం ఇండ్లను పూర్తి చేసి పూర్తిస్తాయి నివేదికను సమర్పించాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా గృహనిర్మాణ పిడి జి.సత్యనారాయణ, ఇఇలు, డిఇ లు, సహాయ ఇంజనీర్లు, ఇంజనీరింగు అసిస్టెంట్లు, మండల ఇంచార్జిలు, జిల్లా గృహ నిర్మాణశాఖ ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

## గోదావరి పుష్కరాల సన్నాహాలు
# వేగవంతం



- ఘాట్ల పరిశీలనలో కలెక్టర్ కీర్తి చేకూరి
- భక్తుల సౌకర్యం, భద్రత, పారిశుద్ధ్యంపై విభాగాల సమన్వయంతో ఏర్పాట్లు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశాలు





**రాజమండ్రి (మనసులో మాట), అక్టోబరు 16 :** రానున్న గోదావరి పుష్కరాలు దృష్ట్యా, ఘాట్ల అభివృద్ధి పనులు, సౌకర్యాలు, భక్తుల సురక్షత ఏర్పాట్లపై హేతుబద్ధత విధానంలో ప్రతిపాదనలు సిద్ధం చెయ్యాలని జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి తెలియజేశారు. గోదావరి పుష్కరాలపై జిల్లా కలెక్టర్ వివిధ శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ కీర్తి చేకూరి మాట్లాడుతూ “రాజమండ్రి, కొవ్వూరు డివిజన్ పరిధిలోని పుష్కర ఘాట్ల వద్ద భక్తుల సౌకర్యం, శుభ్రత, రవాణా, భద్రత అంశాలపై అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలన్నారు. ఆయా శాఖలు ప్రతిపాదించిన పనులను అనుసరించి ప్రతి శాఖకు బాధ్యతలను స్పష్టంగా కేటాయించిన మేరకు పుష్కరాలు ప్రారంభం కంటే ముందు ఆయా శాఖలు పనుల పూర్తిచేయాలన్నారు.

గురువారం సాయంత్రం కలెక్టర్ కీర్తి చేకూరి గోష్పాదం క్షేత్రం, కృష్ణ చైతన్య ఘాట్, భక్తాంజనేయ ఘాట్, శివాలయం ఘాట్, పిండ ప్రదానం ఘాట్, క్రిస్టియన్ బరియల్ గ్రౌండ్ ఘాట్, హేవ్‌లాక్ బ్రిడ్జ్ ఘాట్, శ్రీనివాస ఘాట్, యెరినమ్మ ఘాట్ తదితర ఘాట్లను పడవ ద్వారా పరిశీలించారు. యెరినమ్మ ఘాట్ నుండి గోష్పాదం ఘాట్ వరకు తిరుగు ప్రయాణం పడవలో నిర్వహించారు. అనంతరం “గోదావరి నీరాజనం” పోస్టర్ ను కలెక్టర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి సమీక్ష నిర్వహించనున్న గోదావరి పుష్కరాలు దృష్ట్యా ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిచ్చి ఏర్పాట్లపై సమీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. పుష్కరాల ఏర్పాట్లపై ఉన్నత స్థాయిలో రాష్ట్ర ముఖ్యమంత్రి, మంత్రుల బృందం సమీక్షా సమావేశం జరగనున్న నేపథ్యంలో, జిల్లా స్థాయిలో అన్ని విభాగాలు సమన్వయంతో ముందస్తు సన్నాహాలు వేగవంతం చేసే విధానంలో క్షేత్ర స్థాయిలో పరిశీలన చెయ్యడం జరుగుతోందని వెల్లడించారు. ఈ క్రమంలో కొవ్వూరు, రాజమండ్రి డివిజన్ల పరిధిలోని ప్రధాన ఘాట్లను క్షేత్ర స్థాయిలో పరిశీలించడం జరిగిందని తెలిపారు. భక్తుల సౌకర్యం, భద్రతా చర్యలు, పారిశుద్ధ్యం, రహదారి, రవాణా సదుపాయాలు, తాగునీరు, విద్యుత్తు, వైద్య సేవలు తదితర అంశాలపై విభాగాల వారీగా సమీక్షించి, తక్షణమే లోపాలను సరిదిద్దాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. “పుష్కరాల సమయంలో రాష్ట్ర స్థాయి పర్యవేక్షణ బృందం కూడా జిల్లాలో పర్యటించే అవకాశం ఉందన్నారు. ప్రతి ఘాట్ వద్ద సదుపాయాలు సమగ్రంగా ఉండేలా అధికారులు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి, ఘాట్ల అభివృద్ధి ప్రతిపాదనలు హేతుబద్ధంగా సిద్ధం చేయాలని, పనులను ప్రతిష్ఠాత్మకంగా పూర్తి చేయాలని సూచించారు. క్షేత్ర స్థాయిలో వాస్తవ పరిస్థితులను తెలుసుకునే దిశలో , గోష్పాదం ఘాట్ నుండి కుమారదేవం సినిమా చెట్టు ఘాట్, కుమారదేవం సినిమా చెట్టు ఘాట్ నుండి గండి పోసమ్మ దేవాలయ ఘాట్ వరకు రోడ్డు మార్గంలో ఘాట్ల పరిస్థితిని కలెక్టర్ పరిశీలించారు. రూట్ మ్యాప్ ప్రకారం మొత్తం వివరాలను అధికారులు తెలియజేశారు.

**పర్యాటక శాఖ ప్రాజెక్ట్ పై సమీక్ష..**

కొవ్వూరు వద్ద గోదావరి ఒడ్డున పర్యాటకాన్ని ప్రోత్సహించేందుకు నిర్మాణంలో ఉన్న పర్యాటక అభివృద్ధి ప్రాజెక్టు పురోగతిని అధికారులు కలెక్టర్ కు తెలియ చేయడం జరిగింది. 26 కాటేజీలు, బార్, రెస్టారెంట్, స్విమ్మింగ్ పూల్, కాన్ఫరెన్స్ హాల్ వంటి సౌకర్యాలతో కూడిన ఈ ప్రాజెక్టులో 60 శాతం పనులు పూర్తయ్యాయని, మిగిలిన పనులు 2027 పుష్కరాలు ప్రారంభానికి ముందుగానే పూర్తి చెయ్యాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కొవ్వూరు ఆర్డీఓ రాణి సుస్మిత, శ్రీవత్స కన్సల్టెంట్స్ బీ కిరణ్, నాయకులు సుబ్బరాయ చౌదరి, స్వరూపనేని చిన్ని, మున్సిపల్ ఏఈ జీ సందీప్, ఇరిగేషన్ ఈఈ జీ శ్రీనివాస్, డీఈ కే త్రినాథ్, ఏఈ మణికంఠ, జిల్లా టూరిజం ఆఫీసర్ పీ వెంకటాచలం, ఆర్డీ సీహెచ్ పవన్ కుమార్, ఆర్ అండ్ బీ ఈఈ జీ రూప్ కుమార్, స్థానిక ప్రజా ప్రతినిధులు, తదితర అధికారులు పాల్గొన్నారు.

## క్రీడా స్ఫూర్తిని పెంపొందించేలా
# కోనసీమ క్రీడోత్సవాలు నిర్వహించాలి
### జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్



**అమలాపురం (మనసులో మాట) అక్టోబరు 16:** విద్యార్థినీ విద్యార్థులలో క్రీడా స్ఫూర్తిని రగిలించి శారీరక ఆరోగ్యా న్ని ప్రోత్సహిం చేందుకు కోనసీమ క్రీడోత్సవాలు క్రీడా స్ఫూర్తిని చాటేలా నిర్వహిం చాలని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. గురువారం స్థానిక కలెక్టరేట్ నందు విద్యాశాఖ అధికారులు మున్సిపల్ అధికారులతో సమావేశం నిర్వహించి నవంబర్ మొదటి వారంలో ప్రాథమిక స్థాయి క్రీడా పోటీలను మండల స్థాయిలోనే పూర్తి చేయాలని, 6 వ తరగతి నుండి ఇంటర్ వరకు క్రీడా పోటీలను జిల్లాస్థాయిలో నవంబరు 12, 13 ,14 తేదీలలో స్థానిక జిఎంసి బాలయోగి స్టేడియం నందు నిర్వహించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోనసీమ ప్రాంతంలో ప్రాథమిక, ఉన్నత స్థాయి పాఠశాల విద్యార్థుల క్రీడోత్సవాలలో అండర్ 14 అండర్ 17 విద్యార్థులు పాల్గొని సద్వినియోగం చేసుకొని క్రీడా ప్రతిభను చాటుకోవాలన్నారు. విద్యార్థుల శారీరక, మానసిక అభివృద్ధికి తోడ్పడడమే కాకుండా, సమూహంలో పని చేయ డం, సహనశీలత, నాయక త్వ లక్షణాలు వంటి నైపు ణ్యాలను అభివృద్ధి చేసు కునే అవకాశాలు ఉన్నా యన్నారు.శారీరక ఆరోగ్యా న్ని ప్రోత్సహించడం పాఠ శాలల మధ్య స్నేహ సం బంధాలను మెరుగు పరచ డం,స్థానిక ప్రతిభను గుర్తించి ప్రోత్సహించడం జరుగుతుందన్నారు.

కోనసీమ ప్రాంతంలోని ప్రభుత్వ, ఉన్నత పాఠ శాలలు6,7,8 తరగతులు జూనియర్ బ్యాచ్ గాను 10 ఇంటర్ తరగతులు సీనియ ర్ బ్యాచ్ గాను విభజించ డం జరుగుతుందన్నారు వివిధ రకాల కమిటీలను ఏర్పాటు చేయాలన్నారు. అన్ని రకాల పోటీలు నిష్పక్షపాతంగా నిర్వహిం చాలన్నారు.ప్రాంతీయ స్థాయి ఈవెంట్ కావడంతో, విద్యార్థుల అభిరుచి, కలిసి కట్టుగా పని చేయగల సామ ర్థ్యం, వారి ప్రతిభ వెలుగులోకి వస్తుందన్నారు స్కూల్ గేమ్ ఫెడరేషన్ ఈ క్రీడోత్సవాలలో కలిపి నిర్వహించాలన్నారు. మార్గదర్శకాల ప్రకారం, కేవలం ప్రభుత్వ పాఠ శాలల్లో విద్యార్థులుగా ఉన్నవారికే అర్హత ఉంటుందన్నారు. మండల స్థాయి పోటీలు విద్యార్థులను ఎంపిక చేయడానికి మొదట మండల స్థాయిలో క్రీడలు పోటీలు నిర్వహించి బహు మతులు ప్రధానం చేయా లన్నారు. అండర్ 14 మరియు అండర్ 17 కేటగిరీల్లో అథ్లెటిక్స్, బ్యాడ్మిం టన్, కబడ్డీ, ఖో-ఖో, వాలీబాల్, వెయిట్ లిఫ్టింగ్ పవర్ లిఫ్టింగ్ వంటి పోటీలు నిర్వహిస్తారన్నారు ఈ క్రీడా పోటీలకు భోజనం వసతులు క్రీడా పరికరాలు కొరకు నిధులు కలెక్టరేట్ నుండి సమకూర్చడం జరు గుతుందన్నారు. క్రీడా పోటీలు అత్యంత పారద ర్శకంగా నిర్వహించేందుకు అనుభవజ్ఞులైన హెచ్‌ఆర్లు నియమించడంతోపాటు లాజిస్టిక్స్ సమకూర్చు కోవాలని ఆదేశించారు ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ టి నిశాంతి, సమగ్ర శిక్ష ఏపీసి జి మమ్మీ, మున్సిపల్ కమిషనర్ వి నిర్మల్ కుమార్, జిల్లా సైన్స్ అధి కారి జి వి ఎస్ సుబ్ర హ్మ ణ్యం, ఉప విద్యాశాఖ అధికారి బీవీ సుబ్రహ్మణ్యం వ్యాయామ ఉపాధ్యాయు లు భీమేష్ తదితరులు పాల్గొన్నారు,

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక



## శ్రీశైల మల్లన్నను దర్శించుకున్న జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

**జగ్గంపేట (మనసులోమాట) అక్టోబరు 16** జగ్గంపేట శాసనసభ్యులు, తిరుమల తిరుపతి దేవస్థానం పాలక మండలి సభ్యులు జ్యోతుల నెహ్రూ భ్రమరాంబ మల్లికార్జున స్వామిని దర్శించుకున్నారు. ముందుగా ఆయనకు ఆలయ అధికారులు, అర్చకులు ఆలయ ప్రధాన ద్వారం వద్ద స్వాగతం పలికి స్వామి వారి అమ్మవారి దర్శనం చేయించారు. అనంతరం స్వామివారి ప్రసాదాలు అందించారు. శ్రీశైలం శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి వారి దేవస్థానం చైర్మన్ రమేష్ నాయుడు తో ప్రధాని నరేంద్ర మోదీ పర్యటన ఏర్పాట్లను జ్యోతుల నెహ్రూ పరిశీలించారు.
ప్రధాని నరేంద్రమోదీ పర్యటన సందర్భంగా శ్రీశైలం మల్లన్న సన్నిధిలో దేవాదాయ శాఖ కమిషనర్ రామచంద్ర మోహన్ తో తంటికొండ దేవస్థానం పునర్నిర్మాణం గురించి చర్చిస్తున్న టీటీడీ బోర్డు మెంబర్ జ్యోతుల నెహ్రూ అనంతరం నరేంద్ర మోదీ సభలో పాల్గొనేందుకు కర్నూలు బయలుదేరి వెళ్లారు.

### బోనస్ తక్షణం ఇవ్వాలంటూ

## కార్మికుల ధర్నా



**ఏలూరు, అక్టోబర్ 16 (మనసులో మాట)** పెదవేగి మండలం వంగూరు వద్దనున్న గౌతమి ఆగ్రో ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ ఫ్యాక్టరీ వద్ద ఐ ఎఫ్ టి యు ఆధ్వర్యంలో గురువారం ధర్నా నిర్వహించారు. ఈస్ట్ రాష్ట్ర సహాయ కార్యదర్శి యు. వెంకటేశ్వరరావు మాట్లాడుతూ... చట్ట ప్రకారం ఇవ్వవలసిన బోనస్ వెంటనే మేనేజ్మెంట్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. డిప్యూటీ కమిషనర్ ఆఫ్ లేబర్ వద్ద జరిగిన ఒప్పందాన్ని అమలు చేయాలని హెచ్చరించారు. బోనస్ తక్షణం ఇవ్వని పక్షాన లేబర్ అధికారులకు రిపోర్ట్ అందచేసి, ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. గౌతమి ఆగ్రో ఇండస్ట్రీస్ స్టాఫ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు పద్మావతి, సెక్రెటరీ రంగమ్మ, నాయకులు కోటేశ్వరరావు, ఆలీసమ్మ, బేబీ, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

### అనపర్తి రైల్వే స్టేషన్ అభివృద్ధికి 31 కోట్లుతో

## ఆధునికీకరణ

### ప్రజల సౌకర్యాలకై ప్రజాభిప్రాయ సేకరణ రైల్వే డివిజనల్ మేనేజర్





**అనపర్తి, (మనసులో మాట) అక్టోబరు 16 :** తూర్పుగోదావరి జిల్లా అనపర్తి రైల్వే స్టేషన్ లో గురువారం విజయవాడ రైల్వే డివిజనల్ మేనేజర్ ఎం. ఫణి కుమార్ ఆధ్వర్యంలో, వికసిక్ భారత్ అమృత్ వాద్ లో భాగంగా ప్రజాభిప్రాయ సేకరణ చేశారు. స్టేషన్ అభివృద్ధి చేస్తూనే రైల్వే హాల్టులు ఎక్కువ శాతం పెంచాలని, యాళ్ల తరబడి రైల్వేగేట్ మూసి వే యడంతో అనేకమంది, నిలిపివేసిన గేట్ దాటుతూ చనిపోతున్నారని, రైల్వే పాసింజర్స్ అసోసియేషన్ సలహా సంప్రదింపుల సభ్యుడు, కొవ్వూరి సత్యనారాయణ రెడ్డి, (బీ జే పి రెడ్డి) డీ ఆర్ ఎమ్ కు తెలియచేసారు. రైల్వే స్టేషన్ లో నూతనంగా బిల్డింగ్ వసతులు, ఫ్లాట్ ఫామ్ అభివృద్ధి, 1,3 ఫ్లాట్ ఫార్ములలో లిఫ్ట్ సౌకర్యం సీసీ కెమెరాలు ఏర్పాటు, మంచినీటి సౌకర్యం ఏర్పాట్లు పై డివిజనల్ మేనేజర్ పరిశీలన చేసి, అనపర్తి పరిసర ప్రాంతాల్లో సుమారు 100 గ్రామాలకు రైల్వే స్టేషన్ ఉపయోగపడేలా ప్రజలకు సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తానని, డి ఆర్. ఎమ్. ఫణి కుమార్ చెప్పారు. ఈ కార్యక్రమంలా రైల్వే అధికారులు, ప్రయాణికులు పాల్గున్నారు.

## జీఎస్టీ సంస్కరణలతో పేద, మధ్యతరగతి ప్రజలకు ఊరట : కలెక్టర్



**ఏలూరు (మనసులో మాట) అక్టోబరు16 :** జిల్లా ట్రాన్స్ పోర్టు కార్యాలయ ఆధ్వర్యంలో పోలీసు పెట్రోల్ బంకు నుంచి పాత బస్టాండు వరకు ఆటోలు, మాక్సీ క్యాబ్ లు, మోటారు క్యాబ్ లు, చిన్న కార్లుతో ర్యాలీని జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి, జిల్లా పరిషత్తు చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ లు జెండా ఊపి, ర్యాలీని లాంఛనంగా ప్రారంభిం చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ జీఎస్టీ సంస్కరణలతో నిరుపేద, మధ్యతరగతి, ధనిక కుటుంబాలుతో సహా అందరికీ ఎంతో మేలు కలిగిందని అన్నారు. అందరికీ అవగాహన కల్పించాలని ఉద్దేశంతో జిల్లా పట్టణాలు నుండి గ్రామాలు వరకు ప్రతిరోజు ర్యాలీలు, సమావేశాలు నిర్వహిస్తున్నామని, అందులో భాగంగా ఈ రోజు వాహనాలు ర్యాలీని ప్రారంభించామని అన్నారు. ఆర్థిక మాంద్యం నెలకొన్న తరుణంలో జీఎస్టీ నాలుగు స్లాబులను రెండుకి కుదించి, కొన్ని వస్తువులపై జీఎస్టీ తగ్గించడం, కొన్నింటిపై రద్దుచేయడం జరిగిందని తెలిపారు. ముఖ్యంగా కిరాణా సామాగ్రిపై గతంలో 18 శాతం, 12 శాతం , 5 శాతం జీఎస్టీ ఉండేదని, ఇప్పుడుకొన్నింటిపై 5శాతం , కొన్నింటిపై జీరో శాతం చేసినట్లు తెలిపారు. పిల్లలు వాడుకునే పెన్నులు, పెన్సులు, ఎరేజర్స్ వంటివాటి పై టాక్స్ లేదన్నారు. కొబ్బరి నూనె, టాల్కమ్ పౌడర్ వంటివాటిపై టాక్స్ తగ్గించారని తెలిపారు. పేద మధ్య తరగతి వారికి నెలకు సుమారు రూ 12 వేలు వరకు ఆదా అయ్యేవిధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకున్న నిర్ణయం ప్రజలు అందరికీ ఎంతో మేలు జరుగుతుందని ప్రతి కుటుంబం సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. జిల్లా పరిషత్తు చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ మాట్లాడుతూ భారత ప్రధానమంత్రి నరేంద్రమోదీ తీసుకువచ్చిన జీఎస్టీ 2.0 సంస్కరణలను మొట్టమొదటి సరిగా మద్దతు తెల్పిన ఘనత రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వమేనని అన్నారు. కూటమి ప్రభుత్వం పేద, మధ్య తరగతి వర్గాలకు లబ్ధి చేకూర్చేలా ప్రారంభించిన సూపర్ జీఎస్టీ, సూపర్ సేవింగ్స్ కార్యక్రమాన్ని మరింతగా ప్రజల్లోకి తీసుకునివెళ్ళి జీఎస్టీ ఫలాలు అందరికీ అందేలా మనమంతా కృషి చేయవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ సారథ్యంలో ఆర్థికపరిస్థితిని చక్కదిద్దుతూ ఒక పక్క ఇచ్చిన హామీలు అమలు చేస్తూ, మరోపక్క అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతోందని అన్నారు. దీనివలన ప్రజల జీవన ప్రమాణాలు మరింత పెరుగుతాయని అన్నారు. కార్యక్రమంలో ఉప రవాణా కమీషనరు షేక్ కరీం, వాణిజ్య పన్నుల శాఖ జాయింటు కమీషనరు నాగార్జున రావు, ఏలూరు నగరపాలక కమీషనరు ఏ.భానుప్రతాప్, కార్మిక శాఖ డిప్యూటీ కమీషనరు జి.నాగేశ్వరరావు, వివిధ శాఖలు అధికారులు, ఆటోలు, మాక్సీ క్యాబ్ లు, మోటారు క్యాబ్ లు, చిన్న కార్లు డ్రైవర్లు, తదితరులు పాల్గొన్నారు.

### రవాణా శాఖ ఆధ్వర్యంలో

## సూపర్ జీఎస్టీ, సూపర్ సేవింగ్స్ వాహనాల ర్యాలీ



**జగ్గంపేట(మనసులోమాట) అక్టోబరు 16 :** స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఆవరణలో రవాణా శాఖ నిర్వహించిన సూపర్ జీఎస్టీ, సూపర్ సేవింగ్ మోటార్ సైకిల్, ఆటోలతో అవగాహన ర్యాలీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు, జగ్గంపేట నియోజకవర్గం అభివృద్ధి కమిటీ చైర్మన్ జ్యోతుల నవీన్ ముఖ్యఅతిథిగా హాజరై ర్యాలీని ప్రారంభించారు. అనంతరం కాకినాడ అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ కాశీ విశ్వేశ్వర రావు అధ్యక్షతన జరిగిన సభలో నవీన్ ప్రసంగిస్తూ ఈరోజు దేశ ప్రజలందరికీ ఉపయోగపడేలా తీసుకొచ్చిన జీఎస్టీ 2.0 వల్ల ప్రతి ఒక్కరికి మేలు జరుగుతుందని దీనిపై అందరూ ప్రచారం నిర్వహించాలని అన్నారు. రవాణా, లాజిస్టిక్ రంగానికి కూటమి ప్రభుత్వం సూపర్ గిఫ్ట్ ఇచ్చిందని వాహనాల కొనుగోలు, నిర్వహణ ఖర్చు తగ్గిందని, సులభమైన పన్ను వేగవంతమైన రవాణాకు ఈ జీఎస్టీ 2.0 ఉపయోగపడుతుందని దీనివల్ల శక్తివంతమైన ఆర్థిక వ్యవస్థ ఏర్పడుతుందని అన్నారు. అసిస్టెంట్ మోటార్ వెహికల్స్ ఇన్స్పెక్టర్ కాశీ విశ్వేశ్వరరావు మాట్లాడుతూ సరుకు రవాణాకు గతంలో 28% జీఎస్టీ ఉంటే ఇప్పుడు 18 శాతానికి తగ్గించారని, బస్సులు మినీ బస్సులు గతంలో 28% ఉంటే ఇప్పుడు 18 శాతానికి తగ్గించారని రైలు మల్టీ మోడల్ రవాణాకు గతంలో 12 శాతం జీఎస్టీ ఉంటే ఇప్పుడు ఐదు శాతానికి తగ్గించారని ట్రాక్టర్లు గతంలో 12 శాతం ఉంటే ఇప్పుడు ఐదు శాతానికి తగ్గించాలని తగ్గించాలని వాహనాలు విడిభాగాలు మరియు ఇతర వ్యాపార కొనుగోలు పై జీఎస్టీ తగ్గించడం జరిగిందని దీనివల్ల సరళమైన పన్ను విధానంతో తక్కువ ఖర్చుతో పూర్తి సామర్థ్యంతో సేవలందించే అవకాశాలు అందరికీ కల్పించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో అడపా భరత్, ఎస్వీఎస్ అప్పలరాజు, కొత్త కొండబాబు, ఎంపీపీ తోట రవి, పాండ్రంగి రాంబాబు, దేవరపల్లి మూర్తి, మారిశెట్టి రాధా, పాలకుర్తి సురేష్, రేఖ బుల్లి రాజు, బోండా రాజేష్ పీలా మహేష్, వాణిజ్య పన్నుల శాఖ అధికారులు దుర్గారావు, రాజా, జగ్గంపేట లోగల ఐదు ఆటో యూనియన్ అధ్యక్షులు గుంపాన దొరబాబు, వట్టిపల్లి దుర్గాప్రసాద్, రాయుడు వెంకటరమణ, కేదాసు రాజు, మంజెటి సత్యనారాయణ, గౌరవ అధ్యక్షులు చీకట్ల నాగరాజు, బి సూరిబాబు పాల్గొన్నారు.

### ప్రభుత్వ వైద్య కళాశాలలను

## ప్రైవేటు పరం చేస్తే సహించేది లేదు

### జై హింద్ నగర్ రచ్చబండ కార్యక్రమంలో వైసీపీ జిల్లా అధ్యక్షుడు చెల్లుబోయిన






**రాజమండ్రి (మనసులో మాట), అక్టోబరు 16:** రాజమండ్రి రూరల్ నియోజకవర్గం పిడింగొయ్యి పంచాయతీ జైహింద్ నగర్ లో గురువారం ఉదయం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రచ్చబండ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ వైద్య కళాశాలలు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైసీపీ చేపట్టిన కోటి సంతకాల సేకరణను ఆ పార్టీ నాయకులు ప్రారంభించారు. గ్రామ ముఖ్య నాయకులు బొప్పన సుబ్బారావు, పడాల వీర రాఘవరెడ్డి, సుందరపల్లి అనిల్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ హాజరై కూటమి ప్రభుత్వం ఏర్పడి 18 నెలలు అయినప్పటికీ ప్రజలకు చేసిన మేలు ఏమీ లేదన్నారు. చంద్రబాబు నాయుడు హామీలు ఇచ్చుకుంటూ వచ్చారే తప్ప అమలు విషయంలో ఎటువంటి శ్రద్ధ వహించలేదన్నారు. ఇప్పటికీ ప్రజలు ఇబ్బందులు పడుతుంటే సీఎం చంద్రబాబుకు కనబడటం లేదన్నారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా నిర్మించిన ప్రభుత్వ వైద్య కళాశాలలను ప్రైవేటు పరం చేయడానికి శత విధాలా ప్రయత్నిస్తున్నారన్నారు. పేదలకు మేలు చేసే ఏ పథకానికి కూడా చంద్రబాబు ఆమోదం తెలపరని, జగనన్న నిర్మించిన మెడికల్ కాలేజీలను సైతం ప్రైవేట్ పరం చేసి ఆయన లబ్ధిదారులకు దోచి పెడుతున్నారని చెల్లుబోయిన తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు నక్కా రాజబాబు, నియోజవర్గ పరిశీలకులు నక్క నగేష్, మాజీ ఎంపీపీ రేలంగి సత్యనారాయణ, దాసరి శివకుమార్, చీరా రాజు, జాజుల శ్రీను, సిరసపల్లి శంకర్రావు, వేముల ఏసుబాబు, ఏరికే దుర్గారావు, ఇబ్రహీం భాషా, కడలి రాంబాబు, బండి వెంకట్రావు, కణితి లక్ష్మీనారాయణ, మాదాబత్తుల రాజు, చిన్నం ఆనంద్, మద్దిల రమణ, పల్లెటి చిన్నా, చిచ్చార చంటి తదితరులు పాల్గొన్నారు.

## జగ్గంపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో " జి.ఎస్.టీ 2.0 అవగాహన కార్యక్రమం"



**జగ్గంపేట(మనసులోమాట)అక్టోబరు 16** రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జగ్గంపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జి. ఎస్.టీ 2.0 అవగాహన కార్యక్రమం ప్రిన్సిపల్ డా డి చెన్నారావు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఏ.వి.ఎస్. చంద్రశేఖర్, డిప్యూటీ మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఏ.వి.వి.ఎస్.ఎస్. మూర్తి, గ్రామ పంచాయతీ అధికారి జి.వి.వి.ఎస్.కె. ప్రసాద్ మరియు పెద్దాపురంజి ఎస్ టీ అధికారి రాజు విచ్చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ డా డి చెన్నారావు మాట్లాడుతూ జి ఎస్ టీ 2.0 సెప్టెంబర్ 22, 2025 నుండి అమలులోకి వచ్చిందని తెలుపుతూ గూడ్స్ అండ్ సర్వీస్ టాక్స్ కౌన్సిల్ మునపటి నాలుగు పన్ను రేట్లను (5%, 12%, 18%మరియు 28%) 5% మరియు 18% యొక్క సరళీకృత రెండు శ్లాబ్ నిర్మాణంగా ఏకీకృతం చేయాలని సిఫార్సు చేసిందని తెలిపారు. తదుపరి కామర్స్ డిపార్ట్మెంట్ అధ్యాపకులు డా. ఎస్. సురేష్ జిఎస్ట2.0 గురించి అవగాహన కల్పించడం కొరకు విద్యార్థులకు ప్రెసెంటేషన్ ద్వారా ఆహార ఉత్పత్తులు, మోటారు వాహనాలు మరియు ఆరోగ్య సంరక్షణ వస్తువులు వంటి అనేక ముఖ్యమైన వస్తువులు మరియు సేవలపై గణనీయమైన రేట్లు తగ్గిపుల గురించి వివరించాడు. తదుపరి ఈ కార్యక్రమ ముఖ్య అతిథి మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఏ.వి.ఎస్. చంద్రశేఖర్ మాట్లాడుతూ జిఎస్టి సంస్కరణల గురించి వివరిస్తూ సామాన్యులకు ఉపశమనం కలిగించడానికి, వ్యాపారులను ప్రోత్సహించడానికి వ్యవసాయం మరియు విద్య అభ్యాస సామాగ్రి జిఎస్టి రహితంగా చేశారని విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ సి. హెచ్. బాలరాజు, కామర్స్ ఆధ్యాపకులు పి.పద్మ శేఖర్, ఐ. క్యూ.ఏ, సీ కో–ఆర్డినేటర్ డా.పి.వి.వి. సత్యా నారాయణ, కెమిస్ట్రీ అధ్యాపకులు వి. మల్లికార్జున శర్మ, తెలుగు ఆధ్యాపకులు, డా. డి.సత్యలత, గణిత ఆధ్యాపకులు సి. హెచ్.ఝాన్సీరాణి, ఫిజిక్స్ అధ్యాపకులు వి.గోపాల కృష్ణ మరియు కామర్స్ ఆధ్యాపకులు కె. వెంకట రావు, కంప్యూటర్ ఆధ్యాపకులు వి.దేవి ప్రసన్న, జువాలజీ ఆధ్యాపకులు పి. శ్రీనివాస రావు, హిస్టరీ ఆధ్యాపకులు ఆర్. శ్రీనుగారు, బొటాని అధ్యాపకులు వై.నవీన ఇతర అధ్యపకేతర సిబ్బంది మరియు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.



## వ్యవసాయంలో సాగు మెలకువలు కీలకం

**కాజులూరు (మనసులో మాట) అక్టోబర్ 16 :** వ్యవసాయంలో సాగు మెలకువలు కీలకమని మండల వ్యవసాయ అధికారి ఏ .అశోక్ అన్నారు.గురువారం కాజులూరు మండలం లోని తర్లంపూడి గ్రామం లో పొలంబడి కార్యక్రమం మండల వ్యవసాయ అధికారి వి .అశోక్ వారి ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి అశోక్ రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ ఈ కార్యక్రమం ముఖ్యంగా విత్తనం నాటిన నాటి నుండి కోత వరకు క్రమం తప్పకుండా 14 వారాలు నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు. ఈ పొలంబడి ద్వారా మేలైన వ్యవసాయ పద్ధతులను అనుసరించి సాగు మెలకువలతో వ్యవసాయం చేసే విధంగా రైతులను తీర్చిదిద్దడం జరుగుతుందని తెలిపారు . ఈ కార్యక్రమంలో భాగంగా పదోవారం అయిన ఈరోజు వరిలో ఆశించేటువంటి బ్యాక్టీరియా ఎండాకు తెగులు (బి ఎల్ బి) వ్యాప్తికి సంబంధించి అనుకూల పరిస్థితులు , తెగులు లక్షణాలు మరియు నివారణ చర్యల పై రైతులకు అవగాహన కల్పించి వివరించడం జరిగింది . ఈ ఎండాకు తెగులు అనేది ముఖ్యంగా ఎడతెరిపి లేకుండా వర్షాలు ఉన్నప్పుడు , వాతావరణంలో అధిక తేమ శాతం , మోతాదుకి మించి యూరియా వాడడం వలన ఎక్కువగా ఈ తెగులు వ్యాపిస్తుందనీ మరియు నివారణకు ముందు జాగ్రత్తగా సూడోమోనాస్ ను 10 గ్రాములు ఒక కేజీ విత్తనానికి కలిపి విత్తన శుద్ధి చేయాలని , అంతేకాకుండా స్ట్రెప్టోమైసిన్ సల్ఫేట్ ం టెట్రా సైక్లిన్ హైడ్రోక్లోరైడ్ (ప్లాంటోమైసిన్) ను రెండు గ్రాములు చొప్పున లీటర్ నీటికి కలిపి పిచికారి చేయాలన్నారు. రైతులు వరిలో పాటించాల్సినటువంటి నీటి యాజమాన్య పద్ధతులను విపులంగా రైతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు శ్రీనివాస వర్మ , ప్రశాంత్, వ్యవసాయ సహాయకులు ప్రసాద్ స్థానిక ఎంపీటీసీ గొల్లపల్లి సింహాద్రి , మాజీ సర్పంచ్ వీరబోయిన వెంకట్రావు ,రైతులు జక్కయ్య తాతారావు , కోడి శ్రీనివాసరావు తదితరులు పాల్గొనడం జరిగింది.

### వ్యవస్థాపక దినోత్సవం

## ఘనంగా నిర్వహించాలి

### ఎఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు కోనాల భీమారావు




**తణుకు (మనసులో మాట) అక్టోబరు 16 :** ఈనెల 31న దేశంలో తొలి కేంద్ర కార్మిక సంఘం ఏఐటియుసి 105 వ్యవస్థాపక దినోత్సవాన్ని ఏఐటీయూసీ అనుబంధ కార్మిక సంఘాలు ఘనంగా నిర్వహించాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు కోనాల భీమారావు పిలుపునిచ్చారు.గురువారం తణుకు శ్రీ సత్యనారాయణ స్పిన్నింగ్ మిల్స్ వద్ద జరిగిన స్పిన్నింగ్ మిల్స్ స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ సమావేశంలో భీమారావు మాట్లాడుతూ ఏఐటీయూసీ పతాకాలను ఆవిష్కరించి 105 ఏళ్ళ ఏఐటీయూసీ ఉద్యమ పోరాట చరిత్ర వివరించాలన్నారు.1920 అక్టోబరు 31న లాలాలజపతిరాయ్ అధ్యక్షుడుగా ముంబై నగరంలో దేశంలోనే తొలి కేంద్ర కార్మిక సంఘంగా ఏఐటియుసి ఆవిర్భావం జరిగిందన్నారు. లోకమాన్య బాలగంగాధరతిలక్,చిత్తరంజన్ దాస్, మోతీలాల్ నెహ్రూ లాంటి యోధానుయోధులెందరో ఏఐటీయూసీ ఆవిర్భావంలో కీలకపాత్ర నిర్వహించి కార్మిక హక్కులు సాధనకు ఉద్యమించారన్నారు. 1926 భారత కార్మిక చట్టం సాధించడం ద్వారా కార్మికులు యూనియన్ పెట్టుకునే చట్టబద్ధమైన హక్కు,1948 కనీస వేతనాల చట్టం,8 గంటల పని,1947లో పారిశ్రామిక వివాదాల చట్టం,సమ్మె హక్కు చట్టం లాంటి ఎన్నో ముఖ్యమైన కార్మిక చట్టాలు ఏఐటియుసి నిర్విరామ పోరాటాల ఫలితంగానే సాధించు కోవడం జరిగిందన్నారు.ఎన్నో పోరాటాలతో సాధించుకున్న 36 కార్మిక చట్టాలను కేంద్రంలోని నరేంద్ర మోడి ప్రభుత్వం కార్పొరేట్ లకు అనుకూలంగా రద్దు చేసి కార్మికులకు తీవ్ర నష్టం కలిగిస్తూ 4 లేబర్ కోడ్స్ తెచ్చిందన్నారు. అలాగే 8 గంటల పనికి తిలోదకాలిస్తూ 12 గంటల పని తెస్తుందన్నారు.ఏఐటీయూసీ ఉద్యమ పోరాటాల స్ఫూర్తితో కార్మిక హక్కులు,చట్టాల పరిరక్షణకు ఉద్యమించాలన్నారు.

## చదివిన చోటే ఉద్యోగం

### డ్రైవర్గా మొదలై... వ్యాయామ ఉపాధ్యాయుడిగా ఎదిగిన వైనం



**కాజులూరు ( మనసులో మాట ) అక్టోబర్ 16 :** పాఠశాల అనేది ప్రతి ఒక్కరికి జ్ఞాపకాల ఊయల. చిన్ననాటి కలలు అక్కడే మొలకెత్తుతాయి. అలాంటి పాఠశాలలోనే విద్యార్థిగా ప్రయాణం ప్రారంభించి నేడు అదే పాఠశాలకు వ్యాయామ ఉపాధ్యాయుడిగా బాధ్యతలు స్వీకరించారు. ఆయనే బుద్ధాల మణికంఠ. ఎప్పటికీ మర్చిపోలేని ఆ గదులు, గురువుల మాటలు, మైదానంలో ఆడిన ఆటలుఅన్నీ ఇప్పటికీ కళ్లముందు మెదులుతూనే ఉన్నాయి. బుద్ధాల మణికంఠ చెప్పిన వివరాలు ప్రకారం తాను 2012 సంవత్సరంలో కాజులూరు జిల్లా పరిషత్ పాఠశాలలో 10వ తరగతి పూర్తి చేశానన్నారు. నాటి విశ్రాంత వ్యాయామ ఉపాధ్యాయులు కృష్ణారావు గైడెన్స్ లో తన చిన్నాన్న బుద్ధల నారాయణరావు ,మేనత్త తలాటం వరలక్ష్మి సహకారంతో వ్యాయామం విద్య పూర్తి చేశారన్నారు. తన తండ్రి రొయ్యల మేత షాపులో గుమస్తాగా చేస్తుండడంతో ఆయన కష్టాన్ని చూడలేక తాను జిల్లా కేంద్రమైన కాకినాడ ఓఎన్జిసి సంస్థలో డ్రైవర్గా చేరానన్నారు. డ్రైవర్ గా పని చేస్తూనే, తనకు ఉన్న ఆరోగ్యంతో పాటు ఆటల పట్ల ఉన్న ఆసక్తిని గుర్తించి, నేను వ్యాయామ ఉపాధ్యాయునిగా అవ్వాలని నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. అవసరమైన కోర్సులు పూర్తిచేసి శారీరక విద్యలో డిప్లొమా తీసుకున్నాననీ. ఇది నన్ను మరొక దశకు తీసుకెళ్లిందన్నారు. ఈ సమయంలో రాష్ట్ర ప్రభుత్వం మెగా డీఎస్సీ ప్రకటించడంతో తాను డ్రైవర్గా పనిచేస్తునే డీఎస్సీ పరీక్షలో వ్యాయామ ఉపాధ్యాయ విభాగంలో జిల్లాలో 42వ ర్యాంకు సాధించానన్నారు. అదృష్టవశాత్తూ, తాను చదువుకున్న పాఠశాలలోనే వ్యాయామ ఉపాధ్యాయునిగా పనిచేసే అవకాశం వచ్చిందన్నారు. ఇది తనకు గర్వకారణం మాత్రమే కాదని, తాను చదువుకున్న పాఠశాలకు కృతజ్ఞత తీర్చుకునే అవకాశం గా భావిస్తున్నట్లు తెలిపారు. తనను ఉత్తమ పౌరునిగా తీర్చిదిద్దిన పాఠశాలలోనే తాను కొత్త తరాలకు మార్గ నిర్దేశం చేసే అవకాశం రావడం అదృష్టంగా భావిస్తున్నాను అన్నారు. వ్యాయామ ఉపాధ్యాయుడిగా బాధ్యతలు తీసుకోవడం చాలా ఆనందం కలిగించిందని మణికంఠ తెలిపారు. వ్యాయామ ఉపాధ్యాయుడిగా బాధ్యతలు లో చేరిన మణికంఠను మణికంఠను విష్ణుమూర్తి యుటిఎఫ్ అధ్యక్ష కార్యదర్శులు భాను ప్రకాష్ , గణేష్ ఎంపీడీవో రాంబాబు, తాహసిల్దార్ రవీంద్రనాథ్ ఠాగూర్ , ఎంఈఓ లు డేవిడ్ , జాన్ మాజీ ఎంపిపి యాళ్ల కృష్ణ రావు ఎన్నారై అన్యం శ్రీరామచంద్రమూర్తి పలువురు ఉపాధ్యాయులు అభినందించారు. స్పిన్నింగ్ మిల్స్ స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి దాకే ముసలయ్య, గరగ శ్రీనివాస్, నెక్కంటి యదుకృష్ణ, కడలి వెంకటేశ్ రరావు,సుంకవల్లి శ్రీరామారావు, మన్నే రమేష్, సుంకవల్లి సుదర్శనరావు తదితరులు పాల్గొన్నారు.

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక
రాయలసీమ
కర్నూలు | అనంతపురం
చిత్తూరు | కడప
శుక్రవారం 17 అక్టోబర్ 2025 పేజీ :9

# అంబేద్కర్ విగ్రహానికి నిప్పు కేసులో టిడిపి నేతలపై కుట్ర

**నెల్లూరు (మనసులో మాట), అక్టోబర్ 16:** గంగాధరనెల్లూరు నియోజకవర్గం వెదురుకుప్పం మండలం దేవళం పేటలో అంబేద్కర్ విగ్రహానికి నిప్పు పెట్టిన కేసులో టిడిపి నేతలను ఇరికించే ప్రయత్నం జరుగుతోందని టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్.బి. సుధాకర్ రెడ్డి తీవ్రంగా విమర్శించారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ వెదురుకుప్పం పోలీసులు వికృతంగా వ్యవహరిస్తున్నారని, ముగ్గురు కానిస్టేబుళ్లు దేవళంపేటకు చెందిన అరుణ్ అనే యువకుడిని అదుపులోకి తీసుకుని తప్పుడు సాక్ష్యం చెప్పించే ప్రయత్నం చేశారని తెలిపారు. మాజీ డిప్యూటీ సీఎం నారాయణ స్వామి, మరియు వైసిపి నుంచి టిడిపిలో చేరిన కొందరు కోవర్టులతో పోలీసులు చేతులు కలిపి చట్ట విరుద్ధ చర్యలకు పాల్పడ్డారని ఆయన ఆరోపించారు. సోమవారం రాత్రి తిరుపతిలో నివాసం ఉన్న యువకుడు అరుణ్‌ను వెదురుకుప్పం పోలీసులు తీసుకెళ్లి,



తీవ్రమైన హింసకు గురి చేశారని తెలిపారు. టిడిపి నేతలు కిషన్ చంద్, సతీష్ నాయుడు ప్రేరణతో తాగి విగ్రహానికి నిప్పు పెట్టినట్టు చెప్పాలని బలవంతం చేశారని, అంగీకరించకపోవడంతో కాళ్లకు గొలుసులు వేసి, కిటికీలకు కట్టేసి, కర్రలతో సీసీ కెమెరాలు లేని చోట కొట్టారని సుధాకర్ రెడ్డి తెలిపారు. కుటుంబ సభ్యులు జోక్యం చేసుకోవడంతో బుధవారం పోలీసులు అరుణ్‌ను విడుదల చేశారు. ప్రస్తుతం ఆ యువకుడు తిరుపతి రుయా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడని తెలిపారు. ఈ కుట్ర వెనుక మాజీ డిప్యూటీ సీఎం నారాయణ స్వామి, వైసిపి నుంచి టిడిపిలో చేరిన కోవర్టుల హస్తం ఉందని ఆయన ఆరోపించారు. పోలీసులు రూ.10 లక్షలు తీసుకుని ఈ నాటకానికి వేదికయ్యారని ప్రజలు మాట్లాడుకుంటున్నారని తెలిపారు. న్యాయం జరిగే వరకు మేము మౌనం పాటించము. ఉన్నతాధికారులు ఈ ఘటనపై దర్యాప్తు చేసి, నిందిత పోలీసులపై కఠిన చర్యలు తీసుకోవాలి. ఈ కుట్ర వెనుక ఉన్నవారి అసలు ముఖాలు బయటపెట్టాలి," అని డాక్టర్ ఎన్.బి. సుధాకర్ రెడ్డి డిమాండ్ చేశారు.

## నీటి పంప్ హౌస్ ను సందర్శించిన -ప్రాజెక్ట్ డైరెక్టర్



**పలమనేరు (మనసులో మాట), అక్టోబర్ 16:** మధ్యాహ్నం లకు అర్బన్ స్పెషల్ ఆఫీసర్ ప్రాజెక్ట్ డైరెక్టర్ మెప్మా డా.డి రవీంద్ర,పలమనేరు పురపాలక సంఘములోని మెప్మా కార్యాలయమును సందర్శించి సదరు సిబ్బందితో సమీక్షా సమావేశము నిర్వహించడము జరిగినది. పట్టణములోని బీసీ బాలుర హాస్టల్ ను, ఎస్సీ బాలుర హాస్టల్ ను సందర్శించి భోజన సదుపాయాలల గురించి విచారించి సంతృప్తి చెందడము జరిగినది. సదరు హాస్టల్ ల యందు శానిటేషన్ ఇంకనూ మెరుగు పరచాలని సంబందిత అధికారులను ఆదేశించడమైనది.

పట్టణములోని ఎద్దులసంత వీధిలోని నీటిసరఫరా పంప్ హౌస్ ను సందర్శించడము జరిగినది. నీటి సరఫరా క్లోరినేషన్ గురించి ఆర్.స్నేహ ప్రియ, అసిస్టెంట్ ఇంజనీర్ వారిని అడిగి తెలుసుకొనడము జరిగినది. హెల్త్ డిపార్టుమెంటు వారితో కో-ఆర్డినేషన్ చేసుకొని పట్టణములో వర్షాకాల ప్రభావము వలన అంటువ్యాధులు ప్రభలకుండా నీరు నిల్వ ఉన్న కొబ్బరి చిప్పలు, టైర్లు, నీటి తొట్టెలు, డ్రమ్ములు ఎప్పటికప్పుడు శుభ్రము చెసుకొనవలెనని తగిన సూచనలు జారీ చేసియున్నారు. పై కార్యక్రమము నందు అర్బన్ స్పెషల్ ఆఫీసర్,ప్రాజెక్ట్ డైరెక్టర్ మెప్మా డా.డి రవీంద్ర, మెప్మా సిబ్బంది శ్రీరాములు ఆర్.. స్నేహ ప్రియ, అసిస్టెంట్ ఇంజనీర్, మెప్మా సి ఎం ఎం, వి.బాబా, సిబ్బంది, పురపాలక సంఘ సిబ్బంది పాల్గొన్నారు

## కాకతీయ విద్యా నికేతన్ లో ఘనంగా ప్రపంచ ఆహార దినోత్సవం

**ధర్మవరం అక్టోబర్ 16 (మనసులో మాట)**ప్రపంచ ఆహార దినోత్సవమును పట్టణంలోని కాకతీయ విద్యానికేతన్ నందు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థిని, విద్యార్థులు వివిధ రకాల ఆహార పదార్థాలను ప్రదర్శన గావించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ నిర్మలాదేవి పాఠశాల డైరెక్టర్లు శెట్టిపి పద్మ ,శెట్టిపి సూర్య ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థులు జంక్ ఫుడ్స్ కు దూరంగా ఉండవలెనని, ఆరోగ్యకరమైన ఆహార పదార్థాలు మాత్రమే తీసుకోవాలని తెలిపారు. అదేవిధంగా 2025 ప్రపంచ ఆహార దినోత్సవం సందర్భంగా నినాదం "మెరుగైన ఆహారాలు, మెరుగైన భవిష్యత్తు కోసం చేతులు కలపండి "అనే నినాదాన్ని అందరూ పాటించి ఆరోగ్యంగా ఉండాలని విద్యార్థినీ విద్యార్థులకు



తెలియజేశారు.. పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన ఫుడ్ స్టాల్స్ ఎంతగానో ఆకట్టుకున్నాయి ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్- ఇంచార్జ్ ఆర్టీవో భూషణ్




**పలమనేరు (మనసులో మాట), అక్టోబర్ 16:** స్థానిక మార్కెట్ యార్డ్ వద్ద నుండి ర్యాలీగా పలమనేరు ఆర్టీవో మధుసూదన్, ఇంచార్జ్ ఆర్టీవో భూషణ్ ఆధ్వర్యంలో ప్రజలకు జీఎస్టీ పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్టీవో భూషణ్ మాట్లాడుతూ... స్కూటర్ డీలర్లు, ఆటో డీలర్లు, ట్రాక్టర్ డీలర్లు, గూడ్స్ వాహనాల డీలర్లు, కారు డీలర్లు, వాళ్లందరికీ గురువారం కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సూపర్ జీఎస్టీ పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం జాతీయ రహదారి గూండా మోటార్ సైకిల్ ర్యాలీ దండపల్లి రోడ్డు క్రాస్ వరకు స్కూటర్ ర్యాలీ నిర్వహించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు భారీగా జీఎస్టీ తగ్గించడంతో ప్రజలకు ఎన్నో ప్రయోజనాలు కలిగాయని తెలియజేశారు. అదేవిధంగా రవాణా లాజిస్టిక్స్ రంగానికి జీఎస్టీ2.0 ప్రయోజనాలు గురించి తెలియజేశారు. అదేవిధంగా సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ దానిపై కూడా వినియోగదారులకు అవగాహన కల్పించడం జరిగిందన్నారు.

## గడపలు కాదు కదా కార్యాలయాల మెట్లే తొక్కరు

**కడప (మనసులో మాట), అక్టోబర్ 16:** నగరపాలక పరిధిలో వంద సచివాలయాలున్నాయి. 47 వరకు అద్దె గదుల్లో నడుస్తున్నాయి. అరకొర వసతులు, శిథిలావస్థకు చేరిన ఇరుకు గదులకు కూడా నెలకు రూ. 15 వేలు అద్దె చెల్లించడం గమనార్హం. మొదటి అంతస్తులోకి వెళ్లడానికి ఇనుప మెట్లు ఏర్పాటు చేయడం ప్రమాదకరంగా మారింది. 30వ డివిజన్‌లోని అద్దె భవనం తొలి అంతస్తులో ఏర్పాటు చేశారు. ఉదయం 10 గంటలకు ఒక్కరు మాత్రమే విధులకు వచ్చారు. 31వ డివిజన్‌లోనూ ఇదే పరిస్థితి.

ప్రకాశ్‌నగర్ 1, 2 సచివాలయాలను అద్దె భవనాల్లో నిర్వహిస్తున్నారు. పది మందికి గాను ఆరుగురే హాజరయ్యారు. ఇక్కడికి వచ్చే జనాలను కుక్కల బెడద వేధిస్తోంది. యర్రముక్కపల్లి సచివాలయంలో ఆరుగురికి ముగ్గురే వచ్చారు. మారుతీనగర్‌లోని రెండు సచివాలయాల్లో 12 మందికి అయిదుగురే వచ్చారు. నాగరాజుపేట రెండు సచివాయాల్లో కలిపి నలుగురే పనిచేస్తున్నారు. పాలెంపల్లి సచివాలయంలో ఏఎన్ఎం ఒక్కరే సకాలంలో వచ్చారు.

ఎన్జీఓ కాలనీ సచివాలయాలకు సిబ్బంది ఆలస్యంగా వచ్చారు. అశోక్‌నగర్‌లోనూ ఇదే తీరు. ఈ కార్యాలయాల భవనాలు శిథిలావస్థకు చేరాయి. రవీంద్రనగర్ 43వ సచివాలయంలో ఇద్దరు మాత్రమే వేళకు వచ్చారు. ఇక్కడి వీఆర్వో మూడు రోజులకోసారి కూడా రారని ప్రజలు పేర్కొంటున్నారు. రాధాకృష్ణనగర్‌లోనూ అదే తీరు. ఇక్కడ 1,200 గృహాలున్నాయి. అసౌకర్యాలతో తప్పని వెతలు



ప్రకాష్ నగర్‌లో రెండు వార్డు సచివాలయాలుండగా వైకాపా కార్పొరేటర్ బాబు నివాసంలోని పై రెండు అంతస్తుల్లో నడుస్తున్నాయి. ప్రజలు మెట్లపై నుంచి వెళ్లాల్సి ఉండగా.. అక్కడ వైకాపా కార్పొరేటర్‌కు చెందిన కుక్కలు ఉంటున్నాయని.. ఇప్పటికే పలువురిపై దాడి చేశాయని భయపడుతున్నారు. మైదుకూరులోని సర్వాయపల్లి 1, 2 సచివాలయాల్లోని అడ్మిన్, ప్లానింగ్, ఏఎన్ఎంలు సకాలంలో వచ్చారు. సచివాలయాలు అద్దె భవనాల్లో కొనసాగుతున్నాయి. మరుగుదొడ్లు లేవు. ప్రొద్దుటూరులో 46 సచివాలయాలున్నాయి. వీటిలో 15, 16, 17, 30, 35, 36, 40 సచివాలయాలు అద్దె భవనాల్లో నడుస్తున్నాయి. తాగునీరు, మరుగుదొడ్లు ఇతర కనీస వసతులు శూన్యం. స్టేషనరీ కొరత వేధిస్తోంది.

## సెల్ఫీ తీసుకుంటూ గుంతలో పడి ఇద్దరు యువకులు గల్లంతు



**కర్నూలు జిల్లా (మనసులో మాట), అక్టోబర్ 16:** గోనెగండ్ల మండలంలోని గాజులదిన్నె జలాశయం గేట్ల ముందు సెల్ఫీ తీసుకునేందుకు వెళ్లి ప్రమాదవశాత్తు జలాశయం ముందున్న గుంతల్లో పడి ఇద్దరు యువకులు గల్లంతయ్యారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఎమ్మిగనూరు పట్టణానికి చెందిన చెన్నారెడ్డి. ఉదయ్ కుమార్ ఇద్దరు యువకులు తన తోటి స్నేహితులతో కలిసి గాజులదిన్నె జలాశయం పరిసరాలను సందర్శించేందుకు వెళ్లారు. గేట్ల ముందు లీకవుతున్న నీటి జలపాతాల ముందు సెల్ఫీ తీసుకునేందుకు చెన్నారెడ్డి, ఉదయ్ కుమార్, మరో యువకుడు వెళ్లారు. ఇందులో చెన్నారెడ్డి, ఉదయ్ కుమార్ ప్రమాదవశాత్తు నీటిగుంతలో పడి గల్లంతయ్యారు. మరో యువకుడు ఈత కొట్టుకుంటూ సురక్షితంగా బయటపడ్డాడు. అక్కడే ఉన్న మత్స్యకారులు యువకుల కోసం గాలించారు. ఇద్దరిలో చెన్నారెడ్డి మృతదేహం లభ్యమైంది. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని విచారణ చేపట్టారు

## వాహన,ఆయుధ పూజలు చేపట్టిన ఎమ్మెల్యే



పలమనేరు **అక్టోబర్ 16( మనసులో మాట)**విజయదశమి సందర్భంగా సాంప్రదాయబద్ధంగా ఏటా నిర్వహించే వాహన ఆయుధ పూజలను ఎమ్మెల్యే అమరనాథ రెడ్డి గురువారం నిర్వహించారు. పలమనేరు పట్టణంలోని ఆయన స్వగృహంలో తన సతీమణి రేణుకా రెడ్డితో కలసి ఘనంగా పూజలు చేపట్టారు. ఈ సందర్భంగా వాహనాలతో పాటు రక్షణా ఆయుధాలు, పనిముట్లకు పూజలు చేశారు. అంతకు ముందు టీడీపీ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు స్వర్గీయ నందమూరి తారక రామారావు, చిత్తూరు మాజీ ఎంపీ స్వర్గీయ నూతన కాల్వ రామకృష్ణ రెడ్డిల చిత్ర పటలకు వారు పూజలు నిర్వహించి స్మరించుకున్నారు. అనంతరం కార్యాలయ సిబ్బంది. డ్రైవర్లు తదితరులకు దసరా కానుకలను అందించారు. ఈ పూజా కార్యక్రమాల్లో పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## జీఎస్టీ పైన ప్రజలకు అవగాహన.. ఆర్టీవో సీఐ రాణి




ధర్మవరంబీ **అక్టోబర్ 16 (మనసులో మాట)** కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ తగ్గింపు పై ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ధర్మవరం పట్టణంలో కాలేజీ సర్కిల్ నుండి ఎర్రగుంట సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహించడం జరిగిందని ఆర్టీవో రాణి, పుట్టపర్తి ఇన్కమ్ టాక్స్ అసిస్టెంట్ కమిషనర్ చందు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రవాణా రంగంలోనూ, వాణిజ్య పన్నుల విభాగంలో 28 శాతం నుండి 18 శాతానికి జీఎస్టీ తగ్గింపు జరిగిందని తెలిపారు. కావున ఈ అవకాశాన్ని ప్రజలు వాహనదారులు వ్యాపారస్తులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణములోని రవాణా షోరూం యాజమాన్యం, సిబ్బంది, ఆర్టీవో సిబ్బంది పాల్గొన్నారు.

## ఉత్తమ విద్యార్థులకు ప్రోత్సాహకాలు.

## రిషి విద్యాలయ ప్రిన్సిపాల్ కరణ్ స్వరూప సింగ్



**ధర్మవరం అక్టోబర్ 16 (మనసులో మాట)** పట్టణములోని ఋషి విద్యాలయంలో ఉత్తమ విద్యార్థులకు ప్రోత్సాహకాలలో భాగంగా, చదువులో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు డీ భాస్కర్ రెడ్డి, ప్రిన్సిపాల్ స్వరూ కిరణ్ స్వరూప సింగ్ చేతులమీదుగా ప్రశంసాపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పి త్రీ మోడల్ లో శిశు కేంద్రీకృత విద్యాబోధనను అందిస్తూ, వ్యక్తంకర ,వ్యక్తం తగ్గత భేదాలను గుర్తిస్తూ వినూత్న బోధన చేపడుతున్నామని తెలిపారు. విద్యార్థులలో దాగివున్న సృజనాత్మక ను వెలికి తీయించడానికి తాము నిరంతరం కృషి చేస్తున్నామని తెలిపారు. ఎప్పటికప్పుడు ఉపాధ్యాయ శిక్షణా తరగతులను నిర్వహిస్తూ మరింత మెరుగైన విద్యను అందించడమే మా లక్ష్యము అని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఏఓ రవీంద్ర, ఏవో రంగారెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ కళ్యాణి, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

### బత్తలపల్లి మండలంలో
## కరెంటు కొరతపై ప్రజల ఆవేదన

**బత్తలపల్లి (మనసులో మాట), అక్టోబర్ 16:**గరిసినపల్లి పంచాయతీ పరిధిలోని జలాలపురం గ్రామాల్లో తీవ్ర కరెంటు కొరత నెలకొంది. గంటల తరబడి ప్రతిరోజు విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో ప్రజలు, రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఉదయం 6 గంటలకు కరెంటు పోతే రాత్రి 9 గంటల వరకు రాకపోవడంతో ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. లైన్మెన్, ఏఈలకు ఫోన్ చేసినా స్పందన లేకపోవడంతో ప్రజల్లో అసహనం వ్యక్తమవుతోంది. వర్షాకాలం కావడంతో సాయంత్రం తర్వాత బయటికి రావడం భయానకంగా మారిందని, పాములు, తేళ్లు తిరుగుతుండటంతో భయంతో మబ్బులేని రాత్రులు గడుపుతున్నామని గ్రామస్తులు చెబుతున్నారు. ఇకనైనా విద్యుత్ అధికారులు స్పందించి, కరెంటు సరఫరా యథావిధిగా కొనసాగేటట్లు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## ఉచిత మెగా వైద్య శిబిరమును సద్వినియోగం చేసుకోండి యువర్ ఫౌండేషన్

**ధర్మవరం (మనసులో మాట), అక్టోబర్ 16:** పట్టణములోని కొత్తపేటలో గల శ్రీ ఉషోదయ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ నందు ఈనెల 26వ తేదీ ఆదివారం ఉదయం తొమ్మిది గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు ఉచిత మెగా వైద్య శిబిరము నిర్వహిస్తున్నట్లు యువర్ ఫౌండేషన్ అధ్యక్షులు షీలా నాగేంద్ర, కార్యదర్శి జయరాం, కోశాధికారి వంక దారి మోహన్, క్యాంపు చైర్మన్లు పోలా ప్రభాకర్, షేక్ చాంద్ భాషా తెలిపారు. ఈ సందర్భంగా వారు ఆ కరపత్రాలను స్వాతి క్లినిక్ నందు విడుదల చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ ఉచిత మెగా వైద్య శిబిరం కు దాతలుగా కీర్తిశేషులు డాక్టర్ సింగనమల నాగమణి జ్ఞాపకార్థం, అదేవిధంగా కెమిస్ట్రీ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ శిబిరంలో న్యూరాలజిస్ట్, గైనకాలజిస్ట్, చిన్నపిల్లల వైద్య నిపుణులు, జనరల్ ఫిజీషియన్, దంత వైద్య నిపుణులు, ఎముకలు కీళ్ల వైద్య నిపుణులు, జనరల్ సర్జన్, ఆప్తాలమిక్ అసిస్టెంట్లు తదితర వైద్యులు పాల్గొంటారని తెలిపారు. పేద ప్రజలను ఉచిత వైద్య చికిత్సలతో పాటు ఆరోగ్యవంతులుగా ఉండేందుకే ఈ



శిబిరమును ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. శిబిరానికి వచ్చు వారు పాత రిపోర్టులు లేదా వైద్యుల సలహా మేరకు అవసరమైన పరీక్షలు చేయించుకొని రావలెను అని తెలిపారు. కావున ఈ అవకాశాన్ని పట్టణ గ్రామీణ ప్రాంతాలలో గల పేద ప్రజలు సద్వినియోగం చేసుకొని ఆరోగ్యమును కాపాడుకోవాలని తెలిపారు. మరిన్ని వివరాలకు సెల్ నెంబర్ 9440248192 కు గాని, 9959331224 కు గాని 9652587376 కు గాని సంప్రదించాలని తెలిపారు.

## మెగా రక్తదాన శిబిరాని విజయవంతం చేయండి

**రజిని హెల్పింగ్ హ్యాండ్ చారిటబుల్ ట్రస్ట్, రక్త బంధం ఆర్గనైజేషన్ సంస్థ.**




**ధర్మవరం (మనసులో మాట), అక్టోబర్ 16:** పట్టణంలోని కళాజ్యోతి సర్కిల్లో ఈ నెల 21వ తేదీ పోలీస్ అమరవీరుల సంస్మరణ దిన సందర్భంగా తలసేమియా చిన్నారుల కోసం ధర్మవరం పోలీస్ వారి సహకారంతో మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు రజిని హెల్పింగ్ హ్యాండ్ చారిటబుల్ ట్రస్ట్, రక్త బంధం ఆర్గనైజేషన్ నిర్వాహకులు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ బత్తలపల్లి లో తల సేమియా చిన్నారులు కు ప్రతినెల రక్తం ఎంతో అవసరం ఉందని, ఈ సందర్భంగా వారికి ఈ శిబిరం ద్వారా రక్తాన్ని అందజేయడం జరుగుతుందన్నారు. కుల మతాలకు అతీతంగా రక్త దానం చేసి ప్రాణదాతలు కావాలని తెలిపారు. రక్తదానం చేస్తే వారికి పునర్జన్మను ప్రసాదించిన వారు దాతలు అవుతారని తెలిపారు. రక్తదానం చేయువారు సెల్ నెంబర్ 96 40034894కు గాని, 9052256659 కు గాని 90529310 10 కు గాని సంప్రదించాలని తెలిపారు.

## గూగుల్ రాకతో రాష్ట్రానికి ఆదాయంతో పాటు మెండుగా ఉద్యోగ అవకాశాలు

**విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే అమరనాథ రెడ్డి**



**పలమనేరు (మనసులో మాట), అక్టోబర్ 16:**గూగుల్ రాకతో ఏ.ఐ సిటీగా విశాఖపట్నం రూపాంతరం చెందుతొందని దీంతో రాష్ట్రానికి భారీ ఆదాయంతో పాటు యువతకు 1.88 లక్షల ఉద్యోగావకాశాలు చేకూరనున్నాయని పలమనేరు శాసన సభ్యులు అమరనాథ రెడ్డి పేర్కొన్నారు. విశాఖలో డేటా సెంటర్ ఏర్పాటుపై గూగుల్ సంస్థతో ఏపీ ప్రభుత్వం ఒప్పందం కుదుర్చుకున్న అంశాన్ని వివరిస్తూ పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గురువారం ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....విశాఖపట్నంలో ఒక గిగావాట్ ( జి డబ్ల్యు) హైపర్స్కల్ డేటా సెంటర్ క్యాంపస్ ను అభివృద్ధి చేయడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గూగుల్తో అవగాహన ఒప్పందం కుదుర్చుకోవడంశుభపరిణామమన్నారు. కూటమి ప్రభుత్వం చొరవతో, వైజాగ్లో ఏర్పడుతున్న ఏ.ఐ సిటీకి దాదాపు %వి%10 బిలియన్ల పెట్టుబడి పెట్టనుందన్నారు.

ఆసియాలో గూగుల్ చేపట్టిన అతిపెద్ద ప్రాజెక్టులలో ఒకటిగా విశాఖపట్నంలో ఈ సెంటర్ నిలవనుందన్నారు. రాష్ట్రం ఒక స్వర్గధామంగా మారుతోంది. వైజాగ్ లో 1 గిగావాట్ సామర్థ్యంతో గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటు చేయడం, భారతదేశాన్ని డిజిటల్ పవర్ హౌస్ మార్చే దిశగా తొలి అడుగుగా నిలుస్తుందని అన్నారు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ అంచనా ప్రకారం ఈ ప్రాజెక్ట్ 2028-2032 కాలంలో సగటున సంవత్సరానికి రూ.10,518 కోట్ల జీఎస్డీపీ వాటాతోపాటు సుమారు 1,88,220 ఉద్యోగాలను సృష్టించనుందని వివరించారు. గూగుల్ క్లౌడ్ ఆధారిత ఉత్పత్తుల ద్వారా సంవత్సరానికి రూ.9,553 కోట్ల అదనపు ఆదాయం సమకూరుతుందని తెలిపారు

మొత్తం ఐదేళ్ళలో సుమారు రూ.47,720 కోట్ల ఆర్థిక లక్ష్యాన్ని చేరుకోనుందని సీఎం చంద్రబాబు బ్రాండింగ్ మంత్రి లోకేష్ నిరంతర కృషితో గూగుల్ 10 బిలియన్ డాలర్ల పెట్టుబడి విశాఖకు వచ్చేసిందన్నారు. దేశంలో సురక్షిత నగరాల్లో ఒకటిగా గుర్తింపు తెచ్చుకున్న గ్రేటర్ విశాఖపట్నం.. ఇప్పుడు ఐటీ, డేటా సిటీ నగరంగా రూపాంతరం కానుందన్నారు.

## ఎమ్మెస్సార్ జాతీయ స్థాయి కథల పోటీ- 2025 కి కథలకు ఆహ్వానం

**పలమనేరు (మనసులో మాట), అక్టోబర్ 16:** (జాతీయస్థాయి కథల పోటీకి నవ్యత, సృజన, సామాజిక స్పృహ కలిగిన కథలకు ఆహ్వానం!)కీ.శే. శ్రీ మలిశెట్టి సీతారామ్ గారి స్మారకార్థం ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా ఔత్సాహిక రచయితల నుండి కథలు ఆహ్వానిస్తున్నాము. బహుమతి పొందిన కథలతో పాటు మరి కొన్ని ఎంపిక చేసిన ఉత్తమ కథలతో "కథా ప్రపంచం 2025" పుస్తకం ప్రచురించబడుతుంది. కమిటీ ఎంపిక చేసినఇద్దరు సాహితీవేత్తలకు, అనగా ఒక సీనియర్ సాహితీవేత్త కు శ్రీ మలిశెట్టి సీతారామ్ స్మారక జీవన సాఫల్య సాహితీ పురస్కారం-2025 మరొక సాహితీవేత్త కుశ్రీ మలిశెట్టి సీతారామ్ స్మారక వార్షిక సాహితీపురస్కారం అందజేయ బడును. శ్రీ మలి శెట్టి సీతారామ్ స్మారక సాహితీ పురస్కారం 2025 ఇద్దరు విజేతల వివరాలు, కథల పోటీ విజేతల వివరాలు సంయుక్తంగా ప్రకటించబడతాయి. నగదు బహుమతి వివరాలు: శ్రీ మలిశెట్టి సీతారామ్ స్మారక జీవన సాఫల్య సాహితీ పురస్కారం - రూ.11,116/-శ్రీ మలిశెట్టి సీతారామ్ స్మారక వార్షిక సాహితీ పురస్కారం - రూ.10,000/- కథల పోటీ విజేతలకు :ప్రథమ బహుమతి:రూ.5,000/-ద్వితీయ బహుమతి:రూ3,000/-తృతీయ బహుమతి:రూ.2,000/-కథా రచయితలకు సూచనలు:డిటిపి చేసి ఐదు పేజీలకు మించకుండా యునికోడ్,పిడిఎఫ్ లో హామీపత్రంలో రచయిత పూర్తి చిరునామా ఫోన్ నెంబర్ సహా కథలు పంపగలరు. కథలో రచయిత పేరు వుండరాదు. హామీ పత్రంలో మాత్రమే రచయిత పేరు, వివరాలు వుండాలి. ఒకే రచయిత ఎన్ని కథలైనా పంపవచ్చు. అనువాద రచనలు, అనుసరణలు,ఇతర పోటీలలో ఇప్పటికే పరిశీలనలో ఉన్న కథలను పంపరాదు. గతంలో మలిశెట్టి సీతారాం స్మారక కథల పోటీలకు కథలు పంపిన వారు, బహుమతులు పొందిన వారు కూడా ప్రస్తుత కథల పోటీలో పాల్గొనవచ్చు. కార్యక్రమ నిర్వహణ:

ఎమ్మెస్సార్ సాహితీ పురస్కార కమిటి శ్రీ మలిశెట్టిసీతారామ్ స్మారకఎడ్యుకేషనల్ సొసైటీ ( రిజిస్టర్ 84/07)ఆంధ్ర ప్రదేశ్. ముఖ్య గమనిక : కథలు కేవలం ఇ-మెయిల్ ద్వారా మాత్రమే 30.11.2025 లోగా పంపవలసిన చిరునామా: ఇతర వివరాలకు యుగంధర్: 93947 82540 శాస్త్రి : 88857 62720 నిర్వాహకులు: మలిశెట్టి శ్యాం ప్రసాద్, 9985013234కార్యదర్శి, ఎమ్మెస్సార్ ఎడ్యుకేషనల్ సొసైటీ ( రిజిస్టర్ 84/07) ఆంధ్ర ప్రదేశ్.

వాట్సాప్ - 9985013234 సంప్రదించాలన్నారు.

# కాలమే నిర్ణయిస్తుందా



**కడప (మనసులో మాట), అక్టోబర్ 16:** కాలజ్ఞాన సృష్టికర్త పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వాముల మఠానికి నాలుగేళ్లుగా పీఠాధిపతి లేరు. కార్యక్రమాలను పిట్ పర్సన్ నియామకంతో ప్రభుత్వం నెట్టుకొస్తోంది. ఈ నేపథ్యంలో ఆరు వారాల్లో పీఠాధిపతి నియామకంపై నిర్ణయం తీసుకోవాలని హైకోర్టు ఆదేశించింది. దీంతో బ్రహ్మంగారిమఠం పీఠాధిపతి వ్యవహారం మరోసారి తెరపైకి వచ్చింది. లక్షల సంఖ్యలో భక్త గణంమద్విరాజ్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి 1693లో కందిమల్లయపల్లె గ్రామంలో జీవ సమాధి అయ్యారు. నాటి కందిమల్లయ్యపల్లే నేటి బ్రహ్మంగారిమఠం. ఈ ప్రాంతం జిల్లా కేంద్రం కడప నుంచి 60 కి.మీ దూరంలో ఉంటుంది. దేశ వ్యాప్తంగా ప్రాచుర్యం పొందిన ఈ మఠానికి లక్షల మంది భక్తులున్నారు. ఏటా నిర్వహించే స్వామివారి ఆరాధనోత్సవాలు, జయంతి ఉత్సవాలు, శివరాత్రి పర్వదినం సందర్భాల్లో పెద్ద సంఖ్యలో ఇక్కడికి తరలి వస్తుంటారు. ఇప్పటి వరకు ఆయన కుటుంబ వారసులు 11 మంది పీఠాధిపతులుగా సేవలు అందించారు. మఠం పర్యవేక్షణ అంతా వీరి సమక్షంలోనే కొనసాగుతుంది. ఇదీ పీఠంపై వివాదం11వ పీఠాధిపతి వీరభోగ వసంత వేంకటేశ్వరస్వామికి ఇద్దరు భార్యలు. మొదటి భార్య చంద్రావతమ్మకు నలుగురు కుమారులు, నలుగురు కుమార్తెలు. పీఠాధిపతిగా కొనసాగాలంటే దంపతులు ఉండాలనే ఆచారం ప్రకారం మొదటి భార్య మరణం తర్వాత మారుతీ మహాలక్ష్మిని ఆయన రెండో వివాహం చేసుకున్నారు. మారుతీ మహాలక్ష్మికి ఇద్దరు కుమారులు. 2021 మే 8న వీరభోగ వసంత వేంకటేశ్వరస్వామి శివైక్యం పొందారు. ఆ తర్వాత పరిస్థితి తారుమారైంది. 12వ పీఠాధిపతిగా పెద్ద భార్య కుమారుడు వెంకటాద్రిస్వామి.. రెండో భార్య కుమారుడు గోవిందస్వామికి మధ్య వివాదం తలెత్తింది. గళం విప్పిన స్వామీజీల దళం ఈ పరిస్థితుల్లో గత వైకాపా ప్రభుత్వం నాలుగుసార్లు రాష్ట్ర ప్రభుత్వం ధార్మిక పరిషత్ ఆధ్వర్యంలో దేవాదాయ శాఖ అధికారిని పిట్ పర్సన్‌గా నియమించింది. దీనిపై మారుతీ లక్ష్మమ్మ పలుమార్లు హైకోర్టును ఆశ్రయించారు. పిట్ పర్సన్ నియామకాన్ని రద్దు చేస్తూ.. ఆరు వారాల్లో పీఠాధిపతిని నియమించాలని న్యాయస్థానం ఆదేశించింది. దీంతో ఆంధ్రప్రదేశ్ సాధు పరిషత్ స్వామీజీలు గళం విప్పారు. వీలునామా ప్రకారం మారుతీ మహాలక్ష్మి కుమారుడైన గోవిందస్వామికే పీఠాధిపతిగా అర్హతలున్నాయని వాదిస్తున్నారు. ఈ పరిణామాల నేపథ్యంలో కాలజ్ఞాని పీఠానికి అధిపతిగా ఎవరు నియమితులవుతారో కాలమే నిర్ణయించాల్సి ఉంది.

# సూపర్ సేవింగ్స్ ప్రారంభం మాత్రమే రాబోయే రోజుల్లో మరిన్ని



**కర్నూలు (మనసులో మాట), అక్టోబర్ 16:** మన అందరి భవిష్యత్తు కాపాడే నాయకుడు ప్రధానమంత్రి నరేంద్రమోదీ అని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. కర్నూలు శివారులోని నన్నూరు వద్ద 'సూపర్ జీఎస్టీ- సూపర్ సేవింగ్స్' పేరుతో ఏర్పాటు చేసిన బహిరంగసభకు ప్రధానమంత్రి నరేంద్రమోదీ, గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, నారా లోకేశ్ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. జీఎస్టీ సంస్కరణలతో ప్రజలందరూ లాభం పొందారన్నారు. "సూపర్ సేవింగ్స్ ప్రారంభం మాత్రమే.. రాబోయే రోజుల్లో మరిన్ని ఉంటాయి. 25 ఏళ్లుగా ప్రజా సేవలో సీఎంగా, ప్రధానిగా మోదీ ఉన్నారు. 21వ శతాబ్దం మోదీకి చెందుతుందనడంలో సందేహం లేదు. సరైన సమయంలో దేశానికి సరైన నాయకుడు ప్రధాని మోదీ. అలాంటి నాయకుడిని పొందడం.. దేశం ఎంతో అదృష్టం చేసుకుంది. చాలా మంది ప్రధానులతో పనిచేసినా.. మోదీ వంటి నాయకుడిని చూడలేదు. ఎలాంటి విశ్రాంతి లేకుండా నిరంతరం పనిచేస్తూనే ఉన్నారు. 2047 నాటికి ప్రపంచంలో భారత్ అగ్రస్థానంలో నిలుస్తుంది. మోదీ సంకల్పంతో 11వ స్థానం నుంచి నాలుగో స్థానానికి చేరాం. ఆపరేషన్ సిందూర్.. మన సైనిక బలం నిరూపించింది. మాటలతో కాదు.. చేతలతో చూపించే వ్యక్తి ప్రధాని మోదీ.సూపర్ జీఎస్టీ కార్యక్రమంలో భాగంగా రాష్ట్రమంతా ఇప్పటికే 98వేల ఈవెంట్లు నిర్వహించాం. జీఎస్టీ తగ్గింపుతో 99శాతం వస్తువులు 5శాతం లోపు పరిధిలోకి వచ్చాయి. డబుల్ ఇంజిన్ సర్కార్‌తో మన రాష్ట్రానికి డబుల్ బెనిఫిట్ వచ్చింది. సూపర్ సిక్స్ పథకాలు, సూపర్ జీఎస్టీతో ప్రజలకు సూపర్ సేవింగ్స్ అందించాయి. మెగా డీఎస్సీ, పీఎం కిసాన్ అన్నదాత సుఖీభవ, స్త్రీ శక్తి, తల్లికి వందనం, దీపం-2, పింఛన్ల పంపిణీ వంటి సంక్షేమ కార్యక్రమాలతో సూపర్ సిక్స్‌ని సూపర్ హిట్ చేశాం" అని చంద్రబాబు అన్నారు

## రాయి కరిగించిన గొట్టం

# ఊరికదే సాక్ష్యం

**నాయుడుపేట పట్టణం (మనసులో మాట), అక్టోబర్ 16:** పెళ్లకూరు మండలం శిరసనంబేడు కొండ నుంచి రాయిని కరిగించి ఇనుముగా తయారు చేసిన పొగ్గొట్టం ఇదే. నాయుడుపేట వెంకటగిరి రోడ్డును ఆనుకుని ఉండే ఎత్తైన పెద్ద పొగ్గొట్టం ఇదే. రోడ్డుపై నుంచి అలా తలపక్కకు తిప్పితే గుండ్రని ఆకారంలో దర్శనమిస్తోంది. 1960లో పెళ్లకూరు మండలం శిరసనంబేడు గ్రామంలోని కొండ ప్రాంతాల నుంచి ఐరన్‌ఓర్ ఇక్కడికి లారీల్లో తరలించే వారు. ఇక్కడ కొంతకాలం పాటుగా రాయిని కరిగించి ఇనుముగా తయారు చేసి కృష్ణపట్నం పోర్టు నుంచి పరాయి దేశాలకు తరలించే వారు. వెంకటగిరి రాజాలు శిరసనంబేడు ప్రాంతం నుంచి ఐరన్‌ఓర్ తరలించే వారని పెద్దల ద్వారా తెలుస్తోంది. రోసనూరు, శిరసనంబేడు గ్రామాల నుంచి రాయిని తరలించి ఇనుముగా చేసి చెన్నై నుంచి జపాన్‌కు పంపేవారని సమాచారం. ఇక్కడి ఇనుము నాణ్యత లేదన్న కారణంతో కొంతకాలానికి తయారీ ఆపేశారు. నాణ్యమైన రాయి ఉన్నా అప్పట్లో మంచి, చెడు రాయిని కలిపి తరలించడంతో ఇనుములో నాణ్యత లోపించినట్లుగా చెబుతున్నారు. పొగ్గొట్టం ఉండటంతో ఆ ప్రాంతానికి పొగ్గొట్టం కాలనీగా నామకరణమైంది. నాటి కట్టడం నేటికీ చెక్కుచెదరకుండా ఉంది.

# ఏపీలో డబుల్ ఇంజిన్ బుల్లెట్ ట్రైన్ సర్కార్



**కర్నూలు (మనసులో మాట), అక్టోబర్ 16:** మన నరేంద్రమోదీ (నమో) అంటే విక్టరీ .. ఆయన ఏ కార్యక్రమం చేపట్టినా విజయమేనని మంత్రి లోకేశ్ అన్నారు. కర్నూలు శివారులోని నన్నూరు వద్ద 'సూపర్ జీఎస్టీ- సూపర్ సేవింగ్స్' పేరుతో ఏర్పాటు చేసిన బహిరంగసభకు ప్రధానమంత్రి నరేంద్రమోదీ, గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్, ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా లోకేశ్ మాట్లాడుతూ.. ప్రధాని మోదీ భారత్‌ను తిరుగులేని శక్తిగా మారుస్తున్నారన్నారు. "గుజరాత్ సీఎంగా, దేశ ప్రధానిగా మోదీ 25 ఏళ్లు పూర్తి చేసుకున్నారు. తొలి ఏడాది ఎలా కష్టపడ్డారో ఇప్పుడూ అలాగే కష్టపడుతున్నారు. గుజరాత్‌ను శక్తిమంతమైన రాష్ట్రంగా మార్చారు. కేంద్రంలో నమో.. రాష్ట్రంలో సీబీఎన్. ఇది డబుల్ ఇంజిన్ సర్కార్ కాదు.. డబుల్ ఇంజిన్ బుల్లెట్ ట్రైన్ సర్కార్. నమో సహకారంతో విశాఖ ఉక్కును కాపాడుకున్నాం. విశాఖ రైల్వే జోన్‌ను ఏర్పాటు చేసుకున్నాం. నమో అంటే దేశ ప్రజల నమ్మకం.. దేశ ప్రజలకు నమో అంటే నమ్మకం" అని లోకేశ్ అన్నారు. అంతకుముందు.. ఏపీ ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ప్రారంభోపన్యాసం చేశారు. ప్రధాని ఆశీస్సులతో ఏపీలో గూగుల్ సంస్థ పెట్టుబడులు పెట్టిందన్నారు. 2024లో ప్రజలు వేసిన ఓటు.. రూ. వేల కోట్ల సంక్షేమ అభివృద్ధి పనులను అందించిందని అన్నారు. తల్లికి వందనం, ఉచిత బస్సు, ఉచిత గ్యాస్ వంటి ఎన్నో పథకాలు అందిస్తున్నట్లు గుర్తు చేశారు. భవిష్యత్ తరాల కోసం కూటమిగా ఏర్పడి.. సీఎం చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ రాష్ట్రాన్ని గాడిన పెట్టారని పేర్కొన్నారు.

# ఏపీలో డబుల్ ఇంజిన్ సర్కార్ వేగంగా అమరావతి అభివృద్ధి



**కర్నూలు(మనసులో మాట), అక్టోబర్ 16:**ఆత్మగౌరవం, సంస్కృతికి నిలయంగా ఆంధ్రప్రదేశ్ ఉందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. కర్నూలు శివారులోని నన్నూరు వద్ద 'సూపర్ జీఎస్టీ- సూపర్ సేవింగ్స్' పేరుతో ఏర్పాటు చేసిన బహిరంగసభకు గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, ఐటీ మంత్రి నారా లోకేశ్ తదితరులు హాజరయ్యారు. రాష్ట్రవ్యాప్తంగా పలుచోట్ల నిర్మించిన, నిర్మించబోతున్న రూ.13,429 కోట్ల విలువైన ప్రాజెక్టులకు ప్రధాని నరేంద్రమోదీ వర్చువల్‌గా ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. సైన్స్, ఆవిష్కరణల కేంద్రంగా ఆంధ్రప్రదేశ్ ఉంది. ఏపీలో అనంత అవకాశాలతో పాటు యువతకు అపార శక్తి ఉంది. అహోబిలం నర్సింహస్వామి, మహానంది ఈశ్వరుడికి నమస్కరిస్తున్నా. మంత్రాలయం రాఘవేంద్రస్వామి అందరినీ ఆశీర్వదించాలని కోరుతున్నా. జ్యోతిర్లింగం సోమనాథుడి నేల అయిన గుజరాత్‌లో నేను జన్మించాను. విశ్వనాథుడి భూమి అయిన కాశీకి సేవ చేసే అవకాశం లభించింది. ఇవాళ శ్రీశైలం మల్లికార్జునస్వామి ఆశీస్సులు పొందాను.చంద్రబాబు, పవన్ కల్యాణ్ రూపంలో ఏపీకి శక్తిమంతమైన నాయకత్వం ఉంది. ఏపీకి కేంద్ర ప్రభుత్వం పూర్తి మద్దతు ఉంది. 16 నెలలుగా రాష్ట్రంలో అభివృద్ధి శరవేగంగా జరుగుతోంది. డబుల్ ఇంజిన్ సర్కారు ఆధ్వర్యంలో రాష్ట్రం అపూర్వ ప్రగతి సాధిస్తోంది. దిల్లీ, అమరావతి వేగంగా అభివృద్ధి పథంలో సాగుతున్నాయి. 2047 నాటికి మన దేశం.. వికసిత్ భారత్‌గా మారుతుంది. 21వ శతాబ్దం.. 140 కోట్ల భారతీయుల శతాబ్దం" అని ప్రధాని మోదీ అన్నారు.ఆత్మనిర్భర్ భారత్ సాధనకు ఆంధ్రప్రదేశ్ కీలకం"ప్రాజెక్టుల వల్ల రాష్ట్రంలో కనెక్టివిటీ బలోపేతం అవుతుంది. ప్రాజెక్టులతో పరిశ్రమలకు ఊతంతో పాటు జీవన ప్రమాణాలు మెరుగవుతాయి. ఏ దేశమైనా, రాష్ట్రమైనా అభివృద్ధి చెందాలంటే ఇంధన భద్రత కీలకం. ట్రాన్స్‌మిషన్ ప్రాజెక్టులతో దేశం ఇంధన సామర్థ్యం పెరుగుతుంది. గూగుల్ ఏఐ డేటా సెంటర్ ద్వారా సబ్ సీ గేట్‌వేగా ఏపీ మారుతుంది. ఈ ప్రాజెక్టు విశాఖను ఏఐ, కనెక్టివిటీ హబ్‌గా మారుస్తుంది. దీని ద్వారా భారత్‌తో పాటు యావత్ ప్రపంచానికి సేవలు అందుతాయి. భారత్ అభివృద్ధికి ఏపీ అభివృద్ధి చాలా అవసరం. అలాగే ఏపీ అభివృద్ధికి.. రాయలసీమ అభివృద్ధి అంతే అవసరం. ఈ ప్రాజెక్టులు రాయలసీమలోని ప్రతి జిల్లాలో ఉద్యోగాలు సృష్టిస్తాయి. రాయలసీమ ప్రగతికి సరికొత్త ద్వారాలు తెరిపిస్తాయి. ప్రాజెక్టులతో పారిశ్రామిక అభివృద్ధి మరింత వేగవంతమవుతుంది. ఓర్వకల్లు, కొప్పర్తి పారిశ్రామిక కారిడార్లతో ఉపాధి అవకాశాలు పెరిగాయి. భారత్‌ను 21వ శతాబ్దపు తయారీ కేంద్రంగా ప్రపంచం చూస్తోంది. ఆత్మనిర్భర్ భారత్ సాధనకు ఆంధ్రప్రదేశ్ కీలకంగా మారనుంది. కాంగ్రెస్ ప్రభుత్వాలు ఏపీ సామర్థ్యాన్ని విస్మరించాయి. దేశాన్ని ముందుకు నడిపించే శక్తి ఏపీకి ఉంది. ఎన్‌డీఏ హయాంలో ఆంధ్రప్రదేశ్ ముఖచిత్రం

# సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో దళారుల దందా



**పుట్టపర్తి (మనసులో మాట), అక్టోబర్ 16:** ఎవరెన్ని చెప్పినా.. మారమంతే.. అన్నట్లుంది సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో కొందరు అధికారుల తీరు. శ్రీసత్యసాయి జిల్లాలో పరిశ్రమల ఏర్పాటుకు మార్గం సుగమం అవుతుండటం.. బెంగళూరుకు సమీపాన ఉండటంతో భూములకు మంచి ధర లభిస్తోంది. వివిధ ప్రాంతాలకు చెందిన స్థిరాస్తి వ్యాపారులు భూములు కొనేందుకు మక్కువ చూపుతున్నారు. దీంతో నిత్యం కార్యాలయాలు కిటకిటలాడుతుంటాయి. ఇదే అదనుగా కొందరు అధికారులు దళారుల ద్వారా దందా నడిపిస్తున్నారు. హిందూపురం పరిధిలో ఒక దళారీ ఇటీవలే రూ.కోటిన్నర వెచ్చించి ఇల్లు నిర్మించుకున్నాడంటే వసూళ్లు ఏ స్థాయిలో ఉన్నాయో తెలుస్తోంది. జిల్లాలో 9 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలున్నాయి. ఈనెలలో హిందూపురం, కదిరి, మడకశిర కార్యాలయాల పరిధిలో లక్ష్యానికి మించి క్రయవిక్రయాలు జరిగాయి. ఇదే కొందరు అధికారులు, దళారులకు కాసులు కురిపిస్తోంది. ప్రైవేటు వ్యక్తుల హవా..: చిలమత్తూరు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో స్థానికంగా ఓ ప్రైవేటు వ్యక్తిని దళారిగా నియమించుకున్నారు. డాక్యుమెంట్ రైటర్ల నుంచి తీసుకున్న మొత్తాన్ని మధ్యాహ్నం నుంచి ఏజెంట్ల ద్వారా వసూలు చేస్తున్నారన్న ఆరోపణలున్నాయి. సక్రమంగా ఉంటే రూ.1500. రికార్డులు సక్రమంగా లేకపోతే రూ.10 వేల నుంచి రూ.20 వేల వరకు తీసుకుంటున్నారు. ఇతర చోట్లా ఇదే తీరు సాగుతోంది. కొన్ని కార్యాలయాల్లో ఈసీ సత్వరం కావాలంటే రూ.2 వేల నుంచి రూ.3 వేల వరకు వసూలు చేస్తున్నారు. పురంలో గొడవహిందూ పురంలో సబ్‌రిజిస్ట్రార్‌ను నిలదీస్తున్న డాక్యుమెంట్ రైటర్లు హిందూపురం కార్యాలయంలో ఓ అధికారి కొన్నేళ్లుగా అన్నీ తానై నడిపిస్తున్నారు. ఇద్దరు దళారుల ద్వారా వసూలు చేయిస్తున్నారన్న ఆరోపణలున్నాయి. డాక్యుమెంట్ రైటర్లు, స్లాట్‌తో సంబంధం లేకుండా నేరుగా పనులు చేయిస్తారు. దీంతో మంగళవారం స్థానిక రైటర్లు హిందూపురం జాయింట్ సబ్‌రిజిస్ట్రార్ భాగ్యశేఖర్‌రెడ్డితో వాదనకు దిగారు. కార్యాలయంలోకి ఎవరూ రాకుండా చర్యలు తీసుకోవాలని డిమాండు చేశారు. ఈ విషయమై జాయింట్ సబ్ రిజిస్ట్రార్‌ని వివరణ కోరగా ఏజెంట్ల ద్వారా వసూళ్లకు పాల్పడలేదని తెలిపారు. దళారులు, డాక్యుమెంట్ రైటర్లు ఎవరూ కార్యాలయం లోపలికి రాకుండా చర్యలు తీసుకుంటామని వివరించారు.

# కలివికోడి కూత..చిగురించిన ఆశ



**కడ(మనసులో మాట), అక్టోబర్ 16:**అంతరించిపోతున్న అరుదైన జాతుల్లో కలివికోడి ఒకటి. వీటి ఆచూకీ గుర్తింపునకు ప్రభుత్వం ఇప్పటి వరకు సుమారు రూ. 50 కోట్ల వరకు ఖర్చు చేసింది. అయినప్పటికీ ఆనవాళ్లు కనిపించలేదు. అటవీ శాఖ, బాంబే నేచరల్ ఆఫ్ హిస్టరీ సెంటర్(బీహెచ్ఎన్ఎస్)తో పాటు మరికొన్ని సంస్థలు నాలుగు దశాబ్దాలుగా అన్వేషించినా ఫలితం లేదు. ఇటీవల పక్షి ప్రేమికులు కలివికోడి వాయిస్ రికార్డు చేసినట్లు అంతర్జాలంలో ఉంచారు. దీంతో ఈ పక్షి మరోమారు వార్తాంశమైంది.177 ఏళ్లు.. కనిపించింది మూడుసార్లు అరుదైన పక్షిగా పేరొందిన కలివికోడి మొదటిసారిగా 1848లో కడప- నెల్లూరు సరిహద్దు అటవీ ప్రాంతంలో బ్రిటీష్ సైనిక వైద్యాధికారి డా.థామస్ జోర్డాన్ కోర్సన్ గుర్తించారు. (వాడుక భాషలో కలివికోడిగా వ్యవహరించే ఈ పక్షిని ఆయన గౌరవార్థం జోర్డాన్ కోర్సర్‌గా పిలిచేవారు. రాత్రిపూట మాత్రమే సంచరిస్తుందని పక్షి శాస్త్రవేత్తలు చెబుతున్నారు. 1900లో హొవార్డ్ కాంప్‌బెల్ పెన్నానది పరివాహక ప్రాంతంలో ఈ పక్షిని చూశారు.

తర్వాత అంతరించిపోయిందని శాస్త్రవేత్తలు భావించారు. 1975లో బాంబే నాచురల్ హిస్టరీ సొసైటీ(బీఎన్‌హెచ్ఎస్) చేపట్టిన 'లుప్త ప్రమాదంలో వన్యజీవులు' అనే బృహత్తర ప్రాజెక్టులో భాగంగా కలివికోడి అన్వేషణ చేపట్టింది. సిద్దవటం రేంజ్ కొండూరు అడవిలోని కలివి పొదల్లో 1986లో అట్లూరు మండలం రెడ్డిపల్లె గ్రామానికి చెందిన ఐతన్నకు కనిపించగా అటవీ శాఖకు అప్పగించారు. బాంబే నేచురల్ హిస్టరీ సొసైటీతో పాటు లండన్ సొసైటీ, రాయల్ సొసైటీలు గతంలో కలివికోడి కోసం పరిశోధనలు చేశాయి.నాలుగు దశాబ్దాల తర్వాత..!: 1986 తర్వాత లంకమల అభయారణ్యంలో అన్వేషిస్తున్నా జాడ కనిపించలేదు. అంతరించిదనుకుంటున్న తరుణంలో పక్షి ప్రేమికులు కలివికోడి కూతను రికార్డు చేసినట్లు అంతర్జాలంలో ఉంచడంతో మళ్లీ ఆశలు చిగురించాయి. ఈ విషయమై జిల్లా అటవీ శాఖాధికారి వినీత్ కుమార్ మాట్లాడుతూ.. నమోదు చేసిన శబ్దాలను ఉన్నతాధికారులకు పంపించి కలివికోడివా.. కాదా అనే విషయాన్ని త్వరలో తేలుస్తామని తెలిపారు.

# మన ఇంటి అనుభూతి అనువైన వసతి

**తిరుపతి అక్టోబర్ 16 (మనసులోమాట):** (నగరం)తిరుపతికి వెళ్తున్నామంటే ఒకటి, రెండు నెలల ముందు నుంచే హడావుడి. దర్శనం ఎలాగో అలా చేసుకున్నా బస చేయడానికి గదులు దొరక్కపోతే ఆరుబయట జాగారమే. ఇప్పుడీ అవస్థలను తీర్చడానికి నగరంలో హోంస్టే సంస్కృతి పెరిగింది. అన్ని వసతులతో ఇవి అందుబాటులో ఉండటంతో యాత్రికులు ఆసక్తి చూపుతున్నారు. ఉపయోగాలు.. హాలు, పడక గదులు, వంట గది, ఫర్నీచర్, ఏసీ, టీవీ, అంతర్జాలం సదుపాయాలు. సొంత ఇంటిలో ఉన్న అనుభూతి.హోటళ్లలో తినే అవసరం లేకుండా సొంతంగా వంట చేసుకోవచ్చు.చెక్ ఇన్ అయిన సమయం ఆధారంగా 24 గంటల తరువాత ఖాళీ చేయాలి.హోంస్టేలో గంటల సమయానికి అద్దె చెల్లించి.. స్నానాదులు, దుస్తులను మార్చుకుని తిరుగు ప్రయాణం కావొచ్చు. సీసీ కెమెరాలు ఉండటంతో గదులు పొందేవారి కదలికలపై నిఘా ఉంటుంది.తీరిన అవస్థలుతితిదే వసతి గృహాలు పరిమిత సంఖ్యలో ఉండటంతో కావాల్సినప్పుడు దొరకడం కష్టం. కొన్ని హోటళ్లు ఉన్నా వాటి ధరలు భారీగా ఉండటంతో అందులో దిగడానికి వెనకడుగు వేసేవారు. ప్రస్తుతం ఈ పరిస్థితి మారిపోయింది. తిరుపతిలో ఎటుచూసినా హోంస్టేలు కనిపిస్తున్నాయి. ధరలు అందుబాటులో ఉండటంతో వీటికి డిమాండ్ పెరుగుతోంది. గతంలో వసతి కోసం యాత్రికులు తిరుమల చేరుకునేవారు. ప్రస్తుతం తిరుపతిలోనే అభిరుచులకు అనుగుణంగా హోంస్టేలు ఉండడంతో ఎక్కువ మంది కొండ కింద ఉండటానికి ఇష్టపడుతున్నారు. ఎందరికో ఉపాధిఈ రంగం వందలాది మంది ఉపాధి కల్పిస్తోంది. హోంస్టేలో రిసెప్షనిస్టు, హౌస్ కీపింగ్, క్లీనింగ్ స్టాఫ్, అటెండర్లుగా వివిధ ప్రాంతాలకు చెందిన నిరుద్యోగులు సేవలు అందిస్తూ ఉపాధి పొందుతున్నారు. హోంస్టేల ద్వారా చిన్నచిన్న వ్యాపారులకూ ఆదాయం వస్తోంది. రిజిస్ట్రేషన్ చేసుకుంటే రాయితీలు జిల్లాలోని హోంస్టే యజమానులు రిజిస్ట్రేషన్ చేసుకుంటే పర్యాటక శాఖ అనేక రాయితీలు ఇస్తోంది. వీటి పనితీరు, సందర్శకుల భద్రతపై పర్యాటకశాఖ నిఘా ఉంటుంది. వీటిని ప్రోత్సహించడానికి ప్రభుత్వం కూడా సిద్ధంగా ఉంది. ఎం.జనార్దన్‌రెడ్డి, జిల్లా పర్యాటకశాఖ అధికారి హోంస్టేల వివరాలు జిల్లా వ్యాప్తంగా: సుమారు 550 తిరుపతిలో: సుమారు 350 కుటుంబంలోని ఇద్దరు పెద్దలు, ఇద్దరు చిన్నారులు ఉంటే: రూ. 1500 నుంచి రూ.200నిత్యం నగరానికి వచ్చేవారు: సుమారు లక్ష రెండు కుటుంబాలు కలిసి ఉండే గదులకు: రూ.2500 నుంచి రూ.3000

# అవసాన దశలో రోగులకు సాంత్వన

**తిరుపతి (మనసులో మాట), అక్టోబర్ 16:**ఎంతోమంది క్యాన్సర్ రోగులు సరైన చికిత్స పొందలేక అవస్థలు పడుతుంటారు. వారికి ఎక్కడ చికిత్స పొందాలో తెలియని దుస్థితి. ఈ పరిస్థితిని దగ్గర నుంచి చూసిన ఎస్వీ వైద్యకళాశాల 1976 బ్యాచ్‌కు చెందిన రుయా ఎంఎస్ డాక్టర్ భారతి, విశ్రాంత ఎస్వీఎంసీ ప్రిన్సిపల్ డాక్టర్ చంద్రశేఖరన్‌తో పాటు కొందరు.. బాధితుల కోసం ఏదైనా చేయాలని సంకల్పించుకున్నారు. రోటరీ క్లబ్‌తో కలిసి రుయా ఆసుపత్రిలో పాలియేటివ్ సెంటర్ ఏర్పాటుచేశారు. రెండేళ్ల కిందట దీన్ని ప్రారంభించగా, ఎంతోమందికి ఉపశమనం కలిగించారు.సౌకర్యాలు ఇలా..కేంద్రంలో 15 పడకలను అందుబాటులోకి తీసుకొచ్చారు. క్యాన్సర్ బాధితులకు చేయూత అందిస్తున్నారు. ఆంకాలజీ విభాగం ఆధ్వర్యంలో ఓపీ సైతం చూస్తున్నారు. చివరి దశలో ఉన్న వారిని ఇక్కడికి తీసుకెళ్తే ఆసుపత్రిలో చేర్చుకొని అండగా నిలుస్తారు. రోగికి అటెండర్ తప్పనిసరి.తాజాగా రెండోది.. ఈ నెల 11న రెండో బ్రాంచీని ఎస్వీ వైద్య కళాశాల ప్రాంగణంలోని ఓ భవనంలో ప్రారంభించారు. 15 పడకలు అందుబాటులోకి తీసుకొచ్చారు. బాధితులకు వివిధ రూపాల్లో వైద్యసేవలు అందించేందుకు వైద్యులు, సైకాలజిస్టులు ఉంటారు.వివిధ పుస్తకాలు అందుబాటులో ఉంచనున్నారు. ఆయా సేవలన్నీ పూర్తిగా ఉచితం.వాలంటీర్లకు శిక్షణకొత్తగా ప్రారంభించిన కేంద్రంలో పాలియేటివ్ కేర్ ఇన్‌ఛార్జి డాక్టర్ కె.రోజారమణి పర్యవేక్షణలో వాలంటీర్లకు శిక్షణ ఇవ్వనున్నారు. మందులు ఎలా ఇవ్వాలి, గాయాల శుభ్రత తదితర అంశాలపై అవగాహన కల్పిస్తారు. ఫిజియోథెరపీని ఆసక్తి ఉన్న రోగుల సహాయకులు, నర్సులు, ఏఎన్ఎంలకు నేర్పించాలని నిర్ణయించారు. హెల్ప్‌లైన్ నంబర్లను అందుబాటులోకి తీసుకురానున్నారు.

## వనంలో మాటేసి..చెట్లను కొట్టేసి



తిరుపతి (జీవకోన) శ్రీగంధం చెట్లకు ఒకప్పుడు శేషాచలం కొండలు చిరునామాగా ఉండేవి. ఇప్పుడు చూద్దామంటే భూతద్దం పెట్టి వెతకాల్సిన పరిస్థితి. స్మగ్లర్ల గొడ్డళ్లకు నేలకూలాయి. ఎర్రచందనం అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయడంలో తీరిక లేకుండా ఉన్న అటవీ, టాస్క్‌ఫోర్స్ అధికారులకు ఇప్పుడు శ్రీ గంధం స్మగ్లింగ్ సవాలు విసురుతోంది. తిరుపతి నగరవనం, ఎస్వీయూ పరిధిలో చెట్లను నరికిన ఉదంతాలే ఇందుకు నిదర్శనం. సెప్టెంబరు 30న నగరవనంలో రంగంపేట సమీపంలోని భీమవరానికి చెందిన ఇద్దరు స్మగ్లర్లు రెండు చెట్లను నరికి, 11.40 కిలోల చందనం తరలిస్తుండగా అటవీశాఖ అధికారులు అరెస్టు చేశారు. వీరు గతంలోనూ రెండుచెట్లను నరికినట్లు తేలింది. ఈ నెల 12న తిరుమల సమీపంలోని జాపాలి వద్ద చంద్రగిరి మండలానికి చెందిన రాజశేఖర్ అనే స్మగ్లర్ శ్రీగంధం చెట్లను నరికి 32 కిలోల చందనం తరలిస్తుండగా తిరుపతి రేంజ్ అటవీశాఖ అధికారులు పట్టుకున్నారు.తితిదే వనాలు భద్రమేనా..?తిరుమల శ్రీవారి పూజా కైంకర్యాల కోసం ఎనిమిదేళ్ల క్రితం తితిదే శ్రీగంధం వనాల పెంపు చేపట్టింది. తిరుమల పార్వేట మండపం, కమలయ్యగారిపల్లి, ఎస్వీ ఆయుర్వేదిక్ ఫార్మసీ ప్రాంగణంలో 105 హెక్టార్లలో ఈ వనాలను పెంచుతోంది. తాజాగా స్మగ్లర్లు తిరుమల పార్వేట మండపానికి కూతవేటు దూరంలో, జాపాలికి పైభాగంలోనే 32 కిలోల చందనాన్ని సేకరించారు. చుట్టూ వేసిన కంచె పటిష్ఠంగా లేకపోవడం, రక్షణ సిబ్బంది పెద్దగా లేకపోవడం వారికి కలిసివస్తోంది. సేకరణ, విక్రయం ఇలా.. చెట్లు సహజంగా 10 నుంచి 25 ఏళ్ల కాలంలో గంధం కలిగిన ఉడ్‌ను ఇస్తాయి. బెరడు నుంచి ఒక ఇంచు లోపలి భాగాన్ని గంధం (చందనం) కోసం ఉపయోగిస్తారునరికిన తరువాత బెరడు తొలగించి హార్ట్‌ఉడ్‌ను చిన్నిచిన్న బిట్లుగా కత్తిరించి బ్యాగులు, చేతి సంచుల్లో రవాణా చేస్తారు.నాణ్యతను బట్టి కిలో రూ.12 వేల- రూ.20 వేల వరకు విక్రయిస్తుంటారు. ప్రముఖ ఆన్‌లైన్ సేల్స్ పోర్టళ్లలో కిలో రూ.17-రూ.25 వేల వరకు పలుకుతోంది. శ్రీ గంధానికి స్థానిక మార్కెట్లలోనే డిమాండ్ ఉండటంతో బయటికి తరలించే పని ఉండదు.

# ఇంటింటికీ కాంగ్రెస్ బాకీ కార్డుల పంపిణీ

### రాష్ట్ర నాయకులు నడిపెల్లి విజిత్



**మంచిర్యాల (మనసులో మాట), అక్టోబర్ 16:** బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు మంచిర్యాల మాజీ శాసనసభ్యులు మరియు రాష్ట్ర నాయకులు నడిపెల్లి విజిత్ ఆదేశాల మేరకు మంచిర్యాల కార్పొరేషన్ పరిధిలోని నస్పూర్ 11 వార్డ్ కౌన్సిలర్ బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు హైమద్ ఆధ్వర్యంలో ఇంటింటికీ కాంగ్రెస్ బాకీ కార్డుల పంపిణీ కార్యక్రమం చేయడం జరిగింది. కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో ప్రజలకు జరిగిన సంక్షేమ పథకాలను వివరిస్తూ రాబోయే ఎన్నికల్లో స్థానిక సర్పంచ్, ఎంపీటీసీ జడ్పిటిసి లను కాంగ్రెస్ సభ్యులను గెలిపించాలని ఆశాభవాన్ని వ్యక్తం చేశారు... ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వంలో అభివృద్ధి పనులకు కుంటూ పడదని ప్రతి పేదవారికి న్యాయం జరుగుతుందని టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నడిపెల్లి విజిత్ రావు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో..వంగ తిరుపతి , పొనగంటి సత్తయ్య, అతి సరోజ కేతిరెడ్డి సురేందర్ రెడ్డి , బండి రమేష్ , రఫీక్ , ఇర్ఫాన్, సోహెల్ , ఉమర్ ఫహీం , తదితరులు టిఆర్ఎస్ పార్టీ నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది..

# మావోల "లొంగు"బాట

### రేపు ఛత్తీస్‌గఢ్ సీఎం ముందు ఆశన్న సరెండర్..



**చత్తీస్గడ్ (మనసులో మాట), అక్టోబర్ 16:** మావోయిస్టులకు వరసగా ఎదురుదెబ్బలు తగులుతున్నాయి. మావోయిస్టు అగ్రనేత, కేంద్ర కమిటీ సభ్యుడు తక్కళ్లపల్లి వాసుదేవ రావు అలియాస్ ఆశన్న లొంగిపోనున్నారు.రేపు, ఛత్తీస్‌గఢ్ సీఎం విష్ణుదేవ్ సాయ్ ముందు ఆయన లొంగిపోతారు. ఆశన్నతో పాటు 70 మంది మావోయిస్టులు ఆయుధాలు అప్పగించనున్నారు. లొంగిపోయే మావోయిస్టుల్లో దండకారణ్యం ఎస్జీసీ సభ్యులు రాజ్‌మన్, రనితతో సహా పలువురు డివిజన్ కమిటీ, ప్లాటూన్ కమాండర్లు ఉన్నారు. వీరంతా ఇప్పటికే, జగ్‌దళ్ పూర్ చేరుకున్నారు. లొంగుబాటు కార్యక్రమం కోసం వేగంగా ఏర్పాట్లు చేస్తున్నారు. ఇప్పటికే ఛత్తీస్‌గఢ్ సీఎంఓకు సమాచారం ఇచ్చారు. 1990లో మావోయిస్టుల్లో చేరిన ఆశన్న బాంబు తయారీ, ఆయుధాల తయారీ, గెరిల్లా వార్‌ఫేర్‌లో ఆరితేరారు. ఐపీఎస్ ఉమేష్ చంద్ర హత్య కేసులో పాటు మాజీ హోం మంత్రి మాధవరెడ్డి హత్యలో కూడా ఇతని ప్రమేయం ఉంది. ఈ లొంగుబాటుతో మరికొంత మంది మావోలు మహారాష్ట్ర, తెలంగాణ, ఏపీ పోలీసులు ముందు లొంగిపోయే అవకాశం ఉంది. ఇప్పటికే, మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడ్నవీస్ ముందు మావోయిస్టు అగ్రనేత మల్లోజుల వేణుగోపాల్ రావుతో పాటు మరో 60 మంది మావోలు లొంగిపోయారు. ఆయన ఫడ్నవీస్‌కు తన ఏకే -47 రైఫిల్‌ను అప్పగించారు. మల్లోజుల పై 100కు పైగా కేసులు ఉన్నాయి. ఈయనపై రూ.6 కోట్ల రివార్డు ఉంది.

# జర్నలిస్టుల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత

### త్వరలో అక్రిడిటేషన్ పాలసీ
### మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి..
### జర్నలిస్టులపై దాడులు, దౌర్జన్యాల నివారణకు ప్రత్యేక చర్యలు



**హైదరాబాద్ (మనసులో మాట), అక్టోబర్ 16:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం జర్నలిస్టుల సంక్షేమం కోసం నిరంతరం పనిచేస్తుందని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ,సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. జర్నలిస్టుల కోసం ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ కార్యక్రమాలు అర్హులైన జర్నలిస్టులకు అందేలా విధి విధానాలను రూపొందిస్తున్నామని తెలిపారు. డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ సచివాలయంలో మీడియా అకాడమీ ఛైర్మన్ కె.శ్రీనివాసరెడ్డి, సమాచార పౌరసంబంధాల శాఖ కమీషనర్ సిహెచ్. ప్రియాంక, సిపిఆర్వో మల్సూర్ తో కలిసి అక్రిడిటేషన్ పాలసీపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ,అర్హులైన జర్నలిస్టుల గౌరవాన్ని కాపాడేవిధంగా శాస్త్రీయ పద్దతిలో అక్రిడిటేషన్ పాలసీ ఉండాలని అధికారులను ఆదేశించారు. వీలైనంత త్వరగా అక్రిడిటేషన్ కార్డులను జారీ చేయడానికి ఈనెల చివరినాటికి పాలసీ విధివిధానాలను కొలిక్కితీసుకురావాలని ఆదేశించారు. అదేవిధంగా ఉద్యోగ భద్రత, జర్నలిస్టులు రాసే కథనాలు ఇతర అంశాలను జీర్ణించుకోలేక పాల్పడే దాడులు, దౌర్జన్యాలు, బెదిరింపుల అంశాలు వారికి భద్రత తదితర జర్నలిస్టు ప్రయోజనాలపై కమిటీలో చర్చించారు.

# నీటి బిల్లులు వేలల్లో..చుక్క నీరు రాదు

### బడంగ్‌పేట్ ప్రజల దుస్థితి!

**రంగారెడ్డి,(మనసులో మాట), అక్టోబర్ 16:** నియోజకవర్గం బాలాపూర్ మండలంలోని బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 14వ డివిజన్ వీకర్ సెక్షన్ కాలనీలో ప్రజలు తీవ్రమైన నీటి సంక్షోభంలో ఉన్నారు.వర్షాకాలం సమయంలో వారం రోజులకోసారి కూడా నీళ్లు రాని పరిస్థితి, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.నీరు రావడం లేదు కానీ నీటి బిల్లులు మాత్రం 15 వేల నుండి 24 వేల రూపాయల వరకు వస్తున్నాయి.తాగడానికి నీరు లేదు, స్నానం చేయడానికి లేదు, బట్టలు ఉతకడానికి లేదు, గిన్నెలు కడుక్కోవడానికి కూడా నీరు లేదు.పక్కనే ఉన్న చెరువు నుండి కలుషితమైన నీరు తెచ్చుకుని వాడుకునే దయనీయ పరిస్థితి ఇక్కడి ప్రజలది.ఈ సమస్యను కాలనీ వాసులు బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బీజేపీ అధ్యక్షుడు రాళ్లగూడెం రామకృష్ణారెడ్డి దృష్టికి తీసుకువచ్చారు.వెంటనే స్పందించిన రామకృష్ణారెడ్డి కాలనీని సందర్శించి ప్రజల సమస్యలు ప్రత్యక్షంగా విన్నారు.రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ బడంగ్‌పేట్ పరిధిలోని వీకర్ సెక్షన్ కాలనీ ప్రజలు నీటితో నీటి సమస్యతో సతమతమవుతుంటే సబితా ఇంద్రారెడ్డి గారు ఎక్కడున్నారు?మీరు చెప్పే అభివృద్ధి ఇదేనా?జల్పల్లిలో ఒక వర్గం మెప్పు కోసం కోట్లు ఖర్చు చేస్తున్నారు.బడంగ్‌పేట్



పరిధిలోని ఒక వర్గం కాలనీలకు నిధులు, మిగతావారికి నిర్లక్ష్యం. 14వ డివిజన్‌లో ఉన్న వీకర్ సెక్షన్ కాలనీ ప్రజలు మనుషులు కారా?"లేకపోతే ఇక్కడ పూర్తిగా హిందువుల నివసిస్తున్నారు అని చిన్న చూపా అని మండిపడ్డారు.ప్రజల సమస్యలు పట్టించుకోని అధికారుల నిర్లక్ష్యం పట్ల బీజేపీ తీవ్రంగా స్పందించింది.ప్రజలకు నీరు అందించలేని మున్సిపల్ కమిషనర్, స్థానిక ఎమ్మెల్యే వెంటనే చర్యలు తీసుకోకపోతే కాలనీవాసులతో కలిసి బీజేపీ పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతుంది," అని హెచ్చరించారు.ప్రజలు కోరేది కేవలం చుక్క నీరు మాత్రమే కానీ అధికారుల నిర్లక్ష్యం వల్ల ప్రతి చుక్క కూడా విలాసంగా మారింది!ఈ కార్యక్రమంలో బీజేవైఎం నాయకులు కిరణ్ రాజ్ రోహిత్ కాలనీవాసులు తదితరులు పాల్గొనడం జరిగింది

### మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు

# ఆరోగ్య పరిస్థితి పై ముఖ్యమంత్రి పరామర్శ

### ముఖ్యమంత్రి వెంట మంత్రులు..
### ఎమ్మెల్యే ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న వైనం..



**హైదరాబాద్ అక్టోబర్ 16 (మనసులో మాట)** ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి గచ్చిబౌలి ఏఐజీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మంచిర్యాల శాసనసభ్యుడు ప్రేమ్ సాగర్ రావు ని పరామర్శించారు. ఉప ముఖ్యమంత్రి శ్రీ మల్లు భట్టి విక్రమార్క తో కలిసి ఆసుపత్రికి వెళ్లిన ముఖ్యమంత్రి వైద్యులతో మాట్లాడి, ప్రేమ్ సాగర్ రావు ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ప్రేమ్సాగర్ రావు ఆరోగ్యానికి సంబంధించి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సిబ్బందికి ముఖ్యమంత్రి తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీలో ప్రేమ్ సాగర్ రావు సుదీర్ఘకాలంగా కొనసాగుతున్నారని ఓటమిపాలైన ఏనాడు తలవంచకుండా గెలుపు కోసం కృషి చేశారని ఆయన సేవలు కాంగ్రెస్ పార్టీకి ఇంకా చాలా అవసరమని ముఖ్యమంత్రి తన అభిప్రాయాలను పంచుకున్నారు.

# అన్నపై కత్తితో తమ్ముడి దాడి

**వరంగల్, (మనసులో మాట), అక్టోబర్ 16:** దారుణం చోటుచేసుకుంది. అన్నపై తమ్ముడు దాడి చేయగా.. అడ్డొచ్చిన వదిన తీవ్రగాయాలతో మృతిచెందారు. నల్లబెల్లి మండలం కొండాపురంలో ఈ ఘటన చోటుచేసుకుంది. అన్న మేరుగుర్తి రమేశ్‌పై తమ్ముడు సురేశ్ కత్తితో దాడికి పాల్పడ్డాడు. ఈ క్రమంలో వదిన స్వరూప (30) అడ్డు వచ్చింది. దీంతో ఆమెకు తీవ్రగాయాలయ్యాయి. అంబులెన్స్‌లో నర్సంపేట ఏరియా ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో స్వరూప మృతిచెందారు. గాయాలతో ఆస్పత్రిలో రమేశ్ చికిత్స పొందుతున్నాడు. అన్నదమ్ముల మధ్య డబ్బు వివాదమే ఈ ఘటనకు కారణంగా పోలీసులు భావిస్తున్నారు.

# కీసరలో అతిపురాతనమైన ప్రముఖ శివాలయం



**(త్రికూటాలయం)కీసర అక్టోబర్ 16 (మనసులో మాట)** అతి ప్రధానమైన శివాలయంపునర్మిర్మాణంలో భాగంగా ప్రముఖ సినీనటుడు (న్యాయవాది) నర్సింగ్ రావు పరిశీలనకు రావడం జరిగింది. ఆలయ పరిసరాలను స్పష్టంగా పరిశీలించిన ఆయన ప్రాచీన శివాలయం(త్రికూటాలయం) ఆలయ చరిత్ర, కీసర గ్రామం, కీసరగుట్ట(కేసరి గిరి) స్థల పురాణం తెలుసుకున్నానని అందులో భాగంగా నేడు ఇక్కడకు రావడం జరిగిందన్నారు. ప్రాచీన చరిత్ర కలిగిన ఈ గ్రామంలోని శివాలయంను భక్తులు దర్శించుకునేలా మరుగునపడిన ఆలయ చరిత్రను ప్రజలందరికీ తెలిసేలా చేసేందుకు అందరం సమిష్టిగా కృషి చేద్దామని కోరారు. కార్యక్రమంలో కీసర గ్రామ యువత పాల్గొన్నారు.

# బీసీల ఐక్యతే తెలంగాణ భవిష్యత్తు



**హైదరాబాద్ అక్టోబర్ 16 (మనసుల మాట)** తెలంగాణ రాష్ట్రంలో ప్రస్తుతం బహుజన బీసీ వర్గాలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్య అనైక్యత. సమాజంలో తమ సంఖ్య, శక్తి, కృషి ఉన్నా హక్కులు మాత్రం చేతులలోంచి జారిపోతున్నాయి. దీనికి గల మూల కారణాన్ని ఒక చిన్న కథ మనకు బలంగా తెలియజేస్తుంది.ఒక శాస్త్రవేత్త చేసిన ప్రయోగం ప్రకారం ఒక గదిలో మూడు కుక్కలను, మరో గదిలో మూడు గొర్రెలను ఉంచారు. కుక్కల గదిలో రొట్టె ముక్కలు, గొర్రెల గదిలో గడ్డి మేత ఉంచి తలుపు వేసి రాత్రంతా వదిలేశారు. మరుసటి రోజు ఉదయం తలుపు తెరిచినప్పుడు ఆశ్చర్యకరమైన దృశ్యం కనిపించింది.
కుక్కలు రొట్టె ముక్కల కోసం ఒకదానిపై ఒకటి దాడి చేసుకొని చనిపోయాయి. పాత్రలో ఉన్న రొట్టె మాత్రం అలాగే ఉంది.మరోవైపు గొర్రెలు ఐక్యంగా గడ్డి మేత తిని, విశ్రాంతిగా నెమరు వేస్తూ ప్రశాంతంగా ఉన్నాయి.
ఈ దృశ్యం మన సమాజం యొక్క ప్రతిబింబం.ఓసీలు గొర్రెల మాదిరిగా ఐక్యతగా ఉండి అవకాశాలు పొందుతున్నారు. వారు పరస్పర సహకారంతో, వ్యూహాత్మక దృక్పథంతో, పరస్పర పరిరక్షణతో బలంగా ఎదుగుతున్నారు.కానీ బీసీలు మాత్రం కుక్కల మాదిరిగా ఒకరిపై ఒకరు విమర్శలు, విభేదాలు, అసూయలు, స్వార్థం అనే వ్యాధితో తమను తాము బలహీనపరుచుకుంటున్నారు. రాజకీయంగా, సామాజికంగా, ఆర్థికంగా బలంగా నిలవడానికి మన బీసీ వర్గాలు గొర్రెల ఐక్యతను నేర్చుకోవాలి.ఒకరి ఎదుగుదల మరొకరికి అసూయగా కాకుండా గర్వంగా భావించే సంస్కృతి రావాలి.మనలో మనం విభేదిస్తే, మన హక్కులు ఎప్పటికీ వేరే వర్గాల చేతుల్లోనే ఉంటాయి.తెలంగాణ బీసీలు గుర్తుంచుకోవలసిన విషయం.ఐక్యతే అభివృద్ధి దారి.విభేదమే పతనానికి మొదటి అడుగు.హక్కులు దొరకవు, సాధించుకోవాలి.హక్కుల సాధనకు మూలం ఐక్యతే. ఈరోజు తెలంగాణ రాష్ట్రం బీసీ రిజర్వేషన్ల కోసం, సామాజిక న్యాయం కోసం చేస్తున్న ఉద్యమం విజయవంతం కావాలంటే మనలో ఐక్యత మొదటి అస్త్రం కావాలి.అందుకే ఈ సందేశం ప్రతి బీసీ వర్గం మనసులో మ్రోగాలి "మనలో మనం కొట్టుకోకుండా, మన కోసం మనమే ఐక్యంగా నిలబడదాం."“బీసీలు ఐక్యమైతేనే తెలంగాణ బలమవుతుంది.”

### మీడియా ముందుకెళ్లొద్దు..

# కొండా సురేఖకు మీనాక్షి ఫోన్



**హైదరాబాద్ (మనసులో మాట), అక్టోబర్ 16:** తెలంగాణ మంత్రి కొండా సురేఖతో ఏఐసీసీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్ ఫోన్‌లో మాట్లాడారు. మీడియా ముందుకు వెళ్లవద్దని కొండా సురేఖకు ఆమె సూచించారు. కూర్చొని మాట్లాడదామని మీనాక్షి నటరాజన్ చెప్పినట్లు సమాచారం.మంత్రి కొండా సురేఖ ఓఎస్డీగా ఉన్న సుమంత్‌ను ఆ బాధ్యతల నుంచి ఇటీవల తప్పించిన విషయం తెలిసిందే. ఉమ్మడి నల్గొండ జిల్లాలోని సిమెంటు కంపెనీల యాజమాన్యాలను ఆయన బెదిరించినట్లు ప్రభుత్వం దృష్టికి రావడంతో గట్టిగా వ్యవహరించాలని నిర్ణయించినట్లు సమాచారం. ఈ పరిణామాల నేపథ్యంలో హైదరాబాద్‌లో కొండా సురేఖ ఇంటికి పోలీసులు వెళ్లారు. సురేఖ నివాసంలో ఆమె మాజీ ఓఎస్డీ సుమంత్ ఉన్నారన్న సమాచారంతో మఫ్టీలో ఉన్న పోలీసులు అక్కడికి చేరుకున్నారు. మంత్రి కుమార్తె సుస్మిత వారిని ప్రశ్నించారు. ఈ క్రమంలో ఆమె మీడియాతో మాట్లాడుతూ తమపై బురదజల్లేందుకు కాంగ్రెస్ పార్టీ పెద్దలే ఇవన్నీ చేయిస్తున్నారని ఆరోపించారు. తన తల్లిదండ్రులనే లక్ష్యంగా చేసుకుని కుట్రలు పన్నుతున్నారని అన్నారు. ఈ పరిణామాల నేపథ్యంలో కొండా సురేఖతో మీనాక్షి నటరాజన్ మాట్లాడినట్లు తెలిసింది. ఈ వ్యవహారాన్ని ఇంతటితో సమసిపోయేట్లు చూద్దామని ఆమె చెప్పినట్లు సమాచారం.

# గన్ పెట్టి బెదిరించిన కొండా సురేఖ ఓఎస్డీ సుమంత్



**హైదరాబాద్ (మనసులో మాట), అక్టోబర్ 16:** డబ్బులు ఇవ్వాలని డెక్కన్ సిమెంట్స్ కంపెనీ వారిని పాయింట్ బ్లాంక్ లో గన్ పెట్టి బెదిరించినట్లు కొండా సురేఖ ఓఎస్డీ సుమంత్ ఈ ఘటనకు పాల్పడినట్లు తెలుస్తోంది... ఈ విషయాన్ని కొండ సురేఖ కూతురు మీడియా ముఖంగా తెలియజేశారు.రేవంత్ రెడ్డి సన్నిహితుడు రోహిన్ రెడ్డి ఆఫీసులో డబ్బుల కోసం గన్ పెట్టి బెదిరింపులు చేశారని మీడియా ముందు స్పష్టం చేశారు. హుజూర్ నగర్ నియోజకవర్గంలో డెక్కన్ సిమెంట్స్ కంపెనీ వారిని డబ్బుల ఇవ్వాలని గన్ పెట్టి బెదిరించిన మంత్రి కొండా సురేఖ ఓఎస్డీ సుమంత్ అంటూ దానికి సంబంధించిన వివరాలు ఏమీ చూపకుండా పోలీసులు మఫ్టీలో వచ్చి మిమ్మల్ని ఇబ్బంది పెట్టారని కొండ సురేఖ కూతురు మీడియా ముఖంగా అన్ని విషయాలు పంచుకున్నారు.గన్ పెట్టి బెదిరించాడని ఇక ఇదే విషయంపై ఫిర్యాదు చేశారు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి...ఓఎస్డీ సుమంత్ ను ఇంట్లో దాచిపెట్టి పోలీసులకు తెలియ చేస్తా లేరంటు కొండా సురేఖ, కూతురూ సుస్మిత వ్యాఖ్యలను పట్టించుకోకుండా పోలీసులు మఫ్టీలో వచ్చి వాగ్వివాదానికి దిగారు.సుమంత్ ను అరెస్ట్ చేసేందుకు కొండా సురేఖ, సుష్మిత ఇంటికి వచ్చిన టాస్క్ ఫోర్స్ పోలీసులు భారీ ఎత్తున మోకరించారు. టాస్క్ ఫోర్స్ పోలీసులను అడ్డుకున్న కొండా సురేఖ కూతురు సుష్మిత పోలీసులతో మీరు పోలీసులతో మాకు ఏమీ తెలుసు మఫ్టీ లో ఉన్నారు. మీ ఐడి చూపించండి. మీరు అసలు పోలీసులైన ఏదైనా పేపర్ చూపించండి ఆధారాలు చూపించండి అంటూ పోలీసులతో వాగ్వివాదానికి దిగారు.

# ఆటోనగర్ కాలుష్య సమస్య పై తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్

### డిప్యూటీ ఫ్లోర్ లీడర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి..



**మన్సూరాబాద్ (మనసులో మాట), అక్టోబర్ 16:** డివిజన్ పరిధిలోని ఆటోనగర్ డంపింగ్ యార్డ్ నుండి ఏర్పాటైన స్టార్మ్ వాటర్ డ్రైన్ లైన్‌లో అక్రమంగా కెమికల్ మురుగునీరు విడుదల కావడం, బాక్స్ డ్రైన్ నాళాల్లో డ్రైయినేజీ మురుగు కలిసిపోవడం వల్ల పరిసర ప్రాంతాల్లో విపరీతమైన దుర్వాసనతో పాటు తీవ్ర కాలుష్యం వ్యాప్తి చెందుతోందని దాదాపు 20 నుండి 30 కాలనీల ప్రజలు దుర్వాసన, ఆరోగ్య సమస్యలతో ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్, కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి పరిసర కాలనీ వాసులతో కలిసి సమస్య స్థలాన్ని ప్రత్యక్షంగా పరిశీలించారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. అటవీ ప్రాంతంలో కెమికల్ నీరు నిల్వ ఉండటం వల్ల చెట్లు ఎండిపోవడం, వన్య ప్రాణుల జీవితం ప్రమాదం తీవ్ర ఆందోళన కలిగించే పరిణామమని ఆయన పేర్కొన్నారు.
సమస్య నిర్మూలన కోసం వెంటనే క్రింది చర్యలు చేపట్టాలని కార్పొరేటర్ స్పష్టంగా డిమాండ్ చేశారు.కెమికల్ నీటిని పూర్తిగా నిలిపివేసి నిర్మూలించాలని డ్రైయినేజీ మురుగు నీరు డ్రైన్ లైన్స్‌లో కలవకుండా శాశ్వత చర్యలు తీసుకోవాలని, కాలుష్యానికి కారణమైన బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి డిమాండ్ చేశారు. ఫారెస్ట్ జిహెచ్ఎంసి హెచ్ ఎం డబ్ల్యు ఎస్ మరియు ఎస్ బి పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ శాఖల అధికారులు సమన్వయంతో తీవ్రమైన ఈ సమస్యను పరిష్కరించాలని తక్షణ చర్యలు తీసుకోకపోతే పరిసర కాలనీ వాసులతో కలిసి తీవ్ర నిరసనకు దిగుతామని అధికారులను హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో వివిధ కాలనీల సంక్షేమ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న రోగులకు ఆర్థిక సాయం

### రూ.21,000/- చెక్కును అసద్
### అన్వర్ మెమోరియల్ ట్రస్ట్ తరపున ట్రస్ట్ చైర్మన్
### మరియు టి.ఎన్. జి. ఓ సెంట్రల్ యూనియన్ ప్రధాన కార్యదర్శి
### డాక్టర్ ఎస్.ఎం. హుస్సైనీ ముజీబ్



**హైదరాబాద్ (మనసులో మాట), అక్టోబర్ 16:** క్యాన్సర్ ఆసుపత్రి డైరెక్టర్ శ్రీ బెంజమైన్ కి అందజేశారు.ఈ ఆర్థిక సహాయం క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న రోగులకు అవసరమైన సహాయాన్ని అందించడానికి ట్రస్ట్ చేపట్టిన నిరంతర సేవా కార్యక్రమాల భాగంగా అందించబడింది.
ఈ సందర్భంగా డాక్టర్ ముజీబ్ మాట్లాడుతూ అసద్ అన్వర్ మెమోరియల్ ట్రస్ట్ ఎల్లప్పుడూ సమాజంలోని బలహీన వర్గాల కోసం ఆరోగ్య, విద్య మరియు సేవా రంగాల్లో సహాయం అందిస్తూ ముందంజలో ఉంటుందని తెలిపారు.
భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా కొనసాగిస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో టి.ఎన్.జి.ఓ. హైదరాబాదు జిల్లా సెక్రటరీ శ్రీ కూరడి శ్రీనివాస్, అసోసియేట్ ప్రెసిడెంట్ శ్రీ కె.ఆర్. రాజ్‌కుమార్, కాన్సర్ హాస్పిటల్ నర్సింగ్ సూపర్డెంట్ శ్రీమతి పుష్పలత, టి.ఎన్.జి.ఓ,సెంట్రల్ స్పోర్ట్స్ సెక్రటరీ శ్రీ. శంకర్, టి. ఎన్. జి. ఓ యూనియన్ హైదరాబాద్ ఎక్సిక్యూటివ్ కమిటీ సభ్యులు , క్యాన్సర్ హాస్పిటల్ యూనిట్ అధ్యక్షులు, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# కార్ల తనఖా ఇదో రకం మోసం

**వరంగల్ (మనసులో మాట), అక్టోబర్ 16:** కార్ల తనఖా పేరిట కొందరు మోసాలకు పాల్పడుతున్నారు. ఉమ్మడి జిల్లాలో ఈ తరహా సంఘటనలు ఇటీవల పెరిగిపోయి వివాదాలకు కారణమవుతున్నాయి. వడ్డీ వ్యాపారుల వద్ద వాహనాలను కుదువ పెట్టి దగా చేస్తున్న కేసులు జిల్లాలో వరుసగా వెలుగుచూస్తున్నాయి. ఆర్థిక స్థోమత లేకున్నా హోదా కోసం కొందరు కార్లు కొనుగోలు చేస్తున్నారు. అప్పు చేసి, ఫైనాన్స్ ద్వారా వీటిని కొనుగోలు చేస్తున్నారు. కొన్ని నెలల తర్వాత ఈఎంఐలు చెల్లించలేక తాకట్టు పెడుతున్నారు. ఫైనాన్స్ ఇచ్చిన సంస్థ రుణ వాయిదాలు చెల్లించాలని ఒత్తడి తీసుకురావడంతో కొందరు అడ్డదారులు తొక్కుతున్నారు. మచ్చుకు కొన్ని హనుమకొండ సుబేదారి ప్రాంతానికి చెందిన వ్యక్తి ప్రైవేటు ఫైనాన్స్ ద్వారా కారు కొనుగోలు చేశారు. ఏడాదిపాటు నెలవారీ వాయిదాలు చెల్లించారు. తర్వాత చెల్లించలేక వాహనాన్ని తనఖా పెట్టి రూ.3 లక్షలు తీసుకున్నాడు. ఫైనాన్స్ సంస్థ కారు కోసం వెతుకుతుండగా హనుమకొండ చౌరస్తాలో కారు కన్పించడంతో సంస్థ సిబ్బంది డూప్లికేట్ తాళం చేవితో వాహనాన్ని తీసుకెళ్లారు. కుదువ పెట్టుకున్న వ్యక్తి కారు యజమానికి విషయం తెలియజేయగా ఇద్దరూ ఠాణాకు వెళ్లి ఫిర్యాదు చేశారు. ఫైనాన్స్ సంస్థ తీసుకెళ్లినట్లు తెలియడంతో వడ్డీ వ్యాపారి.. కారు యజమాని మధ్య ఘర్షణ నెలకొంది.
హనుమకొండకు చెందిన యజమాని తన అవసరం నిమిత్తం ఆత్మకూర్‌లో ఓ వ్యక్తి వద్ద కారు కుదువ పెట్టి రూ.2 లక్షలు తీసుకున్నారు. తర్వాత అద్దె కారు తీసుకెళ్లి తొలుత కుదువ పెట్టిన కారు విడిపించుకొచ్చారు. అద్దె కారు యజమాని పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు



చేశారు. ఈ క్రమంలో ఇద్దరి మధ్య ఘర్షణ నెలకొంది.
వరంగల్‌కు చెందిన వ్యక్తి తన సమీప బంధువు వద్ద కారు తనఖా పెట్టి రూ.6 లక్షలు తీసుకున్నారు. వాహన ధ్రువపత్రాలు తీసుకుని తాకట్టు ఒప్పంద పత్రం రాయించుకున్నారు. యజమాని డబ్బు చెల్లించి కారు విడిపించుకోకపోగా కారుకు సంబంధించిన అన్ని పత్రాలు పోగొట్టుకున్నట్లు ఆర్టీవో కార్యాలయం నుంచి డూప్లికేట్ ధ్రువపతాలు తీసుకొని ప్రైవేటు సంస్థలో ఫైనాన్స్ తీసుకున్నారు. ప్రస్తుతం తాకట్టు పెట్టుకున్న వ్యక్తి పరిస్థితి అగమ్యగోచరంగా తయారైంది.ఉమ్మడి జిల్లాలో ఇదీ పరిస్థితి..నాలుగు చక్రాల వాహనాల సంఖ్య: 5.03 లక్షలు
ఫైనాన్స్ ద్వారా తీసుకున్నవి: 4.16 లక్షలు వ్యాపారుల వద్ద తనఖాలో ఉన్నవి: 20–30 వేలు

# హనుమకొండలో పర్యటించిన సీఎం



**కాజీపేట,(మనసులో మాట), అక్టోబర్ 16:** రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బుధవారం హనుమకొండలో పర్యటించారు. నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మాతృమూర్తి కాంతమ్మ సంస్మరణ కార్యక్రమానికి హాజరైన సీఎం గంటపాటు నగరంలో ఉన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హెలికాప్టర్ మధ్యాహ్నం 2 గంటల సమయంలో సుబేదారి ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల మైదానంలోని హెలిప్యాడ్‌కు చేరుకుంది. ప్రజాప్రతినిధులు, అధికారులు ఆయనకు స్వాగతం పలికారు. స్థానిక వడ్డేపల్లిలోని పీజీఆర్ గార్డెన్‌లో జరిగిన కార్యక్రమానికి 2:15 గంటలకు చేరుకున్న సీఎంతో కలిసి ప్రజాప్రతినిధులు మాధవరెడ్డిని పరామర్శించారు. అక్కడే 2:50 గంటల వరకు ఉన్నారు. 3 గంటల సమయంలో తిరుగు ప్రయాణమయ్యారు. కార్యక్రమం జరిగే ప్రదేశం వద్దకు అధిక సంఖ్యలో కాంగ్రెస్ శ్రేణులు తరలివచ్చారు. ముఖ్యమంత్రిని చూసేందుకు పోటీపడ్డారు. వారిని గమనించిన రేవత్‌రెడ్డి తొలుత అభివాదం చేశారు. తిరుగు ప్రయాణ సమయంలో కరచాలనం చేస్తూ వెళ్లారు. ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. స్వాగతం పలికిన సీపీ..సుబేదారి : సుబేదారి ఆర్ట్స్ కళాశాల మైదానంలో హెలిప్యాడ్ వద్ద వరంగల్ పోలీసు కమిషనర్ సన్‌ప్రీత్‌సింగ్ సీఎంకు పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు. కమిషనరేట్ పరిధిలో శాంతిభద్రతల గురించి వివరించారు.



# పోషక పంటల సాగుతోనే భవిష్యత్తుకు రక్షణ



**మానుకోట అక్టోబర్ 16 (మనసులో మాట):** ఆహారం అంటే ఆకలి తీర్చేది. ఉమ్మడి జిల్లాలో ఆకలి తీర్చే పంటలు సాగవుతున్నా.. సురక్షిత పోషకాహార పంటల సాగులో వెనుకబడే ఉన్నాం. గురువారం ప్రపంచ ఆహార దినోత్సవం. ఈ సంవత్సరం 'మెరుగైన ఆహారం.. భవిష్యత్తుకు చేయి చేయి కలిపి సాగండి' అనే అంశంతో ముందుకు సాగాలనేది లక్ష్యం. పాలకులు, సంస్థలు, వివిధ రంగాలు కలిసి పనిచేసినప్పుడే లక్ష్య సాధనకు చేరువ కాగలం. ఉమ్మడి జిల్లాలో ఆరోగ్యకరమైన ఆహారాన్ని పొందేలా చేపట్టాల్సిన చర్యలను వివరిస్తూ ప్రత్యేక కథనం.ఉమ్మడి జిల్లాలో సుమారు 38 లక్షల మంది జనాభా ఉన్నారు. మొత్తం 18 లక్షల ఎకరాల సాగు భూమి ఉంది. ప్రధాన ఆహార పంట వరి 9.24 లక్షల ఎకరాలుండగా, పప్పు ధాన్యాలైన కందులు, పెసలు, మినుములు కేవలం 8,414 ఎకరాల్లోనే పండిస్తున్నారు. కూరగాయలు 20 వేల ఎకరాలు, పండ్ల తోటలు 48 వేల ఎకరాల్లో సాగులో ఉండగా, చిరు ధాన్యాలైన సజ్జలు, రాగులు, కొర్రలు వంటివి కేవలం 31 ఎకరాల్లోనే సాగు చేస్తున్నారు. ప్రజలకు అవసరమైన పోషకాహార వ్యవసాయ ఉత్పత్తుల సాగుపై దృష్టి సారించేలా వ్యవసాయ విధానాలు చేపట్టాలి.ఏమి చేయాలంటే.. రోజూ మనిషికి 2000– నుంచి 2500 కేలరీల శక్తి అందాలంటే ప్రతి రోజూ పళ్లెంలో సగభాగం కూరగాయలు, ఆకుకూరలు ఉండాలి. కనీసం 30 శాతం చిరుధాన్యం, లేదా ధాన్యం ఉండాలి. ఉమ్మడి జిల్లాలో అందరికీ పోషకాహారం అందాలంటే.. చిరు, పప్పు ధాన్యాల పంటలు, కూరగాయలు, పండ్ల తోటల సాగు చాలా తక్కువగా ఉందని అర్థమవుతోంది. దాదాపు పది రెట్ల విస్తీర్ణంలో వీటి సాగు పెరిగేలా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. అధిక పోషక విలువలు ఉండే పప్పు, చిరుధాన్యాలు, నూనె గింజల సాగుకు ప్రభుత్వ ప్రోత్సాహం అవసరం. ఆత్మ నిర్భర్ ద్వారా కొంత రాయితీలున్నా.. మేలు రకాల విత్తనాలు, యంత్రాలు ఇవ్వడం అవసరం. ఆహార పదార్థాలను వ్యర్థం చేయొద్దు. భూమిని, నీటిని, జీవ వైవిధ్యాన్ని కాపాడేందుకు సహాయపడాలి. వైద్యులు, ఆరోగ్య కార్యకర్తలు, విద్యావంతులు, పోషకాహార నిపుణులు సమతుల్య ఆహారం వల్ల కలిగే ప్రయోజనాలపై ప్రజలను చైతన్యపరచాలి. దీనికోసం ప్రత్యేక సమావేశాలు, సదస్సులు నిర్వహించాలి.ఉమ్మడి జిల్లాలో రైతులు కేవలం వరి, పత్తి లాంటి పంటలపైనే దృష్టి పెడుతున్నారు. దీంతో సరైన పోషకాహారం ప్రజలకు అందుబాటులో ఉండటం లేదు. పోషకాలుండే చిరుధాన్యాలు, పండ్లు, కూరగాయలు అధిక ధరలకు కొనాల్సి రావడంతో వినియోగం తక్కువగా ఉంది. వీటి సాగు పెరిగి, సామాన్యులకు అందుబాటులోకి వచ్చినప్పుడే మెరుగైన ఆరోగ్యకర సమాజం ఆవిర్భవిస్తుంది. డాక్టర్ ఆర్.ఉమారెడ్డి, ఏడీఆర్ ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం, వరంగల్ ఆహార ఉత్పత్తులు, కూరగాయలు ఉత్పత్తి నుంచి మార్కెట్‌కు, వినియోగానికి వచ్చే వరకు చాలా వ్యర్థం అవుతున్నాయి. ఆహార పదార్థాలు వండే విధానంలో కూడా ఇలా జరుగుతోంది. దీన్ని తగ్గించాలి. నిల్వ, రవాణాలో జాగ్రత్తలు అవసరం

# మాయ మాటలు.. మోసాలకు బాటలు



**ధర్మపురి, అక్టోబర్ 16 (మనసులో మాట):** అమాయక గ్రామీణ మహిళలను లక్ష్యంగా చేసుకొని మాయమాటలతో క్షణాల్లో మోసాలకు పాల్పడుతున్నారు. ఉమ్మడి జిల్లాలోని పలు ప్రాంతాల్లో ఇటీవల జరుగుతున్న మోసాలే ఇందుకు ఉదాహరణ. పట్టపగలే మెడలోని పుస్తెలతాడు అపహరించుకుపోతున్నారు.ఇటీవల ఇలా..కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండలం ఆకునూర్ గ్రామానికి చెందిన వృద్ధురాలి ఆశ్రయం పొందిన మరో మహిళ డబ్బు, బంగారు నగల కోసం ఆమెను కత్తితో తీవ్రంగా గాయపరచి.. వాటిని తీసుకొని పరారయింది. ధర్మపురి పట్టణంలో ఓ గ్రామానికి చెందిన వృద్ధురాలిని పింఛను కోసం మాటలతో నమ్మించాడు. ఆధారుకార్డు వివరాలు కావాలంటూ వెంటనే మెడలోని రెండు తులాల నగలు అపహరించుకుపోయాడు. ధర్మారంలోనూ ఇదే తరహాలో పింఛను కోసం ఆధారు వివరాలు కావాలంటూ వృద్ధురాలి మూడు తులాల బంగారు నగలతో ఉడాయించాడు. ధర్మపురి పట్టణంలో గోదావరిఖని నుంచి వచ్చిన ఒకరు వాహన షోరూం పెట్టుకొని లక్కీ డ్రా నిర్వహించేవాడు. గెలిచినవారికి ద్విచక్ర వాహనాన్ని అందించాడు. చివరికి రూ.5 లక్షల వరకు వసూలుచేసి మకాం మార్చాడు. ధర్మపురిలోని ఓ గ్రామంలో ఆశ్రయం కల్పించాలని కోరి ఏడాదిపాటు జీవించాడు. కార్మికుడిగా జీవనం సాగిస్తున్న సమయంలో పలువురి వద్ద రూ.2 లక్షల వరకు అనారోగ్యం కారణంగా మందుల కోసమని చేబదులు తీసుకున్నాడు. అనంతరం అక్కడినుంచి వెళ్లిపోయాడు. అపరిచితులతో అప్రమత్తం గ్రామాల్లోకి అపరిచితులు ఏదో పథకంతోనే నమ్మించి మోసం చేసే ఘటనలు ఉమ్మడి జిల్లాలో తరచూ జరుగుతూనే ఉన్నాయి. వారు ఏ మాత్రం అనుమానం రాకుండా వ్యవహరిస్తున్నారంటూ బాధితులు చెబుతున్నారు. వారి ప్రవర్తనలో అనుమానం వచ్చిన వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలని వాపోతున్నారు ప్రత్యేక నిఘా ఉంచాం అపరిచిత వ్యక్తుల పట్ల ప్రజలు అనుక్షణం అప్రమత్తంగా ఉండాలి. గ్రామంలోకి కొత్తగా వచ్చేవారి గురించి లోతుగా విచారించాలి. ముఖ్యంగా మహిళలు జాగ్రత్తగా ఉండాలి. పోలీసుశాఖ పక్షాన పూర్తిస్థాయిలో వీటిపై ప్రత్యేక నిఘా ఉంచాం. మోసం జరిగిన వెంటనే పోలీసుల దృష్టికి తీసుకురావాలి.

# పరబ్రహ్మా స్వరూపం పడేస్తే భవిష్యత్తుపై ప్రభావం

**హైదరాబాద్, (మనసులో మాట), అక్టోబర్ 16:** గోదావరి ఖనిజి దేశంలో రోజుకు 20 కోట్ల మంది ఆకలితో అలమట ిస్తున్నారు. రోజుకు 78.2 మిలియన్ టన్నుల ఆహారం వృథా అవుతోంది. దీంతో 377 మిలియన్ల మంది ఆకలి తీర్చొచ్చని ప్రపంచ ఆహార సంస్థ చెబుతున్న గణాంకాలు. చాలామంది డబ్బును పొదుపుగా వాడుకుంటారు. కానీ ఆహారం విషయానికి వచ్చేసరికి తినేదాని కంటే వృథానే ఎక్కువవుతోంది. డబ్బుపై ఉన్న దూరదృష్టి ఆహార వృథాపై ఉండటంలేదు. రోజుకు 20 క్వింటాళ్లు..ఉమ్మడి జిల్లాలో రోజుకు 20 క్వింటాళ్ల ఆహారం వృథా అవుతోంది. కడుపు నిండా తిండి దొరకనివారు.. ఒక్కపూట దొరికితే చాలనుకునేవారు ఎంతోమంది ఉన్నారు. మరోవైపు జనసాంద్రత పెరుగుతోంది. తగ్గుతున్న సాగు విస్తీర్ణంతో ఆహార ఉత్పత్తులు పెంచడం సాధ్యంకాని పరిస్థితి. ఇలాంటి సమయంలో పెరుగుతున్న జనాభాకనుగుణంగా ఆహారం అందించాలంటే ఉన్న వనరులను పొదుపుగా వినియోగించుకోవాలి. ఉమ్మడి జిల్లాలో ఏటా 15 లక్షల మెట్రిక్‌టన్నుల ధాన్యం పండిస్తున్నారు. ఏటా 15 వేల టన్నుల ఆహారం వృథా అవుతుంది. వృథాకు వేదికలివే వివాహాలు, ఇతర శుభకార్యాల్లోనే ఎక్కువగా ఆహార పదార్థాలు వృథా అవుతున్నాయి. ప్లేటు నిండిపోయేంతగా వేసుకొని.. అందులో తినేవి కేవలం 4 నుంచి 5 పదార్థాలు మాత్రమే. జపాన్ దేశంలో ప్లేటు పరిమాణం చిన్నదిగా ఉంటుంది. దీంతో అవసరమున్న ఆహార పదార్థాన్ని మాత్రమే వారు వడ్డించుకుంటారు. కానీ మన దగ్గర తినే ఆసక్తి లేకపోయినా వడ్డించుకొని సగం వరకు చెత్తబుట్టల్లో పడేస్తున్నారు. ఇలా చేయాలి ఆహారం మిగిలిపోకుండా అంచనా మేరకే తయారు చేసుకోవడం మిగిలిన ఆహారాన్ని అనాథ శరణాలయాలు, ఆకలితో ఉన్నవారికి అందించడం వృథా వల్ల కలిగే నష్టాన్ని ప్రజలకు వివరించడం భవిష్యత్తులో వచ్చే ఇబ్బందులను ప్రచారం ఆరు నెలలు శ్రమించాలి. రాత్రి, పగలు కష్టపడితే ఎకరాకు 30 నుంచి 40 క్వింటాళ్ల ధాన్యం దిగుబడి వస్తుంది.ఉమ్మడి జిల్లాలో ఒక సీజన్‌లో 15 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని పండిస్తున్నారు. 40 లక్షల జనాభాకు కనీసం 2 నుంచి 3 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం అవసరమవుతోంది.వీ ఆహార వ్యర్థాలతో పర్యావరణానికి ముప్పు పొంచి ఉంది. దీని వల్ల భూమి, నీరు సహజత్వం కోల్పోతాయి.

## పారిశుద్ధ్య నిర్వహణ నిత్యం పర్యవేక్షణ



**భూపాలపలి అక్టోబర్ 16 (మనసులో మాట)**గ్రామాల్లో పారిశుద్ధ్య నిర్వహణపై నిత్యం పర్యవేక్షణ చేస్తున్నామని.. ఉదయం 9 గంటలకే పంచాయతీ కార్యదర్శులు గ్రామాల్లో విధులు నిర్వహిస్తూ గ్రామాభివృద్ధికి అవసరమైన చర్యలు తీసుకుంటున్నారని జిల్లా పంచాయతీ అధికారిణి శ్రీలత తెలిపారు. ఈనాడు ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన ఫోన్‌ఇన్ కార్యక్రమానికి జిల్లావ్యాప్తంగా విశేష స్పందన లభించింది. మారుమూల గ్రామాల నుంచి ప్రజలు ఫోన్ చేసి తమ సమస్యలను అధికారికి విన్నవించారు. అధిక సంఖ్యలో ఫోన్‌కాల్స్ రావడంతో కొన్ని బుధవారం ప్రచురితం కాగా.. మిగిలినవి గురువారం ప్రచురితమయ్యాయి.ప్రశ్న: ముత్తారం ఆవాస గ్రామమైన కోనంపేటలో ట్యాంకులు శుభ్రం చేయడం లేదు. సిబ్బంది ఎప్పుడో ఒకసారి వచ్చి పరిశుభ్రం చేసినట్లు అన్ని తేదీలను రాసి వెళ్తున్నారు. చెత్త సేకరణకు ట్రాక్టర్ గ్రామంలోకి రావడం లేదు.వెంకటేశ్, కోనంపేట సమాధానం: తాగునీటి ట్యాంకులను ఎప్పటికప్పుడు శుభ్రం చేసేలా చర్యలు తీసుకుంటాం. మీ గ్రామంలోకి ట్రాక్టర్‌తో చెత్త సేకరణ చేపట్టేలా పంచాయతీ కార్యదర్శికి ఆదేశాలిస్తాం. మా గ్రామంలో పంచాయతీ కార్యదర్శి విధులు సరిగా నిర్వహించడం లేదు. చెత్తసేకరణ జరగడం లేదు. ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి వివరాలు అడిగితే నిర్లక్ష్యంగా సమాధానం చెబుతున్నారు.అక్కల బాబు, ఇప్పలపల్లి, మల్హర్ మండలంపంచాయతీ కార్యదర్శి రోజూ ఉదయం 9 గంటల వరకు గ్రామంలో ఉండి విధులు నిర్వహించాల్సి ఉంటుంది. విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకుంటాం.రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు పథకాల్లో భాగంగా ప్రజాపాలన దరఖాస్తులను స్వీకరించారు. కానీ మా కుటుంబాలకు సంబంధించిన దరఖాస్తులు ఆన్‌లైన్ చేయకపోవడంతో పథకాలకు అనర్హులుగా ఉంటున్నాం. తిరుపతి, లక్ష్మీనారాయణ, సదయ్య, ఇప్పలపల్లి, మొగుళ్లపల్లి మండలంప్రజాపాలన ద్వారా స్వీకరించిన అర్జీలను మండలాల వారీగా క్రమపద్ధతిలో కంప్యూటరీకరణ చేపట్టారు. నమోదు కానటువంటి వారు మళ్లీ మండల కార్యాలయాల్లో దరఖాస్తు చేసుకోవాలని ప్రభుత్వం ఆదేశాలు ఉండేవి. కొంతమంది దరఖాస్తులు ఆన్‌లైన్ కాకపోవడానికి కారణం ఎంటో తెలుసుకుని సమస్య పరిష్కారానికి కృషి చేస్తాం. మేజర్ గ్రామపంచాయతీ చెల్పూర్‌లో పారిశుద్ధ్య నిర్వహణ లోపం అధికంగా ఉంది. గ్రామపంచాయతీ కార్యాలయానికి సమీపంలోనే మురుగు నిల్వ చేరి ఇబ్బంది పడాల్సి వస్తోంది. కోల అశోక్ నిత్యం పారిశుద్ధ్య పనులు చేపట్టేలా సంబంధిత పంచాయతీ కార్యదర్శికి ఆదేశాలు జారీ చేస్తాం. నిర్వహణ పకడ్బందీగా చేపడతాం.

# ఏమైంది దోస్త్

**నల్గొండ(మనసులో మాట), అక్టోబర్ 16:** డిగ్రీ కళాశాలల్లో ప్రవేశాల ప్రక్రియకు సంబంధించి దోస్త్ ప్రక్రియ ముగిసింది. ఈ ఏడాది మహాత్మాగాంధీ విశ్వవిద్యాలయం పరిధిలోని కళాశాలల్లో 39శాతం సీట్లు భర్తీ అయ్యాయి. ఉమ్మడి జిల్లావ్యాప్తంగా మొత్తం 59 డిగ్రీ కళాశాలలున్నాయి. 11 ప్రభుత్వ, 2 ఎయిడెడ్, 46 ప్రైవేటు కళాశాలలున్నాయి. వీటిలో 23,400 సీట్లు ఆయా కోర్సుల్లో అందుబాటులో ఉన్నాయి. ఈ ఏడాది ప్రవేశాల ప్రక్రియ ముగిసే వరకు 9021 సీట్లే భర్తీ అయ్యాయి. గతేడాది ఎంజీయూ పరిధిలో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఉన్న 62 కళాశాలల్లో 9190 (38 శాతం) సీట్లు భర్తీ అయ్యాయి. బీఎస్సీ చదివితే ఎమ్మెస్సీ పూర్తిచేసి పీహెచ్‌డీలు చేయవచ్చని విద్యార్థులు భావిస్తున్నారు. గ్రూప్స్, తదితర పోటీ పరీక్షలకు సన్నద్ధం కావొచ్చని ఈ కోర్సువైపు మక్కువ చూపుతున్నారు. వీటి తర్వాత బీఏ, బీబీఏ వంటి కోర్సుల వైపు ఆసక్తి చూపుతున్నారు.డిగ్రీ విద్యార్థులు బీకాం, బీఎస్సీ కోర్సులకు డిమాండ్ ఎంజీయూ పరిధిలో ఈ ఏడాది డిగ్రీ కళాశాలల్లో విద్యార్థుల చేరికలను పరిశీలిస్తే బీకాం, బీకాం కోర్సులకే ఎక్కువగా డిమాండ్ ఉంది. బీకాం చదివితే ఎంబీఏ, ఎంకాం, సీఏ, సీఎస్ వంటి పీజీ కోర్సులు, వృత్తిపరమైన కోర్సులు చదవవచ్చని విద్యార్థులు భావిస్తున్నారు. అకౌంటింగ్, ఫైనాన్స్, బ్యాంకింగ్, మేనేజ్‌మెంట్, ఇతర వ్యాపార సంబంధిత రంగాలతో పాటు ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లో ఉద్యోగాలు సాధించవచ్చని విద్యార్థులు బీకాం వంటి కోర్సుల్లో చేరేందుకు అధిక ప్రాధాన్యమిస్తున్నారు.12 కళాశాలల్లో సున్నా ప్రవేశాలుఈ ఏడాది ఎంజీయూ పరిధిలో 12 ప్రైవేటు డిగ్రీ కళాశాలల్లో సున్నా ప్రవేశాలు జరిగాయి. అడ్మిషన్లు లేని ఈ కళాశాలలు త్వరలో మూతపడే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. మరికొన్ని ప్రైవేట్ కళాశాలల్లో నామమాత్రపు సీట్లు మాత్రమే భర్తీ అయ్యాయి. ఈ రెండింటికి క్రేజ్ ఉమ్మడి జిల్లాలో 59 కళాశాలలు ఉండగా.. నల్గొండ నాగార్జున ప్రభుత్వ డిగ్రీ, నల్గొండ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో చదివేందుకు అత్యధిక శాతం విద్యార్థులు ఆసక్తి చూపారు. ఈ ఏడాది ఎన్జీలో 1650 సీట్లకు గాను 1230, మహిళా డిగ్రీ కళాశాలలో 1240 సీట్లకుగాను 968 భర్తీ అయ్యాయి. ఈ రెండు అటానమస్ కళాశాలలు కావడంతో ఇక్కడ చదివేందుకు ఉత్సాహం చూపుతున్నారు. మిగతా 9 ప్రభుత్వ కళాశాలల్లో సాధారణ స్థాయిలో సీట్లు నిండాయి.ఉద్యోగాలు త్వరగా లభిస్తాయని: నవ్యఇంటర్ తర్వాత ఏ కోర్సు బాగుంటుందని పలువురిని అడిగాను. డిగ్రీ చదివితే త్వరగా ఉద్యోగం సాధించవచ్చని భావించి ఎన్జీ కళాశాలలో బీకాం సీఏ కోర్సులో చేరాను. ప్రస్తుతం బీకాం కోర్సుకు ఎంతో డిమాండ్ ఉంది. మూడేళ్ల డిగ్రీని కష్టపడి చదువుతా. ఉద్యోగాలకు కావాల్సిన నైపుణ్యాలను పెంపొందించుకుంటాను.

# మహిళా పోలీసులకు ప్రత్యేక బాధ్యతలు



**కరీంనగర్ (మనసులో మాట), అక్టోబర్ 16:** మహిళా పోలీసులు చాలా వరకు ఠాణా విధులకు పరిమితమవుతుంటారు. సభలు, సమావేశాలు, ముఖ్య మహిళా ప్రజాప్రతినిధులు వస్తే భద్రత పరంగా రక్షణగా ఉంటారు. అయితే కాలంతోపాటు పోలీస్ శాఖలోనూ అనేక మార్పులు వస్తున్నాయి. నియామకాల్లో వారికి 33 శాతం కోటా అమలు చేయడంతో భారీ సంఖ్యలో ఎంపికయ్యారు. కరీంనగర్ కమిషనరేట్ పరిధిలో వీరికి గస్తీ విధులను అప్పగించి మనోధైర్యం నింపి నారీ శక్తిని నిరూపించడానికి ప్రయత్నిస్తున్నారు. మొదటి దశలో 36 మంది బందోబస్తులు, రాత్రి గస్తీలు, డ్రంక్ అండ్ డ్రైవ్ వంటి వాటిలో పురుష పోలీసులే ఎక్కువగా విధుల నిర్వహిస్తుంటారు. 'సేఫ్ హ్యాండ్స్ విత్ తెలంగాణ పోలీస్–నారీ శక్తి ఇన్ కరీంనగర్ పోలీస్ కమిషనరేట్' నినాదంతో సీపీ కొత్త కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. కమిషనరేట్ పరిధిలో లా అండ్ ఆర్డర్‌కు సంబంధించి 18 ఠాణాలు కొనసాగుతున్నాయి. ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు డయల్–100, బందోబస్తు, కేటాయించిన సెక్టార్‌లో జరిగే కార్యక్రమాలపై ఠాణా అధికారులకు సమాచారం ఇవ్వడం, విద్యాసంస్థల వద్ద గస్తీ, బీట్ పెట్రోలింగ్, వాహన తనిఖీలు, ఫిర్యాదులపై విచారణ విధులను ప్రస్తుతం వారికి కేటాయించారు. రాత్రి సమయంలో డ్రంక్ అండ్ డ్రైవ్, వాహన తనిఖీల విధులు నిర్వహిస్తామంటూ వీరే స్వయంగా ముందుకొచ్చారు. అధికారులు వారికి తగినట్లుగా విధులను ఏర్పాటు చేస్తూ ప్రోత్సహిస్తున్నారు. ఈ కార్యక్రమం సఫలీకృతమైతే మరింత మందిని ఈ విధుల్లో తీసుకునేందుకు అధికారులు సిద్ధమవుతున్నారు. ఈ ఠాణాల్లో పని చేస్తున్న మహిళ కానిస్టేబుళ్లను ఇద్దరి చొప్పున ఎంపిక చేసి వారికి బ్లూకోల్ట్స్ సిబ్బంది నిర్వహించే విధులపై శిక్షణ అందించారు. కమిషనరేట్ పరిధిలో ఉన్న ద్విచక్రవాహనాలను వారికి కేటాయించారు. కేటాయించిన సెక్టార్ పరిధిలో విధులు నిర్వహించేందుకు మొదటి దశలో 36 మందిని నియమించారు. అండగా ఉంటూ..ప్రస్తుత తరుణంలో పురుషులు, మహిళా పోలీసు సిబ్బంది అనే తేడా లేకుండా ప్రతి ఒక్కరూ అన్ని రకాల విధులు నిర్వహించడానికి ముందుకొస్తున్నారు. రాత్రి విధులను నిర్వహిస్తామంటూ కొత్త మహిళా సిబ్బంది ముందుకు రావడం అభినందనీయం. ఇది వారి ఎదుగుదలకు నిదర్శనం కావడంతో పోలీసు శాఖ అండగా నిలుస్తోంది. గౌష్ ఆలం, కరీంనగర్ పోలీస్ కమిషనర్

# వేతనాలు పెంచండి సమస్యలు తీర్చండి



**కరీంనగర్,(మనసులో మాట), అక్టోబర్ 16:** వేతనాలు పెంచాలని, సమస్యలు పరిష్కరించాలని కరీంనగర్–2 డిపో ఎలక్ట్రిక్ బస్సుల డ్రైవర్లు బుధవారం సమ్మెకు దిగారు. ఉదయం డిపో వద్దకు చేరి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ 8 నుంచి 12 గంటల వరకు విధులు నిర్వహించాల్సి వస్తుందని, అదనపు సమయానికి గంటల చొప్పున కాకుండా కనీస వేతనంగా నిర్ణయించాలని కోరారు. బస్సుల్లో సాంకేతిక సమస్యలు తలెత్తినప్పుడు, ఎక్కువ సమయం నిలిచిపోయిన సందర్భాల్లో అదనపు గంటలకు డబ్బులు ఇవ్వడం లేదన్నారు. 400 నుంచి 700 కిలోమీటర్ల వరకు బస్సులను నడపాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. మస్టర్‌కు రూ.వెయ్యి, స్పెషల్ డ్యూటీకి రూ.1,500 ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇద్దరి సస్పెన్షన్.. ఏడుగురిపై కేసు! సంస్థకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా సమావేశం నిర్వహించాలని ప్రయత్నించడం, ఇతరత్రా కారణాలతో ఇద్దరు చోదకుల్ని ఈ–చక్ర సంస్థ సస్పెండ్ చేసినట్లు సమాచారం. విధుల్లోకి వచ్చే డ్రైవర్లను బెదిరించడం, ఇతర కారణాలతో సంస్థ ప్రతినిధులు మరో ఏడుగురిపై కేసులు పెట్టినట్లు తెలిసింది. కాగా విధులు బహిష్కరించిన చోదకులతో ఈ–చక్ర సంస్థ ప్రతినిధులు చర్చలు జరిపారు. అదనపు పని వేళలకు గంటకు రూ.వంద చొప్పున చెల్లిస్తామని, ఇతర డిమాండ్లను సంస్థ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి త్వరలో పరిష్కరిస్తామని హామీ ఇవ్వగా విధుల్లో చేరడానికి ఒప్పుకున్నట్లు చెప్పారు. సీఐటీయూ అధ్యక్ష, కార్యదర్శి ముకుందరెడ్డి, రమేష్‌లు డ్రైవర్ల సమ్మెకు సంఘీభావం ప్రకటించారు.35 సర్వీసులతో..కరీంనగర్–2 డిపోలో జేబీఎం సంస్థకు చెందిన 100 ఎలక్ట్రిక్ బస్సులు ఉండగా ఇందులో 92 బస్సులు నిత్యం 154 ట్రిప్పులు తిరుగుతాయి. చోదకులు విధులు బహిష్కరించడంతో బుధవారం మధ్యాహ్నం వరకు 35 సర్వీసులు తిరిగినట్లు డిపో మేనేజర్ శ్రీనివాస్ తెలిపారు. ప్రయాణికులకు ఇబ్బందులు కలగకుండా కరీంనగర్–1 డిపో నుంచి జేబీఎస్‌కు గోదావరిఖని, ఇతర డిపోల సర్వీసులు తిరిగేలా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసినట్లు డీఎం 'న్యూస్‌టుడే'కు తెలిపారు. డ్రైవర్లు విధుల్లో చేరారని, జేబీఎం సంస్థతో తమకు సంబంధం ఉంటుందని, బస్సులు నడపాల్సిన బాధ్యత ఆ సంస్థపై ఉందని ఆర్ఎం బి.రాజు వివరించారు.

# 'త్రిఫ్ట్' అందితేనే గిఫ్ట్



**గద్వాల (మనసులో మాట), అక్టోబర్ 16:** చేనేత కార్మికుల కోసం రాష్ట్ర ప్రభుత్వం నేతన్న పొదుపు (త్రిఫ్ట ఫండ్) పథకం అమలు చేస్తోంది. రెండేళ్ల కాల పరిమితితో ఉండే ఈ పథకం మార్చి నుంచి ప్రారంభమైంది. జియోట్యాగ్ కలిగిన చేనేత కార్మికుడు వారి ఆదాయంలో 8 శాతం రూ.1200, అనుబంధ కార్మికుడు రూ.800 బ్యాంకు ఖాతా (ఆర్డీ–1)లో జమ చేస్తే.. మరో ఖాతా(ఆర్డీ–2)లో ప్రభుత్వం 16 శాతం, అంటే చేనేత కార్మికుడికి రూ.2400, అనుబంధ కార్మికుడికి రూ.1600 జమ చేయాల్సి ఉంది. అయితే ప్రభుత్వం నుంచి జమ కావాల్సిన డబ్బుల విషయంలో తీవ్ర జాప్యం జరుగుతోంది. రాష్ట్ర చేనేత, జౌళీ శాఖ నుంచి, జిల్లా అధికారుల ఖాతాల్లోకి డబ్బులు రాకపోవడంతో కార్మికులు ప్రతినెలా క్రమం తప్పకుండా చెల్లిస్తున్నారు. ఆరు నెలలుగా ప్రభుత్వం నుంచి మాత్రం డబ్బులు రాలేదు. దీంతో నేతన్నల్లో ఆందోళన నెలకొంది. కొందరు కార్మికులు డబ్బు కట్టేందుకు వెనకడుగు వేస్తున్నారు.ఆరు నెలలుగా..: ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 3300కి జియోట్యాగ్ కలిగిన మగ్గాలు ఉన్నాయి. ఒక నంబరుకు 3300 మంది ప్రధాన కార్మికులు, 3300 మంది అనుబంధ కార్మికులు కలిపి ప్రతి నెలా రూ.2 వేల చొప్పున రూ.66 లక్షలు జమ చేస్తున్నారు. ప్రభుత్వ వాటా 16 శాతం ప్రతి నెలా జమ చేస్తుందనే నమ్మకంతో నేతన్నలు మార్చి నుంచి ఇప్పటి వరకు రూ.5.28 కోట్లు జమ చేశారు. అయితే ప్రభుత్వ నుంచి రూ.10.56 కోట్లు జమ కావాల్సి ఉండగా, ఇప్పటి మార్చి, ఏప్రిల్ (కొందరికి మే నెల) కలిపి రూ.2.64 కోట్లు మాత్రమే జమయ్యాయి. మిగిలిన ఆరు నెలల సొమ్ము రాకపోవడంతో నేతన్నలు ఎదురుచూస్తున్నారు. ప్రభుత్వ డబ్బు ఎప్పుడు జమ చేస్తారని, అధికారుల చుట్టూ తిరుగుతున్నారు.ప్రభుత్వం నుంచి వచ్చిన డబ్బును చెక్కుల రూపంలో కార్మికుల బ్యాంకుల్లోని ఆర్డీ–2 ఖాతాలో జమ చేసేలా చూస్తున్నామని గద్వాల జిల్లా చేనేత ఏడీ గోవిందయ్య తెలిపారు. మిగిలిన నెలలకు సంబంధించిన నగదు కూడా వస్తుందని చెప్పారు. పెండింగ్‌లో ఉన్న డబ్బుల గురించి ఉన్నతాధికారులకు తెలిపామని వివరించారు.

# అప్పుడు భార్య ఇప్పుడు తండ్రి, కుమార్తె



**భిక్కనూరు,(మనసులో మాట), అక్టోబర్ 16:** వృద్ధులైన తల్లిదండ్రులతో గడపాలని వచ్చిన ఓ కుటుంబాన్ని టిప్పర్ రూపంలో బలితీసుకుంది.. ఆదిలాబాద్ జిల్లాకేంద్రానికి చెందిన మెరుగు కిషన్ అలియాస్ స్టీఫెన్ వృద్ధులైన తల్లిదండ్రులతో గడపాలని కామారెడ్డి జిల్లా శాబ్దిపూర్ తండాకు చేరుకున్నారు. తండ్రి స్టీఫెన్ వద్దకు కూతురు జాస్లీన్ తన కుమారులు(జోయల్ ప్రకాశ్, జడ్సన్ ప్రకాశ్)లతో చేరుకుంది. రెండ్రోజుల పాటు కుటుంబ సభ్యులంతా ఆనందంగా గడిపారు. మూడు నెలలున్న జడ్సన్ ప్రకాశ్‌కు టీకా వేయించాలని వారంతా ద్విచక్రవాహనంపై వెళ్లడం.. మరికొద్దిసేపట్లో గమ్యస్థానం చేరుకుంటారనుకునేలోపే భిక్కనూరు మండలంలో బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో నిమిషాల్లోనే ముగ్గురూ చనిపోయారు. జడ్సన్ ప్రకాశ్‌ను బతికించేందుకు కామారెడ్డి జనరల్ ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు ఎంత ప్రయత్నించినా కాపాడలేకపోయారు. తల్లిదండ్రుల బాగోగుల చూడాలని : తాడ్వాయి మండలం కరడ్‌పల్లికి చెందిన మెరుగు కిషన్ అలియాస్ స్టీఫెన్ వృత్తిరీత్యా ఆదిలాబాద్‌లోని రణదివేనగర్‌లో స్థిరపడ్డారు. తల్లిదండ్రులు వృద్ధులు కావడంతో ఒక నెల కిషన్, మరోనెల ఆయన సోదరుడు పోషిస్తున్నారు. తల్లిదండ్రులు ఆదిలాబాద్‌లోని వాతావరణంలో ఇమడలేరని శాబ్దిపూర్‌తండాలో ఇల్లు కిరాయికి తీసుకొని ఉంటున్నారు. ఆదిలాబాద్‌లో స్టీఫెన్ కొన్నేళ్ల కిత్రం తన భార్యను తీసుకొని ద్విచక్రవాహనంపై వెళ్తుండగా రోడ్డుకు అడ్డంగా పందులు వచ్చాయి. భయంతో అతడి భార్య వాహనంపై నుంచి జారి కిందపడ్డారు. హైదరాబాద్‌లో చికిత్స పొందుతూ మృతి చెందారు. తాజాగా బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో స్టీఫెన్‌తో పాటు పెద్ద కుమార్తె కూడా మృతి చెందడంతో బంధువులంతా కన్నీటి పర్యంతమయ్యారు. చిన్న కుమార్తె దిల్లీలో ఉద్యోగం చేస్తున్నారు.

## టూర్ ప్యాకేజీ.. రూ.5వేలకే షిరిడీ యాత్ర



**దిల్లీ(మనసులో మాట), అక్టోబర్ 16:**తక్కువ సమయంలో ఏదైనా ఆధ్యాత్మిక యాత్ర పూర్తి చేయాలనుకునేవారికి ఐఆర్‌సీటీసీ ఓ ప్యాకేజీని అందిస్తోంది. రెండు రోజుల్లో శిర్డీ యాత్రను పూర్తి చేసే అవకాశం కల్పిస్తోంది. సాయి సన్నిధి పేరిట ఈ యాత్రను తీసుకొచ్చింది. ఈ ట్రిప్‌నకు సెప్టెంబర్ 24 నుంచి నవంబర్ 12 వరకు టికెట్లు అందుబాటులో ఉన్నాయి. ప్రతి బుధవారం కాచిగూడ నుంచి రైలు ప్రారంభమవుతుంది. బాసర, కామారెడ్డి, మేడ్చల్, మల్కాజ్‌గిరి, నిజామాబాద్ స్టేషన్లలో ఆగుతుంది. కంఫర్ట్, స్టాండర్డ్ పేరిట రెండు రకాల ప్యాకేజీలు ఉంటాయి. కంఫర్ట్ ఎంచుకున్న వారికి థర్డ్ ఏసీలో ప్రయాణం ఉంటుంది. స్టాండర్డ్ ఎంచుకున్న వారికి స్లీపర్ క్లాస్‌లో బెర్త్ కేటాయిస్తారు.ప్రయాణం ఇలా.. కాచిగూడ రైల్వేస్టేషన్ నుంచి బుధవారం సాయంత్రం 6.40 గంటలకు 17064 రైలు (అజంతా ఎక్స్‌ప్రెస్) ప్రారంభమవుతుంది. రాత్రంతా ప్రయాణం ఉంటుంది రెండో రోజు ఉదయం 7.10 గంటలకు నాగర్‌సోల్ రైల్వేస్టేషన్ చేరుకుంటారు. అక్కడి నుంచి ఐఆర్‌సీటీసీ సిబ్బంది శిర్డీలో ముందుగానే ఏర్పాటు చేసిన హోటల్‌కు తీసుకెళ్తారు. అక్కడి నుంచి శిర్డీ ఆలయ సందర్శనకు వెళ్లాల్సి ఉంటుంది. దర్శనం టికెట్ సొంతంగా కొనుగోలు చేయాలి. అది ప్యాకేజీలో భాగం కాదు. దర్శనం తర్వాత సాయంత్రం 5 గంటలకు చెక్ అవుట్ చేయాల్సిఉంటుంది. తిరిగి ప్రయాణమయ్యేందుకు నాగం "సోల్ స్టేషన్‌కు చేరుకుంటారు. రాత్రి 8.30 గంటలకు 170 63 రైలు ప్రారంభమవుతుంది. రాత్రంతా ప్రయాణం ఉంటుంది.మూడో రోజు ఉదయం 9.45 గంటలకు కాచిగూడ రైల్వేస్టేషన్ చేరుకోవడంతో యాత్ర పూర్తవుతుంది.ప్యాకేజీ ఛార్జీలు..కంఫర్ట్‌లో (3ఏసీ) ఒక్కో ప్రయాణికుడు సింగిల్ షేరింగ్ రూమ్‌కు రూ.7,890, డబుల్ షేరింగ్ అయితే రూ.6,660 చెల్లించాల్సి ఉంటుంది. ట్రిపుల్ షేరింగ్‌కు రూ.6,640 చెల్లించాల్సి ఉంటుంది. 5-11 ఏళ్ల మధ్య చిన్నారులకు విత్ బెడ్‌కు రూ.5,730, విత్‌అవుట్ బెడ్‌కు రూ.5,420 చెల్లించాల్సి ఉంటుంది. స్టాండర్డ్‌లో ఒక్కో ప్రయాణికుడు సింగిల్ షేరింగ్ రూమ్‌కు రూ.6,220, డబుల్ షేరింగ్ అయితే రూ.4,980 చెల్లించాల్సి ఉంటుంది. ట్రిపుల్ షేరింగ్‌కి రూ.4,960 చెల్లించాలి. 5-11 ఏళ్ల మధ్య చిన్నారులకు విత్ బెడ్‌కు రూ.4,060, విత్ అవుట్ బెడ్‌కు రూ.3,750 చెల్లించాల్సి ఉంటుంది.ప్యాకేజీలో ే 3 ఏసీ, స్లీపర్ క్లాస్ ప్రయాణంప్యాకేజీని బట్టి ప్రయాణానికి ఏసీ వాహనంశిర్డీలో ఉండడానికి వసతి, ఉదయం అల్పాహారం ఉచితంయాత్రికులకు ట్రావెల్ ఇన్సూరెన్స్‌టోల్, పార్కింగ్ ఛార్జీలు వంటివి ప్యాకేజీలో భాగమేమధ్యాహ్న భోజనం, రాత్రి భోజనం వంటివన్నీ యాత్రికులే చూసుకోవాలి.

## జన్‌ధన్ ఖాతాల రీ-కేవైసీకి డెడ్‌లైన్.. ఆన్‌లైన్‌లో చేసుకోండిలా



**దిల్లీ(మనసులో మాట), అక్టోబర్ 16:**జన్‌ధన్ యోజన పథకాన్ని ప్రారంభించి పదేళ్లు పూర్తయిందని, పెద్ద సంఖ్యలో ఖాతాలకు రీ-కేవైసీ చేయాల్సి ఉందని తాజాగా ఆర్‌బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా వెల్లడించారు. రీకేవైసీకి సెప్టెంబర్ 30 వరకు గడువు ఉందన్నారు. ఈ క్రమంలోనే ప్రభుత్వరంగ బ్యాంకులు పంచాయతీ స్థాయిలో రీ-కేవైసీ క్యాంపులు నిర్వహిస్తున్నాయని, వీటిని వినియోగించుకోవాలని సూచించారు. ఈ క్యాంపుల్లో రీ-కేవైసీతో పాటు మైక్రో ఇన్సూరెన్స్, పెన్షన్ పథకాలపై కూడా దృష్టి సారిస్తారని తెలిపారు. ఇంతకీ రీకేవైసీ అంటే ఏమిటి? ఆన్‌లైన్‌లో చేసుకునే వీలుందా?రీ-కేవైసీ అంటే ఏమిటి?అనేది ఖాతాదారుల వ్యక్తిగత వివరాలు, చిరునామా తదితరాలను నవీకరించే ప్రక్రియ. మీ కేవైసీ గడువు తేదీ ముగిసినా లేదా మీకు సంబంధించిన వివరాలు మారినా.. నిబంధనల ప్రకారం బ్యాంక్‌కు తాజా సమాచారం సమర్పించాల్సి ఉంటుంది. జన్‌ధన్ ఖాతాలు తెరిచి 10 ఏళ్లు పూర్తయిన నేపథ్యంలో ఇప్పుడు రీకేవైసీ ప్రక్రియ చేపడుతున్నారు. ఆయా క్యాంపుల్లో ఈ సదుపాయాన్ని వినియోగించుకోవచ్చు. ఆన్‌లైన్‌లోనూ రీకైవైసీ పూర్తి చేయొచ్చు ఎస్‌బీఐలో ఇలా..ప్రభుత్వరంగ బ్యాంక్ అయిన ఎస్‌బీఐలోనే పెద్ద సంఖ్యలో జన్‌ధన్ ఖాతాలు ఉన్నాయి. ఒకవేళ ఈ బ్యాంక్‌లో జన్‌ధన్ ఖాతా ఉంటే ఆన్‌లైన్‌లోనూ రీ-కేవైసీ చేసుకునే వెసులుబాటు ఉంది. ఇందుకోసం తొలుత ఎస్‌బీఐ నెట్ బ్యాంకింగ్‌లో లాగిన్ అవ్వాల్సి ఉంటుంది. అక్కడ ' పై క్లిక్ చేసి అప్‌డేట్ కేవైసీని సెలెక్ట్ చేయండి. తర్వాత మీ ప్రొఫైల్ పాస్‌వర్డ్ ఎంటర్ చేసి సబ్మిట్ నొక్కండి. మెనూ నుంచి మీ ఖాతా ఎంచుకుని సబ్మిట్ చేయండి. అక్కడ మీ వివరాలు నమోదు చేసి, ఒకవేళ మీరేమైనా డాక్యుమెంట్స్ అప్‌డేట్ చేయాల్సివుంటే వాటిని కూడా అప్‌లోడ్ చేయండి. తర్వాత ఓటీపీ ఎంటర్ చేయడంతో మీ కేవైసీ పూర్తవుతుంది. మీరు ఇంతకుముందు సమర్పించిన పత్రాలకు, అప్‌డేట్ చేసిన డాక్యుమెంట్స్‌కు వ్యత్యాసం ఉంటే బ్యాంకును సంప్రదించండి. ఇతర బ్యాంకుల్లోనూ ఇదే తరహా ప్రక్రియ ఉంటుంది.ఏమిటీ జన్‌ధన్ ఖాతాలు?2014లో ఎన్డీయే ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నిరుపేద భారతీయులకు సైతం బ్యాంకు ఖాతా సౌకర్యం కల్పించడానికి ప్రధానమంత్రి జన్‌ధన్ పథకాన్ని ప్రారంభించారు. దేశంలో ప్రతి కుటుంబానికి ఒక్క బ్యాంకు ఖాతా అయినా ఉండేటట్లు చూడడం జన్‌ధన్ పథకం ప్రధాన లక్ష్యం. ఈ ఖాతాల వల్ల ప్రజలు భద్రంగా డబ్బు పొదుపు చేసుకోవడం, బ్యాంకు రుణాలు పొందడం సులువు అవుతుంది. జన్‌ధన్ ఖాతాలను కనీస మొత్తం డిపాజిట్ లేకుండానే నిర్వహించుకోవచ్చు. చెక్కు సౌకర్యం కావాలంటే మాత్రం ఖాతాలో కనీస బ్యాలన్స్ తప్పనిసరి.

## టోల్ భారం నుంచి ఉపశమనం రూల్ ఆగస్టులో వచ్చే మార్పులివే




**దిల్లీ,(మనసులో మాట), అక్టోబర్ 16:**ప్రతి నెల మాదిరిగానే ఆగస్టులోనూ ఆర్థిక అంశాల పరంగా కొన్ని మార్పులు రాబోతున్నాయి. ఫాస్టాగ్ వార్షిక పాస్ రూపంలో ఈ నెల నుంచే యూజర్లకు టోల్ ఛార్జీల భారం తప్పనుంది. వీటితో పాటు యూపీఐ, ఎస్‌బీఐ క్రెడిట్ కార్డు రూల్స్, ఆర్‌బీఐ మానిటరీ పాలసీ భేటీ వంటి మరికొన్ని అంశాలు కూడా ఉన్నాయి. బ్యాంకులకు కూడా 10 రోజులు సెలవులు రానున్నాయి. ఆ వివరాలు తెలుసుకుందాం..ఫాస్టాగ్ పాస్ ఆగస్టు 15 నుంచి ప్రైవేటు వాహనదారులకు ఫాస్టాగ్ వార్షిక పాస్ అందుబాటులోకి తీసుకురానున్నట్లు కేంద్రం గతంలో ప్రకటించింది. రూ.3 వేలు చెల్లిస్తే ఏడాదిలో 200 ట్రిప్పులు వరకు ఇది చెల్లుబాటు అవుతుంది. అంటే ఒక్కో టోల్ బూత్ వద్ద సగటున చెల్లించేది రూ.15 మాత్రమే.యూపీఐ రూల్స్ ఆగస్టు 1 నుంచి యూపీఐ బ్యాలెన్స్ తనిఖీ రోజులో గరిష్ఠంగా 50 సార్లు మాత్రమే అనుమతిస్తారు. అయితే ఒక్కో యాప్‌లో 50 సార్లు చొప్పున వాడుకునే వెసులుబాటు ఉంది. అలాగే ఆటో పే లావాదేవీలు పీక్ అవర్స్‌లో (10%ఋఎ-1జూఎబీ 5జూఎ- 9.30 జూఎ% మధ్య) నిర్వహించడానికి వీల్లేదు. ట్రాన్సాక్షన్ స్టేటస్ చెక్ రోజులో మూడుసార్లకు మాత్రమే పరిమితం. పైగా ఒక్కో స్టేటస్ చెక్‌కు 90 సెకన్ల వ్యవధి ఉండాలి. ఇవేవీ పెద్దగా యూజర్‌పై ప్రభావం చూపించేవి కావు.

ఎస్‌బీఐ కార్డ్ రూల్స్‌కో-బ్రాండెడ్ క్రెడిట్ కార్డులపై ఎయిర్ యాక్సిడెంట్ ఇన్సూరెన్స్ ప్రయోజనాన్ని ఆగస్టు 11 నుంచి తొలగించనున్నట్లు ఎస్‌బీఐ కార్డు ప్రకటించింది. ఎలైట్, ప్రీమియం, ప్లాటినమ్ వంటి క్రెడిట్ కార్డులు వాడుతున్న వారిపై ఈ ప్రభావం పడుతుంది. మరిన్ని వివరాలకు బ్యాంకు వెబ్‌సైట్ సందర్శించండి.మళ్లీ ఊరట?ఆర్‌బీఐ మానిటరీ పాలసీ కమిటీ ఆగస్టు 4-6 తేదీల్లో భేటీ కానుంది. ఈ ఏడాదిలో ఇప్పటి వరకు 100 బేసిస్ పాయింట్ల మేర రెపో రేటులో కోత విధించిన రిజర్వ్ బ్యాంక్.. మరోసారి రేట్లు తగ్గిస్తే రుణాలు తీసుకున్న వారికి భారీ ఊరట అనే చెప్పాలి. ఆరో తేదీ బుధవారం ఎంపీసీ నిర్ణయాలు వెలువడనున్నాయి.బ్యాంకు సెలవులు ఇవే..ఆగస్టు నెలలో బ్యాంకులకు భారీగానే సెలవులు రానున్నాయి. ఈ నెలలో ఐదు ఆదివారాలు వస్తున్నాయి. దీనికి తోడు 2, 4 శనివారాలు ఎలానూ బ్యాంకులు పనిచేయవు. ఇవి కాకుండా స్వాతంత్ర్య దినోత్సవం (15), జన్మాష్టమి (16), వినాయక చవితి (27) సందర్భంగా మరో మూడు రోజులు బ్యాంకులు తెరుచుకోవు. అంటే ఆగస్టు నెలలో మొత్తంగా 10 రోజులు సెలవులు రానున్నాయన్నమాట. తెలుగు రాష్ట్రాలకు సంబంధించిన పండగలు, ముఖ్యమైన రోజుల కోసం

# నెలకు రూ.20వేలు రావాలంటే




**దిల్లీ,(మనసులో మాట), అక్టోబర్ 16:**దగ్గర రూ.25 లక్షలు ఉన్నాయి. నా వయసు 60. పదవీ విరమణ చేశాను. ప్రస్తుతం చిన్న ఉద్యోగం చేస్తున్నాను. నెలకు రూ.30వేలు వస్తున్నాయి. నా దగ్గరున్న మొత్తంతో నెలకు కనీసం రూ.20వేల వరకూ వచ్చేలా ఏదైనా పథకంలో మదుపు చేయాలనుకుంటున్నాను. ఇది సాధ్యమవుతుందా? ఏం చేయాలి? విజయ్‌జి మీ దగ్గరున్న రూ.25లక్షలపైన నెలకు రూ.20వేలు కావాలంటే, మీ పెట్టుబడిపై దాదాపు 12 శాతం రాబడి రావాలి. ఇది అన్నివేళలా సాధ్యం కాదు. పైగా అధిక నష్టభయం భరించాల్సి వస్తుంది. మీరు పదవీ విరమణ చేశారు. కాబట్టి, వీలైనంత వరకూ మీ పెట్టుబడికి రక్షణ ఉండేలా చూసుకోవాలి. రూ.15లక్షలను పోస్టాఫీసు పెద్దల పొదుపు పథకంలో జమ చేయండి. ప్రస్తుతం దీనిపై 8.2 శాతం వార్షిక వడ్డీ అందుతోంది. మిగతా రూ.10లక్షలను బ్యాలెన్స్‌డ్ అడ్వాంటేజ్ ఫండ్లలో, అగ్రెసివ్ హైబ్రిడ్ ఈక్విటీ మ్యూచువల్ ఫండ్లలో పెట్టుబడి పెట్టండి. అప్పుడు సగటున 9 శాతం వరకూ రాబడిని ఆశించవచ్చు. మీరు 7 శాతం వెనక్కి తీసుకునేలా ప్రణాళిక వేసుకోవాలి. అప్పుడు నెలకు సుమారుగా రూ.14,500 తీసుకోవచ్చు. దీనివల్ల మీకు నెలనెలా ఆదాయంతోపాటు, పెట్టుబడి కొంచెం పెరిగే అవకాశమూ ఉంటుంది. మ్యూచువల్ ఫండ్లలో కనీసం 5 ఏళ్లపాటు మదుపు చేయాలనుకుంటేనే పెట్టుబడి పెట్టండి.


మూడేళ్ల తర్వాత మా అమ్మాయి పెళ్లి చేయాలనుకుంటున్నాం. అప్పటివరకూ వీలైనంత మేర బంగారంలో పెట్టుబడి పెట్టాలనేది ఆలోచన. ఇందుకోసం ఏం చేయాలి? డబ్బు ఉన్నప్పుడు కొనుగోలు చేసేందుకు వీలున్న పథకాలున్నాయా? ప్రశాంతి కొంత కాలంగా బంగారం ధర పరుగులు పెడుతుండటం చూస్తున్నాం. దీంతో చాలామంది పసిడిలో పెట్టుబడికి ఆసక్తి చూపిస్తున్నారు. చిన్న మొత్తంతోనూ బంగారంలో మదుపు చేసేందుకూ కొన్ని పథకాలు అందుబాటులో ఉన్నాయి. గోల్డ్ మ్యూచువల్ ఫండ్లు, గోల్డ్ ఎక్స్ఛేంజ్ ట్రేడెడ్ ఫండ్లను పరిశీలించవచ్చు. వీటిలో నెలనెలా క్రమం తప్పకుండా పెట్టుబడులు పెడితే, సగటు ప్రయోజనం లభిస్తుంది. బంగారం ధరలకు అనుగుణంగానే వీటిలో వచ్చే రాబడి ఆధారపడి ఉంటుంది. మీ అమ్మాయి పెళ్లి నాటికి ఇందులో నుంచి డబ్బు తీసుకొని, బంగారం కొనొచ్చు.

వయసు 32. ఇప్పటి వరకూ ఎలాంటి పెట్టుబడులూ పెట్టలేదు. స్టాక్ మార్కెట్లో మదుపు చేయాలని ఆలోచిస్తున్నాను. నెలకు రూ.4వేల వరకూ కేటాయించగలను. నా ప్రణాళిక ఎలా ఉండాలి?

నరేంద్ర ముందుగా మీ వార్షికాదాయానికి కనీసం 12-20 రెట్ల వరకూ టర్మ్ ఇన్సూరెన్స్ తీసుకోండి. దీంతోపాటు, ఆరోగ్య, వ్యక్తిగత ప్రమాద బీమా పాలసీలూ ఉండాలి. ఆరు నెలలకు సరిపోయే అత్యవసర నిధి సిద్ధం చేసుకోండి. ఇవన్నీ పూర్తయ్యాకే పెట్టుబడి గురించి ఆలోచించాలి. స్టాక్ మార్కెట్లో నేరుగా షేర్లను కొనుగోలు చేయాలంటే ఎంతో నైపుణ్యం అవసరం. నష్టభయం భరించే శక్తీ ఉండాలి. షేర్లకు బదులుగా డైవర్సిఫైడ్ ఈక్విటీ మ్యూచువల్ ఫండ్లలో మదుపు చేసే ప్రయత్నం చేయండి. వీలును బట్టి, పెట్టుబడిని పెంచుకోండి.మా నాన్న పేరుమీద ఉన్న బీమా పాలసీ నుంచి రూ.8లక్షల వరకూ వెనక్కి వచ్చాయి. దీనికి మరో రూ.2లక్షలు కలిపి ఎక్కడైనా సురక్షితంగా ఉంచాలని అనుకుంటున్నాం. దీనికోసం ఏం చేయాలి? ఎంత రాబడి వస్తుంది? హరీష్‌జి మీరు రెండు మూడేళ్ల వ్యవధికే మదుపు చేయాలనుకుంటే ఫిక్స్‌డ్ డిపాజిట్లను ఎంచుకోవచ్చు. లేదా మంచి క్రెడిట్ క్వాలిటీ ఉన్న షార్ట్ టర్మ్ డెట్ ఫండ్లలో పెట్టుబడి పెట్టేందుకు పరిశీలించవచ్చు. అదే మీ పెట్టుబడి వ్యవధి 5-7 ఏళ్లకు మించి ఉంటే బ్యాలెన్స్‌డ్ అడ్వాంటేజ్, మల్టీ అసెట్ ఫండ్లను ఎంచుకోవచ్చు. మాకు ఇద్దరు అమ్మాయిలు. వారి ఉన్నత చదువుల కోసం మరో పదేళ్ల పాటు నెలకు రూ.25వేల వరకూ జమ చేయాలని అనుకుంటున్నాం. దీని కోసం ఎలాంటి పథకాలు బాగుంటాయి. బీమా పాలసీలు తీసుకుంటే మంచిదేనా?

-మధుజి ముందుగా మీ పిల్లల భవిష్యత్తు ఆర్థిక అవసరాలకు తగిన రక్షణ కల్పించండి. సంప్రదాయ బీమా పాలసీల్లో 4-5 శాతం వరకే రాబడి వచ్చే వీలుంది. యూనిట్ ఆధారిత పాలసీలు కాస్త మంచి రాబడినే ఇస్తాయి. ప్రత్యామ్నాయంగా డైవర్సిఫైడ్ ఈక్విటీ మ్యూచువల్ ఫండ్లలో మదుపు చేయొచ్చు. వీటిలో మీరు నెలకు రూ.25వేల చొప్పున 10 ఏళ్లపాటు మదుపు చేస్తే, సగటు వార్షిక బడి 12 శాతం అంచనాతో రూ.52,64,620 జమయ్యే వీలుంది.

# అవసరానికి మించి అప్పు చేయొద్దు



**దిల్లీ,(మనసులో మాట), అక్టోబర్ 16:**పండగలు వస్తున్నాయి. అనేక వస్తువులపై రాయితీలు ఊరిస్తున్నాయి. కొత్త ఫోన్లు మార్కెట్లోకి వచ్చాయి. అవసరం ఏదైనా సరే.. అప్పు తీసుకోవడం ఇప్పుడు సాధారణ విషయం అయ్యింది. రుణ సంస్థలు, క్రెడిట్ కార్డులూ ఇలాంటి వారిని ప్రోత్సహిస్తున్నాయి. మరోవైపు వస్తు, సేవల పన్ను (జీఎస్‌టీ) తగ్గింపు ప్రయోజనమూ లభిస్తోంది. ఇలాంటి అనేక సానుకూల సందర్భాలు ఉన్నప్పటికీ.. పరిమితికి మించి అప్పు చేస్తే మాత్రం ఇబ్బందులు కొని తెచ్చుకున్నట్లే.ఒక వ్యక్తికి ఉన్న ఆదాయం, అతని వయసు.. ఇతర అంశాల ఆధారంగా ఈ వ్యక్తికి ఎంత వరకూ అప్పు తీసుకునేందుకు అర్హత ఉంది అని బ్యాంకులు నిర్ణయిస్తాయి. రుణదాత నుంచి ఏ సమయంలోనైనా గరిష్ఠంగా ఎంత వరకూ రుణం తీసుకోవచ్చు అనే విషయాన్ని ఇది తెలియజేస్తుంది.క్రెడిట్ కార్డు పరిమితి ఎంత ఉన్నా సరే.. అందులో నుంచి 40 శాతానికి మించి వాడటం ఎప్పుడూ మంచిది కాదు. మీ క్రెడిట్ స్కోరు గణనలో ఇదే 30 శాతం వరకూ ప్రభావం చూపిస్తుంది. ఇదొక్కటే కాదు.. కార్డును పరిమితంగా వాడటం వల్ల ఆర్థిక భారాన్నీ తగ్గించుకోవచ్చు. మానసికంగానూ ఒత్తిడి ఉండదు 750కి మించి స్కోరున్న వారికి కొత్త రుణాలు, కార్డులు తేలిగ్గానే వస్తాయి. క్రెడిట్ స్కోరు తక్కువ ఉన్న వారికీ అప్పులు ఇస్తారు. కానీ, వడ్డీ రేటు 2 నుంచి 3 శాతం అధికంగా ఉంటుంది..అధిక మొత్తంలో క్రెడిట్ పరిమితిని వాడేవారికి బ్యాంకులు కొత్త రుణాలు ఇచ్చేటప్పుడు ఒకటికి రెండుసార్లు ఆలోచిస్తాయి. రుణగ్రహీత ఆదాయం ఎలా ఉంది, క్రమం తప్పకుండా ఆదాయం వస్తుందా? లేదా?అనేది పరిశీలిస్తాయి. ఇతర బాధ్యతలు ఏమున్నాయో చూస్తాయి. మీ ఆదాయం తగ్గినట్లు అనిపించినా, ఖర్చులు ఎక్కువగా చేస్తున్నా అప్పులు లభించడం కష్టం అవుతుంది. కొంతమంది వ్యక్తిగత రుణాలు, క్రెడిట్ కార్డుపై కొనుగోళ్లు, అప్పులు చేస్తుంటారు. వీటి వల్ల నెలనెలా వాయిదాలు చెల్లించడం అనేది మానసికంగా ఒత్తిడికి గురిచేస్తుంది.



మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక



## గొల్లప్రోలు తహసీల్దార్‌గా రామ్‌కుమార్ బాధ్యతలు స్వీకరణ

### బాణసంచా విక్రేతలకు జాగ్రత్త సూచనలు

**గొల్లప్రోలు (మనసులో మాట) అక్టోబరు 16:** పిఠాపురం నియోజవర్గం గొల్లప్రోలు మండలం నూతన తహసీల్దార్‌గా రామ్‌కుమార్ బాధ్యతలు స్వీకరించారు. గతంలో పిఠాపురం అర్బన్ రూరల్ డెవలప్మెంట్ ఏరియా కార్యాలయంలో విధులు నిర్వహించిన ఆయన, తాజాగా ప్రభుత్వ ఆదేశాల మేరకు గొల్లప్రోలు తహసీల్దార్‌గా నియమితులయ్యారు. ఈ సందర్భంగా రామ్‌కుమార్ మాట్లాడుతూ... గొల్లప్రోలు మండల ప్రజలకు అన్ని ప్రభుత్వ సేవలు సులభంగా అందుబాటులో ఉండేలా కృషి చేస్తానని ప్రభుత్వ నిబంధనలు, పారదర్శకతను పాటిస్తూ ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తానని తెలిపారు. అదేవిధంగా పండుగ సీజన్ దృష్ట్యా బాణసంచా తయారీదారులు మరియు విక్రేతలు తగిన భద్రతా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రస్తుతం బాణసంచా విక్రయదారులు అనుమతుల కోసం అర్జీలు సమర్పిస్తున్నారని, వీరి దరఖాస్తులను పోలీస్ శాఖ, అగ్నిమాపక శాఖ ఇచ్చిన సూచనల మేరకు రెవెన్యూ డివిజనల్ కార్యాలయానికి పంపించడం జరుగుతోందని తెలిపారు. వీరు నిబంధనలను కచ్చితంగా పాటించి, ప్రమాదాలను నివారించేందుకు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సూచించారు. ప్రభుత్వ నియమావళిని అతిక్రమించినట్లయితే చర్యలు తప్పవని తహసీల్దార్ రామ్‌కుమార్ హెచ్చరించారు.

## రాష్ట్ర స్థాయి బాక్సింగ్ పోటీలలో సత్తా చాటిన పిఠాపురం క్రీడాకారులు

### 3 పతకాలు సొంతం చేసుకున్న విద్యార్థులు



**రాజమండ్రి (మనసులో మాట), అక్టోబరు 16 :** ఈ నెల 10నుండి 15 వ తేదీ వరకు స్థానిక ఎస్ కేవీటీ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన 69వ రాష్ట్ర స్థాయి స్కూల్ గేమ్స్ అండర్ 19 బాక్సింగ్ పోటీలలో కాకినాడ జిల్లా పిఠాపురానికి చెందిన క్రీడాకారులు తమ ప్రతిభను చాటారు. మూడు పతకాలను తమ ఖాతాలో నమోదు చేసుకున్నారు. 51 కేజీల విభాగంలో పీ మహాలక్ష్మి కాంస్య పతకం సాధించింది. అలాగే ఉషు చాంపియన్ షిప్ పోటీల్లో 52 కేజీల విభాగంలో పీ మహాలక్ష్మి రజత పతకం, 65 కేజీల విభాగంలో ఏ సత్య శ్రీ వైష్ణవి కాంస్య పతకం సాధించింది. వివరాలను కోచ్ పీ లక్ష్మణరావు 'మనసులో మాట' ప్రతినిధికి తెలిపారు. ఈ సందర్భంగా కాకినాడ జిల్లా బాక్సింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు ఇమిడి సెట్టి నాగేంద్ర కుమార్, ఆంధ్రప్రదేశ్ ఒలంపిక అసోసియేషన్ మాజీ ఉపాధ్యక్షుడు కే పద్మనాభం క్రీడాకారులను అభినందించారు.

## 19న ఘంటశాల, ఎస్పీ బాలు పాటల కలయికతో 'ఆపాత మధురాలు'

**రాజమండ్రి (మనసులో మాట), అక్టోబరు 16 :** 'సోగ్గాడు శోభన్ బాబు కల్చరల్ ఫ్రెండ్స్ సర్కిల్' ఆధ్వర్యంలో శోభన్ బాబు ఫ్యాన్స్ అధ్యక్షుడు దొండపాటి సుబ్రహ్మణ్యం నిర్వాహణలో ఈ నెల 19న పద్మశ్రీ ఘంటశాల, పద్మభూషణ్ ఎస్పీ బాల సుబ్రహ్మణ్యం పాటల కలయికతో "ఆపాత మధురాలు" సినీ సంగీత విభావరి నిర్వహించనున్నారు. ఆ రోజు సాయంత్రం 4.30 గంటల నుంచి విక్రమ హాల్ లో ప్రఖ్యాత ఘంటశాల గాయకులు పీవీ రమణ, కాకినాడ సింగర్ చే సినీ సంగీత విభావరి నిర్వహిస్తున్నట్లు దొండపాటి సుబ్రహ్మణ్యం తెలిపారు. ఈ సంగీత విభావరిలో పలువురు గాయనీ గాయకులు పాల్గొని పాటలు పాడతారు. ఆత్మీయ అతిథులుగా శోభన్ బాబు ఫ్యాన్స్ సేవా సమితి గౌరవాధ్యక్షుడు అల్లు బాబి, కళారత్న పీవీఎస్ కృష్ణారావు, రాయుడు చంద్రకుమార్, బర్రే సుబ్రహ్మణ్యం, మైలవరపు నాగేంద్రప్రసాద్, డీఎస్ ప్రభాకరరావు, పాటల అభిమాని కేశవ్ సత్యనారాయణ, టీ వెంకట రవి, కళాభిమాని కసిరెడ్డి రాం బాబు, ఆకుల రామచంద్ర రావు, యేరుకొండ వెంకటేష్ హాజరవుతారు. అందరూ ఆహ్వానితులేనని దొండపాటి సుబ్రహ్మణ్యం తెలిపారు.

### నారావారి నకిలీ మద్యంతో

## ప్రజల ప్రాణాలు తీస్తున్న కూటమి ప్రభుత్వం

### ముద్రగడ గిరిబాబు, ముదునూరి మురళీకృష్ణం రాజు






**శంఖవరం,(మనసులో మాట) అక్టోబర్ 16 :** కూటమి ప్రభుత్వం నకిలీ మద్యంతో ప్రజల ప్రాణాలు తీస్తుందని ప్రత్తిపాడు నియోజకవర్గ సమన్వయకర్త ముద్రగడ గిరిబాబు, నియోజకవర్గ వైసిపి నేత, నరసాపురం పార్లమెంటరీ పరిశీలికుడు ముదునూరి మురళీకృష్ణంరాజు ఆరోపించారు. జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ముద్రగడ గిరిబాబు ఆధ్వర్యంలో గురువారం ప్రత్తిపాడు లో పార్టీ కార్యకర్తలతో కలిసి కల్తీ మద్యంపై నిరసన కార్యక్రమం చేపట్టారు. సీఎం చంద్రబాబు కు వ్యతిరేకంగా నారావారి...సారా పాలన నశించాలంటూ నినాదాలు చేసుకుంటూ ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ కి వెళ్లి అధికారులకు నకిలీ మద్యంపై వినతిపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ముద్రగడ గిరి, ముదునూరి మురళీకృష్ణ రాజు మాట్లాడుతూ కల్తీ మద్యం తయారు చేస్తూ అడ్డంగా దొరికిపోయిన కూటమి నాయకులను కాపాడేందుకు ప్రభుత్వ పెద్దలు ప్రయత్నించడం సిగ్గు చేటఅన్నారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత వాడ వాడలా బెల్టు షాపులు వెలిశాయని చెప్పారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రతి ఒక్కరూ మద్యానికి బానిస అయ్యేలా చర్యలు తీసుకున్నారని చెప్పారు. కల్తీ మద్యంతో ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతూ కోట్లాది రూపాయలను కూటమి నాయకులు జేబుల్లో వేసుకుంటున్నారని ఆరోపించారు. కల్తీ మద్యంపై వైఎస్ఆర్సిపి పోరు కొనసాగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో కాకినాడ పార్లమెంటరీ పరిశీలకుడు దాట్ల సూర్యనారాయణ రాజు, నియోజకవర్గ పరిశీలికుడు రఘురాం, వాసిరెడ్డి జమీల్, అంగూరి లక్ష్మీ శివకుమారి, బెహరా దొరబాబు, రాజేశ్వరి, అధిక సంఖ్యలో నాలుగు మండలాల నుంచి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### విద్యార్థులలో చదువు పట్ల ఆసక్తి ఏకాగ్రతపై

## అవగాహన కల్పించాలి : కలెక్టర్



**అమలాపురం (మనసులో మాట) అక్టోబరు 16:** సమాజంలో మారుతున్న జీవనశైలి ప్రభావం అన్ని వయస్సుల వారి పైనా తీవ్రంగా పడుతోందన్ననేపథ్యంలో ఆశ్రమ పాఠశాలలో పైలెట్ ప్రాజెక్టుగా విద్యార్థులతో విపస్యన జ్ఞాన సాధన చేపట్టి విద్యా ర్థినీ విద్యార్థులలో క్రమ శిక్షణ, చదువుల పట్ల ఆసక్తి ఏకాగ్రత జీవితం పట్ల సరైన అవగాహన మార్పులు తీ సుకురావడం జరుగుతోందని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ వెల్లడించారు. గురు వారం స్థానిక కలెక్టరేట్ నందు సాంఘిక, బీసీ సంక్షేమ వసతి గృహాల ప్రిన్సిపాల్స్, ప్రధానో పాధ్యాయులతో సమావేశం నిర్వహించి మూడు నెలలు పాటు విపశ్యన జ్ఞాన సాధన ఆనా పానా కార్యక్రమాల పురోగ తిపై సమీక్షించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లల మానసిక స్థితి విద్య పట్ల ఆసక్తి వంటి పన్నెండు పారామీ టర్ల వారీగా ప్రోగ్రెస్ కార్డు రూపొందించి నివేదిక సమ ర్పించాలని ఆదేశిం చారు. నేటి ఆధునిక యు గంలో చదువు కుంటున్న పిల్లల నుండి పెద్దవారి వరకు ప్రతి ఒక్కరి జీవితంలో మానసిక ఒత్తిడి సాధారణమైన భాగంగా మారిపోయిందన్నారు. ప్రతి వ్యక్తి జీవితంలో విజయం సాధించాలంటే బాల్యం నుంచి ఏకాగ్రత, క్రమశిక్షణ, స్వీయ నియంత్రణ, ఒత్తిడిని జయించే మానసిక బలంతో ముందు కెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. అలాంటి మానసిక స్థైర్యాన్ని పెంపొందించుకునే మార్గమే ధ్యానం మెడిటేషన్ అన్నారు. ఈ నేపథ్యంలో అంతర్జాతీయ దమ్ము నాగార్జున మెడిటేషన్ సెంటర్ నాగార్జున సాగర్ బృంద ఆచార్య నిపుణులతో ఒప్పందం కుదుర్చు కోవడం జరిగింద న్నారు. విద్యార్థులు ప్రతి రోజు ఉదయం, సాయంత్రం 10 నిమిషాల పాటు జ్ఞాన ధ్యానం చేయడం జరుగు తోందన్నారు. జీవితంలో అనేక అద్భుతాలు సృష్టించే ఈ మెడిటేషన్ను ఆచరించడం నిజంగా విద్యార్థులు పూర్వజన్మ సుకృతంగా భావించాలన్నారు. ఈ జ్ఞాన సాధన ద్వారా ఆరోగ్యం జీవితం పట్ల సరైన అవగా హన వస్తుందన్నారు బుద్ధుడు బోధించిన ప్రాచీన భారతీయ జ్ఞాన పద్ధతి అన్ని రకాలుగా అద్భుత మైన దివ్య ఔషధమని తెలిపారు. శ్వాస మీద ధ్యాస పెట్టి జీవితం మీద పట్టు ప్రాణాయామ సాధన చేస్తూ అభివృద్ధి పదం వైపు ముం దడుగు వేయాలన్నారు. విద్యార్థుల్లో ఏకాగ్రత పెంచడం ద్వారా వారి వ్యక్తిత్వ వికాసానికి ఉజ్వల భవిష్యత్తుకు దోహద పడేందుకు దూరదృష్టితో ఆలో చన చేసి ఆచరణలోనికి తీసుకురావడం జరిగిందన్నారు. విద్యార్థినీ విద్యార్థులకు ఏడాది పాటు ఈ జ్ఞాన సాధన చేసే దిశగా శిక్షణ కార్యక్రమాలను తరగతి టీచర్లకు వాలంటీర్లకు పది రోజులు పాటు ఇప్పించేం దుకు కార్యాచరణ సిద్ధం చేయాలని ఆదేశించారు. ఆశ్రమ పాఠశాలల ప్రధాన ఉపాధ్యా యులతో పిల్లలను జ్ఞాన సాధన మూలంగా వచ్చిన మార్పులను ఆశ్రమ పాఠశాల వారీగా ఆరా తీశారు. అందరూ పిల్లల మాన సిక పరివర్తన, డైలీ ప్రాక్టీస్ విద్య పట్ల ఆసక్తి ఏకాగ్రత ఆహారం వృధా శ్వాస మీద ధ్యాస, గొడ వలు పడడం బేస్ లైన్ విశ్లేషణ చేయడం ద్వారా వివిధ అంశా లలో గతంలో కంటే గణనీయ మైన మార్పు వచ్చిందని వెల్ల డించారు. ముఖ్యంగా ఇంటర్ చదువుతున్న విద్యార్థులలో స్పష్టంగా మాట్లాడడం విద్యను క్రమశిక్షణతో అభ్యసించడం వంటి విప్లవాత్మక మైన మార్పులు చోటు చేసుకు న్నాయన్నారు మరికొంత కాలం పాటు మెడిటేషన్ అవసరం జ్ఞాన సాధన కొరకు కార్యా చరణను సిద్ధం చేస్తామని తెలిపారు. అంతర్జాతీయ విపశ్యన మెడిటేషన్ సెంటర్ వాలంటీర్ల బృందం సహకారంతో ఈ ధ్యానాన్ని జిల్లాలోని గురు కుల పాఠశాలల్లో వంద రోజు లుగా కొనసాగిస్తున్నారన్నారు విద్యార్థులు ప్రతి రోజు ఉదయం, సాయంత్రం 10నిమిషాల పాటు ధ్యానం చేసేలా అవసరమైన ఏర్పాట్లను చేపట్టారు. విపశ్యన సహాయక ఆచార్యుల బృందం ఆయా పాఠశాలల్లో ఆడియో సిస్టమ్ ద్వారా ప్రసారమ య్యే సందేశాల ఆధారంగా విద్యా ర్థులతో మిత్ర మైండ్ ఇన్ ట్రైనింగ్ ఫర్ రైట్ అవేర్నెస్ ధ్యానాన్ని చేయి స్తున్నారన్నా రన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ టి నిశాంతి, సమగ్ర శిక్ష ఏపీసి జి మమ్మీ, మొబైల్జేషన్ అధికారి బి వి వి సుబ్ర హ్మణ్యం, విపశ్యన ఆచార్య ప్రతినిధి అమర్, ప్రధానోపా ధ్యాయులు ప్రిన్సిపాల్ లు తదితరులు పాల్గొన్నారు.

## నకిలీ మద్యంపై బ్రహ్మాస్త్రం - ఎక్సైజ్ సురక్ష యాప్




**తణుకు (మనసులో మాట) అక్టోబర్ 16 :** మద్యంపై ప్రజలలో నెలకొన్న అపోహలు, అనుమానాలు నేపథ్యంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏపీ ఎక్సైజ్ సురక్ష యాప్ తీసుకురావడం జరిగింది. దీని ద్వారా మద్యం కొనుగోలుదారులు ఎవరికి వారు తాము కొనుగోలు చేసిన మద్యం నాణ్యతను, స్వచ్ఛతను పరిశీలించుకొనే అవకాశం కల్పించింది. తాము కొనుగోలు చేసిన మద్యం ఎక్కడ తయారైంది , ఎప్పుడు తయారైంది, దాని బ్యాచ్ నెంబర్ తదితర వివరాలను ఇప్పుడు ఎటువంటి కష్టము లేకుండా కేవలం సురక్ష యాప్ ద్వారా మద్యం బాటిల్ మూత పై ఉన్న స్టిక్కర్ పై గల క్యూఆర్ కోడ్ ను స్కాన్ చేయడం ద్వారా కేవలం ఒక సెకన్ లో తెలుసుకోవచ్చు. ఈ యాప్ చాలా యూజర్ ఫ్రెండ్లీ గా ఉంటుంది. పెద్దగా చదువుకో లేని వారు కూడా సులభంగా వాడవచ్చు. ఈ యాప్ లో రెండు మాడ్యూల్స్ ఉంటాయి. ఒకటి కస్టమర్ మాడ్యూల్, రెండవది రిటైలర్ మాడ్యూల్. కస్టమర్ మాడ్యూల్ అనేది వినియోగదారుడు తమ కొనుగోలు చేసిన మద్యం యొక్క వివరములను తెలుసుకోవడానికి ఉపయోగపడుతుంది. రీటైలర్ మాడ్యూల్ మద్యం విక్రయ దారులు మద్యం విక్రయించే సమయంలో ఈ యాప్ ద్వారా స్కాన్ చేసి అమ్మవలసి ఉంటుంది. ఈ విధంగా స్కాన్ చేసి అమ్మటం ద్వారా నకిలీ మద్యంను గుర్తించుటకు, బెల్ట్ షాపులకు మద్యం తరలకుండా ఉండుటకు తోడ్పడుతుంది. మద్యం కొనుగోలుదారులు మద్యం బాటిల్ మూత మీద గల స్టిక్కర్ పై ఉన్న క్యూఆర్ కోడ్ను స్కాన్ చేసిన అనంతరం పొందిన వివరాలతో మద్యం తయారైన తేదీ, బ్యాచ్ నెంబర్ ను మద్యం బాటిల్ పక్కన ముద్రించి ఉన్న బ్యాచ్ నెంబర్, తయారీ తేదీతో సరిపోల్చుకొని నిర్ధారించుకోవచ్చు. ప్రజలు అనవసరంగా అపోహలకి గురికాకుండా, ఎటువంటి పుకార్లను నమ్మకుండా మద్యం యొక్క నాణ్యతను, వాస్తవికతను, స్వచ్ఛతను ఎవరికి వారే పరిశీలించుకోవచ్చు. ఇందు కొరకు వారి చేయవలసిందిగా గూగుల్ ప్లే స్టోర్ ఏపీ ఎక్సైజ్ సురక్ష యాప్ ను డౌన్లోడ్ చేసుకోగలరు.

మీ సందేహాలను కొరకు తణుకు ప్రొహిబిషన్, ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ వారిని 9440902436 సంప్రదించగలరు. ఈ సందర్భంగా తణుకు ఎక్సైజ్ ఎస్ మణికంఠ రెడ్డి మద్యం వినియోగదారులతో ఎక్సైజ్ సురక్ష యాప్ ను డౌన్లోడ్ చేయించడంతో పాటు దాని యొక్క లక్షణాలను వివరించడం, దానిని ఎలా ఉపయోగించాలి అనే దాని మీద వినియోగదారులకు అవగాహన కల్పించారు.

### మెడికల్ కాలేజీలు ప్రైవేటుపరం అయితే

## పేదవాడికి తీవ్ర అన్యాయం

### ముదునూరి మురళీకృష్ణంరాజు



శంఖవరం,(మనసులో మాట) అక్టోబర్ 16. ప్రభుత్వం నిర్వహిం చవలసిన మెడికల్ కాలేజీలు ప్రైవేటు పరం అయితే పేదవాడికి తీవ్ర అన్యాయం జరుగు తుందని, కాలేజీలు ప్రైవేటీకరణ సిగ్గుచేటని ప్రత్తిపాడు నియోజకవర్గ వైసిపి నేత, నరసాపురం పార్లమెంటరీ పరిశీలకుడు ముదునూరి మురళీకృష్ణంరాజు విమర్శించారు. మెడికల్ కళాశాల లను ప్రైవేటుపరం కాకుండా మాజీ సీఎం, వైయస్సార్సీపి అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన పిలుపుమేరకు కోటి సంతకాల సేకరణ కార్యక్రమం గురువారం ప్రత్తిపాడు లో నియోజకవర్గ సమన్వయకర్త ముద్రగడ గిరిబాబు ఆధ్వర్యంలో సంతకాల సేకరణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ముద్రగడ గిరిబాబు, ముదునూరి మురళీ కృష్ణంరాజు మాట్లాడుతూ పేదలకు ఉచితంగా నాణ్యమైన వైద్యాన్ని, వైద్య విద్యను అందుబాటులోకి తీసుకురావాలన్న లక్ష్యంతో వైయస్ జగన్మోహన్ రెడ్డి 17 ప్రభుత్వ వైద్య కళాశాల లనిర్మాణానికి శ్రీకారం చుడితే, అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ప్రైవేటీకరణ చేయడానికి పూనుకుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో వైద్య కళాశాలలకు చంద్రగ్రహణం పట్టిందని విమర్శించారు. ప్రభుత్వం రాష్ట్ర సంపదను ప్రైవేటు వ్యక్తులకు కట్టబెట్టేందుకు కుట్రలు చేస్తుందని మండిపడ్డారు. రాష్ట్రంలో కోటి సంతకాల సేకరణ అనంతరం మా అధినేత జగన్మోహన్ రెడ్డి గవర్నర్కు సమర్పిస్తారని తెలిపారు. కాకినాడ పార్లమెంటరీ పరిశీలికులు దాట్ల సూర్యనారాయణ రాజు, నియోజకవర్గ పరిశీలకుడు రఘురాం, అధిక సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు.

### నూరు శాతం ఫలితాల సాధనే

## లక్ష్యం కావాలి

### ఇంటర్ వృత్తి విద్యా శాఖ అధికారిణి ఐ శారద



**రాజమండ్రి (మనసులో మాట), అక్టోబరు 16:** రాజమండ్రి రూరల్ ధవళేశ్వరం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గురువారం ఉదయం కళాశాల ప్రిన్సిపాల్, కాకినాడ జిల్లా ఇంటర్ వృత్తి విద్యా శాఖ అధికారిణి ఐ శారద అధ్యాపక అధ్యాపకేతర సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 2025 - 26 విద్యా సంవత్సరానికి సంబంధించి సకాలంలో పాఠ్యాంశాల బోధన పూర్తిచేసి వంద శాతం ఉత్తీర్ణత తీసుకురావడానికి అధ్యాపకులంతా కృషి చేయాలని కోరారు. వెనుకబడిన విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. వెనుకబడిన విద్యార్థుల్లో ప్రతి విద్యార్థి పట్ల వ్యక్తిగత శ్రద్ధ తీసుకుని విద్యాబోధన జరగాలని, వారిని ప్రత్యేకంగా చదివించాలని సూచించారు. అలాగే సిబ్బంది అంతా సమయానికి కళాశాలకు హాజరై ముఖాధారిత హాజరు నమోదు చేయాలని కోరారు. విద్యార్థుల్లో నైతిక విలువలను పెంపొందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి ప్రిన్సిపాల్ ఏ వెంకట రమణ, అధ్యాపకులు ఎస్కే అలీముద్దీన్, వీఎస్ శేఖర్ బాబు, కే పెద్దబ్బులు, వై శివ కుమారి, సీహెచ్ శాంతి సుధ, కే వెంకట రావు, డీ భాస్కర రావు, ఎన్ కళ్యాణి దేవి, కే గంగాధర్, బీ యేసురత్నం, వై రాజేష్ బాబు, పీ సూర్య, పీ భాస్కర రావు, రాజ్యలక్ష్మి, రామాంజనేయులు, ఉమాశంకర్, అక్షయ, సుధా రాణి, జ్యోతి, ఆఫీసు సిబ్బంది టీ రమేష్ బాబు, తులసి, మేఘన, లక్ష్మి, పుణ్యవతి, అమ్మాజీ తదితరులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## రొమ్ము క్యాన్సర్ పై అవగాహన చాలా అవసరం




**అనపర్తి, (మామసులో మాట) అక్టోబరు 17 :** అక్టోబరు మాసం ప్రపంచ రొమ్ము క్యాన్సర్ అవగాహన మాసోత్సవం లో బాగంగా, కమ్యూనిటీ పారామెడిక్స్ అండ్ ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్(ది పియంపి అసోసియేషన్ ) అనపర్తి, బిక్కవోలు మండలాల ఆధ్వర్యంలో, మండల అధ్యక్షులు వాసంశెట్టి నాగేశ్వరరావు అధ్యక్షతన, వైద్య విజ్ఞాన అవగాహన సదస్సు లో రొమ్ము క్యాన్సర్ పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు రాజమండ్రి డెల్టా హాస్పిటల్ కు చెందిన శస్త్రచికిత్స నిపుణులు డాక్టర్ రిమ్మలపూడి నితిన్, క్యాన్సర్ వైద్య నిపుణులు డాక్టర్ సుమంత్ మండవ పాల్గొని, పీఎంపీలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ నితిన్ మాట్లాడుతూ క్యాన్సర్ శస్త్రచికిత్స విధానాలలో అధునాతన చికిత్స అయిన, రోబోటిక్ విధానంతో అతి తక్కువ రక్తస్రావంతో, తక్కువ నొప్పి తో చికిత్స అందించవచ్చని తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా క్యాన్సర్ బాధితుల సంఖ్య పెరిగిపోతోందని క్యాన్సర్ ను సకాలంలో గుర్తించడం, సరైన చికిత్స అందించడం చాలా ముఖ్యమని అన్నారు. క్యాన్సర్ వైద్య నిపుణులు డాక్టర్ సుమంత్ మండవ మాట్లాడుతూ, ప్రాణాంతకమైన ఈ క్యాన్సర్ల పై అవగాహన చాలాఅవసరమని, క్యాన్సర్ కు కారణమయ్యే అనేక కారణాలలో పర్యావరణం, జీవనశైలి లో మార్పులు, ప్లాస్టిక్ వినియోగం సంబంధిత కారణాలతోనే 80 నుంచి 90 శాతం ఈ వ్యాధి బారిన పడుతున్నారని, మున్ముందు ప్రతి ఇంట్లో ఒక క్యాన్సర్ కేస్ ఉండే పరిస్థితి రావచ్చని అన్నారు. రొమ్ము క్యాన్సర్ నివారణకు మహిళలు స్వీయ పరీక్ష ద్వారా వ్యాధిని కనుగొనవచ్చని అన్నారు. పల్లెల్లో ప్రథమచికిత్సలు అందించే పీఎంపీలు క్యాన్సర్ పై ప్రజలను జాగృతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బళ్ళా శ్రీనివాసరావు, జిల్లా కార్యదర్శి పి దేవానందం, జిల్లా కోశాధికారి పి చిన్ని, మండల కార్యదర్శి డి. సాయిరామారెడ్డి, కోశాధికారి నీలంశెట్టి శ్రీనివాస్, రాయవరం మండల అధ్యక్షులు ఎన్వీ రమణ , ఆసుపత్రి మేనేజర్ క్రాంతి కుమార్,ఎన్ఎస్ చలం,పీబీ సుబ్రహ్మణ్యం,పీటీఎల్ నారాయణ, కేఎస్ఎన్ మూర్తి,ఎన్ నరేంద్ర రెడ్డి లతో పాటు సభ్యులు పాల్గొన్నారు. అనంతరం వైద్యులను సభ్యులు ఘనంగా సత్కరించారు.

## ప్రతి ఒక్కరికీ యోగా ప్రక్రియ అవసరం






**తణుకు (మనసులో మాట) అక్టోబర్ 16.** తణుకు ఎన్జిఓ హోం నందు ఉదయం శ్రీ తారకాపురి లైన్స్ క్లబ్ ప్రెసిడెంట్ పవన్ కుమార్ ఆధ్వర్యంలో యోగా క్లాసులు ప్రారంభించారు. క్లబ్ ఆహ్వానం మేరకు ఈ కార్యక్రమాన్ని జోనల్ చైర్ పర్సన్ లయన్ కె.ఎన్. పద్మావతి పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అనేక సేవలతో పాటు ప్రస్తుతం ఉన్న వరవడిలో ప్రతి మనిషికి యోగా ధ్యానం తప్పనిసరి అని, చక్కని సేవలతో పాటు ప్రజలకు ఉపయోగపడే యోగ క్లాసులు ప్రారంభిస్తున్నందుకు తణుకు శ్రీ తారకపురి లైన్స్ క్లబ్ ప్రెసిడెంట్ వావిలాల పవన్ కుమార్ ను, సెక్రెటరీ ఎన్.వి రాం కుమార్ ను అభినందించారు. గెట్ మెంబర్ వావిలాల సరళా దేవి పరివేక్షణలో జరిగిన ఈ కార్యక్రమం లో ఆమె మాట్లాడుతూ ఇంత మంచి కార్యక్రమాన్ని ప్రజల ఆరోగ్యం కోసం ఉచితంగా నేర్పడానికి శ్రీ తారకాపురి లైన్స్ క్లబ్ ముందుకు వచ్చినందుకు అభినందిస్తూ ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. అనంతరం కె.ఎన్. పద్మావతి దంపతులను సత్కరించారు. సెక్రెటరీ రామకుమార్ సభను ప్రారంభించగా యోగ మాస్టర్ కర్రీ శ్రీనివాస్ రెడ్డి నిరంతరం వచ్చిన వారితో యోగా ప్రక్రియ ప్రారంభించారు. ఈ కార్యక్రమాల్లో లైన్ మెంబర్స్ కె. శ్యామల, ఆకురాతి శ్రీనివాస్, బత్తుల వెంకటరమణ, బి. సీత,బి.లక్ష్మి జ్యోతి పి. రాజు ఏ. గంగాధర్, వి. నాగమణి, వి. సుబ్రహ్మణ్యం, తదితరులు పాల్గొన్నారు.

మనసులో మాట KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక



## సాగునీటి పంపిణీలో లాకులు కీలకం

**కాజులూరు (మనసులో మాట) అక్టోబర్ 16 :** సాగునీటి పంపిణీలో లాకులు కీలకమని తూర్పు డెల్టా నీటి పంపిణీ అధ్యక్షులు మురారిశెట్టి సునీల్ కుమార్ అన్నారు. గురువారం కోటిపల్లి డిసి దాట్ల విజయ గోపాల రాజు ఆధ్వర్యంలో కోటిపల్లి డీసీ పరిధిలోగల లాకులను పరిశీలించారు ఈ సందర్భంగా చైర్మన్ సునీల్ కుమార్ మాట్లాడుతూ సాగు నీటి పంపిణీలో లాకులు కీలకమని లాకులు శిథిలమైతే ఆ ప్రాంతంలో పంటలు ప్రమాదకర పరిస్థితికి చేరుతాయన్నారు దీనిని దృష్టిలో ఉంచుకుని లాకులు పరిశీలిస్తున్నామని లాకులను యుద్ధ ప్రాతిపదికన మరమ్మతులు చేయించేందుకు అంచనావేసి ఉన్నతాధికారుల దృష్టికి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ సందర్భంగా లాకులను పరిశీలించడానికి వచ్చిన సునీల్ కుమార్ ను కాంట్రాక్ట్ ఉద్యోగులు తమ తమ కాంటాక్ట్ ఉద్యోగులను పర్మినెంట్ ఉద్యోగాలు గుర్తించి ప్రస్తుతం ఇస్తున్న 10 నెలల కాలాన్ని పూర్తిస్థాయిలో ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరగా దీనిపై మీ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్తానన్నారు. ఈ కార్యక్రమంలో కాజులూరు, సిరిపురం,తాళ్ళరేవు డీ సీలు లకాని కృష్ణ చైతన్య, పేపకాయల నారాయణరావు, భాస్కర రాజు పల్లిపాలెం పల్లిపాలెం నీటి సంఘాల అధ్యక్షులు రాయుడు కొండ కూటమి నాయకులు దంతులూరి వంశీతదితరులు పాల్గొన్నారు.

## సీఎం సహాయనిధి చెక్కులను పంపిణీ చేసిన బూరుగుపల్లి శేషారావు



**నిడదవోలు (మనసులో మాట) అక్టోబర్ 16 :** నిడదవోలు నియోజకవర్గం వేలివెన్ను గ్రామం లోనీ కార్యాలయం నందు మాజీ ఎమ్మెల్యే, రాష్ట్ర స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ బూరుగుపల్లి శేషారావు ఆధ్వర్యంలో నిడదవోలు నియోజకవర్గం లో ఇటీవల వివిధ వైద్య ఖర్చులు నిమిత్తం ముఖ్యమంత్రి సహాయనిది కి దరఖాస్తు చేసుకున్న మొత్తం 48 మంది లబ్ధిదారులకు 34,91,000 రూపాయల చెక్కులను పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో నిడదవోలు నియోజకవర్గం కూటమి నాయకులు, మండలాల పార్టీ అధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు.

## ముగ్గురు కానిస్టేబుల్ కు హెడ్ కానిస్టేబుల్ గా పదోన్నతి



**ఏలూరు (మనసులో మాట) అక్టోబర్ 16 :** పోలీస్ ప్రధాన కార్యాలయంలో పలుచోట్ల కానిస్టేబుల్ గా ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తున్న 317 కె. రాంబాబు, 110 వై. మనోహర్, 150 వి. కుమార్ ను హెడ్ కానిస్టేబుల్ గా పదోన్నతిని కల్పిస్తూ ఎస్పీ ప్రతాప్ శివ కిషోర్ ఉత్తర్వులను గురువారం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఎస్పీ మాట్లాడుతూ... పదోన్నతి పొందటం అనేది ఉద్యోగులు చేసుకున్న పుణ్యమని, ప్రతి ఒక్కరూ ప్రజలకు మెరుగైన సేవలు అందించుట కొరకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందుపుచ్చుకుంటూ మెరుగైన సేవలు అందించాలన్నారు. విధి నిర్వహణలో ప్రజలతో మర్యాదపూర్వకంగా నడుచుకుంటూ ప్రజల సమస్యల పట్ల సానుభూతితో వ్యవహరిస్తూ సమస్యలను పరిష్కరించి ఏలూరు జిల్లా యంత్రాంగానికి మంచి పేరు తీసుకురావడానికి కృషి చేయాలన్నారు.

# నన్నయలో ఆహార్ మహోత్సవ్ విజయవంతం

### గోదావరి గుమ గుమలతో కన్నుల పండువగా నన్నయ ప్రాంగణం - వీసీ ఆచార్య ఎస్ ప్రసన్నశ్రీ








**రాజమండ్రి (మనసులో మాట), అక్టోబరు 16:** అనుబంధాలు, అభిరుచులు, అతిథ్యానికి పెట్టింది పేరైన గోదావరి జిల్లాల ప్రాశస్త్యాన్ని తెలియజేసే విధంగా నిర్వహించిన 'ఆహార్ మహోత్సవ్' కార్యక్రమం విజయవంతంగా జరిగిందని, గోదావరి జిల్లాల గుమగుమల రుచులతో ఆదికవి నన్నయ విశ్వ విద్యాలయ ప్రాంగణం కన్నుల పండువగా సాగిందని వీసీ ఆచార్య ఎస్ ప్రసన్నశ్రీ అన్నారు. నన్నయ యూనివర్సిటీ డిపార్ట్మెంట్ ఆఫ్ ఫుడ్ సైన్స్ అండ్ టెక్నాలజీ ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు నిర్వహించిన ఆహార్ మహోత్సవ్ -2025 కార్యక్రమం గురువారంతో విజయవంతంగా ముగిసింది. ప్రపంచ ఆహార దినోత్సవం సందర్భంగా యూనివర్సిటీ ఎన్టీఆర్ కన్వెన్షన్ సెంటర్ లో పశ్చిమ గోదావరి జిల్లా ఫుడ్ స్టాల్స్ ప్రదర్శన కార్యక్రమం జరిగింది. ఆదికవి నన్నయ విశ్వ విద్యాలయం, అనుబంధ కళాశాలలకు చెందిన అధ్యాపకులు, విద్యార్థులు ఆహార్ మహోత్సవ్ కార్యక్రమానికి హాజరై 84 ఫుడ్ స్టాల్స్ లో తమ ఆహార పదార్థాలను ప్రదర్శించారు. ఆదికవి నన్నయ విశ్వ విద్యాలయం, అనుబంధ కళాశాలల నుండి అధ్యాపకులు, విద్యార్థులు హాజరై ఫుడ్ స్టాల్స్ ను సందర్శించారు. కుటుంబ సభ్యులతో అందరూ హాజరు కావడంతో విశ్వ విద్యాలయంలో పండుగ వాతావరణం నెలకొంది. ఆహార్ మహోత్సవ్ కార్యక్రమంలో న్యాయ నిర్ణేతలుగా నన్నయ గణిత శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ టీ హైమావతి, బీ ఉషశ్రీ, ఎస్ కేవీటీ పూర్వ ప్రిన్సిపాల్ డాక్టర్ ఏబీ శాంతరాజ్యం, ఇంజనీరింగ్ కాలేజ్ ప్రిన్సిపాల్ డాక్టర్ పీ వెంకటేశ్వరరావు, తెలుగు విభాగం కోర్స్ కోఆర్డినేటర్ డాక్టర్ తలారి వాసు, జూనియర్ అసిస్టెంట్ జీ చెన్నయ్య నాయుడు హాజరై ఫుడ్ స్టాల్స్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ ఆదికవి నన్నయ విశ్వ విద్యాలయంలో మూడు రోజుల ఆహార్ మహోత్సవ్ కార్యక్రమాలను విజయవంతం చేసిన విశ్వ విద్యాలయ కుటుంబానికి అభినందనలు తెలిపారు. ఆహార్ మహోత్సవ్ కు సంబంధించి 14వ తేదీన క్విజ్, డిబేట్, పవర్ పాయింట్ ప్రెజెంటేషన్, పోస్టర్ ప్రెజెంటేషన్ వంటి అకడమిక్ కార్యక్రమాలు నిర్వహించామని చెప్పారు. అక్టోబరు 16న ప్రపంచ ఆహార దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆహార్ మహోత్సవ్ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహించామని, 15వ తేదీన తూర్పు గోదావరి జిల్లా, 16న పశ్చిమ గోదావరి జిల్లాల నుండి విద్యార్థులు, అధ్యాపకులు హాజరై ఫుడ్ స్టాల్స్ ఏర్పాటుచేసి దీనిలో భాగస్వామ్యం అయ్యారని తెలిపారు. ఆదికవి నన్నయ విశ్వ విద్యాలయం రాజమహేంద్రవరం, కాకినాడ, తాడేపల్లిగూడెం క్యాంపస్ లతో పాటు ఉమ్మడి గోదావరి జిల్లాల్లోని అనుబంధ కళాశాలల నుండి సిబ్బంది, విద్యార్థులు కుటుంబ సభ్యులు, స్నేహితులు అందరూ దీనిలో ఉత్సాహంగా పాల్గొన్నారని చెప్పారు. ఆహారపు అలవాట్లను, వంటకాలను ఆరోగ్యకరమైన జీవితాన్ని, గోదావరి జిల్లా వంటల గొప్పతనాన్ని తెలియజేయాలనే ప్రయత్నం మెగా ఫుడ్ ఫెస్టివల్ లక్ష్యం సాకారం అయిందన్నారు. 1960 కి ముందు అమ్మమ్మ, నాన్నమ్మలు వండిన వంటలు, 1980 కి ముందు వచ్చిన, తర్వాత వచ్చిన కొత్త కొత్త వంటలు, 2001 నుండి ఈ మధ్య కాలంలో వచ్చిన కొత్త కొత్త ఆహారపు అలవాట్లు, వంటలు వీటన్నిటిని సమీక్షించేందుకు నన్నయ వర్సిటీ మెగా ఫుడ్ ఫెస్టివల్ వేదికగా మారిందన్నారు. తరాల మధ్య అంతరాలు తగ్గించేందుకు ఇటువంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. తరువాత వెజ్ అండ్ నాన్ వెజ్ కేటగిరీల్లో విజేతలైన వారికి వీసీ ఆచార్య ఎస్ ప్రసన్నశ్రీ, విశ్వ విద్యాలయ అధికారులు, న్యాయనిర్ణేతలు బహుమతులను, సర్టిఫికెట్లను అందజేశారు. వెజ్ కేటగిరిలో మొదటి స్థానం సున్నుండలు, కారప్పూస చేసిన హయగ్రీవ బీఈడీ కాలేజ్ చింతలపూడి డీ కీర్తి, చల్లా స్వర్ణలత, రెండవ స్థానం కొబ్బరి పాలతో బంగాళ దుంప పచ్చడి, వంకాయ పచ్చడి చేసి యూనివర్సిటీ మెకానికల్ విద్యార్థి జీ ఆదర్శ్, మూడవ స్థానం గోంగూర బిర్యాని, సొరకాయ హల్వా, లచ్చించారు, ఉలవచారు చేసిన బీవీ రాజు కాలేజ్ విద్యార్థులు కైవసం చేసుకున్నారు. ప్రోత్సాహక బహుమతులు ఎస్ కే సుల్తానా, కే అమృతల, డాక్టర్ ఉమామణి, ఎం హర్షితనాగశ్రీ, దేవలాల్ లు బహుమతులు అందుకున్నారు. నాన్ వెజ్ కేటగిరీలో మొదటి స్థానం ఎండు చేప కూర యూనివర్సిటీ బాయ్స్ అండ్ గర్ల్స్ హాస్టల్ స్టూడెంట్స్, రెండవ స్థానం చికెన్ ఫ్రైడ్ రైస్ నన్నయ యూనివర్సిటీ కుమారి, మూడవ స్థానం కుండలో కోడికూర, చద్దన్నం ఫిజిక్స్ ఎస్ క్రాంతి, ప్రోత్సాహక బహుమతులు నన్నయ యూనివర్సిటీ ఎస్టాబ్లిష్మెంట్ సెక్షన్ జీ చంద్రకళ, తాడేపల్లిగూడెం క్యాంపస్ ఎస్ ఉషారామ్, బీఈడీ విద్యార్థి జీ రమ్య, ఎంబీఏ విద్యార్థి వీ సాహితీ లు బహుమతులు అందుకున్నారు. రెండు రోజుల ఆహార్ మహోత్సవ్ కార్యక్రమంలో స్టాల్స్ ఏర్పాటు చేసిన వారికి ప్రశంస పత్రాలు అందజేశారు. న్యాయ నిర్ణతలుగా హాజరైన వారిని సన్మానించి జ్ఞాపికలను అందజేసి అభినందించారు.

ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య కేవీ స్వామి, ప్రిన్సిపాల్ డాక్టర్ పీ విజయనిర్మల, ఫుడ్ సైన్స్ అండ్ టెక్నాలజీ విభాగాధిపతి ఆచార్య డీ కళ్యాణి, డాక్టర్ టీ హైమావతి, బీ ఉషశ్రీ, డాక్టర్ ఏబీ శాంతరాజ్యం, ప్రిన్సిపాల్ డాక్టర్ పీ వెంకటేశ్వరరావు, ఫుడ్ టెక్నాలజీ అధ్యాపకులు ఎంఎం కృష్ణవేణి, కే సిందుజ తదితరులు పాల్గొన్నారు.

# జీఎస్టీ సూపర్ సేవింగ్స్ పై అవగాహన ర్యాలీ





**పిఠాపురం (మనసులో మాట) అక్టోబరు 16.** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలపై ఆర్థిక భారాన్ని తగ్గించిన కూటమి ప్రభుత్వం చిరస్థాయిగా ప్రజల గుండెల్లో నిలిచిపోతుందని డిసిసిబి చైర్మన్ కాకినాడ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షుడు తుమ్మల రామస్వామి బాబు తెలిపారు.

పిఠాపురం పట్టణంలో రవాణా, రెవెన్యూ, కమర్షియల్ టాక్స్ శాఖల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ అవగాహన ర్యాలీ కార్యక్రమాన్ని డిసిసిబి చైర్మన్ తుమ్మల రామస్వామి బాబు, మాజీ ఎమ్మెల్యే పెండెం దొరబాబు పచ్చ జెండా ఊపి ప్రారంభించారు. పిఠాపురం పాదగయ బైపాస్ కూడలి ప్రభుత్వాసుపత్రి రోడ్డు మీదగా ఉప్పాడ బస్టాండ్ కూడలి వరకు మోటార్ సైకిళ్ల మీద నేతలు మరియు అధికారులు ర్యాలీ కొనసాగింది, ఈ సందర్భంగా బంగారమ్మ రావి చెట్టు సెంటర్ కూడలిలో ఏర్పాటు చేసిన సభలో తుమ్మల రామస్వామి బాబు మాట్లాడుతూ పేద మధ్య తరగతి ప్రజలకు భారం తగ్గించేందుకు ఎన్డీఏ సర్కారు తీసుకున్న జిఎస్టి ఉపసంహరణ బిల్లుపై సర్వత్ర హర్షం వ్యక్తం చేస్తున్నారని, కూటమి ప్రభుత్వం జీఎస్టీని తగ్గించి ప్రజలపై ఆర్థిక భారాన్ని తగ్గించిందని తెలియజేశారు, పిఠాపురం శాసనసభ్యులు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సారధ్యంలో పిఠాపురం నియోజకవర్గాన్ని సర్వతోముఖాభివృద్ధి చేసేందుకు పిఠాపురం రూపురేఖలు మార్చేందుకు కృషి చేస్తున్నారని, అదేవిధంగా మత్స్యకారుల సమస్యలు త్వరలోనే పరిష్కారం దిశగా ప్రణాళిక సిద్ధం చేస్తున్నారని వారికి అండగా ఉంటామని తెలియజేశారు, య్.సి.జె.డ్ భూములు తిరిగి రైతులకు ఇవ్వడం డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సహకారంతో జరిగిందని తెలిపారు. పిఠాపురం నియోజకవర్గంలో ప్రజలంతా నిత్యవసర సరుకులు ధరలలో వ్యత్యాసాన్ని గమనించి ప్రభుత్వం అందిస్తున్న సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ ను వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో రెవెన్యూ శాఖ అధికారులు,సేల్స్ టాక్స్ అధికారులు, రవాణా శాఖ అధికారులు, పిఠాపురం మార్కెట్ యార్డ్ చైర్ పర్సన్ వాకపల్లి దేవి సూర్యప్రకాష్, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాల జనసేన పార్టీ అధికార ప్రతినిధి తోలేటి శిరీష, ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ దానం లాజర్ బాబు, విరవ సర్పంచ్ నడిగట్ల చింతలరావు, అర్బన్ బ్యాంకు వైస్ చైర్మన్ మేళం రామకృష్ణ (బాబీ ), కౌన్సిలర్ కావాడి పోసయ్య, నాయకులు బాలిపల్లి రాంబాబు, రెడ్డెం జనార్దన్ రావు,మార్నీడి రంగబాబు, వనం వీరబాబు, బొజ్జా లోవరాజు, గరగ బాబి, పాలిక ప్రవీణ్ కుమార్ , చిత్రాడ ప్రసాద్, మారిశెట్టి బుజ్జి తదితరులు పాల్గొన్నారు..

# అన్నదాన ప్రసాద ట్రస్ట్ కు లక్షా 1,116 విరాళం



అమలాపురం (మనసులో మాట) అక్టోబరు 16 :అయినవిల్లి మండలంలో వేం చేసియున్న శ్రీ సిద్ధి వినాయక స్వామి వారి ఆలయంలో నిర్వహిస్తున్న నిత్య న్నదాన ప్రసాద ట్రస్ట్ కు కొవ్వూరు వాస్తవ్యులు బొడ్డు అనసూయ కుటుంబ సభ్యులు 1,01,116విరాళాన్ని సమర్పించారు. గురువారం అయినవిల్లి విఘ్నేశ్వర స్వామివారిని అనసూయ కుటుంబ సభ్యులు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం విరాళాన్ని అర్చకులకు అందజేశారు. ఈ సందర్భంగా ప్రధాన అర్చకులు వేదాశీర్వచనం అందజేసి శేష వస్త్రములతో సత్కరించి స్వామివారి చిత్రపటాన్ని తీర్థప్రసాదాలను వారికి అందజేశారు.

### రెండవ రోజు కొనసాగిన దీక్షలు

# అధికారులతో చర్చలు విఫలం



**యానాం (మనసులో మాట), అక్టోబరు 16 :** ఓ ఎన్ జి సి పైపు లైన్ లీకేజీ జరిగి భారీ ఎత్తున మంటలు చెలరేగిన ఘటనకు సంబంధించి అధికారులు పరిహారం చెల్లించకుండా పనులు చేపట్టడంపై దరియాల తిప్ప గ్రామస్తులు చేపట్టిన దీక్షలు రెండవ రోజు కొనసాగాయి. తమ డిమాండ్లు పరిష్కారం అయ్యేవరకు ఆందోళన కొనసాగిస్తామని దర్యాలతిప్ప ఫీల్డ్ లేబర్ సొసైటీ అధ్యక్షుడు తిరుకోటి నాగేశ్వరరావు తెలిపారు. ఇలా ఉండగా ఆయా డిమాండ్ల పై చర్చించేందుకు పరిపాలనాధికారి కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన చర్చలు విఫలమంతమయ్యాయి. గ్రామస్తులు సూచించిన డిమాండ్లకు ఓఎన్జిసి అధికారులు అంగీకరించకపోవడంతో గ్రామ పెద్దలు వెనుతిరి గారు. ఈ సందర్భంగా కార్యాలయం వద్ద మాజీ మున్సిపల్ చైర్మన్ గిడ్ల చంద్రరావు, సబ్బతి శ్రీనివాసరావు తదితరులు విలేకరులతో మాట్లాడారు. ఘటన జరిగి నెలలు గడుస్తున్నా సంస్థ పరిహారం అందించక పోవడం పై గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ముఖ్యంగా ఓ ఎన్ జి సి సంస్థ మత్స్యకారులకు చెల్లిస్తున్న విధంగానే ఇతర వర్గాలకు కూడా పరిహారం చెల్లించాలని, సంస్థ ప్రారంభంలో చేసుకున్న ఒప్పందాలను అమలు చేయాలని, అదేవిధంగా నష్టపోయిన రైతులకు పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో దరియాల తిప్ప ఫీల్డ్ లేబర్ కోపరేటివ్ సొసైటీ ప్రతినిధులు, గ్రామ పెద్దలు ఉన్నారు. ఇలా ఉండగా చర్చలకు రాజకీయ నాయకులు, పాత్రికేయులను అనుమతించకపోవడం పై అసంతృప్తి వ్యక్తం చేశారు. చర్చలకు మాజీమంత్రి, పుదుచ్చేరి ఢిల్లీ ప్రత్యేక ప్రతినిధి మల్లాడి కృష్ణారావును సైతం అనుమతించకపోవడం గమనార్హం. దీంతో పరిపాలనాధికారి కార్యాలయం నుంచి మల్లాడి వెనుతిరగాల్సి వచ్చింది.

# ప్రతిష్ఠాత్మకంగా సీఆర్పీఎఫ్ 6వ వార్షికోత్సవం



**రాజమండ్రి (మనసులో మాట), అక్టోబరు 16 :** క్రైస్తవ హక్కుల పరిరక్షణ దళం (సీఆర్పీఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు పీఎం రాజు ఆధ్వర్యంలో సీఆర్పీఎఫ్ 6వ వార్షికోత్సవాన్ని రాజమండ్రి రూరల్ కొంతమూరు క్రీస్తు సంఘం ప్రార్థనా మందిరంలో అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించారు. కార్యక్రమంలో రాజమండ్రి సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. సీఆర్పీఎఫ్ అనేది ఎవరి కోసమో పోటీగా వచ్చిన ఆర్గనైజేషన్ కాదని, తమ హక్కుల కోసం పోరాడుతున్న ఆర్గనైజేషన్ అన్నారు. తమకు చెందవలసిన హక్కుల కోసం పోరాడటం అనేది శుభ పరిణామం అన్నారు. క్రైస్తవుల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే వాసు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఫౌండర్, చైర్మన్ బ్రదర్ జీ పాల్ ప్రసాద్, నేషనల్ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ శైలస్ కే శ్రీనివాస్, నేషనల్ జనరల్ సెక్రటరీ రెవ ఎం లాజరస్, నేషనల్ ట్రెజరర్ రెవ విజయకుమార్, నేషనల్ లీడర్స్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రెవ పీ ఎర్నెస్ట్ మోజెస్, స్టేట్ అడ్వైజర్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రెవ పీ స్వరూప్, రాష్ట్ర జనరల్ సెక్రటరీ రెవ విజయకాంత్ తదితరులు పాల్గొన్నారు.

### ఐ ఎఫ్ టి యు తరగతులను

# జయప్రదం చేయండి



**ఏలూరు (మనసులో మాట) అక్టోబర్ 16 :** నవంబరు 1,2,3,4 తేదీలలో జరిగే ఐ.ఎఫ్.టి.యు. రాష్ట్ర రాజకీయ తరగతులు, రాష్ట్ర జనరల్ కౌన్సిల్ జయప్రదం చేయాలని ఐ.ఎఫ్.టి.యు.జిల్లా ప్రధాన కార్యదర్శి బద్దా వెంకట్రావు పిలుపు నిచ్చారు గురువారం సాయంత్రం ఆర్.ఆర్. పేటలో ప్రచారం నిర్వహించారు. ప్రజల నుండి విరాళాలు సేకరించారు. ఈ సందర్భంగా వెంకట్రావు మాట్లాడుతూ సమ సమాజ స్థాపనే ధ్యేయంగా పోరాడుతున్న ఐ.ఎఫ్.టి.యు. కార్యకర్తలను రాజకీయంగా చైతన్య పరిచేందుకు ఈ తరగతులు నిర్వహిస్తున్నదని వివరించారు. పేదప్రజల బలమే తప్ప ఆర్థిక బలం లేని ఐ.ఎఫ్.టి.యు.ని ప్రజలు ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. .రాజకీయ లక్ష్యంతో జరుగుతున్న రాష్ట్ర క్లాసులకు ఆర్థిక, హార్థిక సహాయ, సహకారం అందించాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఐ.ఎఫ్.టి.యు. రాష్ట్ర సహాయ కార్యదర్శి యు.వి, నగర ప్రధాన కార్యదర్శి యర్రా శ్రీనివాసరావు. నగర నాయకులు పల్లి గంగరాజు, ఎన్ .నెహ్రూ బాబు, విజయ్, రమణ, శ్రీను, అప్పారావు, రాము, వెంకటేశ్వరరావు, దుర్గారావు, పి.డి.ఎస్.యు. జిల్లా అధ్యక్షులు కె.నాని తదితరులు పాల్గొన్నారు.



### అమలాపురంలో రెస్టారెంట్లు హెూటల్స్ పై

# ఫుడ్ ఇన్స్పెక్టర్ తనిఖీలు



అమలాపురం (మనసులో మాట) అక్టోబరు 16: డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ముఖ్య కేంద్రమైన అమలాపురం పట్టణంలో గురువారం ఫుడ్ సేఫ్టీ అధికారులు పలు రెస్టారెంట్లు హెూటల్స్ పై తనిఖీలు నిర్వహించారు. రెస్టారెంట్స్ హెూటల్స్లో ఎటువంటి ఫుడ్స్ టెస్టింగ్ పరికరాలు లేకుండా అధికారులు నామాత్రంగా తనిఖీలు చేశారు. హెూటల్స్ లో వాడుతున్న నాణ్యతలేని ప్లాస్టిక్ కవర్లను గుర్తించి అధికారులు కేవలం నామమాత్రంగా జరిమానా విధించారని స్థానికులు విమర్శిస్తున్నారు. అయితే హెూటల్స్ అండ్ రెస్టారెంట్లలో ఫుడ్ సేఫ్టీ అధికారులు శాస్త్రీయ పద్ధతిలో తనిఖీలు నిర్వహించి ఎటువంటి కల్తీ లేని ఆహారాన్ని విక్రయించే విధంగా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.



# ఏపీ ఎక్సైజ్ సురక్ష యాప్

**- నకిలీ మద్యాన్ని గుర్తించే యాప్ ను ఏర్పాటుచేసిన ఏపీ ఎక్సైజ్ శాఖ...**

**- వివరాలను వెల్లడించిన ఎక్సైజ్ సీఐ విజయలక్ష్మి...**

**ఎటపాక (మనసులో మాట) అక్టోబరు 16 :** ఏపీ ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో నకిలీ మద్యం గుర్తించడం ఎలా అనే విధానాన్ని ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో ఏపీ ఎక్సైజ్ సురక్ష యాప్ ఏర్పాటు చేయడం జరిగిందని చింతూరు డివిజన్ ఎక్సైజ్ సీఐ విజయలక్ష్మి ఓ ప్రకటనలో తెలిపారు. ఈ యాప్ ద్వారా ప్రజలు మద్యం బాటిల్ పై ఉన్న క్యూఆర్ కోడ్ స్కాన్ చేయడం వలన మద్యం బాటిల్ ఎక్కడ తయారైంది, బాటిల్ ధర ఎంత, బాటిల్ మద్యం నకిలీదా లేక ప్రభుత్వ ఆదేశాలతో తయారు చేసినదా అనేది తెలుస్తుంది అన్నారు. అనే విషయాన్ని మద్యం ప్రియులకు తెలియజేసే ఈ యాప్ ప్లే స్టోర్ లో ఏపీ ఎక్సైజ్ యాప్ అని డౌన్లోడ్ చేసుకొని, క్యూఆర్ కోడ్ ఉన్న మందు సీసా పై స్కాన్ చేస్తే మద్యానికి సంబంధించిన పూర్తి వివరాలు వచ్చినట్లయితే ఆ మద్యం ప్రభుత్వ ఆదేశాలతో తయారుచేసిన మద్యంగా భావించవచ్చని, క్యూఆర్ కోడు స్కాన్ చేస్తే ఎర్రని చూపిస్తే ఆ మద్యం నకిలీ మద్యం గా పరిగణలోకి వస్తుందని తెలిపారు.అట్టి మద్యం ఎక్కడైనా విక్రయాలు జరిగితే సంబంధిత ఎక్సైజ్ శాఖ వారికి సమాచారం అందించి నట్లయితే వెంటనే వారు స్పందించి ఏ మద్యం దుకాణం నుంచి ఈ మద్య క్రయవిక్రయాలు జరుపుతున్నారు ఆ షాపుపై చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని, అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం ఎక్సైజ్ శాఖ వారు ఒక టోల్ ఫ్రీ నెంబర్ను కూడా ఏర్పాటు చేయడం జరిగిందని,14405 ఆ నెంబర్కు కాల్ చేసి సమాచారాన్ని అందించినట్లయితే మద్యం అమ్మిన షాపుపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని, అలాగే సమాచారం ఇచ్చిన వారి వివరాలను ప్రభుత్వం గోప్యంగా ఉంచుతుందని తెలిపారు.

## 27న కొవ్వూరులో గోదావరి హారతి కార్యక్రమానికి

# పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నాం

**దాస సాహిత్య ప్రాజెక్టు ఆధ్వర్యంలో గోదావరి హారతి పోస్టర్‌ను ఆవిష్కరించిన ఆర్‌డీఓ రాణి సుస్మిత, తదితరులు**



**కొవ్వూరు (మనసులో మాట), అక్టోబరు 16 :** కొవ్వూరులో ఈ నెల 27న జరగనున్న గోదావరి హారతి కార్యక్రమం కోసం పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నామని కొవ్వూరు ఆర్డీఓ రాణి సుస్మిత తెలిపారు. గురువారం స్థానిక ఆర్‌డీఓ కార్యాలయంలో తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) దాస సాహిత్య ప్రాజెక్టు ఆధ్వర్యంలో గోదావరి హారతి పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆర్డీవో రాణి సుస్మిత మాట్లాడుతూ తిరుమల తిరుపతి దేవస్థానం దాస సాహిత్య ప్రాజెక్టు ఆధ్వర్యంలో నిర్వహించే గోదావరి హారతి కార్యక్రమం విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేస్తున్నాయని తెలిపారు.
వీక్షకుల సౌకర్యార్థం సిట్టింగ్ ఏర్పాట్లు పెంచుతున్నామని తెలిపారు. మూడు పంట్లు ఏర్పాటు చేసి వేదికను విశాలంగా మార్చినట్లు వివరించారు. గతసారి తలెత్తిన లోపాలను పరిగణనలోకి తీసుకుని ఈ సారి ప్రతిష్ఠాత్మకంగా, సజావుగా నిర్వహించేందుకు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. తిరుమల తిరుపతి దేవస్థానం నుంచి ఉత్సవమూర్తులను తీసుకువచ్చి వారి సంప్రదాయం ప్రకారం గోదావరి తీరంలో హారతి కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఆమె తెలియజేశారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అవసరమైన అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని, లోక కల్యాణం కోసం ఈ హారతి కార్యక్రమం అత్యంత ఆధ్యాత్మికంగా, ఘనంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ సురపునేని చిన్న, పిల్లలమర్రి మురళీకృష్ణ, దాస సాహిత్య ప్రాజెక్ట్ కోఆర్డినేటర్లు ఎన్‌వీ శివరామకృష్ణ, కలగర శ్రీనివాసు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ వసతి గృహాల మరమ్మతులు

# ఈ నెలాఖరి లోగా పూర్తి చేయండి

**జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి**





**ఏలూరు (మనసులో మాట) అక్టోబర్ 16 :** జిల్లాలో స్వచ్ఛ భారత్ మిషన్ ద్వారా చేపట్టవలసిన టాయిలెట్స్ నిర్మాణాలను ఈ నెలాఖరులోగా పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్లోని గోదావరి సమావేశపు హాలులో గురువారం జిల్లాలోని ప్రభుత్వ వసతి గృహాలు, అంగన్వాడీ కేంద్రాలు, గ్రామ/వార్డ్ సచివాలయాలు, ప్రభుత్వ పాఠశాలల్లో మరమ్మత్తులు, టాయిలెట్లు, త్రాగునీరు, తదితర మౌలిక సదుపాయాలు కల్పనలపై అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ ప్రభుత్వ ఎస్సీ, ఎస్టీ, బిసి., గురుకుల వసతి గృహాలలో త్రాగునీటిని పరీక్షించి, కలుషిత నీరు సరఫరా అయ్యే చోట ఆర్.ఓ., ప్లాంట్ లు ఏర్పాటుచేయాలని, మంజూరైన టాయిలెట్లను ఈ నెలాఖరులోగా పూర్తి చేయాలన్నారు. జిల్లాలోని 52 ప్రభుత్వ వసతి గృహాలకు మరమ్మత్తు పనులు చేపట్టేందువుకు 5. 73 కోట్ల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని, వాటిని కూడా నిర్దేశించిన సమయంలోగా పూర్తిచేయాలన్నారు. పూర్తిచేసిన పనులకు సంబందించిన బిల్లులను చెల్లింపుల కోసం ఆన్లైన్ లో అప్లోడ్ చేయాలన్నారు. సచివాలయాల వద్ద నిర్మించే కమ్యూనిటీ టాయిలెట్ కాంప్లెక్స్ లను వెంటనే పూర్తిచేయాలన్నారు. వసతి గృహాలలో దోమల సమస్య పరిష్కారానికి దోమతెరలు అందించాలన్నారు. ప్రభుత్వ వసతి గృహాలలో విద్యార్థినీ, విద్యార్థుల భద్రతకు సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలనీ, వాటిని దగ్గరలోని పోలీస్ స్టేషన్ లలో పర్యవేక్షించే విధంగా ఏర్పాట్లు చేయాలన్నారు. జిల్లాలోని అంగన్వాడీ కేంద్రాలలో 390 టాయిలెట్లు మంజూరు కాగా, వాటిలో 313 టాయిలెట్లు పూర్తిచేశారని, మిగిలినవి ఈ నెలాఖరులోగా పూర్తిచేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలోని ప్రముఖ ఆధ్యాత్మిక కేంద్రమైన ద్వారకా తిరుమలలో పారిశుధ్య పరిస్థితులు పూర్తి స్థాయిలో ఉండేలా చర్యలు తీసుకోవాలని, ద్వారకాతిరుమల గ్రామంలో పర్యాటకుల ఉపయోగార్థం పబ్లిక్ ప్రదేశాలలో అవసరమైన టాయిలెట్ల నిర్మాణాన్ని చేపట్టాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. నిర్దేశించిన లక్ష్యాలు సాధించిన అధికారులను అభినందిస్తానని, అదే సమయంలో లక్ష్యసాధనలో నిర్లక్ష్యం వహించే వారిపై చర్యలు తీసుకుంటానని కలెక్టర్ హెచ్చరించారు. ఈ సందర్భంగా నిర్దేశించిన సమయంలో లక్ష్యాలను పూర్తిచేసిన భీమడోలు ఆర్ డబ్ల్యూ ఎస్ ఏఈ ని కలెక్టర్ అభినందించారు. సమావేశంలో సాంఘిక సంక్షేమ శాఖ జాయింట్ డైరెక్టర్ విశ్వమోహన్ రెడ్డి, ఆర్ డబ్ల్యూ ఎస్ ఎస్ఈ త్రినాధబాబు, ఐసిడిఎస్ పీడీ శారద, సిపిఒ వాసుదేవరావు, సమగ్రశిక్ష ఏపిసి పంకజ్ కుమార్, పర్యాటకాభివృద్ధి అధికారి పట్టాభి రామయ్య, వివిధ శాఖ అధికారులు, ప్రభృతులు పాల్గొన్నారు.

# ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి..

- ప్రతి వైద్యాధికారి, సిబ్బంది జవాబుదారీతనం కలిగి ఉండాలి
- జీజీహెచ్‌లో క్యాన్సర్ రోగుల ప్రత్యేక వైద్య సేవలు
- జీజీహెచ్ లో అంకాలజీ విభాగం ద్వారా వైద్య సేవలు అందుబాటులో
- రాజమండ్రి ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో నిర్వహించిన సమీక్షా సమావేశంలో జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి





**రాజమండ్రి (మనసులో మాట), అక్టోబరు 16:** ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించే దిశగా వైద్యాధికారులు పరస్పర సమన్వయంతో కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి సూచించారు. గురువారం ఉదయం రాజమండ్రి ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో నిర్వహించిన సమీక్షా సమావేశంలో కలెక్టర్ అధికారులతో సమగ్రంగా చర్చించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో అందిస్తున్న వైద్య సేవలు, మౌలిక వసతులు, వైద్య పరికరాల స్థితి, సిబ్బంది భర్తీ, నిర్మాణ పనుల పురోగతి తదితర అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి మాట్లాడుతూ ఆసుపత్రి పరిశుభ్రత, వ్యర్థాల నిర్వహణ, తాగునీటి సదుపాయాలు, రోగుల కోసం వేచిచోట్ల సౌకర్యాలు, భద్రతా ఏర్పాట్లపై కూడా దృష్టి సారించాలన్నారు..“ప్రజల ఆరోగ్యమే పరమావధిగా వైద్య సేవలు అందించే క్రమంలో ప్రతి వైద్యుడు ప్రజల కోసం పనిచేస్తున్నా మనే భావనతో బాధ్యతగా విధులను నిర్వహించాలన్నారు. జీజీహెచ్‌లో క్యాన్సర్ అనుబంధ వైద్య సేవలు విభాగంలో అంకాలజీ విభాగం ద్వారా రోగులకు సమగ్ర వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి తెలిపారు. ఈ విభాగంలో ప్రత్యేక స్పెషలిస్ట్ వైద్యులు రోగులకు క్యాన్సర్ నిర్ధారణ, చికిత్స, కౌన్సెలింగ్, ఫాలో–అప్ సేవలు అందిస్తున్నారు. ప్రజలకు ఈ సేవల గురించి అవగాహన కల్పించడం, అవసరమైన వ్యక్తులు సత్వరమే ఈ సౌకర్యాన్ని పొందేలా చేయడం ముఖ్యమని కలెక్టర్ సూచించారు. రాజమండ్రి జీజీహెచ్‌లో మొత్తం 484 పోస్టులు మంజూరై, 326 పోస్టులు భర్తీ కాగా, 158 పోస్టులు ఖాళీగా ఉన్నాయని అధికారులు తెలిపారు. ఖాళీగా ఉన్న పారా మెడికల్ సిబ్బంది, టెక్నీషియన్ పోస్టులను నవంబరు మొదటి వారంలో నోటిఫికేషన్ ద్వారా భర్తీ చేయాలని కలెక్టర్ సూచించారు. ఆసుపత్రిలో ఇప్పటికే పూర్తయిన ఎంసీహెచ్, కంటి, మైక్రో బయాలజీ విభాగాల భవన విస్తరణలలో నాణ్యమైన సేవలు అందించాలన్నారు. 50 పడకలతో నిర్మాణంలో ఉన్న క్రిటికల్ కేర్ బ్లాక్ పనులు 75 శాతం పూర్తయ్యాయని, మిగిలిన పనులు అక్టోబరు చివరి నాటికి పూర్తిచేసి భవనాన్ని అందుబాటులోకి తీసుకుని రావాలని, సమాంతరంగా అవసరమైన వైద్య పరికరాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. మార్చురీ విభాగంలో ప్రస్తుతం ఫ్రీజర్లు లేని కారణంగా ఇబ్బందులు ఎదురవుతున్నందున తక్షణ చర్యలు తీసుకోవాలని, మార్చురీ సమీపంలో టాయిలెట్లు కూడా నిర్మించాలని కలెక్టర్ సూచించారు. పీడియాట్రిక్స్ విభాగంలోని ఎస్ఎన్‌సీయూ లో ఇద్దరు మెడికల్ ఆఫీసర్లను నియమించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. పల్మనాల జిస్టును జీజీహెచ్‌కి డిప్యూట్ చేయాలని డీఎంహెచ్ఓకి సూచించారు. అలాగే డెర్మటాలజీ విభాగంలో ఓపీ సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలో పీజీ స్పెషలిస్టు త్వరితగతిన నియామకం చేయాలని ఆదేశించారు. బ్లడ్ బ్యాంకు ఎప్పటికప్పుడు పూర్తి స్థాయిలో పనిచేస్తూ, రక్త నిల్వలు సమృద్ధిగా ఉండేలా చర్యలలో భాగంగా విరివిగా రక్తదాన శిబిరాలు నిర్వహించాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో రోగులకు తక్షణ సేవలు అందించేలా చొరవ చూపాలని, అందులో భాగంగా ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేయాలని కలెక్టర్ తెలిపారు. ఇన్‌పేషెంట్ రోగులకు అందించిన చికిత్స వివరాలను ఎప్పటికప్పుడు నిర్ణీత సమయంలోగా ఎన్టీఆర్ వైద్య సేవా పోర్టల్ లో అప్లోడ్ చేయాలన్నారు. తద్వారా లభించే ప్రోత్సాహక నిధుల వల్ల ఆసుపత్రి అభివృద్ధి పనులకు వినియోగించవచ్చని ఆమె తెలియజేశారు. మెరుగైన వైద్య సేవలు అందించే క్రమంలో ప్రతి విభాగం తమ సిబ్బంది వివరాలు, వైద్య పరికరాలు, మౌలిక వసతులు కల్పన, అవసరమైన మందులు తదితర అంశాలపై నివేదికలు సమర్పిస్తే వాటిని ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ కీర్తి చేకూరి తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రులలో వైద్య సేవలు, ఇతర అనుబంధ కార్యకలాపాలపై రాష్ట్ర ప్రభుత్వం ఐవీఆర్ఎస్ ద్వారా ప్రజల అభిప్రాయాలను సేకరిస్తున్న నేపథ్యంలో, అందిన సూచనల ఆధారంగా సేవల నాణ్యతను మరింత మెరుగుపరచేందుకు వైద్యాధికారులు కృషి చేయాలని కలెక్టర్ కీర్తి చేకూరి స్పష్టం చేశారు. ఈ సమావేశంలో జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ బీ సౌభాగ్య లక్ష్మీ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఎస్ భాస్కర్ రెడ్డి, వివిధ వైద్య విభాగాల హెచ్ఓడీలు, వైద్యులు, సంబంధిత అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.






**ప్రింటోనిక - శివరామ డిజిటల్ ప్రెస్ కు**

# అవార్డుల పంట

**ప్రింట్ వీక్ ఇండియా నేషనల్ అవార్డు అందుకున్న అధినేతలు**

**రాజమండ్రి (మనసులో మాట), అక్టోబరు 16:** ప్రతిష్ఠాత్మకమైన ప్రింట్ వీక్ ఇండియా – 2025 నేషనల్ అవార్డును ఈ నెల13వ తేదీ సోమవారం వెస్టిన్ ముంబైలో ప్రింటోనిక శివరామ కలర్ ల్యాబ్ సంస్థల డైరెక్టర్ పులవర్తి అవినాష్, కంపెని టెక్నికల్ హెడ్ ఈలి సతీష్, ప్రింటింగ్ హెడ్ బొమ్మిరెడ్డి నాని లు హెడ్ ఆఫ్ బిజినెస్ సొల్యూషన్స్ ప్రింట్ వీక్ ఇండియా కల్పేష్ షా, సంజీవ్ ఆర్ఎస్ చేతుల మీదుగా అందుకున్నారు. భారత దేశంలో ప్రముఖ ప్రింటింగ్ కంపెనీలు పాల్గొన్న ఈ పోటీలలో టెక్నాలజీ, ఇన్నోవేషన్, ప్రెజెంటేషన్, క్వాలిటీ స్టాండర్డ్స్ ఆధారంగా చేసుకుని “డిజిటల్ ఫోటో ఆల్బమ్ ప్రింటర్ ఆఫ్ ది ఇయర్” నేషనల్ అవార్డుని ప్రింటోనికా సంస్థ అందుకుంది. వరుసగా 5వ సారి ఈ అవార్డు ప్రింటోనికా సంస్థకు రావడం, సెప్టెంబరు 19న ప్రతిష్ఠాత్మకమైన ఏషియన్ ప్రింట్ అవార్డును బ్యాంకాక్, థాయిలాండ్ లో ప్రింటోనిక – శివరామ కలర్ ల్యాబ్ సంస్థల డైరెక్టర్ పులవర్తి అవినాష్, ట్రెక్నికల్ హెడ్ ఈలి సతీష్, థాయిలాండ్ సింగపూర్ కోనిక మినోల్టా ఎండీ కర్ట్ ఆసారి, ఓసాపూమి కవామురి చేతుల మీదుగా అందుకున్నారు. ఫోటో బుక్, కమర్షియల్ ప్రింటింగ్ కేటగిరీలలో ఇన్నోవేషన్, ప్రెజెంటేషన్, టెక్నాలజీని ఆధారంగా చేసుకుని గోల్డ్, గ్రాండ్ విన్నర్, సిల్వర్, బ్రాంజ్ ఇంటర్నేషనల్ అవార్డులను అందుకున్నారు. ప్రింట్ వీక్, కెనాన్, హెచ్ పి ఇండియా టీం అభినందనలు తెలిపింది.
www.printonica.com ద్వారా నేషనల్, ఇంటర్నేషనల్ ఆన్ లైన్ ప్రింటింగ్ సేవలను వరల్డ్ క్లాస్ స్టాండర్లు తమ కస్టమర్లకు అంద జేస్తున్నామని, సరికొత్త లేజర్ అడ్వాన్స్ డిజిటల్ ప్రింటింగ్ టెక్నాలజీలో 100 సంవత్సరాలు లైఫ్ టైమ్ ప్రింట్ క్వాలిటీతో లైట్ వెయిట్, వాటర్ ప్రూఫ్ ఫోటో బుక్స్ భారత దేశంలో పలు ఫొటోగ్రఫీ ప్రొఫెషనల్, గ్రాఫిక్ డిజైనర్లుకు క్వాలిటీ ప్రింట్ సేవలందిస్తున్నామని సంస్థ డైరెక్టర్ సత్యవరపు గోకుల మురళి, మేనేజింగ్ డైరెక్టర్ సత్యవరపు గోపాలకృష్ణ, పులవర్తి విశ్వేశ్వరరావు, రంజిత్ కుమార్ తెలియజేశారు.

## దీపావళి షాపుల ఏర్పాటుకు

# తాత్కాలిక లైసెన్సులు

**- రాజమండ్రి అర్బన్ లో 141, రూరల్ లో 116 లైసెన్స్‌లు జారీ**

**- ఆర్‌డీఓ ఆర్ కృష్ణ నాయక్**



**రాజమండ్రి (మనసులో మాట), అక్టోబరు 16:** దీపావళి పండుగను పురస్కరించుకుని రాజమండ్రి నగర పాలక సంస్థ పరిధిలో మొత్తం 141, రూరల్ పరిధిలో 116 దీపావళి షాపుల ఏర్పాటుకు తాత్కాలిక లైసెన్స్‌లు జారీ చేయడం జరిగిందని రెవెన్యూ డివిజనల్ అధికారి ఆర్ కృష్ణ నాయక్ గురువారం తెలిపారు. ఆర్ట్స్ కళాశాల, సుబ్రమణ్య మైదానం, క్వారీ మార్కెట్, వీఎల్ పురం జంక్షన్ పరిధిలో షాపులు ఏర్పాటు చేసుకునేందుకు అనుమతులు ఇచ్చినట్లు చెప్పారు. అలాగే 9 రూరల్ మండలాల్లో ఇప్పటి వరకు 116 లైసెన్స్‌లు జారీ చేశామని వివరించారు. ఆర్‌డీఓ ఆర్ కృష్ణ నాయక్ మాట్లాడుతూ లైసెన్సు పొందిన వారు తప్పని సరిగా భద్రతా చర్యలను అమలు చేయాలని, ప్రతి షాపు అగ్ని ప్రమాద నిరోధక పరికరాలతో సిద్ధంగా ఉంచాలని సూచించారు. ప్రతి ప్రాంగణంలో డ్రై కెమికల్ పౌడర్ ఫైర్ ఎక్స్‌టింగ్విషర్, నాలుగు ఇసుక బస్తాలు, 200 లీటర్ల నీరు కలిగిన డ్రమ్, 9 లీటర్ల నీటి టైప్ ఎక్స్‌టింగ్విషర్, అత్యవసర పరిస్థితుల్లో ఉపయోగించేందుకు తగినంత నీరు తప్పని సరిగా ఉంచాలని ఆదేశించారు. దుకాణాలు మానవ నివాస ప్రాంతాల నుండి వేరు చేయబడి కనీసం 3 మీటర్ల దూరం ఉండాలని, గ్రౌండ్ లెవల్‌లోనే ఏర్పాటు చేయాలని తెలిపారు. షాప్ విస్తీర్ణం కనీసం 9 చదరపు మీటర్ల కంటే తక్కువ కాకూడదని, సరైన వెంటిలేషన్ ఉండాలని, ఫైర్ సేఫ్టీ నిబంధనల ప్రకారం 4 బకెట్ల నీరు, 4 బకెట్ల ఇసుకతో ఫైర్ పాయింట్ ఏర్పాటు చేయాలని సూచించారు. అదే విధంగా షాపుల్లో విద్యుత్తు వైర్లు వేలాడకుండా, సురక్షితంగా దాచిపెట్టాలని, విద్యుత్తు శాఖ ఏఈ ధృవీకరించిన ఉపకరణాలు మాత్రమే వాడాలని, వేడి ఉత్పత్తి చేసే బల్బుల స్థానంలో ఎల్‌ఈడీ లైట్లు మాత్రమే వాడాలని తెలిపారు. షాపుల డెకరేషన్ కోసం క్లాత్ లేదా సైడ్ వాల్‌లు వినియోగించరాదని, ఆస్బెస్టర్ షీట్స్ లేదా జీఐ షీట్స్ మాత్రమే వాడాలని సూచించారు.
18 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న పిల్లలను షాపుల్లో నియమించరాదని, దుకాణాల వద్ద ధూమపానం పూర్తిగా నిషేధించబడిందని, “నో స్మోకింగ్” బోర్డులు కనిపించే ప్రదేశాలలో తప్పని సరిగా ఏర్పాటు చేయాలని ఆర్‌డీఓ ఆర్ కృష్ణ నాయక్ స్పష్టం చేశారు. అదే విధంగా ప్రతి లైసెన్సు పొందిన వ్యాపారులు వాణిజ్య శాఖ నిర్ణయించిన పన్ను చెల్లించి మాత్రమే కార్యకలాపాలు ప్రారంభించాలన్నారు. లైసెన్స్ బదిలీ చేయరాదని, లైసెన్స్ షరతులను ఉల్లంఘించినట్లయితే ఎటువంటి ముందస్తు సమాచారం లేకుండా రద్దు చేయబడుతుందని హెచ్చరించారు. పేలుడు పదార్థాలను తప్పుగా నిర్వహించడం క్రిమినల్ చట్టం ప్రకారం తీవ్రమైన నేరమని, కఠిన చర్యలు తీసుకుంటామని ఆర్‌డీఓ హెచ్చరించారు. దీపావళి పండుగ సందర్భంగా పోలీసు, ఫైర్, రెవెన్యూ, విద్యుత్తు, మున్సిపల్ తదితర శాఖల అధికారులతో సమన్వయంగా సమీక్షా సమావేశం నిర్వహించామని తెలిపారు.

## విశాఖలో గూగుల్ డేటా సెంటర్

# ప్రాజెక్ట్ విజయానికి అభినందనలు

**తనపై వస్తున్న ఆరోపణలకు దీటుగా జవాబు - పిఠాపురం మాజీ ఎమ్మెల్యే ఎస్వీఎస్ఎన్ వర్మ**



**గొల్లప్రోలు( మనసులో మాట) అక్టోబరు 16 :** పిఠాపురం మాజీ ఎమ్మెల్యే ఎస్ వి ఎస్ ఎన్ వర్మ విశాఖపట్నంలో గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటు విజయాన్ని పురస్కరించుకుని ఈరోజు గొల్లప్రోలు లో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ వి ఎస్ ఎన్ వర్మ మాట్లాడుతూ... భారత్‌లో రెండవ గూగుల్ డేటా సెంటర్ ను ఆంధ్రప్రదేశ్‌లో ఏర్పాటుకు కృషి చేసిన కూటమి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కంపెనీని 1లక్షా 33 వేల కోట్ల రూపాయల పెట్టుబడితో ఏర్పాటు చేయడంలో నారా లోకేష్ నిరంతర కృషి ఎంతో ఉందని,దీని ద్వారా 1లక్ష 88 వేల నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించబడుతుందని తెలిపారు. ఎలక్షన్ టైంలో మంత్రి నారా లోకేష్ యువగళం పాదయాత్రలో 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తాం అన్ని ఇచ్చిన హామీని కూటమి ప్రభుత్వం విజన్‌తో అమలు చేస్తుందని,నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో ఆంధ్రప్రదేశ్‌లో ఇప్పటికె 10 లక్షల కోట్ల రూపాయల పెట్టుబడితో వివిధ ప్రాంతాల్లో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టబడినట్లు తెలిపారు. అదేవిధంగా గత ప్రభుత్వ వైసీపీ పాలనలో అమర్ రాజా బ్యాటరీస్ మరియు అనేక కంపెనీలు ఆంధ్రప్రదేశ్ నుంచి తెలంగాణకి పారిపోయిన ఉదాహరణలు ఉన్నాయని ఎస్వీఎస్ఎన్ వర్మ విమర్శించారు.కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత విదేశీ పరిశ్రమలకు రాష్ట్రంలో నమ్మకం ఏర్పడిందని, ఇలాంటి పెట్టుబడులు మరింత వచ్చే అవకాశం ఎక్కవగా పెరిగిందని తెలిపారు. అదేవిధంగా కూటమి ప్రభుత్వంలో ఒకపక్క అభివృద్ధి మరోపక్క సంక్షేమం పరుగులు పెడుతుందని ఆనందం వ్యక్తం చేశారు. రానున్న రోజుల్లో ఎలక్షన్ హామీలో భాగంగా 20 లక్షల ఉద్యోగాలు ఇచ్చే విధంగా ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్,కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని తెలియజేశారు. తనపై వస్తున్న ఆరోపణలపై ఎస్ వి ఎస్ ఎన్ వర్మ స్పందించారు. నేను 23 సంవత్సరాలుగా తెలుగుదేశం పార్టీ కోసం కష్టపడుతున్నానని నేను ఎలాంటి వాడినో ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ కు, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు తెలుసని, నేను నిరంతరం ప్రజల కోసం పనిచేసే వ్యక్తిని అని పిఠాపురం ప్రజలందరికీ తెలుసు అని తెలిపారు. కూటమి ప్రభుత్వంలో ఉన్నాం కాబట్టి కొన్ని క్రమశిక్షణలు లక్ష్మణ రేఖలు ఉంటాయని, ఈ లక్ష్మణ్ రేఖలు దాటకుండా పనిచేయాలని చూస్తున్నానని తెలియజేశారు. నన్ను ఎవరు ఏమని అన్న లేదా ఎవరు ఏమనుకున్నా స్పందించాల్సిన అవసరం నాకు లేదని స్పష్టం చేశారు.



బిజెపి నేత

# మాగాపు మృతి

పలువురు సంతాపం





**యానాం (మనసులో మాట), అక్టోబరు 16:** యానాం మాజీ బిజెపి అధ్యక్షుడు, ప్రముఖ వ్యాపారి మాగాపు సుబ్బారావు గురువారం ఆకస్మికంగా మృతి చెందారు. సుబ్బారావు కేంద్ర పాలిత ప్రాంతమైన యానం రాజకీయాలలో చెరగని ముద్ర వేసుకున్నారు. బిజెపి అధ్యక్షునిగా ఎనలేని సేవలు అందించారు. అనేక ప్రజా పోరాటాలలో సుబ్బారావు పాల్గొన్నారు. ముఖ్యంగా రీజెన్సీ పరిశ్రమలో కార్మికుల సమస్యలపై ఎనలేని పోరాటం చేశారు. కార్మికులకు అండగా అనేక ఉద్యమాల్లో పాల్గొని కేసులను సైతం ఎదుర్కొన్నారు. మాగాపు ఆకస్మిత మృతికి పలువురు తమ ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. ఆయన మృతికి సంతాపంగా యానాం, పరిసర ప్రాంత వర్తకులు స్వచ్ఛందంగా దుకాణాలు మూసి సంతాపం ప్రకటించారు. స్థానిక ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్, ఢిల్లీ ప్రత్యేక ప్రతినిధి మల్లాడి కృష్ణారావు, సుంకర స్వామి నాయుడు వెల్ఫేర్ ఆర్గనైజేషన్ చైర్మన్ సుంకర కార్తీక్ వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. యానాం, కనకాలపేట, కాపులపాలెం పరిసర ప్రాంత ప్రజలందరూ మాగాపు సుబ్బారావు అంతిమ యాత్రలో భారీగా పాల్గొన్నారు.

అంతర్జాతీయ సాహిత్య సదస్సులో

# మన తెలుగు రచయిత

రాష్ట్రం తరపున ఎంపికై ప్రసంగించిన రచయిత చిందాడ చిన్నోడు



**పిఠాపురం,(మనసులో మాట) అక్టోబర్ 16.** మదురై కామరాజ్ విశ్వవిద్యాలయం, తెలుగు శాఖ ఆధ్వర్యంలో మధురై, తమిళనాడులో అక్టోబర్ 9, 10, 11 తేదీలలో "విశ్వర్శి వాసిలి వ్మాయయి దృక్పథాల ఆవిష్కరణ" అంతర్జాతీయ సాహితీ సదస్సు విజయవంతంగా నిర్వహించబడింది. అంతర్జాతీయంగా వివిధ దేశాల నుంచి, వివిధ రాష్ట్రాల నుంచి సాహిత్య వేత్తలు, రచయితలు పాల్గొని " విశ్వర్షి వాసిలి వ్మాయం ు దృక్పథాల ఆవిష్కరణ" అన్న అంశం పై పరిశోధన, పరిశీలన చేసి, పత్ర సమర్పణ చేసి ప్రసంగించారు. ఆంధ్రప్రదేశ్ నుండి రచయిత చిందాడ చిన్నోడు పాల్గొని విశ్వర్షి వాసిలి రాసిన 50 గ్రంథాలపై, లోతైన తెలుగు సాహిత్య అంశాలపై ప్రసంగించి, విశ్వ వేదికపై పత్ర సమర్పకులు, పరిశోధకులు, కవులు, రచయితలు చేత ప్రశంసలు అందుకున్నారు. ప్రస్తుతం చిన్నోడు పిఠాపురం మండలం, మల్లాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయులుగా పనిచేస్తున్నారు. విశ్వకవిగా పేరు గాంచిన డా. విశ్వర్షి వాసిలి వసంత్ కుమార్ మదురై యూనివర్సిటీ తెలుగు శాఖ అధ్యక్షులు మరియు సదస్సు సంచాలకులు డా. జొన్నలగడ్డ వెంకటరమణ, మద్రాస్ విశ్వ విద్యాలయం తెలుగుశాఖాధిపతి విస్తాలి శంకర రావు తదితరులు చిన్నోడు మాస్టారుని అభినందించారు.



ప్రాణాలు తీస్తున్న

# 'బాణసంచా'

- ▶ నిబంధనలు పాటించకపోవడతోనే ప్రమాదాలు
- ▶ చూసి చూడనట్టు వ్యవహారిస్తున్న అధికారులు



రాయవరంలో పేలుడులో మృతులు(ఫైల్ ఫోటో)

**ముమ్మిడివరం,(మనసులో మాట) అక్టోబర్ 16..** చెడుపై మంచి విజయం విజయం సాధించాలని ఎప్పుడూ కోరుకునే మనకు దీపావళి పండుగ మంచికి ప్రతీక... దీపం అంటే వెలుగు, చైతన్యం చీకట్లో ఉండే మన జీవితాల్లో వెలుగులు నింపాలని తద్వారా ఆనందం మన కుటుంబాల్లో వెల్లివిరియాలని అనుకుంటాం. కానీ బాణా సంచా తయారు చేసే నిర్వాకులు తగిన జాగ్రత్తలు పాటించక పోవడం, అధికారులు చూసి చూడనట్టు వ్యవహరించడం తో కోనసీమ లో ఇప్పటికే ఈ సెప్టెంబర్, అక్టోబర్ లో రెండు సార్లు బానాసంచా పేలడం తో పలువురు మృత్యువాత పడ్డారు జీవితంలో వెలుగులు నింపాల్సిన దీపావళి పండగ..కొందరి స్వార్థంతో చీకట్లును తెస్తోంది. నిబంధనలకు విరుద్ధంగా, అజాగ్రత్తగా బాణసంచా తయారీ, నిల్వలు చేస్తుండడంతో అనేక మంది అమాయకులు ప్రాణాలు కోల్పోతున్నారు. ఏటా ఇలాంటి దుర్ఘటనలు జిల్లాలో చోటు చేసుకుంటున్నాయి. దీపావళి పండగ అంటేనే బాణసంచా కాల్చడం. లైసెన్స్ పొందినవారు బాణసంచా తయారీలో నిమగ్నమవుతున్నారు అధికారికంగా బాణసంచా తయారీ చేసే వారికంటే అనధికారికంగా చేసేవారు ఎక్కువ. గతంలో అధికారికంగా బాణసంచా తయారీ చేసే కేంద్రాలతో పాటు అనధికారికంగా బాణసంచా తయారీ చేసే చోట కూడా ప్రమాదాలు సంభవించి అధిక సంఖ్యలో ప్రాణాలు కోల్పోయిన ఘటనలున్నాయి.

**ఈ జిల్లాలో 45 వరకు బాణసంచా తయారీ కేంద్రాలు ఉన్నాయి**

దీపావళికే కాక పలు సందర్భాల కోసం బాణసంచా తయారు చేస్తుంటారు. ప్రస్తుతం దీపావళికి బాణసంచా తయారు చేసే పనిలో జిల్లాలో బాణసంచా తయారీ కేంద్రాలున్నాయి. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా పరిధిలోని వేట్లపాలెం, జువ్విపాడు, ద్రాక్షారామ, వేళంగి, రాయవరం, వి.సావరం, కొమరిపాలెం, బిక్కవోలు, మండపేట, కొత్తపేట, తోత్తరమూడి తదితర ప్రాంతాల్లో తయారీ కేంద్రాలున్నాయి. ఏడాది పొడవునా ఇక్కడి వ్యాపారులకు చేతినిండా పని ఉంటుంది. బాణసంచా తయారీ కోసం ఫారమ్ 20, కేవలం అమ్మకం కోసం ఫారమ్ 24 జారీ చేస్తారు. జిల్లా వ్యాప్తంగా సుమారు 50కి పైగా లైసెన్స్‌డ్ తయారీ కేంద్రాలు ఉన్నాయి. బాణసంచా తయారీ సందర్భాల్లో అనేక ప్రమాదాలు జిల్లాలో చోటు చేసుకున్నాయి. జిల్లాలోని మండపేట, జువ్విపాడు, ద్రాక్షారామ, కొమరిపాలెం, రాయవరం, బిక్కవోలు, యు.కొత్తపల్లి మండలం వాకతిప్ప, కొత్తపేట తదితర చోట్ల బాణసంచా కేంద్రాల్లో ప్రమాదాలు చోటు చేసుకున్నాయి. అయితే వాకతిప్పలో 2014 అక్టోబర్ 22వ తేదీన చోటు చేసుకున్న ఘటన జిల్లాలోనే అతి పెద్ద దుర్ఘటనగా చెప్పవచ్చు. ఈ ప్రమాదంలో 18 మంది మృత్యువాత పడ్డారు. ఈ ప్రమాద ఘటన అనేక లోపాలను ఎత్తిచూపింది. గతేడాది మండపేట మండలం ఏడిదలో దీపావళి ముందు రోజు జరిగిన దుర్ఘటనలో ఒకరు మృతి చెందారు. ఈ ఏడాది సెప్టెంబర్ 30వ తేదీన కోనసీమ జిల్లా అయినవిల్లి మండలం విలస గ్రామంలో తాము నిర్వహిస్తున్న కిరాణా షాపులో బాణసంచా పేలి భార్యాభర్తలు కంచర్ల శ్రీనివాసరావు, సీతామహాలక్ష్మి మృతిచెందారు.

**అక్రమ నిల్వలతోనే ఇదంతా:**

బాణసంచా తయారీకి పేరొందిన తమిళనాడులోని శివకాశి నుంచే రాష్ట్రానికి ఎక్కువగా సరకు దిగుమతి అవుతుంది. చైనా బాణసంచా కూడా అధికంగానే దిగుమతి చేసుకుంటున్నారు. పలువురు వ్యాపారులు దీపావళికి బాణసంచాను దిగుమతి చేసుకుని నిల్వలు పెట్టుకుంటారు. నిబంధనలు అతిక్రమించి గోడౌన్లలో నిల్వలు చేస్తున్న ఘటనలు చోటు చేసుకుంటున్నాయి. బాణసంచా గొడౌన్ ఏర్పాటు చేయాలంటే ఫారం-26 ప్రకారం అధికారులు అనుమతి ఇవ్వాల్సి ఉంది. జనావాస ప్రాంతంలో బాణసంచా నిల్వలు ఏర్పాటు చేయరాదు. అగ్నిమాపక నిబంధనలు పాటిస్తూ, గ్రామ శివారు ప్రాంతాల్లోనే బాణసంచా కేంద్రాలను నెలకొల్పాలి. మంటలు ఆర్పేందుకు అగ్నిమాపక పరికరాలు సిద్ధంగా ఉంచుకోవాలి. ఇవేమీ పాటించకుండా కొందరు వ్యాపారులు ఇష్టారాజ్యంగా వ్యవహరించడంతో ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. కొంతమంది లైసెన్స్‌లు పొందకుండానే జనావాసాల మధ్య అవగాహన లేకుండా అనధికారికంగా బాణసంచా తయారు చేయడంతో ప్రమాదాలు సంభవిస్తున్నాయి.

జిల్లాలో లైసెన్స్ పొందిన బాణసంచా తయారీదారులు కచ్చితమైన నిబంధనలు పాటిస్తున్నారు. దీపావళిని పురస్కరించుకుని పలువురు అనధికారికంగా జనావాసాల మధ్య బాణసంచా తయారు చేయడం వలన ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. పోలీస్, ఫైర్ అధికారులు వచ్చి తరచుగా తనిఖీలు చేపడుతున్నా కూడా అక్కడక్కడా పలువురు స్వార్థపరులు ఈ అక్రమ బాణా సంచా వ్యాపారాన్ని నిబంధనలు పాటించకుండా నిర్వహించడం జరుగుతుంది.

## నేడు ఉద్యోగుల పీజీఆర్ఎస్ కార్యక్రమం..

- జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి

**కాకినాడ (మనసులో మాట), అక్టోబరు 16:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సూచనల మేరకు ప్రతి నెల 3వ శుక్రవారం 17 వ తేదీన ఉద్యోగుల సమస్యలపై ప్రత్యేక గ్రీవెన్స్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని కాకినాడ జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి ఒక ప్రకటనలో తెలిపారు. నేడు మూడవ శుక్రవారం కాకినాడ కలెక్టరేట్ లో ప్రభుత్వ ఉద్యోగుల పీజీఆర్ఎస్ సాయంత్రం 4 గంటల నుంచి 5 గంటల వరకు కలెక్టరేట్ లోని వివేకానంద హాలులో ఉద్యోగుల సమస్యలపై అర్జీలు స్వీకరించడం జరుగుతుందన్నారు. అధికారులందరూ నేడు 3.45 గంటలకు కాకినాడ కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాల్ కు హాజరు అవ్వాలని ఆయన సూచించారు. ఈ అంశాన్ని గమనించి ఉద్యోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కోరారు.

ప్రణాళిక ప్రకారం ధాన్యం సేకరణ చేపట్టేందుకు

# అధికారులు సన్నద్ధం కావాలి..

- జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి



**కాకినాడ (మనసులో మాట), అక్టోబరు 16:** ఖరీఫ్ 2025-26 సీజన్ లో ధాన్యం సేకరణ ప్రక్రియ సజావుగా సాగేందుకు అధికారులు ప్రణాళిక ప్రకారం పనిచేయాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అధికారులను ఆదేశించారు. ఖరీఫ్ సీజన్ ధాన్యం సేకరణ ప్రక్రియపై గురువారం జిల్లా కలెక్టర్ షణ్మోహన్ కాకినాడ తన క్యాంపు కార్యాలయం నుంచి జిల్లా స్థాయి ధాన్యం కనుగోలు కమిటీ సమావేశాన్ని జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా నిర్వహించారు. రెవెన్యూ, వ్యవసాయం, పౌరసరఫరాలు సహకార, ట్రాన్స్ పోర్ట్, కార్మిక శాఖల జిల్లా స్థాయి అధికారులు, క్షేత్రస్థాయి మండల వ్యవసాయ అధికారులు హాజరైన ఈ జూమ్ కాన్ఫరెన్స్ లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఖరీఫ్ 2025-26 సీజన్ లో పౌరసరపరాల సంస్థ ద్వారా ధాన్యం కనుగోలుకు అనుసరించాల్సిన మార్గదర్శకాలు, ధాన్యం సేకరణ కేంద్రాలు, సిబ్బంది, ఆర్ఎస్కె స్థాయిలో రైతులకు ధాన్యం సేకరణపై అవగాహన సదస్సులు నిర్వహణ, కనీస మద్దతు ధర, గోనె సంచుల నిల్వలు, ఈ-క్రాప్ నమోదు, కస్టోడియన్ అధికారులు నియామకం, ధాన్యం సేకరణకు ఉపయోగించే వాహనాలు, హమాలీలు, రైస్ మిల్లర్ల దగ్గర నుంచి బ్యాంకు గ్యారంటీలు వసూలు వంటి అంశాలను ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ .. రాష్ట్ర ప్రభుత్వం మార్గదర్శకాలు ప్రకారం ఈ ఖరీఫ్ సీజన్ లో 269 ధాన్యం కనుగోలు కేంద్రాలు ద్వారా ధాన్యం సేకరణ చేపట్టడం జరుగుతుందన్నారు. జిల్లాలో అక్టోబర్ చివరి నాటి నుంచి ధాన్యం సేకరణ ప్రక్రియ ప్రారంభం కానున్న నేపథ్యంలో ఈ ప్రక్రియ అంతా సజావుగా సాగేందుకు అధికారులు ప్రణాళిక ప్రకారం పని చేయాలన్నారు. ఇందుకు రెవిన్యూ, పౌరసరఫరాలు, వ్యవసాయం, సహకారం, ట్రాన్స్ పోర్టు, కార్మిక శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ధాన్యం సేకరణలో రైతులు ఇబ్బందులు పడకుండా అవసరమైన ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. జిల్లాలో ఇప్పటివరకు 97శాతం ఈ - క్రాప్ నమోదు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. రైతు సేవా కేంద్రాల పరిధిలో రైతులకు ఖరీఫ్ ధాన్యం సేకరణ ప్రక్రియ పై అవగాహన సదస్సులు నిర్వహించాలని అధికారులకు జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రతి ఆర్ఎస్కేలోను అవసరమైన సిబ్బంది, తేమ శాతం యంత్రాలు, గోనె సంచులు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. దళారులు, మధ్యవర్తులు ప్రమేయం లేకుండా, రైతులు నష్టపోకుండా రైతు పండించిన ధాన్యానికి రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న కనీస మద్దతు ధర పొందేలా అధికారులు కృషి చేయాలన్నారు. జిల్లాలో ఉన్న 116 రైస్ మిల్లులలను తనిఖీ చేయడం జరిగిందని, రైస్ మిల్లులన్నీ త్వరితగతిన తమ బ్యాంకు గ్యారంటీలు సమర్పించేలా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. రైతుల నుంచి సేకరించిన ధాన్యాన్ని రైస్ మిల్లులకు తరలించేందుకు అవసరమైన వాహనాలను, హమాలీలు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. రైస్ మిల్లులకు ధాన్యం సేకరణ కేంద్రాలు అనుసంధానం చేసే ప్రక్రియ వేగంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా అధికారులను ఆదేశించారు. జూమ్ కాన్ఫరెన్స్ లో డీఆర్వో జే వెంకటరావు, పౌరసరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ ఎం.దేవల నాయక్, జిల్లా పౌరసరఫరాల అధికారి సత్యనారాయణ రాజు, జిల్లా వ్యవసాయ శాఖ జేడీ ఎన్.విజయ్ కుమార్, కాకినాడ, పెద్దాపురం ఆర్డీవోలు ఎస్ మల్లి బాబు, కె.శ్రీరమణి, జిల్లా సహకార అధికారి బీ.శ్రీనివాస రెడ్డి, లీగల్ మెట్రాలజీ, కార్మిక, ట్రాన్స్ పోర్ట్ అధికారులు, అన్ని మండలాల వ్యవసాయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



రాఘవపురంలో

# అక్రమంగా గ్రావెల్ త్రవ్వకాలు

- జిల్లా మైన్స్ ఆకస్మిక దాడులు
- త్రవ్వకాలకు ఉపయోగించిన యంత్రం స్వాధీనం చేసుకున్న అధికారులు



**కోరుకొండ/ రాజమండ్రి (మనసులో మాట), అక్టోబరు 16:** తూర్పు గోదావరి జిల్లా కోరుకొండ మండలం రాఘనపురం గ్రామ పరిధిలో అక్రమంగా గ్రావెల్ త్రవ్వకాలు జరుగుతున్న సమాచారంపై జిల్లా గనులు, భూగర్భ శాఖ అధికారులు ఆకస్మిక తనిఖీ నిర్వహించినట్టు జిల్లా మైన్స్ అధికారి డీ ఫణి భూషణ్ రెడ్డి తెలిపారు. తనిఖీ సమయంలో అక్రమంగా గ్రావెల్ త్రవ్వకాలు నిర్వహిస్తున్న గుంతలు, త్రవ్వకాలకు ఉపయోగించిన టాటా హిటాచి (చైన్ మౌంటెడ్ పాన్) యంత్రాన్ని గుర్తించారు. ఆ సమయంలో అక్కడ ఉన్న ఆపరేటర్ మురమల్ల ప్రసాద్ (మోడకూరు పంచాయతీ, కొత్తపేట గ్రామం) ను అదుపులోకి తీసుకున్నారు. సంబంధిత ప్రదేశానికి ఎటువంటి శాఖాపరమైన అనుమతులు లేవని నిర్ధారించడంతో, ఇది అక్రమ త్రవ్వకంగా గుర్తించారు. అనంతరం సర్వే నంబర్లు 44/2, 44/3 లోని ప్రాంతాలలో త్రవ్వకాలు జరిగినట్లు గుర్తించి కొలతలు వేయగా, మొత్తం 19,300 క్యూబిక్ మీటర్ల గ్రావెల్ అక్రమంగా త్రవ్వబడినట్లు తేలింది. ఆ భూమి వంక బరాజు వెంకట సర్వేశ్వరరావు, వంక వరలక్ష్మి, గునమూరి ఆనందలక్ష్మి, వంక సూర్యకుమారి లకు చెందినదని రాఘనపురం గ్రామ రెవెన్యూ అధికారులు తెలిపారు. అక్రమ త్రవ్వకాలకు ఉపయోగించిన టాటా హిటాచి యంత్రాన్ని స్థానిక రెవెన్యూ అధికారుల ఆధ్వర్యంలో రాఘవపురం గ్రామంలో భద్రపరిచారు. అనుమతి లేని ప్రాంతాలలో త్రవ్వకాలు నిర్వహించినట్లయితే సంబంధితులపై గనులు, భూగర్భ శాఖచే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా గనులు-భూగర్భ శాఖ అధికారి హెచ్చరించారు. కేవలం అనుమతి పొందిన గనులలోనే త్రవ్వకాలు, రవాణా నిర్వహించవలసిందిగా సూచించారు. ఈ తనిఖీలో జిల్లా గనులు, భూగర్భ శాఖ అధికారి డీ ఫణి భూషణ్ రెడ్డి, సర్వేయర్ పీ శ్రీనివాస్, రెవెన్యూ సిబ్బంది ఏ శ్రీనివాస్, వీ రామనపురం వీఆర్ఏ కే మురళి పాల్గొన్నారు.


ఏపీలో వెల్నెస్ ట్రాక్ తో గల

# తొలి యోగ పార్క్ ఇదే

- ప్రజలు నివసించే చోటే ఆహ్లాదకర వాతావరణం
- అందులో భాగంగానే సాంకేతికతతో థీమ్ బేస్డ్ పార్క్ లు
- రూ. 50 లక్షలతో యోగ థీమ్ పార్క్ అభివృద్ధి చేశాం
- భవానీ ఛారిటబుల్ ట్రస్టు తరపున షెడ్డు కూడా వేయిస్తాం
- త్వరలో మ్యూజిక్ థీమ్ పార్క్ కూడా ప్రారంభిస్తాం
- 10వ వార్డులో యోగా పార్క్ ప్రారంభిస్తూ సిటీ ఎమ్మెల్యే వాసు వెల్లడి



**రాజమండ్రి (మనసులో మాట), అక్టోబరు 16 :** కూటమి అధికారంలోకి వచ్చాక జనం ఉన్నచోటకే అభివృద్ధి తీసుకెళ్ళి, అన్ని ప్రాంతాల వారికి ఆహ్లాదం కల్గిస్తున్నామని, అందులో భాగంగానే యోగా థీమ్ పార్క్ ప్రారంభించామని రాజమండ్రి సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) అన్నారు. త్వరలో మరో ప్రాంతంలో మ్యూజిక్ థీమ్ పార్క్ ఏర్పాటు ప్రారంభిస్తామని తెలిపారు. స్థానిక 10వ వార్డు, మోడల్ కాలనీలో సుమారు రూ.50 లక్షలతో యోగా థీమ్ తో ఆధునీకరించిన యోగానంద స్వామి పార్కును ఎమ్మెల్సీ సోము వీర్రాజ, కూటమి నాయకులు కాశీ నవీన్ కుమార్, అత్తి సత్యనారాయణ, పిక్కి నాగేంద్ర, బొమ్ముల దత్తు, వై శ్రీను, జామి సత్యనారాయణ, రేలంగి శ్రీదేవి, కమిషనర్ రాహుల్ మీనా తదితరులతో కలిసి గురువారం సాయంత్రం ఎమ్మెల్యే వాసు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సుమారు రూ.40 లక్షలతో యోగ థీమ్ పార్క్ అభివృద్ధి చేశామన్నారు. రాజమండ్రిలో రాబోతున్న థీమ్ బేస్డ్ పార్క్ లో యోగా పార్క్ ఒకటన్నారు. పార్కులు అంటే రాజమండ్రిలో ఒకటి రెండు పార్కులు కాదు రాజమండ్రిలో ఉన్న ప్రతి పార్కు అభివృద్ధి చెందాలని తాము మొదటి నుంచీ చెబుతున్నామని గుర్తు చేశారు. ప్రతి ఒక్కరికీ ఆహ్లాదకర వాతావరణం దక్కాలనే సంకల్పంతో పనిచేస్తున్నామన్నారు. 'కంబాల చెరువు పార్కు అభివృద్ధి చేశాం అందరూ అక్కడికే రండి, రెండు మూడు రోడ్లు వేశాం.. అవి చూడండి' అనే విధానం కాకుండా అన్ని చోట్లా అభివృద్ధి చేస్తున్నామని, ఇది మంచి ప్రభుత్వమని ఆయన వివరించారు. ఎన్నికలకు ముందు "ఆరోగ్య రాజమండ్రిని" నిర్మిస్తామని హామీ ఇచ్చామని ఎమ్మెల్యే వాసు గుర్తుచేస్తూ అందులో భాగంగా పార్కులన్నింటినీ అభివృద్ధి చేస్తూ ముందుకు సాగుతున్నామన్నారు. రాబోయే రెండు మూడు సంవత్సరాల్లో కూడా రాజమండ్రిలోని ప్రతి వార్డులో తీమ్ బేస్డ్ పార్క్ చూస్తారన్నారు. స్పోర్ట్స్, యోగా, మ్యూజిక్ వంటి థీమ్ బేస్డ్ పార్కులను ప్రజల ఆరోగ్యాన్ని, ఆహ్లాదాన్ని దృష్టిలో పెట్టుకుని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. యోగా పార్కులో ఆదిగురు శ్రీ పతంజలి విగ్రహాన్ని ప్రతిష్ఠించి, పతంజలి ధ్యాన మందిరంగా తీర్చిదిద్దామని ఎమ్మెల్యే వాసు తెలిపారు. దాని చుట్టూ వెల్నెస్ ట్రాక్ ఏర్పరచామన్నారు. ప్రధాని మోడీ వెల్నెస్ ట్రాక్ మీద నడవటం ప్రపంచ దేశాలన్నీ చూస్తున్నాయని, అందుకే ఆయన ప్రేరణతో వెల్నెస్ ట్రాక్ ఏర్పాటు చేశామని.. ఇది ఏపీలో ఉన్న ఏకైక వెల్నెస్ ట్రాక్ గల పార్క్ గా ఎమ్మెల్యే వాసు అభివర్ణించారు. యోగా వేదిక కూడా ఏర్పాటుచేశామని తెలిపారు. వాకింగ్ ట్రాక్ కి 40 రకాల ఔషధ మొక్కలతో 12 వేల మొక్కలను ఏర్పాటు చేశామని ఎమ్మెల్యే చెప్పారు. ఇవి తప్పకుండా మన ఆరోగ్యాన్ని పెంపొందిస్తాయన్నారు. విద్యుద్దీకరణ, నీటిపారుదల మొత్తం యాప్ రన్ తో ఏర్పాటు చేశారని, సాంకేతికత ఆధారంగా పార్కులు ఏర్పాటవుతున్నాయని.. ఏపీలో ఎక్కడా కూడా ఈ విధమైన పార్కులు లేవని ఆయన చెప్పారు. ఇటీవల ఎస్ బీఐ కాలనీలో స్పోర్ట్స్ బేస్డ్ గా స్మార్ట్ ఫీచర్ పార్క్ ప్రారంభించినపుడు రాష్ట్ర వ్యాప్తంగా ఎమ్మెల్యేలు, ఎంపీలు ఫోన్ చేసి ఏ విధంగా చేశారో చెబితే తమ ప్రాంతాల్లో కూడా ఈ విధంగా అభివృద్ధి చేసుకుంటామని చెప్పారని ఎమ్మెల్యే వాసు తెలిపారు. పిల్లల ఆట స్థలం, మరుగుదొడ్లు వంటి సౌకర్యాలు కూడా ఉన్నాయన్నారు. వర్షా కాలం ఎండా కాలం తట్టుకునే విధంగా ఒక షెడ్డు వేయించాలని కోరిన మీదట వెల్నెస్ పార్క్ ని మ్యాచ్ చేసే విధంగా భవానీ ఛారిటబుల్ ట్రస్ట్ తరపున ఓ షెడ్డు వేయించి బాధ్యత తీసుకుంటామని ఎమ్మెల్యే వాసు ప్రకటించారు. ఎమ్మెల్సీ సోము వీర్రాజు మాట్లాడుతూ ఆయుర్వేద మొక్కలు, పతంజలి విగ్రహం ఏర్పాటు చేస్తూ యోగా పార్క్ అభివృద్ధి చేయడం అభినందనీయమని అన్నారు. ఇక్కడ మూడు ప్రదక్షిణలు చేసి విగ్రహం ముందు కూర్చుంటే ధ్యానానికి అనుగుణంగా ఉంటుందనే ఆలోచన బాగుందన్నారు. ఈ ఆయుర్వేద మొక్కల వలన షుగర్, ఊపిరితిత్తులు వంటి వ్యాధులను నయం చేయడానికి ఉపయోగపడే మొక్కలు ఎక్కువ వేశారని కొనియాడారు. ఇందుకు ఎమ్మెల్యే శ్రీనివాస్ ని అభినందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# మద్యం సిండికేట్ లో రాజమండ్రి టీడీపీ నగర అధ్యక్షుడు రాంబాబు?!

- సిండికేట్ వ్యవహారానికి సూత్రధారి రాజమండ్రి ఎమ్మెల్యే వాసు
- చిత్తశుద్ధి ఉంటే పార్టీ నుంచి బర్తరఫ్ చేయాలి
- ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన మార్గాని భరత్
- ఆడియో సాక్షిగా అధికార పార్టీ నేతల దందా బట్టబయలు చేసిన మాజీ ఎంపీ మార్గాని భరత్



**రాజమండ్రి (మనసులో మాట), అక్టోబరు 16:** ఒకవైపు నకిలీ మద్యం, మరోవైపు లిక్కర్ సిండికేట్ వ్యవహారాలతో అధికార పార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని భ్రష్టు పట్టిస్తోందని మాజీ ఎంపీ మార్గాని భరత్ మండిపడ్డారు. రాజమండ్రి వైఎస్సార్సీపీ కార్యాలయంలో గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ..రాజమండ్రి ఎమ్మెల్యే వాసు ఆధ్వర్యంలో లిక్కర్ సిండికేట్ బరితెగించి అక్రమాలకు పాల్పడుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజమండ్రి అర్బన్, రూరల్ పరిధిలో ఉన్న 39 మద్యం షాపుల సిండికేట్ కు సంబంధించిన ఆడియో సాక్షిగా అధికార పార్టీ నేతల అక్రమాలను భరత్ బయటపెట్టారు. రేట్లు పెంపుదల, బెల్టు షాపుల ఏర్పాటుతో పాటు ఎక్సైజ్ అధికారుల మామూళ్లు గురించి నిస్సిగ్గుగా చర్చిస్తున్న టీడీపీ రాజమండ్రి పట్టణ అధ్యక్షుడితో పాటు అతని వెనుకున్న ఎమ్మెల్యేను కూడా పార్టీ నుంచి బహిష్కరించాలని భరత్ డిమాండు చేశారు.

**అధికార పార్టీ అక్రమాలకు వేదికగా రాజమండ్రి...**

"తెలుగుదేశం ప్రభుత్వం వచ్చిన తర్వాత రాజమండ్రి అక్రమాలకు వేదికగా మారుతోంది. లేని మద్యం స్కామ్ ని తీసుకొచ్చిన చంద్రబాబు ప్రభుత్వం... వైఎస్సార్ సీపీ ఎంపీ మిథున్ రెడ్డిని అరెస్టు చేసి 71 రోజులు జైల్లో పెట్టింది. రాజమండ్రి ఈవీఎం ఎమ్మెల్యే కనుసన్నల్లో రాజమండ్రి లోనూ, మరో ఎమ్మెల్యే బుచ్చయ్య చౌదరి నియోజకవర్గం రాజమండ్రి రూరల్ లో 39 మద్యం షాపులకు సంబంధించి సిండికేట్ మీటింగ్ కు సిద్దం అయ్యారు. దీనికి సంబంధించి రాజమండ్రి ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు ప్రధాన అనుచరుడు, పట్టణ టీడీపీ అధ్యక్షుడు మజ్జి రాంబాబు ఫోన్ సంభాషణ ద్వారా.. అధికార పార్టీ నేతలు సిగ్గులేని తనం బయటపడిందని భరత్ అన్నారు.

**అక్రమాలకు బాండు పేపర్లు...**

మద్యం రేట్లు పెంచుకోవడం, బెల్టు షాపులు ఏర్పాటు, సిండికేట్ వ్యాపారం ఎలా చేయాలన్న విషయాలతో పాటు ఈ దందాలో ఎక్సైజ్ అధికారులను కూడా ఎలా భాగస్వామ్యం చేయాలని చర్చించుకున్న ఆడియో బయటపడిందన్నారు. దీనికి సంబంధించి రూ.100ల బాండ్ పేపరు మీద సంతకాలు చేద్దామంటూ నిస్సిగ్గుగా ప్రతిపాదనలు సైతం సిద్దం చేసుకుంటున్నారని, ఏపీ ఎక్సైజ్ యాక్ట్ 37 ఏ, 39 బై 1, 2 సెక్షన్ల ప్రకారం వీరిని నాన్ బెయిలబుల్ కేసులు నమోదు చేసి అరెస్టు చేయాలన్నారు. మజ్జి రాంబాబుతో పాటు అతని వెనుక కచ్చితంగా రాజమండ్రి ఎమ్మెల్యే ఉన్నాడని, ఆతనిని కూడా అరెస్టు చేయాలని భరత్ డిమాండు చేశారు. దీంతో పాటు ప్రభుత్వ అధికారులకు లంచాలిద్దామంటూ నేరుగా చెబుతున్నాడు. దీనికి బీ ఎన్ ఎస్ 274, 276 సెక్షన్ల కింద చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు.

**ఎమ్మెల్యే అండతోనే సిండికేట్ మంతనాలు...**

కూటమి పెద్దలు చెప్పేవి శ్రీరంగ నీతులు, చేసేవన్నీ నీచమైన పనులని, సిండికేట్ నిర్వహణకు ఎంత పక్కాగా ప్రణాళిక సిద్ధం చేశారంటే... ఎక్సైజ్ అధికారులు ఎవరిమీద కేసు పెట్టాలో కూడా డ్రా తీసి వీళ్లే నిర్ణయిస్తామని చెబుతున్నారన్నారు. డ్రా లో కేసు వచ్చిన షాపు కేసుకి సంబంధించి కట్టాల్సిన ఫైన్ మాత్రం సిండికేట్ అందరూ భరించేలా ఒప్పందం చేసుకుంటున్నారని, రెండు సార్లు ఒకే షాపు మీద కేసులు వస్తే... ఆ షాపు క్లోజ్ అవుతుంది కాబట్టి వంతుల వారీగా ఏ మద్యం షాపు మీద కేసు నమోదు చేయాలన్నది కూడా సిండికేటే నిర్ణయిస్తుందట అన్నారు. అంటే ఎమ్మెల్యే స్థాయి వ్యక్తి అండ లేకుండా అధికారులను సైతం ప్రభావితం చేయడం వీరికి సాధ్యమా? అని భరత్ ప్రశ్నించారు. జనసేన అధ్యక్షుడు, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ను సూటిగా ప్రశ్నిస్తున్నానని, మీకు చిత్తశుద్ధి ఉంటే మీ పార్టీ రాజమండ్రి సిటీ అధ్యక్షుడు తప్పు చేశాడని ఏ విధంగా అయితే పార్టీ నుంచి బహిష్కరించారో.. అదే విధంగా మీ భాగస్వామి చంద్రబాబు పార్టీకి చెందిన రాజమండ్రి సిటీ అధ్యక్షుడిని కూడా బహిష్కరించాలన్నారు. లేని లిక్కర్ కేసులో మా పార్టీ ఎంపీ మిథున్ రెడ్డిని అరెస్టు చేసి జైల్లో పెట్టారు. ఇవాళ మీ పార్టీ నేతలు బహిరంగంగా దొరికిపోయారు.. దీనికేం సమాధానం చెప్తారు ? అని భరత్ ప్రశ్నించారు. అధికార పార్టీ లిక్కర్ సిండికేట్ కోసం అన్ని అక్రమాలకు గేట్లు బార్లా తెరిచారని, ఇదంతా రాజమండ్రి ఎమ్మెల్యే కనుసన్నల్లోనే జరుగుతోంది.. చంద్రబాబు రాజమండ్రి ఎమ్మెల్యేను బర్తరఫ్ చేయాలన్నారు.

**మద్యం అసలా, నకిలీయా తేల్చాల్సింది ప్రభుత్వమే..**

"రాష్ట్రంలో నకిలీ మద్యం ప్రజల ప్రాణాలను హరిస్తుంది. నకిలీ మద్యం తయారీలో చంద్రబాబుకి సైతం భాగస్వామ్యం ఉంది. లేకపోతే ఇంత విచ్చలవిడిగా వ్యవహరిస్తున్నా కనీస చర్యలు కూడా తీసుకోవడం లేదు. ఇంత పెద్ద ఎత్తున స్కామ్ కు పాల్పడుతున్న వీళ్లందరినీ అండమాన్ లోనై, తీహార్ జైలుకో పంపించాలి. కూటమి నేతలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని భ్రష్టు పట్టిస్తూ... మరలా ప్రతిపక్ష పార్టీపై బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారు. ఒకవైపు నకిలీ మద్యాన్ని ఏరులై పారిస్తూ... మద్యం కొనుగోలు చేసే ముందు ఫోన్ లో స్కాన్ చేసి అది అసలా ? నకిలీయా ? అని టెస్ట్ చేయమంటున్నారు. రూ.100ల చీప్ లిక్కర్ కొనే వారి దగ్గర స్మార్ట్ ఫోన్ ఉంటుందా ? మద్యం షాపుల్లో అమ్మే మందు అసలా, నకిలీయా అని తేల్చాల్సింది ప్రభుత్వం. ప్రభుత్వం ఆ పని చేయకుండా గాడిదలు కాస్తుందా ? వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ హయాంలో ఒక్క బెల్టుషాపు లేదు, 8 గంటల దాటిన తర్వాత షాపులు కచ్చితంగా మూసివేసేలా చర్యలు తీసుకుంటే... టీటీపీ హయాంలోని రాష్ట్రంలో బెల్టు షాపులు ద్వారా మద్యం ఏరులై పారుతుంది" అన్నారు. రాజమండ్రి వేదికగా టీడీపీ నేతల లిక్కర్ సిండికేట్ పై కచ్చితంగా న్యాయ పోరాటం చేస్తాం. పోలీసులకు ఫిర్యాదు చేస్తాం. ఆడియో ఆధారంగా నిందితులను అరెస్టు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని భరత్ డిమాండు చేశారు. సిండికేట్ నిర్వహిస్తున్న అధికార పార్టీ నేతల వ్యవహారంపై పూర్తి స్థాయి దర్యాప్తు చేయడంతో పాటు వారి వెనుక ఉన్న స్థానిక ఎమ్మెల్యేపై కఠిన చర్యలు తీసుకోవాలని భరత్ డిమాండు చేశారు.

# ఒత్తిడి లేని ఆహ్లాదకరమైన జీవనానికి యోగా ఉపయుక్తం!

- నన్నయ యూనివర్సిటీ ప్రిన్సిపాల్ కే సుబ్బారావు
- ప్రభుత్వ ట్రైనింగ్ కాలేజ్ లో ఇంటర్ యూనివర్సిటీ యోగా సెలెక్షన్స్




**రాజమండ్రి (మనసులో మాట), అక్టోబరు 16:** యోగా వల్ల మానసిక ప్రశాంతత ఏర్పడుతుందని, తద్వారా ఆరోగ్యం మెరుగవుతుందని.. ఒత్తిడి లేని ఆహ్లాదకరమైన జీవనానికి యోగా ఎంతో ఉపయోగమని నన్నయ యూనివర్సిటీ ప్రిన్సిపాల్ కే సుబ్బారావు అన్నారు. స్థానిక శ్రీ గరిమెళ్ళ సత్యనారాయణ ప్రభుత్వ అత్యున్నత విద్యాధ్యాయన సంస్థలో ఆదికవి నన్నయ్య విశ్వ విద్యాలయ పరిధిలో గల డిగ్రీ , బీఎడ్ కళాశాలల నుండి మహిళా విద్యార్థులకు యోగా పోటీలు నిర్వహించబడ్డాయి. ట్రైనింగ్ కాలేజీ ప్రిన్సిపాల్ కే బ్రహ్మాచారి మాట్లాడుతూ.. విద్యార్థులు యోగా సాధన చేయటం ద్వారా దారణశక్తి మెరుగవుతుందన్నారు. ఇటువంటి పోటీల్లో పాల్గొనడం వల్ల రానున్న రోజుల్లో వివిధ పోటీ పరీక్షలు ఎదుర్కొనే ఆత్మస్థైర్యం లభిస్తుంది అన్నారు. ఈ పోటీల్లో నన్నయ యూనివర్సిటీ పరిధిలోని వివిధ కళాశాలల నుండి మహిళా విద్యార్థినులు పాల్గొన్నారు. మొత్తం 25 మందిలో 8 మంది జాతీయ స్థాయి యోగా పోటీలకు ఎంపికయ్యారు. నవంబరు 24 నుండి 28 వరకు బెంగుళూరులో జాతీయ స్థాయి యోగా పోటీలు జరుగుతాయని ఆర్గనైజింగ్ సెక్రటరీ కే సోనియా తెలిపారు. ఈ కార్యక్రమంలో సెలక్షన్ కమిటీ సభ్యులు డాక్టర్ ఎంఎస్ఎన్ మూర్తి, డాక్టర్ బీ రామ్ గోపాల్, బాల సత్యనారాయణ పాల్గొన్నారు.

# మున్సిపల్ కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించిన పి రాజు..



**పిఠాపురం, (మనసులో మాట) అక్టోబరు-16..** పిఠాపురం మున్సిపల్ కమిషనర్ గా పి రాజుకు పూర్తి అదనపు బాధ్యతలు అప్పగిస్తూ మున్సిపల్ అడ్మినిస్ట్రేటివ్ డైరెక్టర్ పి వసంత్ కుమార్ బుధవారం ఉత్తర్వులు విడుదల చేశారు, పిఠాపురం మున్సిపాలిటీ లో కమిషనర్ గా విధులు నిర్వహిస్తున్న నామ కనకారావు దీర్ఘకాలిక సెలవు తీసుకోవడంతో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గా విధులు నిర్వహిస్తున్న పి రాజు కి ఉన్నతాధికారులు కమిషనర్ గా అదనపు బాధ్యతలు అప్పగించారు, కమిషనర్ గా గురువారం రాజు విధులలో చేరారు, ఈ సందర్భంగా కమిషనర్ రాజు మాట్లాడుతూ పట్టణ సర్వతోముఖాభివృద్ధికి కృషి చేస్తానని పారిశుద్ధ్య నిర్వహణ, పన్నులు వసూలు రోడ్లు డ్రైనేజీల నిర్మాణానికి కృషి చేస్తానని తెలిపారు.



# వైసిపి నేత కుటుంబాన్ని పరామర్శించిన వైయస్ విజయమ్మ

**ఏలూరు జిల్లా, అక్టోబర్ 16 (మనసులో మాట)...** కామవరపుకోట మండలం వైయస్సార్ పార్టీ సీనియర్ నాయకులు ఇటీవల కాలంలో అనారోగ్య కారణంగా మేడవరపు అశోక్ బాబు మృతి చెందారు. ఈ సందర్భంగా కుటుంబాన్ని వైయస్ విజయమ్మ గురువారం పరామర్శించారు. అశోక్ బాబు తల్లి వరాలమ్మ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్సీ జగనన్న ప్రోగ్రాం కోఆర్డినేటర్ తలశిల రఘురాం,ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



## ఉదయ్ పూర్ పర్యాటక పర్యటన సక్సెస్ కావడంపై మంత్రి కందుల దుర్గేష్ హర్షం

- ఏపీకి త్వరలో కొత్త పర్యాటక ప్రాజెక్టులు రానున్నాయన్న మంత్రి దుర్గేష్
- కర్నూల్ లో మంత్రి కందుల దుర్గేష్ కు ఘన స్వాగతం పలికిన ఎమ్మెల్సీ బీటీ నాయుడు, తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, కర్నూలు జనసేన పార్టీ నాయకులు
- జీఎస్టీ 2.0 సంస్కరణల ఉత్సవ్ లో పాల్గొన్న మంత్రి దుర్గేష్



**నిడదవోలు (మనసులో మాట) అక్టోబర్16..** ఉదయ్ పూర్ పర్యాటక పర్యటన సక్సెస్ కావడంపై మంత్రి కందుల దుర్గేష్ ఆనందం వ్యక్తం చేశారు. త్వరలోనే ఏపీకి కొత్త పర్యాటక ప్రాజెక్టులు రానున్నాయని స్పష్టం చేసారు. రానున్న రోజుల్లో కేంద్ర ప్రభుత్వ సహకారం, సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ల నేతృత్వంలో ఏపీలో మరింత పర్యాటక అభివృద్ధి జరగనుందని పేర్కొన్నారు. కర్నూల్ జిల్లాలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పర్యటనలో భాగంగా రాజస్థాన్ లోని ఉదయ్ పూర్ నుండి హైదరాబాద్ మీదుగా కర్నూలుకు విచ్చేసిన మంత్రి కందుల దుర్గేష్ కు స్థానిక హెూటల్ కె ఫార్చ్యూన్ లో ఎమ్మెల్సీ బీటీ నాయుడు, తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, కర్నూలు జనసేన పార్టీ నాయకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం ప్రధాని నరేంద్ర మోదీ జీఎస్టీ 2.0 సంస్కరణల ఉత్సవ్, వివిధ అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవం, శంకుస్థాపనలు చేయగా ఆ కార్యక్రమంలో మంత్రి దుర్గేష్ పాల్గొన్నారు. అదే విధంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రసంగించిన సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ బహిరంగ సభలో పాల్గొన్నారు. కేంద్ర ప్రభుత్వ సహకారం, విజనరీ లీడర్ సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ల నేతృత్వంలో రాష్ట్రం ప్రగతి పథంలో దూసుకెళ్తుందని ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ అన్నారు.

# కార్తీక మాసం..ఘాట్ల వద్ద పటిష్ఠమైన చర్యలు చేపట్టండి..

-ఆర్డీఓ ఆర్ కృష్ణనాయక్



**రాజమండ్రి (మనసులో మాట), అక్టోబరు 16:** కార్తీక మాసం పుణ్య స్నానాలు ప్రారంభం కానున్న దృష్ట్యా రాజమండ్రి డివిజన్ పరిధిలోని అన్ని ఘాట్లలో భక్తుల సౌకర్యాలు, సురక్షతలను పరిశీలించడానికి జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి ఆదేశాల మేరకు సమన్వయ శాఖల అధికారులతో క్షేత్ర స్థాయి పరిశీలన నిర్వహించినట్టు ఆర్డీఓ ఆర్ కృష్ణ నాయక్ తెలిపారు. గురువారం నగరంలోని, రూరల్ పరిధిలోని పలు ఘాట్లను ఆర్డీవో సందర్శించారు. ఈ సందర్భంగా ఆర్డీఓ ఆర్ కృష్ణ నాయక్ మాట్లాడుతూ భక్తులు సురక్షితంగా, క్రమపద్ధతిలో స్నానాలు చేయగలిగేలా, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకి సూచనలు చేశామన్నారు. భక్తులు అధికారులు సూచనలు, హెచ్చరికలు మేరకు తగిన రీతిలో సహకరించాలని కోరారు. మత్స్య శాఖ ఆధ్వర్యంలో గజ ఈతగాళ్లు, బోట్ల ఏర్పాటు చేశామన్నారు. భక్తుల సురక్షతకై ఘాట్ల వద్ద తగిన చర్యలు తీసుకోవడం జరిగిందని, ఆర్ఎంసీ- పంచాయతీ సిబ్బంది ఆధ్వర్యంలో వ్యర్థాల శుభ్రత, దుస్తులు మార్చుకునే గదులు, మరుగుదొడ్ల సౌకర్యాలు కల్పిస్తున్నట్టు తెలిపారు.

అన్ని ఘాట్లలో ఎప్పటికప్పుడు పరిశీలన, పర్యవేక్షణ ఉంటుందన్నారు. భక్తుల సౌకర్యాలను దృష్టిలో ఉంచుకుని, పుణ్య స్నానాలు సురక్షితంగా, క్రమ పద్ధతిలో, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు లేకుండా కొనసాగించగలిగేలా అన్ని ఏర్పాట్లు చేపడుతున్నామన్నారు. స్నానాలు ఆచరించే క్రమంలో అనుమతించిన ఘాట్ల వద్దే స్నానాలు చేయాలని ఆర్డీఓ కృష్ణ నాయక్ తెలిపారు.



## వందనం.. అభివందనం

దిల్లీ: భారత క్రికెట్ అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్న సిరీస్ కోసం టీమ్ఇండియా ఆస్ట్రేలియాకు బయల్దేరింది. అంతర్జాతీయ క్రికెట్లో టీ20లు, టెస్టులకు గుడ్బై చెప్పేసి, వన్డేలకు మాత్రమే పరిమితమైన విరాట్ కోహ్లి, రోహిత్ శర్మ.. ఆదివారం ఆస్ట్రేలియాతో ఆరంభమయ్యే మూడు మ్యాచ్ల సిరీస్లో బరిలోకి దిగనున్న సంగతి తెలిసిందే. ఇందుకోసం రో-కో జట్టుతో కలిశారు. వీళ్లిద్దరితో పాటు కొత్త వన్డే కెప్టెన్ శుభ్మన్ గిల్, ఓపెనర్ యశస్వి జైస్వాల్.. ఆల్రౌండర్లు నితీశ్కుమార్ రెడ్డి, వాషింగ్టన్ సుందర్.. పేసర్లు అర్ష్దీప్ సింగ్, ప్రసిద్ధ్ కృష్ణ దిల్లీ విమానాశ్రయం నుంచి బుధవారం ఉదయం ఆస్ట్రేలియాకు బయల్దేరారు. కోచ్ గౌతమ్ గంభీర్, ఇతర జట్టు సభ్యులు సాయంత్రం మరో బృందంగా విమానం ఎక్కారు. దిల్లీలో విమానాశ్రయానికి బయల్దేరే ముందు తన సహచరులను కలుసుకున్న సందర్భంగా రోహిత్ శర్మ స్పందించిన తీరు అభిమానుల దృష్టిని ఆకర్షించింది.తన కంటే ముందు బస్సు ఎక్కి కూర్చున్న కోహ్లిని చూసిన రోహిత్.. అతడికి తలవంచి నమస్కారం పెట్టాడు. అందుకు కోహ్లి నవ్వుతూ స్పందించాడు. అంతకంటే ముందు తన నుంచి కొత్తగా వన్డే పగ్గాలు అందుకున్న శుభ్మన్ పలకరించినపుడు.. రోహిత్ అతణ్ని దగ్గరికి తీసుకుని, కౌగిలించుకున్నాడు. బస్సు దిగి విమానాశ్రయంలోకి వెళ్తుండగా రోహిత్, కోహ్లిలను చూసేందుకు విమానాశ్రయంలో అభిమానులు పెద్ద ఎత్తున బారులు తీరారు. రో-కో వారికి అభివాదం చేస్తూ, ఆటోగ్రాఫ్లు ఇస్తూ లోపలికి వెళ్లారు.



## దక్షిణాఫ్రికా జైత్రయాత్రకు బ్రేక్



లాహోర్: వరుసగా పది టెస్టుల్లో విజయాలతో జోరుమీదున్న దక్షిణాఫ్రికాకు పాకిస్థాన్ చెక్ పెట్టింది. సొంతగడ్డపై రెండు టెస్టుల సిరీస్ తొలి మ్యాచ్లో పాక్ 93 పరుగుల తేడాతో విజయం సాధించింది. రసవత్తరంగా సాగిన తొలి టెస్టులో 277 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన దక్షిణాఫ్రికా.. షహీన్ అఫ్రిది (4/33), నోమన్ అలీ (4/79), సాజిద్ ఖాన్ (2/38)ల ధాటికి 183 పరుగులకే ఆలౌటైంది. ఓవర్నైట్ స్కోరు 51/2తో నాలుగో రోజు, బుధవారం రెండో ఇన్నింగ్స్ను కొనసాగించిన సఫారీ జట్టుకు ఆరంభంలోనే గట్టి ఎదురు దెబ్బలు తగిలాయి. తొలి ఇన్నింగ్స్ సెంచరీ హీరో టోనీ డి జోర్జి (16) ముందు రోజు స్కోరుకు ఒక్క పరుగూ జోడించకుండానే షహీన్ బౌలింగ్లో వికెట్ల ముందు దొరికిపోయాడు. ట్రిస్టన్ స్టబ్స్ (2) ఇలా వచ్చి అలా వెళ్లిపోవడంతో దక్షిణాఫ్రికా 55/4తో నిలిచింది. ఈ దశలో రికిల్టన్ (45)తో కలిసి డెవాల్డ్ బ్రెవిస్ (54) పోరాడాడు. 128/4తో సఫారీ జట్టు పోటీలోకి వచ్చింది. కానీ బ్రెవిస్ను నోమన్, రికిల్టన్ను సాజిద్ స్వల్ప వ్యవధిలో ఔట్ చేయడంతో సఫారీ జట్టుకు దారులు మూసుకుపోయాయి. అయిదో వికెట్ పడ్డాక ఇంకో 19 ఓవర్లకే ఆ జట్టు ఇన్నింగ్స్ ముగిసింది. తొలి ఇన్నింగ్స్లో పాక్ 378 పరుగులు చేయగా.. దక్షిణాఫ్రికా 269కి ఆలౌటైంది. రెండో ఇన్నింగ్స్లో పాక్ 167 పరుగులకే కుప్పకూలింది. రెండు ఇన్నింగ్స్ల్లో కలిపి 10 వికెట్లు తీసిన నోమన్ అలీ 'మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్'గా ఎంపికయ్యాడు. సిరీస్లో చివరిదైన రెండో టెస్టు సోమవారం మొదలవుతుంది.



### ఐసీసీ ప్లేయర్ ఆఫ్ ది మంత్గా

## టీమ్ఇండియా బ్యాటర్లు

: టీమ్ఇండియా యువ బ్యాటర్ అభిషేక్ శర్మ కు ఐసీసీ అవార్డు లభించింది. ఇతను సెప్టెంబరు నెలకుగాను ఐసీసీ ప్లేయర్ ఆఫ్ ది మంత్గా ఎంపికయ్యాడు. కుల్దీప్ యాదవ్, బ్రియాన్ బెన్నెట్ (జింబాబ్వే)ను వెనక్కినెట్టి ఈ అవార్డు దక్కించుకున్నాడు. 25 ఏళ్ల అభిషేక్ కొంతకాలంగా టీ20 క్రికెట్లో పరుగుల వరద పారిస్తున్నాడు. గత నెలలో జరిగిన ఆసియా కప్లోనూ చెలరేగిపోయాడు. ఏడు మ్యాచ్ల్లో 314 రన్స్ చేసి ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్గా నిలిచాడు. ఈ కుర్రాడు ప్రస్తుతం టీ20 బ్యాటింగ్ ర్యాంకింగ్స్లో అగ్రస్థానంలో ఉన్న సంగతి తెలిసిందే.'ఈ ఐసీసీ అవార్డు గెలుచుకోవడం చాలా బాగుంది. కీలక మ్యాచ్ల్లో పరుగులు రాబట్టి జట్టు విజయం సాధించడానికి సహాయపడిన సందర్భంగా ఈ అవార్డు దక్కినందుకు సంతోషంగా ఉన్నా. అత్యంత క్లిష్ట పరిస్థితుల ఎదురైనా విజయాలను సాధించగల జట్టులో భాగం కావడం నాకు గర్వంగా ఉంది. ఇటీవల టీ20ల్లో టీమ్ఇండియా ట్రాక్ రికార్డ్ మా అత్యుత్తమ జట్టు సంస్కృతి, పాజిటివ్ మైండ్సెట్ను ప్రతిబింబిస్తుంది. నాకు మార్గనిర్దేశం చేస్తున్న జట్టు యాజమాన్యానికి, మద్దతుగా నిలుస్తున్న నా సహచరులందరికీ కృతజ్ఞతలు తెలుపుతున్నాను. ఈ అవార్డుకు నన్ను ఎంపిక చేసిన ప్యానెల్కు కూడా కృతజ్ఞతలు తెలియజేస్తున్నా'నని అభిషేక్ పేర్కొన్నాడమ హిళల విభాగంలో మంధానమ హిళల విభాగంలోనూ భారత క్రికెటర్కే ప్లేయర్ ఆఫ్ ది మంత్ అవార్డు దక్కింది. వైస్ కెప్టెన్ స్మృతి మంధాన దీనిని గెల్చుకుం ది. సిద్రా అమీన్ (పాకిస్థాన్), తజ్మిన్ బ్రిట్స్ (సౌతాఫ్రికా)లను వెనక్కినెట్టి మంధాన ప్లేయర్ ఆఫ్ ది మంత్గా నిలిచింది. వన్డే ప్రపంచ కప్నకు ముందు ఆస్ట్రేలియాతో జరిగిన మూడు వన్డేల సిరీస్లో మంధాన విశ్వరూపం ప్రదర్శించింది. మూడు మ్యాచ్ల్లో కలిపి 300 పరుగులు చేసింది.

### ఆస్ట్రేలియాతో తొలి వన్డే.. అరుదైన

## ఘనత అందుకోనున్న రోహిత్ శర్మ

ఆస్ట్రేలియాతో వైట్ బాల్ సిరీస్లో తలపడేందుకు టీమ్ఇండియా సిద్ధమవుతోంది. కంగారులతో అక్టోబర్ 19 నుంచి మూడు వన్డే సిరీస్లు, ఇదేనెల 29 నుంచి ఐదు టీ20లు ఆడనుంది. ఇప్పటికే వన్డే జట్టు ఆస్ట్రేలియాకు చేరుకుంది. పెర్త్లో తొలి వన్డే జరగనుంది. ఈ మ్యాచ్లో భారత స్టార్ బ్యాటర్ రోహిత్ శర్మ అరుదైన ఘనత అందుకోనున్నాడు. హిట్మ్యాన్కు అంతర్జాతీయ కెరీర్లో ఇది 500వ మ్యాచ్. ఇప్పటివరకు భారత్ తరఫున నలుగురు మాత్రమే ఈ ఫీట్ సాధించారు. సచిన్ తెందూల్కర్ (664), విరాట్ కోహ్లి (550, ఎంఎస్ ధోనీ (535), రాహుల్ ద్రవిడ్ (504) ఐదు వందలకు పైగా మ్యాచ్లు ఆడారు. తాజాగా ఈ జాబితాలో రోహిత్ చేరబోతున్నాడు. ఇప్పటివరకు ఇతను 67 టెస్టులు, 273 వన్డేలు, 159 టీ20లు ఆడాడఆస్ట్రేలియా, భారత్ వన్డే సిరీస్ షెడ్యూల్.. తొలి వన్డే.. అక్టోబర్ 19 (పెర్త్ రెండో వన్డే.. అక్టోబర్ 23 (అడిలైడ్ మూడో వన్డే.. అక్టోబర్ 25 (సిడ్నీ వన్డే మ్యాచ్లన్నీ భారత కాలమానం ప్రకారం ఉదయం 9 గంటలకు మొదలవుతాయి.ఆసీస్తో వన్డేలకు భారత జట్టు: శుభ్మన్ గిల్ (కెప్టెన్), రోహిత్ శర్మ, విరాట్ కోహ్లి, శ్రేయస్ అయ్యర్ (వైస్ కెప్టెన్), అక్షర్ పటేల్, కేఎల్ రాహుల్, నితీశ్ కుమార్ రెడ్డి, వాషింగ్టన్ సుందర్, కుల్దీప్ యాదవ్, హర్షిత్ రాణా, సిరాజ్, అర్ష్దీప్, ప్రసిద్ధ్ కృష్ణ, ధ్రువ్ జురెల్ (వికెట్ కీపర్), యశస్వి జైస్వాల్.

### విదేశీ లీగ్ల్లో ఎక్కువ మంది భారత

## ఆటగాళ్లు ఆడేందుకు అనుమతించాలి: రవిశాస్త్రి



: విదేశీ లీగ్లలో ఎక్కువ మంది భారత ఆటగాళ్లు పాల్గొనడానికి అనుమతించాలని టీమ్ఇండియా మాజీ కోచ్ రవిశాస్త్రి సూచించాడు. విదేశాలలో అంతర్జాతీయ స్టార్ క్రికెటర్లతో కలిసి ఆడటం వల్ల యువ ఆటగాళ్లు ఎన్నో విషయాలు నేర్చుకుంటారని తెలిపాడు. ప్రస్తుతం క్రికెట్ ఆడుతున్న, రిటైర్మెంట్ ప్రకటించని భారత ఆటగాళ్లు విదేశీ టీ20 లీగ్లలో పాల్గొనకుండా బీసీసీఐ నిషేధం విధించింది. దేశవాళీ, అంతర్జాతీయ క్రికెట్లోని అన్ని ఫార్మాట్లకు రిటైర్మెంట్ ప్రకటించి బోర్డు నుంచి నిరభ్యంతర పత్రం పొందిన వారికి మాత్రమే విదేశీ లీగ్ల్లో ఆడేందుకు అనుమతిస్తోంది. మాజీ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ బిగ్బాష్ లీగ్లో ఆడేందుకు ఇటీవల గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. డిసెంబర్లో ప్రారంభంకానున్న బిగ్బాష్ లీగ్లో అశ్విన్ సిడ్నీ థండర్ జట్టుకు ప్రాతినిధ్యం వహించనున్నాడు. ఆ లీగ్లో పాల్గొననున్న మొదటి హై ప్రొఫైల్ భారత క్రికెటర్ అశ్వినే కావడం విశేషం.ఈ నేపథ్యంలో ప్రస్తుతమున్న నిబంధనను తొలగించాలని బీసీసీఐకి రవిశాస్త్రి సూచించాడు. 'భారత్ చాలా పెద్ద దేశం. ఇంత పెద్ద దేశంలో అందరికీ ఆడే అవకాశం లభించదు. అందరూ దీన్ని సాధించలేరు. కాబట్టి టెస్టు జట్టులో స్థానం దక్కని, లెవల్ సి లేదా లెవల్ డి కాంట్రాక్టు పొందని వారిని విదేశీ లీగ్ల్లో ఆడకుండా ఎందుకు అడ్డుకోవాలి? అక్కడ ఆడిన అనుభవం భారత్లో సహాయపడుతుంది. ఐపీఎల్ వల్ల చాలా మంది యువ ప్లేయర్లకు అగ్రశ్రేణి ఆటగాళ్లతో కలిసి ఆడే ఛాన్స్ దక్కింది. మన క్రికెటర్లు విదేశీ లీగ్ల్లో ఆడటం ద్వారా ఒత్తిడిని ఎలా హ్యాండిల్ చేయాలో నేర్చుకుంటారు. కోచింగ్ స్టాఫ్లో ఉండే రికీ పాంటింగ్, స్టీఫెన్ ఫ్లెమింగ్ వంటి దిగ్గజాలతో డ్రెస్సింగ్ రూమ్ను పంచుకునే అవకాశం లభిస్తుంది. అంతర్జాతీయ స్థాయిలోని స్టార్ ఆటగాళ్లతో పరిచయాలు ఏర్పడతాయి. ఇది ఒక విద్య. నా వరకైతే విదేశాలకు వెళ్లి నేర్చుకోవడం కంటే మెరుగైన విద్య మరొకటి లేదు. ఆ అనుభవం క్రికెట్ పరంగానే కాదు, విభిన్న సంస్కృతులు, పద్ధతులను అర్థం చేసుకోవడానికి ఉపయోగపడుతుంది. చాలా విషయాలు తెలుసుకోవచ్చు' అని రవిశాస్త్రి వివరించాడు.





## కోహ్లి 2027 వరల్డ్ కప్‌లో ఆడటం పక్కా.. లండన్‌లోనూ ప్రాక్టీస్: డీకే

స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లి 2027 వన్డే ప్రపంచ కప్ ప్రణాళికల గురించి మాజీ వికెట్కీపర్ దినేశ్ కార్తిక్ పెద్ద హింట్ ఇచ్చాడు. విరాట్ ఇప్పటికే టెస్టులు, అంతర్జాతీయ టీ20లకు వీడ్కోలు పలికి వన్డేల్లో మాత్రమే కొనసాగుతున్న విషయం తెలిసిందే. ఆదివారం (అక్టోబర్ 19) నుంచి ఆస్ట్రేలియాతో జరగనున్న మూడు వన్డేల సిరీస్లో కోహ్లి ఆడనున్నాడు. ఈ సిరీస్లో రాణిస్తేనే కోహ్లికి మరిన్ని అవకాశాలు ఇస్తారని, అతని వన్డే కెరీర్ ముగిసినట్లేనని క్రికెట్ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఈనేపథ్యంలో దినేశ్ కార్తిక్.. కోహ్లి 2027 ప్రపంచకప్ ప్రణాళికల గురించి వెల్లడించాడు. 'కోహ్లి ప్రపంచకప్ ఆడటానికి ఆసక్తిగా ఉన్నాడు. మ్యాచ్లు లేని సమయంలో సుదీర్ఘ విరామం దొరికినప్పుడు లండన్లోనూ శిక్షణ పొందుతున్నాడు. అతను వారానికి 2-3 సెషన్ల పాటు ప్రాక్టీస్ చేస్తున్నాడని కూడా నాకు తెలుసు. దీన్నిబట్టి కోహ్లి ఈ ప్రపంచ కప్ ఆడాలని కోరుకుంటున్నట్లు అర్థమవుతోంది. నా అభిప్రాయం ప్రకారం.. విరాట్ జట్టుకు ఎంతో బలం. అతను టీమ్లో ఉంటే టెన్షన్ ఉండదు.

ఎందుకంటే ఒత్తిడిలో ఏం చేయాలో, ఎలా ఆడాలో అతనికి తెలుసు. ఎన్నోసార్లు ఇలాంటి పరిస్థితులను ఎదుర్కొని రాణించాడు. ఈసారి కూడా కోహ్లి ప్రపంచకప్లో ఆడి కీలక పాత్ర పోషిస్తాడని నమ్మకంగా ఉన్నా'నని డీకే పేర్కొన్నాడు. కోహ్లి చాలాకాలంగా కుటుంబంతో కలిసి లండన్లో నివసిస్తున్న సంగతి తెలిసిందే. ఐపీఎల్, టీమ్ఇండియా మ్యాచ్లు ఉన్నప్పుడు స్వదేశానికి వస్తున్నాడుఆసీస్తో వన్డే సిరీస్లో ఆడనున్న రోహిత్ శర్మ (%=శీష్ట్రఫ్ రాష్ట్రుతీఝు%) గురించి కూడా దినేశ్ కార్తిక్ స్పందించాడు. హిట్మ్యాన్ చాలా ఫ్రెష్గా, ఫిట్గా కనిపిస్తున్నాడని చెప్పాడు. '2023 ప్రపంచకప్ ఫైనల్లో ఓడిపోయిన క్షణం నుంచి ప్రపంచ కప్ గెలిచే జట్టుకు కెప్టెన్ కావాలనేది అతని కల అని నేను అనుకుంటున్నాను. 2024 టీ20 వరల్డ్ కప్తో దానిని సాధించాడు. అతనిలో ఆ ఫైర్ ఇంకా ఉంది. ఇప్పుడు వన్డే ప్రపంచకప్ గెలవాలని కోరుకుంటున్నాడు' అని మాజీ వికెట్ కీపర్ తెలిపాడు.

## కామన్వెల్త్ గేమ్స్ మనదగ్గరే



దిల్లీ:భారత క్రీడాభిమానులకు పండగే. రెండు దశాబ్దాల తర్వాత మళ్లీ మన దేశం ప్రపంచ క్రీడా సంబరం కామన్వెల్త్ క్రీడలకు ఆతిథ్యమివ్వనుంది. 2030 క్రీడలను అహ్మదాబాద్లో నిర్వహించాలని కామన్వెల్త్ స్పోర్ట్ ఎగ్జిక్యూటివ్ బోర్డు సిఫారసు చేసింది. నవంబరు 26న జరిగే సర్వసభ్య సమావేశంలో ఆతిథ్య హక్కులపై లాంఛనంగా తుది నిర్ణయం తీసుకుంటారు. కామన్వెల్త్ స్పోర్ట్ను గతంలో కామన్వెల్త్ క్రీడల సమాఖ్య అని పిలిచేవాళ్లు. 2036 ఒలింపిక్స్కు ఆతిథ్యమివ్వాలని భారత్ కోరుకుంటున్న నేపథ్యంలో.. కామన్వెల్త్ గేమ్స్ క్రీడల ఆతిథ్య హక్కుల దక్కడం కీలక పరిణామమే. ఈ క్రీడలకు 2030లో వందేళ్లు పూర్తి కానుండడం విశేషం. భారత్ గతంలో 2010లో దిల్లీలో ఈ గేమ్స్కు ఆతిథ్యమిచ్చిందిఅబుజా నుంచి పోటీ: 2030 కామన్వెల్త్ క్రీడల హక్కుల కోసం నైజీరియా నగరం అబుజా నుంచి పోటీ ఎదురైంది. కానీ ఎగ్జిక్యూటివ్ బోర్డు అహ్మదాబాద్ వైపే మొగ్గుచూపింది. "2030 శతాబ్ది కామన్వెల్త్ క్రీడలకు ఆతిథ్య నగరంగా భారత్లోని అహ్మదాబాద్ను ప్రతిపాదిస్తామని కామన్వెల్త్ స్పోర్ట్ ఎగ్జిక్యూటివ్ బోర్డు ధ్రువీకరించింది.



## హీరోయిన్ కి ఆ గౌరవం ఎప్పటికీ దక్కదు..

ఈ నేపథ్యంలోనే తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న రాధిక ఆప్టే హీరోలను ఎలివేట్ చేస్తూ.. హీరోయిన్లను తక్కువ చేసి చూపించే వారిపై మండిపడింది.సినిమా ఇండస్ట్రీ మొదలైనప్పటి నుండి హీరోకి ప్రాధాన్యత ఉన్న పాత్రలు రాయడం తప్ప.. హీరోయిన్ కి ప్రాధాన్యత ఉండే పాత్రలు రాయడం చాలా తక్కువ.. దశాబ్దాలుగా ఇదే రిపీట్ అవుతోందే తప్ప ఒక్క సినిమాలో కూడా హీరోయిన్ ని ఎక్కువ చేసి హీరోని తక్కువగా చూపించే సినిమాలు రావడం లేదు. అయితే ఇండస్ట్రీలో జరిగే ఇలాంటి విషయాలను ఎత్తి చూపుతూ ఎప్పటికప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతూ ఉంటుంది హీరోయిన్ రాధిక ఆప్టే. హిందీ,తమిళ,తెలుగు భాషలో హీరోయిన్ గా రాణించిన రాధిక ఆప్టే హీరోయిన్ల పట్ల జరిగే అన్యాయాన్ని వివక్షతను ఎప్పటికప్పుడు ప్రశ్నిస్తూ ఉంటుంది. ఈ నేపథ్యంలోనే తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న రాధిక ఆప్టే హీరోలను ఎలివేట్ చేస్తూ.. హీరోయిన్లను తక్కువ చేసి చూపించే వారిపై మండిపడిందితాజాగా ఓ ఇంటర్వ్యూలో రాధిక ఆప్టే మాట్లాడుతూ.. "సినిమా కథలు ఎక్కువగా హీరో చుట్టూనే తిరుగుతూ ఉంటాయి. హీరోయిన్లను కేవలం గ్లామర్ డాల్ గా చూపించడం వరకు మాత్రమే పరిమితం చేస్తారు. ఎప్పుడైనా సరే హీరోయిన్ హీరో వెనకాల ఉండేలా.. హీరోని కాపాడండి అని అడిగేలాంటి పాత్రల్లోనే చూపిస్తారు. హీరో ముందు ఉంటే హీరోయిన్ వెనకాల లేదా పక్కన నిల్చోవాలి అంతే.. హీరోయిన్ పాత్ర హీరోకి మద్దతు ఇవ్వడం వరకు మాత్రమే ఉంటుంది. ఆ సినిమాలో ఉండే సన్నివేశాలు అన్నీ కూడా హీరోని బలంగా చూపించడం కోసం మాత్రమే రాస్తారు తప్ప మహిళలను ఏ ఒక్క సన్నివేశంలో కూడా హైలెట్ చేసి చూపించరు. హీరోయిన్లు కేవలం గ్లామర్ పాత్రలకు మాత్రమే సెట్ అవుతారని అనుకుంటారు.. హీరోయిన్లను ఏ విధంగా వాడుకోవాలో కూడా తెలియడం లేదు. కేవలం గ్లామర్ బొమ్మలనే అనుకుంటున్నారు. అందుకే హీరోల లాంటి గౌరవం హీరోయిన్లకు ఎప్పటికీ దక్కదు" అంటూ సంచలన వ్యాఖ్యలు చేసింది రాధిక ఆప్టేఅయితే రాధిక ఆప్టే చేసిన ఈ వ్యాఖ్యల్లో 100% నిజం ఉందిఎందుకంటే ఏ సినిమా చూసినా కూడా అందులో హీరోని ఎలివేట్ చేస్తూ హీరోయిజాన్ని చూపిస్తారు తప్ప హీరోయిన్ ని ఎవరు కూడా పట్టించుకోరు. కేవలం ఐటమ్ సాంగ్ లకు లేదా రొమాన్స్ చేసే పాత్రలకు మాత్రమే వారిని తీసుకుంటారు. మిగతా కథ మొత్తం హీరో చుట్టూనే తిరుగుతుంది.అందుకే రాధిక ఆప్టే ఇలాంటి కామెంట్స్ చేసింది.అయితే హీరోయిన్లను పెట్టి కూడా పవర్ ఫుల్ సినిమాలు తీయవచ్చని ప్రతిసారి ఈ అంశాన్ని ఎత్తి చూపుతుంది రాధిక ఆప్టేఅటు రాధిక ఆప్టేతో పాటు చాలామంది హీరోయిన్లు ఇండస్ట్రీలో ఉండే పురుషాధిక్యత గురించి ఎత్తిచూపుతూ ఉంటారు. కానీ దర్శకులు మాత్రం హీరోలను ఎలివేట్ చేయడం తప్ప హీరోయిన్లను పట్టించుకోరు. ఇక రాధిక ఆప్టే అనుభవంతోనే ఇలాంటి వ్యాఖ్యలు చేసింది. ఎందుకంటే ఈ హీరోయిన్ నటించిన ఏ సినిమాలో కూడా ఈమెకు అంత స్కోప్ ఇవ్వలేదు. అందుకే నిరాశతో ఈ కామెంట్లు చేసినట్టు అర్థమవుతుందిఎప్పుడు వివాదాస్పద వ్యాఖ్యలు చేస్తూ కాంట్రవర్సీ బ్యూటీ గా నిలిచిన రాధిక ఆప్టే కేవలం హీరోయిన్లకు ప్రాధాన్యత ఉన్న పాత్రలు ఇవ్వడం గురించే కాదు క్యాస్టింగ్ కౌచ్ గురించి కూడా సంచలన వ్యాఖ్యలు చేసింది.తెలుగు ఇండస్ట్రీలో ఉండే ఓ పెద్ద హీరో తనని లైంగికంగా వేధించాడు అంటూ అప్పట్లో ఒక బిగ్ బాంబు పేల్చిన సంగతి మనకు తెలిసిందే. అలా ఏ విషయం అయినా సరే నిర్మోహమాటంగా చెప్పే రాధిక ఆప్టే తెలుగులో లెజెండ్,రక్త చరిత్ర, లయన్, రక్త చరిత్ర 2, కబాలి,ధోని వంటి సినిమాల్లో నటించింది.

# ఆయనతో రజనీ మరోసారా? ప్రమోషన్ స్టంటా?



కోలీవుడ్ సూపర్ స్టార్ రజనీకాంత్ ఇప్పుడు జైలర్ 2 మూవీతో బిజీగా ఉన్న సంగతి తెలిసిందే. రెండేళ్ల క్రితం రిలీజ్ అయ్యి సూపర్ హిట్ గా నిలిచిన జైలర్ కు సీక్వెల్ గా రూపొందుతున్న ఆ మూవీ షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. వచ్చే ఏడాది జూన్ లో ప్రేక్షకుల ముందుకు రానుండగా.. ఇప్పటికే ఆడియెన్స్ లో మంచి అంచనాలు ఉన్నాయిసన్ పిక్చర్స్ బ్యానర్ పై ప్రముఖ నిర్మాత కళానిధి మారన్ తెరకెక్కిస్తున్న జైలర్ 2లో రమ్యకృష్ణ, శివరాజ్ కుమార్ తదితరులు నటిస్తున్నారు. నందమూరి బాలకృష్ణ గెస్ట్ రోల్ లో నటిస్తున్నట్లు తెలుస్తుండగా.. యువ సంచలనం అనిరుధ్ రవిచందర్ మ్యూజిక్ అందిస్తున్నారు. ఫస్ట్ పార్ట్ కు దర్శకత్వం వహించిన నెల్సన్ దిలీప్ కుమారే ఇప్పుడు కూడా సీక్వెల్ రూపొందిస్తున్నారుఅలా రెండోసారి రజనీకాంత్ తో వర్క్ చేస్తున్న నెల్సన్ దిలీప్ కుమార్.. ఇప్పుడు మూడో సారి కూడా పని చేయనున్నారని కొన్ని గంటలుగా సోషల్ మీడియాలో ఊహాగానాలు చక్కర్లు కొడుతున్నాయి. ఇప్పటికే జైలర్ 2 షూటింగ్ ను 70 శాతం కంప్లీట్ చేసిన ఆయన.. రీసెంట్ గా మరో స్క్రిప్ట్ సిద్ధం చేసుకున్నట్లు తెలుస్తోంది. దాన్ని ఇటీవల రజనికి స్క్రిప్ట్ నేరేట్ చేశారని సీన్ వర్గాల్లో టాక్ వినిపిస్తోందినెల్సన్ చెప్పిన స్క్రిప్ట్ ను విన్న రజనీకాంత్.. స్టోరీ బాగుందని చెప్పినట్లు సమాచారం. అంతే కాదు.. స్క్రిప్ట్ కు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారని ప్రచారం జరుగుతోంది. దీంతో ఇప్పుడు ఆ విషయం సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. అదే నిజమైతే మూడో సారి రజనీకాంత్, నెల్సన్ దిలీప్ కుమార్ కాంబోలో మరో సినిమా రానుందన్నమాటఇప్పుడు ఆ విషయంపై అనేక మంది నెటిజన్లు, అభిమానులు, సినీ ప్రియులు రెస్పాండ్ అవుతున్నారు. ఒక్కొక్కరు ఒక్కోలా కామెంట్స్ పెడుతున్నారు. చాలా మంది అభిమానులు.. రజనీకాంత్ ను ఎలా ప్రెజెంట్ చేయాలో నెల్సన్ దిలీప్ కుమార్ కు బాగా తెలుసని అభిప్రాయపడుతున్నారు. జైలర్ మూవీలో తలైవా స్వాగ్, స్టైల్ ను గుర్తుచేస్తున్నారుఅయితే మరికొందరు మాత్రం.. వస్తున్న వార్తల్లో నిజం లేదేమోనని డౌట్ పడుతున్నారు. ఇటీవల ఏ డైరెక్టర్ తో వర్క్ చేస్తున్నారో.. ఆయనతో మరో సినిమా చేస్తారని కావాలని ప్రచారం చేస్తున్నారని అంటున్నారు. కానీ ఆ తర్వాత సైలెంట్ అవుతున్నారని చెబుతున్నారు. అదంతా మూవీ కోసం ప్రమోషన్ స్టంట్ అని కామెంట్స్ పెడుతున్నారు. ఇప్పుడు రజనీ – నెల్సన్ కాంబో కూడా అంతేనని అంటున్నారు. ఏదేమైనా రజనీకాంత్, నెల్సన్ దిలీప్ కుమార్ మరో మూవీ విషయంలో ఏది నిజమో వేచి చూడాలి.

# అయినా నోరు విప్పని రష్మిక మందన్నా..!




నేషనల్ క్రష్ రష్మిక మందన్న ప్రస్తుతం టాలీవుడ్‌తో పాటు బాలీవుడ్‌లోనూ వరుస సినిమాలు చేస్తున్న విషయం తెల్సిందే. ఈ ఏడాదిలో ఇప్పటికే హిందీ మూవీ సికిందర్‌తో ప్రేక్షకుల ముందుకు వచ్చిన రష్మిక మందన త్వరలోనే మరో హిందీ మూవీ థామాతో ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు రెడీ అవుతోంది. అక్టోబర్ 21న విడుదల కాబోతున్న థామా సినిమా ప్రమోషన్‌లో భాగంగా ముంబైలోని పలు కార్యక్రమాలకు, మీడియా సమావేశాలకు, ఈవెంట్స్‌కి రష్మిక మందన్న హాజరు అవుతోంది. ఈ సినిమాలో ఆయుష్మాన్ ఖురానా హీరోగా నటించినప్పటికీ రష్మిక మందన్న ను ముందు ఉంచి మరీ మేకర్స్ ప్రచారం చేస్తున్నారు. అందుకు కారణం ఆమె గతంలో చేసిన సినిమాలు భారీ విజయాన్ని సొంతం చేసుకోవడం అనే విషయం తెల్సిందే. థామా సినిమాపై ఉన్న అంచనాల నేపథ్యంలో రష్మిక మరింత యాక్టివ్‌గా ప్రచారం చేస్తోందిరష్మిక థామా సినిమా రిలీజథామా సినిమా ప్రమోషన్‌లో భాగంగా రష్మిక మీడియా ముందుకు వెళ్లిన సమయంలో కాస్త ఇబ్బంది పడుతున్నట్లు తెలుస్తోంది. ఎందుకంటే రష్మిక మందన్న ఇటీవల విజయ్ దేవరకొండతో వివాహ నిశ్చితార్థం చేసుకుందనే వార్తలు వస్తున్నాయి. ఇద్దరి ఫింగర్స్ కూడా ఎంగేజ్‌మెంట్ రింగ్స్‌తో మెరిసి పోవడం మనం సోషల్ మీడియాలో చూశాం. చాలా తక్కువ మంది సమక్షంలో వీరి వివాహ నిశ్చితార్థం జరిగింది. రష్మిక మందన్న అప్పుడే పెళ్లి కళతో వెలిగి పోతుంది అంటూ అభిమానులు, ఇండస్ట్రీ వర్గాల వారు మాట్లాడుకుంటున్నారు. ఇలాంటి సమయంలో ఆమె మీడియా ముందుకు వస్తే ఖచ్చితంగా నిశ్చితార్థం గురించిన ప్రశ్నలు రాకుండా ఉండవు. ఆ విషయం రష్మిక కి సైతం తెలుసు. ఆ విషయం గురించి పదే పదే గుచ్చి గుచ్చి అడుగుతారు అని తెలుసు. అయినా కూడా ఆమె మాత్రం ప్రమోషన్ కోసం మీడియా ముందుకు వచ్చిందిబాలీవుడ్ మీడియా ముందుకు రష్మిక మందనబాలీవుడ్ మీడియా వారు థామా సినిమా ప్రమోషనల్ మీడియా సమావేశం సందర్భంగా రష్మిక మందన్న ను సినిమా గురించి చాలా ప్రశ్నలు అడిగారు. ఆ తర్వాత రష్మిక మందన్న యొక్క వివాహ నిశ్చితార్థం గురించి, విజయ్ దేవరకొండ గురించి ప్రశ్నించారు. మీడియా వారు ఎంతగా ప్రశ్నించినా కూడా ఆమె మౌనంగానే ఉంది. సినిమా పీఆర్ టీం కొందరు మీడియా వారికి ముందుగానే రష్మికను నిశ్చితార్థం గురించి ప్రశ్నించవద్దు అని చెప్పారని తెలుస్తోంది. మొత్తానికి రష్మిక మందన్న మీడియా వారు ఎంతగా గింజుకున్నా కూడా ఎంగేజ్‌మెంట్ విషయమై నోరు విప్పలేదు. ఆ సమయంలో నిశ్చితార్థం వార్తలు కేవలం పుకార్లే అని కూడా ఆమె చెప్పలేదు. కనుక విజయ్ దేవరకొండతో ఆమె నిశ్చితార్థం నిజమే అని చాలా మంది మరింత బలంగా మాట్లాడుకుంటున్నారు. నిశ్చితార్థం గురించి బయటకు చెప్పకుండా దాయడం ఏంటో అర్థం కావడం లేదు అంటూ పలువురు అసహనం వ్యక్తం చేస్తున్నారవిజయ్ దేవరకొండ, రష్మిక మందన్న ఎంగేజ్‌మెంటరష్మిక మందన్న, విజయ్ దేవరకొండ సుదీర్ఘ కాలంగా ప్రేమలో ఉన్నారు అనే వార్తలు వస్తున్నాయి. గీతా గోవిందం సినిమా సమయంలోనే వీరిద్దరి ప్రేమ వ్యవహారం మొదలైందని, ఆ తర్వాత డియర్ కామ్రేడ్ సినిమాతో మరింతగా ప్రేమ కుదిరిందని టాక్. ఇద్దరి వ్యవహారం గురించి ఎన్నో సార్లు ఎన్నో పుకార్లు వచ్చాయి, కొన్ని ఫోటో సాక్ష్యాలు సైతం వచ్చాయి. కావాలని వారు లీక్ చేసినట్లుగా ఫోటోలను షేర్ చేస్తూ వచ్చారు. ఇప్పుడు నిశ్చితార్థ విషయాన్ని మాత్రం దాచి పెడుతూ వస్తున్నారు. ముందు ముందు అయినా వీరు పెళ్లి చేసుకుని అందరికి చెబుతారా లేదంటే అది కూడా రహస్యంగానే ఉంచుతారా అంటూ చాలా మంది ప్రశ్నిస్తున్నారు. రష్మిక ప్రస్తుతం బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో బిజీగా ఉంది. మరో వైపు విజయ్ దేవరకొండ సైతం దిల్ రాజు బ్యానర్‌లో ఒక సినిమాను చేస్తున్నాడు.

### మిత్ర మండలి ఒక్కరి సినిమా కాదు..

## ఎవరేం చెప్పినా వారి డెసిషనే ఫైనల్



తెలుగులో ఓ ఫుల్ లెంగ్త్ కామెడీ ఎంటర్టైనర్ వచ్చి చాలా రోజులవుతుండటంతో ఎప్పుడెప్పుడు మంచి కామెడీ సినిమా వస్తుందా అని అందరూ ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. అయితే దీపావళికి రానున్న మిత్రమండలి సినిమా ఆ కామెడీ ఆకలిని తీర్చేలా కనిపిస్తోంది. ప్రియదర్శి, నిహారిక, మ్యాడ్ ఫేమ్ విష్ణు ఓయి, వెన్నెల కిషోర్, సత్య, రాగ్ మయూర్ ప్రధాన పాత్రల్లో నటించిన ఈ మూవీకి విజయేందర్ దర్శకత్వం వహించారు. బీవీ వర్క్స్ బ్యానర్ లో బన్నీవాస్ మిత్రమండలిని సమర్పించిన ఈ మూవీని సప్త అశ్వ మీడియా వర్క్స్ సంస్థలో భాను ప్రతాప్, కళ్యాణ్ మంతెన, డా. విజేందర్ రెడ్డి నిర్మించారు. ప్రమోషన్స్ లో భాగంగా మీడియా ముందుకొచ్చిన ప్రియదర్శి పలు కొత్త విషయాలను షేర్ చేసుకున్నారు.అనుదీప్, విజయేందర్ కలిసి ఈ కథను రాసుకున్నారాఅనుదీప్, విజయ్, ఆదిత్య హాసన్, కళ్యాణ్ శంకర్ ఇలా అందరూ రూమ్ మేట్స్. ఎవరి ప్రభావం ఎవరి మీద పడింది అన్నది చెప్పడం కష్టం. వీళ్లకున్న పిచ్చే వాళ్లను కలిపినట్టుంది. విజయేందర్ చెప్పిన కథ వింటే.. అనుదీప్ కథను కాపీ కొట్టాడా? అని అనిపించింది. కానీ ప్రతీ ఒక్క విషయాన్ని ఎంతో వివరంగా చెప్పాడు. అప్పుడు నాకు విజయేందర్ సొంత కథే అని అర్థమైంది. బన్నీ వాస్ మిత్రమండలి, విజయేందర్ మిత్రమండలి, ఆర్టిస్టుల మిత్రమండలి, టెక్నీషియన్స్ మిత్రమండలి ఇలా అందరం కలిసి ఈ మూవీని చేశాం'జాతి రత్నాలు' ఇచ్చిన కాన్ఫిడెంట్‌తోనే ఈ మూవీని ఓకే చేశారా?అనుదీప్ ఆ టైంలో 'జాతి రత్నాలు' కథ చెప్పినప్పుడు ఆయన రైటింగ్ నాకు చాలా నచ్చింది. సమాజంలోని కొన్ని సమస్యల్ని సెటైరికల్‌గా చెబుతుంటారు. ఇందులో కుల వ్యవస్థ మీద విజయేందర్ మంచి సెటైరికల్ సీన్లు రాసుకున్నారు. సినిమాల్లో ఇచ్చే సందేశాల ద్వారా సమాజం మారుతుందని నేను నమ్మనునెగెటివ్ కామెంట్లు, క్రింజ్ అనే కామెంట్ల మీద మీ అభిప్రాయం ఏంటిఅవతలి వాళ్లని నవ్వించే ప్రయత్నం చేయడం తప్పు కాదు. కానీ అవతలి వాళ్లని తక్కువ చేసి కామెడీ చేయడమే నా దృష్టిలో క్రింజ్ అవుతుంది. కొన్ని సార్లు వాదనలు గెలవలేనప్పుడు, మనల్ని ఏమీ చేయలేకపోతోన్నప్పుడు అలాంటి నెగెటివ్ కామెంట్లను చేస్తుంటారు.

## పెళ్లితో జాన్వీ కపూర్ మరో ప్రయోగానికి రెడీ..!

జాన్వీ కపూర్ బాలీవుడ్‌లో అడుగు పెట్టి చాలా కాలం అయింది. కానీ ఇప్పటి వరకు జాన్వీ కపూర్ బాలీవుడ్‌లో కమర్షియల్ సక్సెస్‌ను దక్కించుకోలేక పోయింది. ధడక్ సినిమా నుంచి మొదలుకుని ఇప్పటి వరకు జాన్వీ కపూర్ బాలీవుడ్‌లో చేసిన సినిమాలు చాలానే ఉన్నాయి. కానీ ఏ ఒక్క సినిమా కూడా ఆమెకు నటిగా మంచి పేరు తెచ్చి పెట్టలేదు, హిట్ ను తెచ్చి పెట్టలేదు. అయినా కూడా బాలీవుడ్‌లో మంచి ఆఫర్లను దక్కించుకుంటుంది. బాలీవుడ్‌తో పాటు టాలీవుడ్‌లోనూ ఈమె సినిమాలు చేస్తున్న విషయం తెల్సిందే. తెలుగులో ఈమె ఇప్పటికే దేవర సినిమాను చేసింది. ఆ సినిమా పర్వాలేదు అనిపించినా, అందులో పాత్ర విషయంలో విమర్శలు ఎదుర్కొంది. ఇప్పుడు రామ్ చరణ్ కు జోడీగా పెద్ది సినిమాలో బుచ్చిబాబు దర్శకత్వంలో సినిమాను చేస్తున్న విషయం తెల్సిందే. పెద్ది సినిమా కోసం జాన్వీ ఫ్యాన్స్ ఎదురు చూస్తున్నారు.జాన్వీ కపూర్ బాలీవుడ్‌లో మరో సినిమాబాలీవుడ్ స్టార్ హీరోలతో సినిమాలు చేసేందుకు గాను జాన్వీ కపూర్ ఆసక్తిగా ఎదురు చూస్తోంది. కానీ ఆమె గత చిత్రాల ఫలితాల కారణంగా పెద్ద ప్రాజెక్ట్‌ల్లో ఆమెకు పెద్దగా ఆఫర్లు రావడం లేదు. దాంతో తప్పని పరిస్థితుల్లో ప్రయోగాత్మక సినిమాలు చేయాల్సి వస్తోంది. ఇటీవల పరమ్ సుందరి, సన్నీ సంస్కారికి తులసి కుమారి సినిమాలతో ప్రేక్షకులను పలకరించిన జాన్వీ కపూర్ నిరాశనే మిగిల్చింది. ఈ ఏడాదిలో జాన్వీ కపూర్ నుంచి వచ్చిన మూడు సినిమాలు కూడా ఆశించిన స్థాయిలో సక్సెస్‌ను అందుకోలేక పోయాయి. దాంతో మరోసారి జాన్వీ కపూర్ ప్రయోగాన్ని చేసేందుకు రెడీ అయింది. జస్మీత్ కె రీన్ దర్శకత్వంలో జాన్వీ కపూర్ హీరోయిన్‌గా ఒక సినిమా రూపొందుతోంది. ఆ సినిమాకు సంబంధించిన అధికారిక ప్రకటన వచ్చింది. సినిమా వివాహం అనే కాన్సెప్ట్ చుట్టూ తిరుగుతుందని అంటున్నారు.యానిమల్ సినిమా నిర్మాత బ్యానర్‌లో జాన్వీ మూకబీర్ సింగ్, యానిమల్, భూల్ భూలయ్యా 2 వంటి సూపర్ హిట్ సినిమాలను నిర్మించిన మురాద్ ఖేతాని ఈ సినిమాను నిర్మిస్తున్న నేపథ్యంలో అంచనాలు భారీగా ఉన్నాయి. ఆలియా భట్ తో డార్లింగ్స్ అనే విభిన్నమైన సినిమాను రూపొందించడం ద్వారా విమర్శకుల దృష్టిని ఆకర్షించి, ప్రేక్షకులను మెప్పించిన జస్మీత్ కె రీన్ ఈ సినిమాతో మరోసారి బోల్డ్ కంటెంట్‌ను ప్రేక్షకుల ముందుకు తీసుకు వచ్చేందుకు రెడీ అయింది. జాన్వీ కపూర్ యొక్క బోల్డ్ లుక్‌ను ఇప్పటి వరకు చూశాం. కానీ ఈసారి బోల్డ్ పాత్రలో జాన్వీ కపూర్ కనిపించబోతున్నట్లు తెలుస్తోంది. జాన్వీ కపూర్ ను ఇప్పటి వరకు చూడని విధంగా జస్మీత్ చూపించడం వల్ల ఆమె కెరీర్‌కి ఖచ్చితంగా ఒక మైలురాయిగా నిలుస్తుందనే అభిప్రాయం వ్యక్తం అవుతుంది. జాన్వీ కపూర్ మాత్రం ఈ పాత్ర విషయమై ప్రస్తుతానికి మౌనంగా ఉంది. ఆమె నుంచి క్లారిటీ రావాల్సి ఉందిజాన్వీ కపూర్ హీరోయిన్‌గా జస్మీత్ కె రీన్ దర్శకత్వంలో.గత ఏడాది నాలుగు సినిమాలతో వచ్చిన జాన్వీ కపూర్‌కి దేవర సినిమా కాస్త ఊరటను ఇచ్చిందని చెప్పుకోవచ్చు.



Chief In Editor By KANCHARLA ATCHUTA RAO PUBLISHED AND OWNED BY KANCHARLA UPENDRA...D.NO. 1-96-3,LIG-239/5,SECTOR-5,MVP COLONY, VISAKHAPATNAM, ANDHRA PRADESH - 530017. "RNI,Title-Code:-APTEL/25/A2169", PRINTED By CHAITANYAVARADHI PRINTERSD.NO. 3-9, BHARINIKAM VILLAGE & POST, PARAVADA MANDAL, VISAKHAPATNAM, ANDHRA PRADESH - 531021. E-MAIL : kancharlamedi-apvtltd@gmail.com, CELL : 8374758811*